14-5Pg1exHMNWJQEf.qxdo/p:14-5Pg1exHMNWJQEf.qxd 1/1/02 7:10 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం : fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
14-5-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 104 పేజీలు: 16 వెల: 6.50

**ముంబయిలో తుఫాన్: పోలింగ్‌కు అంతరాయం** 5లో

**మోడీ ప్రసంగాలపై పిటిషన్‌ను తోసిపుచ్చిన హైకోర్టు**

# ఓటెత్తిన ఏపి


సోమవారం విజయవాడలోని ఓ పోలింగ్ కేంద్రం వద్ద బారులుతీరిన ఓటర్లు


సోమవారం విజయవాడలో ఓ వృద్ధురాలిని ఓటు వేసేందుకు తీసుకువస్తున్న దృశ్యం

## మళ్లీ అధికారం మాదే: సిఎం జగన్

**విజయవాడ,మే13,ప్రభాతవార్తప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ అత్యధిక స్దానాలతో గెలుపును సాధిస్తున్నామని సిఎం జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ఎక్స్(ట్వీటరు) సామాజిక మాధ్యమంలో ఆయన సోమవారం ట్వీట్‌లో తాను ప్రజలకు రుణపడి ఉంటానన్నారు. తిరిగి అధికారాన్ని చేపడుతున్నామన్నారు. గత ఎన్నికలో ప్రజలకు ఇచ్చిన 99శాతం వాగ్దానాలను అమలు చేసామన్నారు..ఈ ఎన్నికల్లో తొమ్మిది కీలక హామీలో నవరత్నాలు + ప్రజలు ముందు ఉంచామన్నారు.అమలుగాని వాగ్దానాలు చేయలేనని ప్రజలు స్పష్టంగా చెప్పానన్నారు. ఎవ్వరు ఎన్ని చెప్పిన, ఎంత దుప్ప్రచారం చేసిన జనం తన పక్కన నిలిచారన్నారు.తమబిడ్డ మాట నిలబడతాడని నమ్మారన్నారు. అందుకే వారు తనకు తిరిగి పట్టం కడుతున్నారన్నారు.చేసిన ప్రతి వాగ్దానం నేరవేర్చాను, నూటికి 99శాతం పనులు చేసానన్నారు. చేయలేని వారికి >>2


ఓటువేసిన సిఎం జగన్

## అసెంబ్లీ, లోక్‌సభ సీట్లకు ఒకేదఫా పోలింగ్

**మందకొడిగా ప్రారంభమైనా పుంజుకొన్న ఓట్లు**

**పూర్తయ్యే వేళకు దాదాపు 82% పోలింగ్**

**విజయవాడలో ఓటువేసిన గవర్నర్, సిఇఒ**

**పులివెందులలో సిఎం జగన్, మంగళగిరిలో విపక్షనేతలు చంద్రబాబు, పవన్‌కల్యాణ్ ఓట్లు**


ఓటువేసిన మాజీ సిఎం చంద్రబాబు

**విజయవాడ,మే13,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ,లోక్‌సభ స్థానాలకు పోటీ అత్యంత రసవత్తరంగా, ప్రశాంతంగానే జరిగింది.సోమవారం పోలింగ్ సమయం ముగిసే సమయానికి రాష్ట్రంలో ప్రాథమిక సమాచారాన్ని అనుసరించి 82 శాతానికిపైగా పోలింగ్ జరిగింది.పోలింగ్ మొదట మందకొండి సాగిన క్రమంగా భారీ స్దాయిలో పెరిగింది. అక్కడక్కడ చెదురుమదురు ఘటనలు తప్ప ఎక్కడ చెప్పుకోదగ్గ అవాంఛనీయ సంఘటనలు జరుగలేదు.తెనాలిలో అక్కడ శాసనసభ్యుడు అన్నబత్తునికి పోలింగ్‌బూత్ దగ్గర వాగ్వాదం జరిగింది.ఈ క్రమంలో ఆయనపై దాడి జరిగింది. ఈ సందర్భంలో కొంత ఘర్షణ వాతావరణం జరిగింది.అన్నమయ్య జిల్లా పుల్లంపేట మండలం పాపక్కగారి పల్లె. పల్నాడు జిల్లా రెంటచింతల మండలం రెంటాల,కడప జిల్లా చాపాడు మండలం చిన్న గులవలూరు, అనంతపురం జిల్లా కల్యాణదుర్గం మండలంలోను, >>2


పిఠాపురంలో ఓటువేసిన జనసేన అధినేత పవన్ కల్యాణ్


తాడేపల్లిగూడెంలో డిప్యూటీ సిఎం కొట్టు సత్యనారాయణ


మంత్రి విడదల రజని


మంత్రి అంబటి దంపతులు


సిఇఒ ముఖేష్ కుమార్ మీనా


రాష్ట్ర బిజెపి చీఫ్ పురందేశ్వరి

# పలుచోట్ల పోలింగ్ హింసాత్మకం


పల్నాడుజిల్లా నకిరేకల్లు మండలంలో రాళ్లురువ్వుకుంటున్న దృశ్యం

## రెండు చోట్ల కాల్పులు, లాఠీ-చార్జి

### బహాబాహీకి దిగిన వైఎస్సార్సీ, టిడిపి శ్రేణులు

**(ప్రభాతవార్త / న్యూస్ నెట్‌వర్క్)**
రాష్ట్రంలో పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసినప్పటికీ కొన్ని ప్రాంతాలు మాత్రం రణరంగాన్ని తలపించాయి. భారీ ఎత్తున మోహరించిన పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టేందుకు లాఠీ ఛార్జి చేయాల్సి వచ్చింది. ప్రకాశం, తిరుపతి జిల్లాల్లో కాల్పులు జరిపారు. సరిహద్దు భద్రతా బలగాలను సమస్యాత్మక ప్రాంతాల్లో ముందుగానే మోహరింపచేయడంతో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. గుంటూరు, ప్రకాశం, తిరుపతి, అనంతపురం జిల్లాల్లో పలుప్రాంతాల్లో టిడిపి, వైఎస్సార్సీ శ్రేణులకు మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. పలు ప్రాంతాల్లో ఇరువర్గాలకు చెందిన కార్లు ధ్వంసం అయ్యాయి. గుంటూరు జిల్లాలో తెలుగుదేశం పార్టీకి చెందిన నేత కారుకు నిప్పు పెట్టారు. తిరుపతి నియోజకవర్గం రామచంద్రపురం బ్రాహ్మణకాలువ సమీపంలో వైఎస్సార్సీ కార్యకర్తలు దొంగ ఓట్లు వేయడానికి వచ్చారని ఆరోపిస్తూ తెలుగుదేశం పార్టీ శ్రేణులు వారిని అడ్డుకునే ప్రయ్నతం చేశాయి. ఈ విషయం తెలిసిన ఇరువర్గాలకు చెందిన కార్యకర్తలు భారీగా అక్కడికి చేరుకున్నారు. దీనితో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇరువర్గాలు దాడులకు దిగడంతో సీఆర్‌పిఎఫ్ బలగాలు గాలిలోకి కాల్పులు జరిపాయి. ఇరువర్గాలను చెదరగొట్టి పోలింగ్ ప్రశాంతంగా కొనసాగేవిధంగా చర్యలు తీసుకున్నారు. ప్రకాశం జిల్లా పుల్లలచెరువు మండలం ముటుకూరులో వైఎస్సార్సీ, టిడిపి శ్రేణుల మధ్య ఘర్షణ, లాఠీ ఛార్జీ చేసినా ఫలితం లేకపోవడంతో మూడు రౌండ్ల కాల్పులు జరిపిన పోలీసులు. కానిస్టేబుల్‌తో పాటు ముగ్గురికి తీవ్రగాయాలు. సత్యసాయిజిల్లాలో నల్లమాడ మండలం నల్ల సింగయ్య గారిపల్లిలోని పోలింగ్ కేంద్రం వద్ద రిగ్గింగ్ జరుగుతోందని ప్రచారం జరగడంతో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిలు హుటాహుటిని అక్కడికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. దీనితో కొందరు వారిద్దరిపై దాడికి యత్నించడంతో ఉద్రిక్త వాతావరణ నెలకొంది. భద్రతాబలగాలు అక్కడికి చేరుకుని పరిస్థితిని చక్కదిద్దారు,
అనంతపురంం తాడిపత్రిలో కమాన్ సర్కిల్‌లో వైఎస్సార్సీ, టిడిపి వర్గీయుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. పరస్పరం రాళ్లతో దాడి చేసుకోవడంతో కొందరికి స్వల్ప గాయాలు అయ్యాయి. పలు వాహనాలను ధ్వంసం చేశారు. సిట్టింగ్ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి కారు అద్దాలు ధ్వంసం అయ్యాయి. అన్నమయ్య జిల్లా పుల్లంపేటలో వైఎస్సార్సీ, జనసేన ఏజెంట్ల మధ్య వివాదం తలెత్తింది. వీరి ఘర్షణతో విసుగు చెందిన ఓటర్లు ఇవిఎంలను పగులగొట్టారు. దీనితో కొద్దిసేపు పోలింగ్ నిలిచిపోయింది. వెంటనే అధికా రులు ఇవిఎంలను తీసుకువచ్చి పోలింగ్ >>2

## రీపోలింగ్ అవసరంలేదు..

**హింసాత్మక ఘటనలకు బాధ్యులపై కఠిన చర్యలు: సిఇఒ ఎంకె మీనా**

**విజయవాడ,మే13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎన్నికలు ప్రశాంత వాతావరణం లోనే జరిగాయని ఎపి ఎన్నికల సంఘం ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనా స్పష్టం చేసారు.అక్కడక్కడ హింసాత్మక సంఘటనలు చోటు చేసుకున్నాయన్నారు.ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నట్లు తెలిపారు. ఘటనలకు బాధ్యులపై తీవ్ర చర్యలు ఉంటాయన్నారు. సోమవారం ముఖేష్‌కుమార్ మీనా మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా చోటు చేసుకున్న అన్ని అంశాలపై పరిశీలకులనుంచి నివేదికలున్నాయన్నారు. సున్నిత ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ అమలులో ఉందన్నారు.ప్రతి అంశాన్ని క్షుణంగా పరిశీలిస్తామని తెలిపారు.
ఇక తెనాలి, మాచర్ల, అనంతపురంలో సార్వత్రిక ఎన్నికల సందర్భంగా జరిగిన ఘటలను తీవ్రంగా పరిగణించినట్లు వివరించారు. ఎన్నికల కమిషన్. గృహనిర్భంధంతోపాటు కేసులు పెట్టాలని ఆదేశాలు జారీ చేసిందని చెప్పారు.పుంగనేరులో నిందితులను వదిలేసిన ఎస్‌ఐని సస్పెండ్ చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. సాయంత్రం 4-6 గంటల మధ్య ఎట్టువంటి సంఘటనలు జరిగినా చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించింది. కాగా సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో పలుచోట్ల పలు దుర్ఘటనలు జరగడాన్ని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారం ముఖేష్ కుమార్ మీనా తీవ్రంగా పరిగణించారు. ముఖ్యంగా తెనాలి, మాచర్ల,అనంతపురంలో జరిగిన సంఘటలకు బాధ్యులైన వారిని వెంటనే గృహ నిర్భంధం చేయటంతో..కేసులు పెట్టాలని ఆయా జిల్లాల ఎన్నికల అధికారులు, పోలీస్ యంత్రాంగాన్ని ఆదేశించారు.
ఇక, పుంగనూరులో జరిగిన సంఘటనలో నిందితులను వదిలేసిన ఎస్‌ఐని వెంటనే సస్పెండ్ చేయాలని ఆదేశించినట్లు సిఇఒ ముకేష్ కుమార్ మీనా వివరించారు.ఎక్కడ రీపోలింగ్ నిర్వహించాలనే అంశంపై ఎటువంటి ఫిర్యాదులు ఇప్పటికి రాలేదన్నారు.ఆయా అంశాలపై >>2



## రెండు ఎన్‌కౌంటర్లలో 11 మంది మృతి

### గడ్చిరోలిలో ముగ్గురు, చత్తీస్‌గఢ్‌లో 8 మంది

**గడ్చిరోలి(మహారాష్ట్ర), మే 13:** రాష్ట్రంలోని గడ్చిరోలి జిల్లాలో సోమవారం మావోయిస్టులు, భద్రతా బలగాలకు మధ్య జరిగిన కాల్పుల్లో ముగ్గురు మావెఓయిస్టులు మృతిచెందారు. వారిలో ఇద్దరు మహిళలు కూడా ఉన్నారురర. మావోయిస్టుల్లోని పెరిమిలి దళం సభ్యులు కాట్రన్‌గడ్డ గ్రామంలో బసచేసిఉన్నట్లు సమాచారం అందుకోవడంతో పోలీసులు అటుగా బయలుదేరారు. భమ్రాగడ్‌తాలూకాలో స్థావరంగా ఉంటున్న మావోయిస్టులు తిరుగుబాటుకు పథక రచన చేస్తున్నట్లుగా ఉందని ఎస్‌పి నీలోత్పల్ తెలిపారు. సి-60 కమాండోలు, గడ్చిరోలి పోలీసులు వెంటనే ఆప్రాంతానికిచేరుకుని గాలింపు ప్రారంభించారు. మావోయిస్టులు వెంటనే తేరుకుని కాల్పులు ప్రారంభించారని, దీనితో సి-60 సిబ్బంది అందుకు తగ్గట్లుగా ప్రతిఘటించారని >>2

# నైరాశ్యంలో చంద్రబాబు

### సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్య

**విజయవాడ,మే13,ప్రభాతవార్తప్రతినిధి:** టిడిపి అధినేత చంద్రబాబుకు తన రాజకీయ భవితవ్యం ఏమిటో నేటితో తెలిపోయిందని వైకాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు.ఆయన నైరాశ్యంతో తమ పార్టీ కార్యకర్తలపై దాడులకు ఊసిగొల్పుతున్నారన్నారు.సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కుప్పం, మాచర్ల, తాడిపత్రి, చిత్తూరు,దర్శి నియోజకవర్గాల్లో టిడిపి హింసాత్మకం ఘటనలు ఇసి దృష్టికి తీసుకువెళ్తున్నామన్నారు.ఓటమి భయంతో టిడిపి దాడులకు దిగుతొంది.వైకాంగ్రెస్ పార్టీ శ్రేణుల వీటిని పట్టించుకోకుండా సంయమనంతో, శాంతియుతంగా వ్యవహరించి పెద్ద ఎత్తున పోలింగ్ జరిగేందుకు సహకరించాలని ఆదేశించామని, వారు పార్టీ కోసం అదే విధంగా నిలబడ్డారన్నారు.ఓటు వేసేందుకు వచ్చిన మహిళలపై దుర్భాషలు ఆడుతూ,బెదిరిస్తూ, దాడులకు దిగుతున్నారన్నారు.చెదరని సంకల్పంతో మహిళలు భారీగా ఓటు వేసేందుకు తరలివస్తున్నారన్నారు. గంగాధర నెల్లూరు,విశాఖ వెస్ట్ నియోజకవర్గాల్లో బౌన్సర్లతో టిడిపి నేతలు హల్‌చల్ చేసారన్నారు. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.ఎన్నికల చరిత్రలో మొదటిసారిగా బౌన్సర్లును దించిన చరిత్ర టిడిపి దన్నారు..పలు చోట్ల ఇవిఎంలు పనిచేయకపోవడం,నెమ్మదిగా పనిచేయడం వల్ల వృద్దులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఇసి దృష్టికి తీసుకుని వెళ్ళామన్నారు.ఎండవేడిమి భరించలేక,క్యూలో నిలబడలేక వృద్దులను ఇబ్బందులు పడుతున్నారన్నారు.ఈ విషయం ఇసికి తెలిపామన్నారు.కొందరు సిబ్బంది నిర్లక్ష్యపూరితంగా వ్యవహరిస్తున్నందున ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయన్నారు. వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామ న్నారు. పోలింగ్ సరళిని గమనిస్తే తాము మంచి మేజార్టీతో అధికారంలోకి వస్తామన్నారు.ఎక్కడెక్కడ నుంచి వచ్చిన ఓటర్లు ఇక్కడి పరిస్థితులు గమనించి సీఎం జగన్‌కే ఓటు వేయాలని నిర్ణయించుకున్నారన్నారు. తమ పార్టీ కచ్చితంగా గెలుస్తుందన్నారు.ఈ విజయాన్ని ఎవ్వరు ఆపలేరన్నారు.

## వర్షంలో తడుస్తూ ఓటు వేసిన జనం 3లో

## సిబిఎస్ఇ ఫలితాలు విడుదల

**టెన్త్‌లో 93.60%**

**12 తరగతిలో 87.98% ఉత్తీర్ణత**

**రెండో స్థానంలో విజయవాడ**

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త:** సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్(సీబీఎస్ఈ) 10వ, 12వ తరగతి వార్షిక పరీక్షల ఫలితాలను సీబీఎస్‌సీ సోమవారం ప్రకటించింది. 10వ తరగతిలో 93.60 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా.. 12వ తరగతిలో 87.98 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్టు సీబీఎస్ఈ ప్రకటించింది. విద్యార్థులకు సంబంధించిన ఫలితాల సిబిఎస్ఇ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. దేశ వ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు, తల్లిదండ్రులు సిబిఎస్ఇ 10వ, 12వ తరగతి ఫలితాల కోసం ఎదురు చూస్తుండగా.. సోమవారం సిబిఎస్ఇ ఫలితాలను విడుదల చేసింది. సోమవారం ఉదయం 12వ >>2

14-5pg2exHMNWJQE.qxd:14-5pg2exHMNWJQE.qxd 1/1/02 7:05 AM Page 1






ఓటు వేస్తున్న గవర్నర్ నజీర్



ఓటువేస్తున్న వైఎస్ షర్మిల



ఓటు వేసిన సజ్జల రామకృష్ణారెడ్డి



ఓటు వేసిన టిటిడి ఛైర్మన్ కరుణాకర్ రెడ్డి

# ఓటెత్తిన ఎపి

>> చిత్తూరు జిల్లా పిలేరు, ప్రకాశం జిల్లా కొండెపి నియోజకవర్గం ముప్పాళ్ళలో, శ్రీసత్యసాయిజిల్లా పుట్టపర్తి మండలం నల్లపింగయ్యపల్లి, అనంతపురం జిల్లా ఉరవకొండ సమీపంలో పోలింగ్ కేంద్రాల దగ్గరల్లో వైఎస్సార్సీ,టీడీపీ కార్యకర్తలు, పోలింగ్ ఎజెంట్లు నడమ వాగ్వాదాలు, తోపులాటలు జరిగాయి.పరస్పరదాడుల్లో కొందరు గాయపడ్డారు.అనంతపురం జిల్లాలో వైకాంగ్రెస్,టీడీపీ మద్దతుదారులనుంచి పోలీసులు మరణాయుధాలు స్వాధీనం చేసుకున్నారు.పల్నాడు జిల్లా మాచర్లలో ఇవిఎంలు ధ్వంసం చేసారు.గన్నవరంలో టిడిపి, వైఎస్సార్సీ వర్గాల నడుమ ఘర్షణలు జరిగాయి.దర్శిలో టిడిపి,వైకాంగ్రెస్ కార్యకర్తలు పరస్పర కవ్వింపులకు దిగారు.ముగ్గురు టిడిపి కార్యకర్తలు కిడ్నాప్‌కు గురైనట్లు ఆ పార్టీ శ్రేణులు ఆరోపించాయి.వారు సురక్షితంగా ఉన్నట్లు ఇసి తెలిపింది.చంద్రబాబు పోటీ చేస్తున్న కుప్పం,లోకేష్ పోటీ చేస్తున్న మంగళగిరిలోను టిడిపి, వైకాంగ్రెస్ వర్గాల మధ్య ఘర్షణలు చోటు చేసుకున్నాయి.ఇక పోలింగ్ విషయానికి వస్తే సోమవారం అనుహ్యంగా ఓట్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆరంభంలో విశాఖ, కోస్తాంధ్ర జిల్లాలో తప్పించి దాదాపు రాష్ట్రమంతటా మంద కొడిగా సాగిన పోలింగ్ ఉదయం 9గంటల సమయానికి ఊపందుకుంది. అప్పటికి కేవలం 9.2శాతం ఉన్న పోలింగ్ శాతం క్రమంగా పెరిగింది.11గంటల ప్రాంతానికి దాదాపు 25శాతానికి పెరిగింది.భారీగా ఓటర్లు పోలింగ్‌బూత్‌లకు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఉదయం 7గంటల ఓటింగ్ ఆరంభమైతే మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి 40.26శాతం మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు.అప్పటికి 1.70 కోట్ల మంది ఓటర్లు తమ హక్కును వినియోగించుకున్నారు.అప్పటికి అత్యధికంగా కడప జిల్లాలో 45.5శాతం మేర పోలింగ్ జరిగింది.తరువాతి స్థానాల్లో కృష్ణా, కోనసీమ, చిత్తూరు, బాపట్ల,నంద్యాల జిల్లాల్లో పోలింగ్ రికార్డు అయింది. అత్యల్పంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో 32.80శాతం మేర పోలింగ్ నమోదయ్యింది. పులివెందుల నియోజకవర్గంలో దగ్గదగ్గర 50శాతం పోలింగ్ పూర్తి అయినట్లు అధికారులు తెలిపారు.ఈ సాయంత్రం పోలింగ్ ముగియడానికి కొద్ది ముందుగా నమోదైన ఓట్ల శాతాన్ని గమనిస్తే అల్లూరి సీతారామరాజు జిల్లాలో 52 శాతం,అనకాపల్లిలో 72శాతం,అనంతపురం 70శాతం, అన్నమయ్య జిల్లా 62శాతం,బాపట్ల జిల్లా 72శాతం, చిత్తూరు జిల్లా 72శాతం కోనసీమ 74శాతం, తూర్పుగోదావరి జిల్లా 72శాతం, ఏలూరు 67శాతం, గుంటూరు 68శాతం. కాకినాడజిల్లా 65శాతం, కృష్ణాజిల్లా 71శాతం, కర్నూలు జిల్లా 66శాతం, నంద్యాల 68శాతం, ఎన్టీఆర్ జిల్లా 52శాతం,పల్నాడు 79శాతం, పార్వతీపురం మన్యం జిల్లా 64శాతం,.సత్యసాయి జిల్లా 64శాతం, శ్రీకాకుళం 70శాతం, తిరుపతి 70శాతం, విశాఖపట్టణం 74శాతం, విజయనగరం 66శాతం,పశ్చిమగోదావరి జిల్లా 68శాతం కడప 68శాతం పోలింగ్ జరిగినట్లు సమాచారం, పోలింగ్ గడువు ముగిసిన తరువాత కుడా అనేక జిల్లాల్లో అప్పటికే వరుస లైన్లలో ఉన్నవారికి ఓటింగ్‌కు ఎన్నికల అధికారులు అవకాశం కల్పించారు.దీంతో రాష్ట్ర వ్యాప్తంగా 82శాతానికిపైగా ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఎన్నికల అధికారులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు.ప్రాథమిక సమాచారాన్ని అనుసరించి సాయంత్రం అయిదు గంటల సమయానికికే 2.64కోట్లు మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించు కున్నారు.పోలింగ్ 19 ఏళ్ల యువకులనుంచి శతాధిక వృద్ధులు,దివ్యాంగులు తరలివచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు.పసిబిడ్డలతో సహా పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చిన వారు,కంటి చూపులేని వారు సహాయకులతో కలిసి వచ్చి ఓట్లు వేసారు. వృద్ధులను,దివ్యాంగులు ఓటు వేసేందుకు వీలుగా వారిని వీల్‌చెయిర్స్,ఇతర సాధానాల ద్వారా ఎన్నికల సిబ్బంది.పోలీసులు పోలింగ్ కేంద్రాలకు తీసుకుని వచ్చి ఓటింగ్‌కు వీలు కల్పించారు.

పోలింగ్ కేంద్రాల వద్ద భారీగా పోలీసు బలగాలను మోహరింపచేసారు. ఎటు వంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా సాధ్యమైనంత వరకు భద్రతా చర్యలు చేపట్టారు. ఇక ప్రముఖుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం జగన్ పులివెందులలో,టిడిపి నేత చంద్రబాబు, జనసేన నేత పవన్ కల్యాణ్‌లు మంగళగిరిలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు, రాష్ట్ర ప్రథమ పౌరుడు,గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ సతీసమేతంగా విజయవాడ సెంట్రల్ నియోజరవర్గ పరిధిలో ఓటరుగా ఉన్నారు. ఆయన తన భార్యతో కలిసి రైల్వే పంక్షన్‌హాల్‌లో ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఇసి ముఖేష్‌కుమార్ మీనా కుడా ఇదే పోలింగ్ కేంద్రంలో ఓటుహక్కును వినియోగించుకున్నారు. విజయవాడ, నరసరావుపేట, జగ్గయ్యపేట ప్రాంతాల్లో ట్రాన్స్‌జెండర్లు తమ ఓటు హక్కు వినియోగించు కున్నారు.ఈ రోజు ఉదయం 7గంటలకు పోలింగ్‌కు ముందు మ్యాక్ పోలింగ్ నిర్వహించారు.పలు ప్రాంతాల్లో కొద్దిసేపు ఈవీఎంలు మొరాయించడంతో అధికారులు ఇబ్బందిపడ్డారు.

# పలుచోట్ల పోలింగ్ హింసాత్మకం

>> కొనసాగించారు. కడప జిల్లా జమ్మలమడుగులో వైసీపీ కూటమి కార్యకర్తల మధ్య ఘర్షణ జరిగింది. పోలీసులు వెంటనే భారీగా మోహరించి పరిస్థితిని అదుపుచేశారు. పల్నాడు జిల్లా క్రోసూరులో కూడా ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. వెల్దుర్తి మండలం గొట్టిపాడు వద్ద జనసేన నేత కారుకు ప్రత్యర్థి వర్గం కార్యకర్తలు నిప్పు పెట్టారు. ముప్పాళ్ల మండలం నార్నెపాడులో అంబటి రాంబాబు అల్లుడు ఉపేష్ కారుపై దాడి చేయడంతో కారు అద్దాలు ధ్వంసం అయ్యాయి. రెంటాలలో కూటమి అభ్యర్థి బ్రహ్మారెడ్డి కారు అద్దాలు ధ్వంసం చేశారు. పల్నాడు జిల్లా పాల్వాయిగేటు దగ్గర సిట్టింగ్ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కారుపై జరిగిన దాడిలో కారు అద్దాలు ధ్వంసం అయ్యాయి. మాచర్ల నియోజవర్గం రెంటచింతల మండలం తుమ్మూరు కోటలో ఒక వర్గం వారు ఈవీఎంలను ధంసం చేయడంతో సుమారు రెండు గంటల పాటు పోలింగ్ నిలిచిపోయింది. కృష్ణాజిల్లా పోరంకిలోని ఒక కేంద్రంలో దొంగ ఓట్లు పోల్ చేస్తున్నారని వైఎస్సార్సీ, టిడిపి వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. బాపట్ల జిల్లా చీరాల మండలం గవినివారిపాలెంలో తెలుగుదేశం పార్టీ ఏజెంట్‌పై వైసీపీ కార్యకర్తలు దాడి చేశారని ఆరోపణలు రావడంతో పోలింగ్ కేంద్రం వద్దకు చేరుకున్న టిడిపి అభ్యర్థి కొండయ్య కారుపై దాడి చేయడంతో కారు పాక్షికంగా ధ్వంసం అయ్యింది. కృష్ణా జిల్లా వల్లభనేని వంశీ కారును అడ్డుకున్న టిడిపి కార్యకర్తలు. ఇరు వర్గాల మధ్య తోపులాట. చెప్పులతో పరస్పరం దాడులు చేసుకున్న కార్యకర్తలు. అనకాపల్లి కొత్తరేవు పోలవరం గ్రామంలోని ఒక పోలింగ్ కేంద్రంలో కుర్చీలతో కొట్టుకున్న వైసీపీ,టిడిపి కార్యకర్తలు. అనంతపురం కుందిర్పి మండలం బెస్తవారిపల్లిలో ఓటర్లను ప్రభావితం చేస్తున్నారంటూ పరస్పరం రాళ్ల రువ్వుకోవడం ఉద్రిక్తత నెలకొంది. స్వల్ప లాఠీ ఛార్జితో ఇరువర్గాలను చెదరగొట్టిన పోలీసులు. కృష్ణాజిల్లా మోపిదేవిలంక గ్రామంలో తెలుగుదేశం, వైసీపీ కార్యకర్తల మధ్య ఘర్షణ చోటు చేసుకోవ డంతో పలువురు కార్యకర్తలకు గామాలు. ఆసుపత్రికి తరలింపు. కోనసీమ జిల్లా కాత్రేనికోన మండలం పల్లంలో ఇటుకలతో దాడులు చేసుకున్న ఇరువర్గాలు. ముగ్గురికి తీవ్రగాయాలు కావడంతో ఆసుపత్రికి తరలింపు. కాగా పలు పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలు మెరాయించాయి. వెంటనే అధికారులు వాటి స్థానంలో కొత్తవాటిని ఏర్పాటు చేశారు. దీనితో సుమారు అరగంట నుంచి రెండు గంటల వరకు పోలింగ్‌కు అంతరాయం ఏర్పడింది. ఎన్నికల కమిషన్ ముందుగానే గుర్తించిన 120 సమస్యాత్మక ప్రాంతాల్లో స్థానిక పోలీసులతో పాటు మిలట్రీ బలగాలను మోహరింపచేశారు. ఆంధ్రపోలీసులతో పాటు చెన్నయ్, కర్నాటక పోలీసులను కూడా బందోబస్తుకు వినియోగించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి తరలిరావడంతో పోలింగ్ కేంద్రాల్లో సాయంత్రం ఆరు గంటల వరకు క్యూలైన్లు కొనసాగాయి. ఆరుగంటల సమయంలో పోలింగ్ కేంద్రానికి చేరుకున్న ఓటర్లందరికీ ఓటు వేసే అవకాశం కల్పించాలని ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. దీనితో పోలింగ్ కేంద్రానికి చేరుకున్న ఓటర్లతో పోలింగ్ కొనసాగించారు. దీనితో రాత్రి పొద్దుపోయేవరకు పోలింగ్ జరిగింది.

# సిబిఎస్ఇ ఫలితాలు విడుదల

>> తరగతి ఫలితాలను ప్రకటించగా.. సాయంత్రం 10వ తరగతి ఫలితాలను విడుదల చేశారు. 10వ తరగతిలో 93.60 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత సాధించిన వారిలో 2.12 లక్షల మందికి 90 శాతం కంటే ఎక్కువ మార్కులు వచ్చాయి. 47,983 మందికి 95 శాతానికి పైగా స్కోరన సాధించారు. అత్యధికంగా తిరువనంతపురంలో 99.75 శాతం, విజయవాడలో 99.60 శాతం, చెన్నైలో 99.30 శాతం, బెంగళూరులో 99.26 శాతం ఉత్తీర్ణత నమోదైంది. సిబిఎస్ఇ 10వ తరగతి పరీక్షలు ఈ ఏడాది ఫిబ్రవరి 15 నుంచి మార్చి 13వ తేది వరకు నిర్వహించారు.

**12వ తరగతిలో 87.98 శాతం ఉత్తీర్ణత**

సీబీఎస్ఈ 12వ తరగతి వార్షిక పరీక్షల ఫలితాల్లో 87.98 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత సాధించిన వారిలో 91.52 శాతం అమ్మాయిలు ఉండగా.. 85.12 శాతం మంది బాలురు ఉన్నారు. పాసైన వారిలో 1.16 లక్షల మంది విద్యార్థులు 90 శాతం కంటే ఎక్కువ మార్కులు సాధించారు. 24,068 మంది విద్యార్థులు 95 శాతానికి పైగా స్కోర్ సాధించారు. ఇక 12వ తరగతిలోనూ తిరువనంతపురం మొదటి స్థానంలో నిలిచింది. తిరువనంతపురంలో 99.91 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. విజయవాడలో 99.04 శాతం, చెన్నైలో 98.47 శాతం, బెంగళూరులో 96.95 శాతం ఉత్తీర్ణత నమోదైనట్టు సిబిఎస్ఇ బోర్డు ప్రకటించింది. సిబిఎస్ఇ 12వ తరగతి వార్షిక పరీక్షలను ఫిబ్రవరి 15 నుంచి ఏప్రిల్ 2వ తేది వరకు నిర్వహించారు.

# మాదే: సిఎం జగన్

>> వివరించానన్నారు. తాను నేరుగా ప్రజల మధ్యకు వెళ్ళినప్పుడు.చేసిన పనులు చెప్పినప్పుడు వారు విశ్వసించారన్నారు.వారి మన్ననలు,దేవుని దయతో ఈ ఎన్నికల్లో విజయం సాధిస్తానన్నారు. పోలింగ్ జరిగిన అన్ని చోట్ల నుంచి పాజిటివ్ నివేదికలు వస్తున్నాయన్నారు.ఈ సమయంలో కూడా ప్రజలను మభ్యపెట్టడానికి చంద్రబాబు, ఆయన దత్తపుత్రుడు ప్రయత్నిస్తున్నారన్నారు.వారి మైండ్ గేమ్‌లకు కాలం చెల్లిందన్నారు. ప్రజలు తనతో ఉన్నారన్నారు.

రాష్ట్రంలో అభివృద్ధి రీత్యా పునరేకిరణ అంశానికి కట్టుబడి ఉంటానన్నారు.దేవుని చల్లని దీవెనతో తాను అధికారంలోకి వస్తానన్నారు.పులివెందుల నుంచి పోటీ చేస్తున్న సీఎం జగన్ తన సతీమణితో కలిసి అక్కడ తన ఓటు హక్కును వినియోగించు కున్నారన్నారు.

# 11 మంది మృతి

>> ఎస్పి వివరించారు. కాల్పులు విరమించిన తర్వాత ఒక పురుషుడు, ఇద్దరు మహిళా మావోయిస్టుల మృతదేహాలె స్పాట్‌నుంచి రికవరీచేసుకున్నట్లు తెలిపారు. వారిలో పరిమిలి దళం ఇన్‌ఛార్జి కమాండర్ వాసుకూడా ఉన్నట్లు చెప్పారు. ఎకె47 రైఫిల్, కార్బైన్, ఇన్సాస్ రైఫిల్, మావోయిస్టుసాహిత్యం వంటివి స్పాట్‌లో లభించాయి. మావోయిస్టులు మార్చి జూన్‌మధ్య కాలంలో తమ కేడర్‌ను పటిష్టం చేసి శక్తివంతం అయ్యేందుకుగాను భారీ దాడులు నిర్వహించేం దుకు పథకం వేసారు. గ్రీన్‌కవర్ ఆసరగాచేసుకుని అటవీప్రాంతాల్లో మాటువేసిదా డులకు పాల్పడుతున్నారని ఎస్పీ నీలోత్పల్ తెలిపారు.

**ఛత్తీస్‌ఘడ్ ఎన్‌కౌంటర్‌లో ఎనిమిది మంది మృతి**

ఛత్తీస్‌గడ్‌లోకొనసాగుతున్న మావోయిస్టు గాలింపు చర్యల్లో భాగంగా సోమవారం సెమ్రా ప్రాంతంలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎదురుదాడుల్లో ఎనిమిది మంది మావోయిస్టులు మృతిచెందినట్లు తేలింది. సుక్మాజిల్లా బోటెతెంగో ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో భద్రతాదళాలు అక్కడికి వెళ్లి స్థానిక పోలీసులతో కూంబింగ్ నిర్వహించాయి.

మావోయిస్టులు తారసపడటం ప్రత్యేక టీమ్‌ను చూడగానే కాల్పులు జరిపారని, ప్రతిఘటించేందుకు జరిపిన కాల్పుల్లో ఎనిమిది మంది మరణించినట్లు చెపుతున్నారు. అయితే ఇంకా కొనసాగుతున్న ఎదురుకాల్పులు మరికొంతమంది హతమయ్యే అవకాశం ఉన్నట్లు చెపుతున్నారు. ఘటనా ప్రాంతంలోపోలీసులు భారీ ఆయుధ డంప్‌ను స్వాధీనంచేసుకున్నారు.

# రీపోలింగ్ అవసరంలేదు..

>> సమగ్రనోట్ ఇస్తామన్నారు.ఓటరు జాబితా విషయంలో ఈ సారి ఎటువంటి ఫిర్యాదులు లేవని సీఈవో ముఖేష్‌కుమార్‌మీనా స్పష్టం చేసారు. ఇవిఎంలకు సంబంధించి కొన్ని సమస్యలు వచ్చాయి.275 బీయూలు,217 సీయూలు,600ల వీవీ ప్యాట్‌లకు సంబంధించి సమస్యలు తలెత్తాయి. పోలింగ్ కేంద్రాలు వద్ద 20వేల యంత్రాలు అదనంగా ఉంచామన్నారు.మాచర్ల కేంద్రంలో ఈవీఎంలు దెబ్బతిన్నాయి. ఇంజినీర్లు యంత్రాలను పరిశీలించి,డేటా వస్తుందని చెప్పారు.ఇదే నియోజకవర్గంలో 8 కేంద్రాల్లో మార్చి మళ్ళీ పోలింగ్ నిర్వహించామన్నారు.ఇక ఆ రోజు పోలింగ్ గడువు ఆరుగంటల తరువాత కుడా 3500ల పోలింగ్ కేంద్రాల వద్ద అప్పటికి క్యూలైనుల్లో ఉన్నవారికి ఓటు వేసేందుకు వీలు కల్పించామన్నారు.అందువలన ఈ కేంద్రాల్లో రాత్రి 10గంటలకు దాటినా పోలింగ్ జరిగే అవకాశం ఉందన్నారు.

**తెనాలిఎమ్మెల్యే అన్నాబత్తునిపై చర్యలు తీసుకున్నాం**

తెనాలి ఎంఎల్ఎ అన్నాబత్తుని శివనాగేశ్వరరావు ఓటరుపై చేయిచేసుకున్న ఫిర్యాదుపై విచారించి ఆయనపై చర్యలు తీసుకున్నట్లు సిఇఒ మీనా తెలిపారు.పోలింగ్ పూర్తయ్యే వరకు ఎమ్మెల్యే శివకుమార్‌ను గృహనిర్బంధంలో ఉంచాలని ఆదేశించామన్నారు. తెనాలిలో ఒక పోలింగ్ బూత్‌లోకి ఎంఎల్ఏ వెళ్తుండగా,క్యూలైన్‌లో ఉన్న గొట్టిముక్క సుధాకర్ అభ్యంతరం తెలిపారు.అతని అన్నాబత్తుని చేయి చేసుకున్నారు.ఓటరు ఆయనను తిరిగి కొట్టారు.ఈ వీడియో బాగా వైరల్ కావడంతో ఇసి స్పందించి,ఎంఎల్ఏపై చర్యలకు ఆదేశించింది.

## వారం - వర్జ్యం

తేది : 14-05-2024, మంగళవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
సప్తమి తె.4.20, పుష్యమి మ.1.04,
వర్జ్యం రా.3.07-4.52
దు.ఉ.8.19-9.11, 2) రా.11.50-12.42
శుభసమయం ఉ.6.14-7.57,
సా.6.39-7.37
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం** : సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. ముఖ్యమైన వ్యక్తులను కలుసుకుంటారు.

**వృషభం** : దూరపు బంధువులతో ఏర్పడిన విభేదాలు పరిష్కారమవుతాయి. ఋణాలు కొంత వరకు తీరుస్తారు.

**మిథునం**: బంధుమిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. తగాదాలకు దూరంగా వుండడం మంచిది.

**కర్కాటకం** : ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు ఆకస్మిక ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.

**సింహం** : దీర్ఘకాలిక సమస్యలు తీరి ప్రశాంతత పొందుతారు.వస్త్రాలు, వాహనాలు కొనుగోలు చేస్తారు.

**కన్య** : దగ్గర వ్యక్తులు కీలక విషయంలో సహకరిస్తారు. సమస్యలు చాలా వరకు పరిష్కారమవుతాయి.

**తుల** : స్నేహ పరిచయ బాంధవ్యాలు మెరుగుపడతాయి. కుటుంబ సభ్యులతో కొన్ని ముఖ్య విషయాలు చర్చిస్తారు.

**వృశ్చికం**: ఉద్యోగులకు పదోన్నతులు లభిస్తాయి. ఆర్థిక పరిస్థితి సంతృప్తి కరంగా వుంటుంది.

**ధనుస్సు**: దేవాలయ సందర్శనం చేసుకుంటారు. క్రీడల యందు ఆసక్తి కలిగివుంటారు.

**మకరం** :ఆర్థిక సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. తగాదాలకు దూరంగా వుండండి.

**కుంభం** : వృత్తి వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ధనలాభం పొందుతారు.

**మీనం** : ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. వివాదాలకు దూరంగా వుండండి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోరి, హైదరాబాద్

### SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:13/05/24

| DAY - SINGAM SERIES Dr No:239 | DAY - KUIL SERIES Dr No:239 |
|---|---|
| 1st Prize Rs.100000/- 475985 | 1st Prize Rs.100000/- 236627 |
| 2nd Prize Rs.7000/- 58048 | 2nd Prize Rs.7000/- 08110 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02192 07586 14317 19948 29542 | 07658 12976 42651 49296 61236 |
| 57862 71833 81480 85964 90363 | 75206 76429 81226 84372 94857 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0750 2129 3236 4202 6080 7199 7329 | 0930 1228 6487 7037 7101 7768 8284 |
| 7607 7660 7667 | 8630 9319 9866 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1309 3355 3503 3802 4284 4505 4531 | 0812 1616 1625 2590 3724 3839 4964 |
| 4866 7708 7742 | 6597 7187 7774 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0099 2033 3382 4976 6065 8186 9356 | 0141 1677 3468 4837 6339 7411 9204 |
| 0173 2066 3414 5106 6312 8204 9470 | 0181 1789 3497 4849 6425 7544 9362 |
| 0214 2232 3545 5160 6393 8309 9534 | 0206 1794 3620 5003 6452 7580 9387 |
| 0215 2270 3564 5168 6406 8337 9555 | 0223 1813 3670 5062 6502 7594 9596 |
| 0472 2392 3618 5247 7152 8351 9561 | 0340 1904 3723 5110 6591 7643 9615 |
| 0495 2416 3697 5251 7187 8482 9831 | 0343 2009 3755 5143 6613 7843 9689 |
| 0704 2463 3733 5350 7219 8649 9867 | 0351 2017 3782 5247 6616 7890 9701 |
| 0717 2566 3833 5477 7231 8705 9962 | 0399 2041 3802 5381 6691 8278 9728 |
| 1006 2593 4011 5521 7280 8828 9966 | 0595 2060 3837 5607 6788 8389 9759 |
| 1008 2637 4294 5596 7470 8894 9980 | 0650 2300 3870 5726 6875 8493 9979 |
| 1307 2647 4475 5627 7529 8902 | 1052 2644 3980 5895 6958 8496 |
| 1447 2933 4575 5673 7622 8915 | 1134 2663 4417 5900 6979 8707 |
| 1557 2994 4781 5899 7704 8923 | 1201 2740 4503 5982 7055 9040 |
| 1578 3219 4789 5994 7793 9002 | 1371 2978 4732 6130 7212 9084 |
| 1724 3264 4938 6036 7935 9216 | 1489 3337 4757 6242 7391 9096 |

### ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:13/05/24

| DAY - ROSA SERIES Dr No:239 | DAY - DEAR SERIES Dr No:239 |
|---|---|
| 1st Prize Rs.100000/- 571432 | 1st Prize Rs.100000/- 742318 |
| 2nd Prize Rs.7000/- 51777 | 2nd Prize Rs.7000/- 61261 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01258 03319 03665 42538 44972 | 00047 14951 18035 25932 26630 |
| 76981 79474 82114 83107 90858 | 27677 49813 64501 64535 80406 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0689 1758 2145 2945 3039 3418 5168 | 0879 2435 4182 4639 5094 5266 5518 |
| 6571 7903 9575 | 5877 7108 8782 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0647 2645 3846 4670 5997 7417 7805 | 0128 1410 1533 3008 3414 4077 4210 |
| 8894 8911 9182 | 5810 8934 9876 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0258 1797 2967 4198 5702 7758 9036 | 0062 1634 3054 4797 6204 7759 9038 |
| 0283 1928 3038 4228 5727 7823 9157 | 0071 1680 3136 4870 6506 7853 9213 |
| 0294 2001 3089 4230 6071 7997 9190 | 0078 1920 3826 5090 6555 7856 9294 |
| 0535 2152 3122 4601 6096 8010 9211 | 0232 1943 3828 5351 6640 7874 9363 |
| 0538 2159 3211 4655 6156 8060 9237 | 0444 1957 3989 5354 6962 7914 9474 |
| 0773 2222 3284 4926 6344 8194 9382 | 0500 1965 4003 5422 7089 7942 9490 |
| 0818 2417 3348 5005 6424 8302 9788 | 0804 1970 4009 5617 7241 8281 9543 |
| 0832 2438 3489 5017 6521 8312 9925 | 0877 2352 4162 5748 7310 8283 9641 |
| 0847 2478 3507 5144 6938 8327 9957 | 0881 2609 4231 5770 7322 8343 9657 |
| 0984 2526 3698 5227 7135 8387 9998 | 0898 2689 4432 5874 7343 8344 9820 |
| 1103 2591 3713 5238 7366 8406 | 0915 2776 4456 5909 7455 8698 |
| 1162 2664 3736 5278 7425 8507 | 1084 2823 4505 5962 7483 8857 |
| 1230 2666 3950 5427 7599 8618 | 1179 2860 4710 5994 7530 8865 |
| 1246 2908 4143 5617 7632 8703 | 1337 2891 4769 6071 7574 8970 |
| 1676 2930 4186 5678 7639 8941 | 1592 2929 4791 6091 7710 8997 |

### THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:13/05/24

| DAY - THANGAM SERIES Dr No:239 | DAY - VAIRAM SERIES Dr No:98 |
|---|---|
| 1st Prize Rs.100000/- 968404 | 1st Prize Rs.50000/- 139279 |
| 2nd Prize Rs.7000/- 78846 | 2nd Prize Rs.7000/- 85657 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10859 27083 39046 52128 56158 | 04026 08581 21693 23816 28907 |
| 58024 75994 91363 91957 92136 | 36927 37997 57371 64251 77553 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0557 2044 5523 8098 8154 8205 8333 | 0493 2455 4335 5541 6094 6422 8351 |
| 8674 9148 9646 | 8390 8482 8484 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0281 0822 2106 2958 3148 3529 3999 | 0049 0484 0815 5329 5476 6889 7106 |
| 6861 9247 9704 | 8914 9007 9900 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0215 1464 3118 4121 5261 7391 8112 | 0005 1572 3022 4675 6140 7951 9351 |
| 0385 1477 3119 4133 5448 7460 8239 | 0079 1829 3083 4819 6224 8034 9388 |
| 0480 1509 3172 4173 5550 7561 8313 | 0129 1879 3229 4824 6274 8047 9458 |
| 0722 1532 3181 4216 5558 7599 8628 | 0140 1898 3466 4888 6295 8056 9472 |
| 0830 1577 3221 4270 6067 7631 8629 | 0266 1917 3468 5093 6455 8075 9589 |
| 0907 1975 3254 4347 6181 7700 9245 | 0275 2055 3681 5137 6672 8109 9615 |
| 0919 2025 3362 4375 6205 7756 9402 | 0507 2071 3891 5192 6773 8204 9806 |
| 0920 2166 3438 4576 6262 7796 9686 | 0542 2546 3980 5413 6934 8207 9851 |
| 1006 2320 3454 4635 6439 7797 9745 | 0652 2549 4056 5551 7120 8263 9876 |
| 1026 2734 3480 4653 6751 7865 9770 | 0654 2628 4081 5640 7205 8407 9895 |
| 1029 2786 3520 4848 6803 7911 | 1014 2754 4425 5652 7258 8591 |
| 1046 2812 3627 5067 6858 7929 | 1084 2770 4437 5849 7332 8603 |
| 1089 3008 3869 5080 7228 7930 | 1223 2788 4513 5949 7504 9174 |
| 1096 3071 3997 5148 7350 7989 | 1225 2951 4528 6066 7668 9187 |
| 1210 3092 4025 5223 7351 8104 | 1400 2973 4554 6119 7919 9188 |

### NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:13/05/24

| DAY - NALLANERAM SERIES Dr No:239 | DAY - MANI SERIES Dr No:98 |
|---|---|
| 1st Prize Rs.50000/- 644341 | 1st Prize Rs.50000/- 417526 |
| 2nd Prize Rs.7000/- 99113 | 2nd Prize Rs.7000/- 65081 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03164 17932 18831 25094 27943 | 07866 12798 40069 40103 42919 |
| 42288 67218 74884 94292 98637 | 66550 73319 75906 76701 81309 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 3054 3066 3525 3819 4339 4345 5207 | 0124 0723 2035 2609 4043 5882 5971 |
| 5909 6502 8218 | 6091 9336 9340 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0087 0826 1996 2532 3736 4346 5255 | 0968 1316 1992 2849 2923 4783 6607 |
| 6408 7723 9334 | 6928 7568 9970 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0026 1546 3334 4738 6503 7351 9125 | 0174 1473 2735 4321 6278 7735 9096 |
| 0133 1627 3466 5103 6504 7474 9130 | 0393 1609 2816 4483 6320 7844 9132 |
| 0134 1665 3545 5127 6567 7603 9531 | 0450 1660 2907 4575 6450 7921 9181 |
| 0265 1673 3555 5301 6615 7608 9642 | 0560 2030 2931 4786 6463 7986 9294 |
| 0426 2015 3642 5351 6622 7631 9662 | 0625 2156 3017 4929 6486 8064 9297 |
| 0427 2174 3726 5622 6651 7818 9715 | 0658 2172 3290 4977 6714 8085 9391 |
| 0513 2389 3756 5628 6848 7948 9793 | 0711 2221 3426 5436 6779 8151 9595 |
| 0605 2742 3848 5679 6870 8004 9795 | 0782 2239 3434 5546 6828 8328 9678 |
| 0757 2867 3962 5736 6907 8137 9805 | 0866 2332 3941 5705 6877 8419 9739 |
| 0932 2877 3985 5953 6922 8203 9924 | 0917 2338 3956 5805 6975 8480 9802 |
| 0999 3185 4325 5999 7025 8362 | 0924 2376 4024 5837 7021 8715 |
| 1026 3187 4382 6103 7075 8602 | 1068 2389 4053 5959 7046 8904 |
| 1066 3219 4579 6350 7124 8727 | 1109 2398 4056 6056 7080 8939 |
| 1089 3327 4652 6462 7201 8761 | 1325 2617 4166 6110 7127 9087 |
| 1349 3329 4657 6501 7282 9046 | 1379 2659 4174 6244 7310 9093 |

### KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:13/05/24

| DAY - KUMARAN SERIES Dr No:239 | DAY - VISHNU SERIES Dr No:239 |
|---|---|
| 1st Prize Rs.50000/- 784893 | 1st Prize Rs.50000/- 334549 |
| 2nd Prize Rs.7000/- 49203 | 2nd Prize Rs.7000/- 73859 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00720 04197 06698 50173 51538 | 04299 24165 34443 37308 49050 |
| 52563 82276 86915 94582 94679 | 60491 65470 67815 74189 88496 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0061 0630 3117 3936 4400 4999 5504 | 1269 2207 2417 3350 6615 7365 8765 |
| 5794 6429 9062 | 9015 9206 9282 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0005 0479 1785 4224 4577 5069 5360 | 0014 0802 1863 2203 2662 2887 3723 |
| 5536 7983 9045 | 5610 6682 8593 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0212 1684 2706 4952 6255 7574 8955 | 0054 1180 1973 3835 5619 7575 9399 |
| 0218 1705 2799 5057 6300 7664 9150 | 0122 1247 2073 4046 5809 7602 9409 |
| 0237 1715 2936 5084 6311 7835 9211 | 0220 1266 2102 4125 5942 7614 9426 |
| 0335 1728 3010 5102 6346 7836 9220 | 0274 1282 2124 4414 5977 7884 9467 |
| 0351 1805 3049 5155 6537 8017 9228 | 0279 1412 2320 4582 6119 7960 9478 |
| 0448 1909 3053 5433 6555 8047 9251 | 0334 1424 2421 4681 6128 8316 9648 |
| 0482 2052 3389 5465 6608 8126 9653 | 0390 1451 2533 4686 6175 8320 9721 |
| 0707 2509 3763 5492 6626 8169 9726 | 0693 1467 2573 4747 6279 8503 9940 |
| 0879 2564 3810 5641 6970 8309 9811 | 0721 1515 2606 4905 6429 8510 9963 |
| 0885 2597 3989 5713 7038 8352 9977 | 0752 1538 2608 4991 6616 8573 9980 |
| 1160 2635 4138 5833 7117 8392 | 0816 1563 2630 4994 6745 8699 |
| 1226 2636 4251 5903 7119 8753 | 0823 1677 2925 5097 6904 8753 |
| 1246 2670 4310 5981 7159 8802 | 0841 1782 3284 5201 6950 8760 |
| 1576 2683 4341 6071 7294 8852 | 1106 1923 3351 5478 7363 8938 |
| 1604 2695 4738 6079 7438 8889 | 1174 1966 3380 5479 7553 9371 |

### SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:13/05/24

| DAY - SWARNALAXMI SERIES Dr No:239 | DAY - LION SERIES Dr No:98 |
|---|---|
| 1st Prize Rs.50000/- 831857 | 1st Prize Rs.50000/- 574999 |
| 2nd Prize Rs.7000/- 93728 | 2nd Prize Rs.7000/- 24845 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14632 27389 35480 48797 53637 | 14762 28906 35486 48568 57657 |
| 62935 69638 74412 89505 96461 | 61154 71846 84930 88535 93578 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0246 0847 3199 3311 5511 5530 5601 | 0301 1339 2264 2416 3372 3389 3721 |
| 5785 6090 8432 | 4987 5033 6482 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0562 1123 1414 2897 3051 5843 7504 | 1295 2306 3420 4806 5055 5363 6202 |
| 9261 9558 9795 | 7202 7592 9812 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0058 1588 3042 4912 6499 7514 9101 | 0252 1642 2680 3964 5706 6837 8801 |
| 0084 1764 3075 4921 6527 7631 9463 | 0295 1947 2689 4000 5949 6970 8871 |
| 0366 1878 3376 4984 6551 7664 9584 | 0296 2051 2764 4045 5997 7096 8931 |
| 0408 1951 3791 5073 6644 7672 9629 | 0329 2103 2896 4326 6057 7218 8966 |
| 0548 1967 3808 5189 6665 8008 9661 | 0334 2105 2950 4389 6099 7349 9095 |
| 0603 1995 4141 5358 6810 8041 9704 | 0597 2123 2960 4465 6122 7570 9159 |
| 0941 2322 4320 5377 6883 8115 9814 | 0831 2194 2997 4478 6248 7640 9245 |
| 1019 2465 4411 5749 6979 8445 9900 | 0899 2295 3064 4678 6275 7729 9443 |
| 1043 2488 4492 5756 6983 8548 9913 | 0992 2413 3109 4805 6304 7803 9561 |
| 1054 2572 4535 5769 7005 8555 9925 | 1000 2460 3134 4844 6332 7807 9682 |
| 1073 2588 4678 5837 7305 8590 | 1185 2549 3183 5038 6594 7870 |
| 1085 2708 4734 5894 7321 8645 | 1197 2575 3352 5171 6606 8038 |
| 1238 2809 4844 5928 7344 8710 | 1222 2603 3867 5264 6654 8353 |
| 1386 2951 4845 6081 7357 8963 | 1291 2656 3936 5309 6689 8571 |
| 1390 3019 4866 6150 7508 8987 | 1299 2675 3952 5332 6784 8598 |

14-5pg3exHNWMJQEf.qxd:14-5pg3exHNWMJQEf.qxd 1/1/02 6:17 AM Page 1




రాజంపేట పార్లమెంటు అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు


ఓటు వేసిన నాదెండ్ల మనోహర్


ఓటు వేస్తున్న విజయసాయి రెడ్డి


ఓటు వేసిన వైఎస్ భారతి

# తిరుపతి జిల్లాలో దొంగ ఓటర్ల కలకలం

## వైఎస్సార్సీ, టిడిపి మధ్య ఉద్రిక్తత

## ఆర్‌సిపురం మండలం బ్రాహ్మణకాలువలో గాల్లోకి పోలీసు కాల్పులు


దొంగ ఓట్లు వేయడానికి వచ్చిన వారిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

**తిరుపతి,మే 13ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి జిల్లా వ్యాప్తంగా సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ దొంగ ఓటర్ల కలకలం రేకెత్తించడం తప్ప 7 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధి లోప్రశాంతంగాముగిసింది.సాయంత్రం 6గంటలవరకు పోలింగ్ కేంద్రాల్లో క్యూలో నిల బడిన ఓటర్లందరికీ రాత్రి 8గంటల వరకు ఓటింగ్ ప్రక్రియ కొనసాగింది. ఉదయం 7గంటలకుప్రారంభమైనఎన్నికల ఓటింగ్ సరళి ఒకటిరెండు పోలింగ్ కేంద్రాల్లో ఇవిఎంలు మొరాయించడం తప్ప మిగిలిన అన్ని చోట్ల సకాలంలో ఓటింగ్ మొదలైంది. ఉదయం 6గంటలకే క్యూలో నిలబడిన ఓటర్లు పోలింగ్ ప్రక్రియ మొదలవడంతో ఓటు హక్కు వినియోగించుకున్నారు. తిరుపతి జిల్లా అంతటా పూర్తిస్థాయిలో భారీగా పోలీసుబలగాలు మోహరింపజేసి, భద్రత కల్పించడంతో అంతా ప్రశాంతంగా ముగిసింది.సాయంత్రం 6గంటల సమ యానికి తిరుపతి జిల్లాలో 65శాతం పోలింగ్ నమోదైంది. తిరుపతి జిల్లాలోని తిరుపతి, శ్రీకాళహస్తి, వెంకటగిరి, గూడూరు, సూళ్ళూరుపేట, సత్యవేడు,చంద్రగిరి నియోజక వర్గాల్లోని అనేకపోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు సాయంత్రం 6గంటలకు కూడాబారులుతీరి వున్నారు. రాత్రి వరకు పోలింగ్ చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా 2,140పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి, 1,461 పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్‌తో నడిచాయి. తిరుపతిజిల్లాలో పట్టణ ప్రాంతాల్లోనే గాక గ్రామీణ ప్రాంతాల్లోనూ ఈ సారి ఓటర్లు ఎంతో ఉత్సాహంతో ఉదయం నుండి ఓటు వేయడానికి ఉత్సాహం చూపారు.రాష్ట్రంలోనే తిరుపతి అసెంబ్లీకి అత్యధికంగా 46మంది అభ్యర్థులు పోటీలో ఉండటంతో ఓటర్లు కూడా తమ అభ్యర్థికి ఓటు వేసేందుకు కొంత సమయం పట్టింది.తిరుపతి జిల్లాలో 18,12,980మంది ఓటర్లు ఉండగా ఇటీవలకొత్తగా 41,993మంది యువత ఓటు హక్కు ఏర్పరచు కున్నారు. తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం 3,02,503 మంది ఓటర్లు, శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 2,48,536మంది ఓటర్లు, వెంకటగిరి నియోజకవర్గంలో మొత్తం 2,43,582 మందిఓటర్లు, గూడూరు నియోజక వర్గంలో మొత్తం 2,45,205మంది ఓటర్లు, సూళ్ళూరుపేట నియోజకవర్గంలో 2,42,610 మంది ఓటర్లు ,చంద్రగిరి నియోజక వర్గంలో 3,155,159మంది ఓటర్లు,సత్యవేడు నియోజక వర్గంలో 2,15,385మంది ఓటర్లు ఉన్నారు.

**ఉత్సాహంగా ఓటేసిన ఓటర్లు:**
తిరుపతి జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవరా ల్లోని పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 7గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు ఓటర్లు ఉత్సాహంతో వచ్చి ఓటు వేయడం కనిపించింది. ఉదయం పోలింగ్ ప్రారంభమైన గంటసమయంలో 2శాతంఓటింగ్ నమోదైంది.ఉదయం 9గంటలసమయానికి తిరుపతి అసెంబ్లీలో 10.15శాతం,శ్రీకాళహస్తి8.2శాతం,వెంకటగిరి10 .శాతం, గూడూరు 4.67 శాతం,సూళ్ళూరుపేట 10.25శాతం,చంద్రగిరి 11.1శాతం ఓటింగ్ నమోదైంది. మధ్యాహ్నం 1గంటసమయానికి తిరుపతిలో 30.34శాతం, శ్రీకాళహస్తి 46.85, వెంటకగిరి41.14శాతం,గూడూరు35.66,సూళ ్ళూరుపేట 41.12, చంద్రగిరి 44.83,సత్యవేడు 33.75 శాతం ఓటింగ్ నమోదైంది.
కాగా సాయంత్రం 5గంటలవరకు తిరుపతి పార్లమెంట్‌కు 65.91శాతం ఓట్లు నమోద య్యాయి. ఇకతిరుపతిఅసెంబ్లీకి 52.37శాతం, వెంకటగిరి 69.2శాతం, శ్రీకాళహస్తి 72.34 శాతం, గూడూరు 63.56శాతం, చంద్రగిరి 70.9శాతం, సత్యవేడు అసెంబ్లీకి 65.34శాతం ఓటింగ్ నమోదైంది. తిరుపతి జిల్లాలో 65.88 శాతంకాగా పోలింగ్ ప్రక్రియ ముగిసే సమాయానికి 69శాతం ఓట్లు పోలైనట్లు తెలుస్తోంది.

**వైఎస్సార్సీ దొంగ ఓటర్లతో గందరగోళం:**
తిరుపతి జిల్లాలో పూర్తిస్థాయిలో ప్రశాంతంగా జరిగిన ఎన్నికల పోలింగ్ తిరుపతి నగరంలోని జీవకోన, దొడ్డాపురంవీధి, కెటిరోడ్డులోని ఓరియంటల్ కళాశాల పోలింగ్ కేంద్రం, సుంద రయ్యనగర్, దొడ్డాపురం వీధి,పల్లెవీధిలోని పోలింగ్ కేంద్రాల్లో దొంగ ఓట్లు వేయడానికి వచ్చిన వారిని టిడిపి, జనసేన,బిజెపి కూటమి నాయకులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. బిఎస్ఎఫ్ బలగాలు వారికి తగిన రీతిలో గుణపాఠం చెప్పారు. తిరుపతి కరణాల వీధిలో వైకాపాకు ఓటు వేయాలని కోరుతూ ఏర్పాటు చేసిన ఓ ఫ్లెక్సీని తొలగించాలని ఎన్డీఏ కూటమి ఎన్నికల అధికారులకు ఫిర్యాదుచేయగా,దానిని తొలగించారు. కాగా తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గంలోని ఆర్‌సిపురం మండలం బ్రాహ్మణకాలువ పోలింగ్ కేంద్రంలో దొంగ ఓట్లు వేయడానికి వచ్చిన కొందరు వైసిపి వారిని పట్టుకున్నారు. టిడిపి కార్యకర్తలు పట్టుకున్నారనే నెపంతో అక్కడ ఇరువర్గాల మధ్య ఉద్రిక్తత చోటు చేసుకుంది. చివరకు సిఆర్‌పిఎఫ్ బలగాలు కలుగజేసుకుని ఇరువర్గాలను తరిమేయడానికి గాల్లోకి కాల్పులుజరిపారు.దీంతోపూర్తిగా పోలీసులు మోహరించారు. తిరుపతినగరంలో కూడావైసిపినాయకులు దొంగఓట్లకు ప్రయత్నించడంతో కూటమి నేతలు అడ్డుకున్నారు.

## ఓటుహక్కు వినియోగించుకున్న సిఎం దంపతులు

### ఇడుపులపాయలో ఓటువేసిన షర్మిల, కసనూరులో బిటెక్ రవి


కసనూరులో ఓటువేసిన బిటెక్‌రవి

**పులివెందుల, మే 13, ప్రభాతవార్త :** పులివెందుల నియోజకవర్గంలో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి, ఆయన సతీమణి వైఎస్ భారతిరెడ్డిలు బాకరాపురంలోని 138వ పోలింగ్ కేంద్రంలో తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఎపి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిళరెడ్డి ఇడుపులపాయలోని 268వ పోలింగ్ కేంద్రంలో, టిడిపిఅభ్యర్థి బిటెక్ రవి సింహాద్రిపురం మండలంలోని కసనూరులో వారి వారి అమూల్యమైన ఓటుహక్కును వినియోగించుకున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్వస్థలం పులివెందులలో ఓటువేశారు. ఆ సమయంలో క్యూలో నిల్చున్న ఓటర్లను ఆయన అభివాదం చేశారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ ఓటర్లంతా తప్పనిసరిగా ఓటింగ్‌లో పాల్గొనాలని కోరారు. మరోవైపు ఆయన సతీమణి వైఎస్ భారతి అక్కడ ఉన్న చిన్నారులు, అభిమానులతో ఫోటోలు దిగి సందడి చేశారు. అనంతరం హెలికాప్టర్ ద్వారా బయలుదేరి గన్నవరం వెళ్లారు. అలాగే వైఎస్ఆర్‌సీపీ కడప పార్లమెంట్ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, వైఎస్ భాస్కర్‌రెడ్డి, వైఎస్ కుటుంబ సభ్యులు, పలువురు ప్రముఖులు వారి ఓటుహక్కును వినియోగించుకున్నారు. వైఎస్‌షర్మిళ, బిటెక్ రవిలు నియోజక వర్గ వ్యాప్తంగా అన్ని పోలింగ్ కేంద్రాలలో జరుగుతున్న ఎన్నికల సరళిని పరిశీలించారు.

## గుడివాడలో 75.40 % పోలింగ్!



గుడివాడలో ఓటు వేస్తున్న కొడాలి నాని

**గుడివాడ, మే 13 ప్రభాతవార్త:** గుడివాడల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఉదయం 7గంటల నుండి ఓటర్లు పోలింగ్ స్టేషన్‌ల వద్ద బారులు తీరారు. ఎన్నికల సంఘం నిబంధనలు ప్రకారం 6గంటలలోపు పోలింగ్ కేంద్రం క్యూలైన్లలో ఉన్న ప్రతి ఒక్కరికి ఓటు వేసే అవకాశం కల్పిస్తామని ఎన్నికల అధికారులు వెల్లడించారు. కూటమి అభ్యర్థి వెలిగండ్ల రాము గుడివాడ టౌన్ హైస్కూల్ 63వ నెంబర్ పోలింగ్ బూత్‌లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. పలు పోలింగ్ బూత్ లలో ఓటింగ్ సడలిని పరిశీలించారు. అలాగే వైఎస్సార్సీపీ అభ్యర్థి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) గుడివాడ రాజేంద్రనగర్ 64వ నెంబర్ పోలింగ్ బూత్‌లో కుటుంబ సమేతంగా ఓటు హక్కును వినియోగించుకు న్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికల పోలింగ్‌లో ఎక్కువశాతం మహిళలు పాల్గొన్నారు.

## నెల్లూరులో ఓటు వేసిన విజయసాయిరెడ్డి

**నెల్లూరు రూరల్, మే 13, ప్రభాతవార్త:** రూరల్ నియోజకవర్గం కొండయపాలెం, 191 పోలింగ్ కేంద్రంలో కుటుంబ సభ్యులతో కలిసి నెల్లూరు వైఎస్సార్సీ ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే అతనితో పాటుగా ఆయన సతీమణి సునంద రెడ్డి, కుమార్తె నేహారెడ్డి, తల్లి సుజాతమ్మ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ఓటు వేసిన విపిఆర్ దంపతులు


**నెల్లూరు, మే 13, ప్రభాతవార్త- వైద్యం :** నగరంలో ఉన్న ఎస్ఆర్‌కె స్కూల్ పోటింగ్ బూత్‌లో రాజ్యసభ సభ్యుడు, తెలుగుదేశం పార్టీ నెల్లూరు ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన మితి మీరి పోయిందని, ఈ తరుణంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాల్సిన సమయం అసన్నమైందన్నారు. రాష్ట్రంలో రామరాజ్యం కావాలంటే అది టిడిపికే సాధ్యమవుతుందన్నారు. ప్రతిఒక్కరూ బాధ్యతగా తమ ఓటు వేసి రామరాజ్యానికి స్వాగతంపలకాలని కోరారు.

## పల్లంలో టిడిపి, వైఎస్సార్సీ వర్గాల కొట్లాట, గాయాలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 13, ప్రభాతవార్త :** సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సందర్భంగా చెదురుముదురు సంఘటనలు చోటుచేసుకున్నాయి. ముమ్మిడివరం నియోజక వర్గం పల్లంలో టిడిపి, వైసిపి వర్గాల కొట్లాటకు దారితీసింది. ప్రత్యర్థి పార్టీకి మద్దతుగా నిలిచారంటూ రాళ్లతో దాడికి పాల్పడ్డారు. పలువురు గాయపడ్డారు. విషయం తెలిసి పోలీసు బలగాలు హుటాహుటీన చేరుకుని ఇరువర్గాలను చెదరగొట్టారు. నియోజకవర్గంలో అత్యంత సమస్యాత్మక గ్రామాల్లో ఒకటైన పల్లంలో టిడిపి, వైసిపి వర్గాల మధ్య ఈ కొట్లాట జరిగింది. మత్స్యకార వర్గాలకు చెందిన ఇరువర్గాలు రాళ్లతో దాడి చేసుకున్నారు. ఈ దాడిలో మరో వర్గానికి చెందిన వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. దీంతో రక్షణ బలగాలు హుటాహుటీన చేరుకున్నాయి.

# ఉమ్మడి పశ్చిమలో భారీగా పోలింగ్

### • తీర్పు సుస్పష్టం • అభ్యర్థుల్లో టెన్షన్ టెన్షన్ • నరసాపురంలో ఎస్సైదాష్టీకం


ఓటు వేసిన శాసన మండలి ఛైర్మన్ మోషేన్‌రాజు

**ప్రభాతవార్త: ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా:** ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఓటింగ్ సరళి ఉదయం నుండి పెరుగుతూ వెళ్ళింది. చెదురుమదురు సంఘటనలు మినహా ఎక్కడ ఉధృక్తత పరిస్థితులు లేవు.పోలింగ్ దూరం పాటించే నిబంధనల మేర అక్కడ ఎస్సై పోలిస్ మార్క్ జులుం చూపించడంతో కుటుంబ సభ్యులు ఎస్సైపై కేసుపెట్టారు. ఉండిలో రఘురామకృష్ణరాజు, శాసనమండలి ఛైర్మన్ మోషేన్‌రాజు భీమవరంలో, రాష్ట్రప్రభుత్వ ఛీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు నరసాపురంలో, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ తాడేపల్లిగుడెంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు.
దివ్యాంగులు,వృద్ధులు ఎండను లెక్కచెయికుండా ఓటును వేశారు. చింతలపూడిలో 69శాతం, దెందులూరులో 75శాతం,ఏలూరులో 65శాతం, కైకలూరులో 74శాతం,నూజివీడులో 77శాతం, పోలవరంలో 73శాతం, ఉంగుటూరులో 74 శాతం ఓట్లు పోలైనట్లు ప్రాథమిక సమాచారంలో వెల్లడించారు.పశ్చిమ గోదావరి జిల్లాల్లో అత్యధికంగా భీమవరంలో 1,71,507 ఓట్లు పోలయ్యాయి అంటే 88శాతం ఓట్లు పోలయ్యాయి. ఉండిలో 78శాతం,తణుకులో 49శాతం, నరసాపురంలో 62శాతం ఓట్లు పోలుకాగా పాలకొల్లు,తాడేపల్లిగుడెంలో ప్రాథమిక సమాచారం మేర 60శాతం లోపు ఓట్లు పోలైనట్లు పేర్కొన్నారు అయితే ఈ రెండు నియోజకవర్గాల్లో కూడా ఫైనల్ పర్సెంటేజ్ మారే అవకాశం లేకపోలేదు. పశ్చిమ జిల్లాల్లో 14,72,923 ఓట్లుకు గాను 10,05,370 ఓట్లు పోలైన్నట్లు జిల్లా మొత్తం 68.26గా చూపించారు.
కొన్ని నియోజకవర్గాల్లో వడగాల్పు ఎక్కువుగా వుండటం,రైతులు ధాన్యం పనుల్లో నిమగ్నమైనట్లు భావిస్తున్నారు. ఈ 7 నియోజకవర్గాల్లోను మహిళా ఓటర్లే అధిక శాతం పోలింగ్‌లో పాల్గొన్నారు.తాడేపల్లిగుడెం నియోజకవర్గంలో పురుషుల ఓట్లశాతం కేవలం 56.23గా నమోదయ్యింది.ఓట్ల శాతం సరళను బట్టి అభ్యర్థులు ఎవరికి వారు గెలుపు అంచనాలు కడుతున్నారు. ప్రాథమిక సమాచారం మేరకు పౌరులు రాష్ట్రంలో ఏ పార్టీ అధికారం చేపట్టపోతున్నది ఎవరికి గెలుపు అవకాశాలున్నాయి అనే అంశాలపై చర్చ సాగుతున్నాయి.

# అన్నమయ్య జిల్లాల్లో పోలింగ్ ప్రశాంతం

### పులివెందులలో ఓటు వేసిన సిఎం జగన్, కలికిరిలో కిరణ్ కుమార్, ఇడుపులపాయలో షర్మిల

**కడప, మే 13 ప్రభాతవార్త బ్యూరో :** స్వల్ప సంఘటనలు మినహా, కడప, అన్నమయ్య జిల్లాల్లో సోమవారం జరిగిన ఎంపీ, ఎమ్మెల్యే సాధారణ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటలకు మొదలైన పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు కొనసాగింది. ఉదయం నుంచే ప్రజలు పెద్ద ఎత్తున పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. కడప, రాజంపేట పార్లమెంటు పులివెందుల, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, మైదుకూరు, బద్వేల్, కడప, కమలాపురం, రైల్వేకోడూరు, రాజంపేట రాయచోటి, పీలేరు, మదనపల్లె, తంభళ్లపల్లె నియోజకవర్గాల పరిధిలో ఎన్నికలు సజావుగా నిర్వహించారు. పులివెందులలోని భాకరాపురం పోలింగ్‌కేంద్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి, ఆయన సతీమణి భారతితో కలిసి ఓటు హక్కులు వినియోగించుకున్నారు, పిసిసి చీఫ్ షర్మిల ఆమె భర్త అనిల్‌తో కలిసి ఇడుపులపాయలో ఓటు వేశారు, మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి, కలికిరి మండలం నగిరిపల్లెలో తన ఓటు హక్కు వినియోగించుకోగా ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా కడపలో ఓటు వేశారు. మైదుకూరు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని చాపాడు మండలం చిన్నగులువలూరులో తెదేపా ఏజెంటుపై వైఎస్సార్సీ వర్గీయులు దాడిచేశారు. దాడిలో ఏజెంటు తీవ్రంగా గాయపడ్డారు. విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ సిద్దార్థకౌశల్ అక్కడికి చేరుకుని పరిస్థితిని చెక్కదిద్దారు ఈదాడిఘటనను తీవ్రంగా పరిగణిస్తున్నామని దాడికి పాల్పడిన వారిపై కేసులు నమోదుచేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
రాయచోటి నియోజకవర్గం పరిధిలోని లక్కిరెడ్డి పల్లె మండలం చవటపల్లె పోలింగ్ బూతులో వైఎస్సార్సీ, టిడిపి వర్గీయులమధ్య ఘర్షణ జరిగింది. ఒకరిపై ఒకరు రాళ్లు రువ్వుకున్నారు. ఈఘటనలో పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. టిడిపిఅభ్యర్థి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి అక్కడికి చేరుకోవడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. వెంటనే పోలీసు అధికారులు అక్కడికి చేరుకుని ఇరువర్గాల వారికి నచ్చచెప్పి అక్కడి నుంచి పంపించి వేశారు. దీంతో మళ్లీ ఘర్షణలు జరగకుండా పోలింగ్ ముగిసేవరకు పోలీసులు భద్రత పెంచారు. సాయంత్రం 5గంటలకే కడపలో 70 శాతం పోలింగ్ నమోదు కాగా,అన్నమయ్య జిల్లాలో 65 శాతం పైగా నమోదు అయింది. ఎన్నికల్లో పులివెందుల నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, పులివెందుల అసెంబ్లీకి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాజంపేట పార్లమెంటుకు నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డి, కడప పార్లమెంటుకు షర్మిల, కడప అసెంబ్లీ బరిలో ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషాలు పోటీ చేసిన వారిలో ముఖ్యులుగా ఉన్నారు. కడప పార్లమెంటు ఎన్నిక ఆసక్తి కరంగా మారింది. ఇక్కడ ముక్కోనపు పోటీ జరిగింది. వైసీపీ తరఫున అవినాష్‌రెడ్డి, తెదేపా తరఫున భూపేష్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా షర్మిల బరిలో నిలిచారు. దీంతో ఇక్కడ ఎన్నికలు ఆసక్తికరంగా మారింది.


సోమవారం ఉదయగిరిలో కురిసిన భారీ వర్షానికి కూలిపోయిన షామియానాలు

## ఉదయగిరిలో వర్షంలోనూ ఓటువేసిన జనం

**ఉదయగిరి, మే 13, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉదయగిరిలోని పలు ప్రాంతాలలో కురిసిన భారీ వర్షానికి వాగులు, వంకలు పొంగి పొర్లాయి. ఉదయగిరి పట్టణంలో భారీ వర్షం తాకిడికి ఈవీఎం డిస్ట్రిబ్యూషన్ చేసే హై స్కూల్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన షామియానాలు కుప్పకూలిపోయాయి. భారీ వర్షంతో ఓటింగ్ ప్రక్రియ వర్షం ఆగిన తర్వాత మళ్లీ మొదలైంది. వర్ష ప్రభావం వలన సమయాన్ని ఎన్నికల అధికారులు 7.30 గంటల వరకు పొడిగించారు. అనంతరం ప్రజలు ఉత్సాహంగా ఓటు హక్కును వినియోగించుకోవడానికి భారీగా తరలిరావడం జరిగింది. ఈ క్రమంలో అధికారులు పోలీస్ సిబ్బంది ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా తగిన ఏర్పాట్లు చేసి ఎన్నికల ప్రక్రియను కొనసాగించారు.
రాత్రి తొమ్మిది దాటిన తర్వాత కూడా ఓటు హక్కు వినియోగించుకున్న ప్రజలు భారీ క్యూ లైన్‌లో నిలబడి తమ ఓటును వినియోగించుకున్నారు. ఉదయగిరిలో కురిసిన భారీ వర్షానికి వాగులు వంకలు పొంగి పొర్లడమే కాకుండా ఎన్నికల సిబ్బందికి కాస్త ఇబ్బందిగా మారింది. స్ట్రాంగ్ రూమును పర్యవేక్షిస్తున్న ఎన్నికల అధికారులు మేకపాటి గౌతంరెడ్డి వ్యవసాయ కళాశాలకు ఇవిఎంల రిసీవింగ్ ప్రాంతానికి మార్చారు. వర్షం కారణంగా విద్యుత్ సౌకర్యానికి అంతరాయం ఏర్పడడంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేసిన అధికారులు ఎన్నికలు జరుగుతున్న ప్రాంతంలో జనరేటర్లతో విద్యుత్తును పునరుద్దరించారు. భారీ క్యూలైన్‌లో ఉన్న ఓటర్లుకు తినడానికి బిస్కెట్లు, త్రాగునీరు అందించారు. పరిస్థితికి అనుకూలంగా ఏఆర్ఓ నెహ్రూ బాబు సిబ్బందితో సమన్వయం చేసి ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా ఏర్పాట్లను చేశారు.
ముఖ్యంగా ఉదయగిరి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వి. గిరిబాబు, ఎస్ఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్ఐ అనూష తదితరులు తన సిబ్బందితో ఉదయగిరి మండల స్థాయిలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి ప్రజలకు స్వచ్ఛందంగా ఓటు వేసుకునే హక్కును కల్పించారు.

వార్త

ఒక మంచి పనిచేసి ఊరుకో. దాని బాగోగుల గురించి, చర్చించుకోవలసింది ఇతరులు. నీవు కాదు.

-పైథాగరస్

# ఇదేనా ప్రజాస్వామ్యం?

ఏ లాంటి అవకతవకలకు, అవినీతికి, అన్యాయాలకు పాల్పడకుండా సంఘంలో మంచి వారుగా జీవించాలని త్రికరణశుద్ధిగా కొందరు భావించేవారు ఉన్నా పరిస్థితుల ప్రభావం వారిపై కూడా అలాంటి ముద్ర పడుతున్నది. ఇక మరికొందరు ఎప్పుడెప్పుడు పరులను ఎలా మోసం చేద్దామా? అనే ఆలోచనలతో ఉన్నా వారికి ఆ అవకాశాలు రాక మంచి వారిగా మిగిలిపోతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికల తీరు పరిశీలిస్తే కొందరు నేతలు వ్యవహరించిన తీరు ముఖ్యంగా పోలింగ్ రోజు కోట్లాది రూపాయలు పంపిణీ చేసిన తీరు చూస్తే ఆవేదనే కాదు ఆందోళన కలిగిస్తున్నది. దౌర్జన్యాలకు కూడా వెనుకాడలేదు. ఒకపక్క ఎన్నికల అధికారులు ఎన్నిసార్లు హెచ్చరించినా,పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినా, ఎప్పటికప్పుడు సిసికెమెరాల ద్వారా పర్యవేక్షిస్తున్నా ఈ దురాగాతాలు ఆగలేదనే చెప్పాలి. ఓటుకు వెలకట్టి వేలాదిరూపాయలు చెల్లించేదుస్సంస్కృతి ఈసారి కూడా ఈ ఎన్నికల్లో బయటపడింది. కోట్లాది రూపాయలు పట్టుబడుతున్నా బెరుకు, జంకు లేకుండా పంపిణీ కార్యక్రమాలు యధేచ్ఛగా కొన్ని ప్రాంతాల్లో కొనసాగించారు. ఎన్నికల నిబంధనలను అధికారంలో ఉన్నవారు సైతం పట్టించుకోవడం లేదనే వార్తలు వెలువడుతున్నాయి. మద్యం ఏరులా పారించారు. వాహనాలు ఇష్టానుసారంగా తిప్పారు. ఎన్నికల్లో నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన కీలక పదవుల్లో ఉన్న కొందరు అధికారులు కొన్ని పార్టీలకు కార్యకర్తల్లాగా వ్యవహరించడం ఆవేదన కలిగిస్తున్నది. ఒకపక్క ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకుంటున్నా పదవుల నుంచి తప్పించి ఇతర జిల్లాలకు బదలీ చేయడమో లేక సస్పెండ్ చేయడం లాంటి తీవ్ర చర్యలకు ఒడిగడుతున్నా వెనుకడుగు వేయడంలేదు. ఇక ప్రజలు కూడా ఓటు వేస్తే తమకు ఏపాటి లాభమనే ఆలోచనవైపు మొగ్గుచూపేవారు పెరిగిపోతున్నారు. అనేక ప్రాంతాల్లో పలానా పార్టీవారు ఓటుకు ఇంత డబ్బు ఇచ్చారు? మీరెంత ఇస్తారని ప్రత్యర్థి పార్టీని డిమాండ్ చేస్తూ తీసుకుంటున్నారు. ఇక రవాణా ఖర్చుల కోసం ఇతర వ్యయాల కోసం కూడా డిమాండ్ చేసి తీసుకునే వారు మరికొందరు.ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఖర్చు చేయాల్సిన దానికన్నా ఇరవై, ముప్ఫైరెట్లు ఖర్చు పెట్టాల్సివస్తుందని అభ్యర్థులే వాపోతున్నారు. యాభైవేల రూపాయల కట్ట ఇప్పినంత సేపు కూడా ఉండడం లేదని క్షణాల్లో పంపిణీ అయిపోతున్నదని అభ్యర్థి వ్యాఖ్యానిస్తున్నారు. ఒకరిని చూసి ఒకరు పోటీ పడి ఖర్చు పెట్టాల్సి వస్తున్నది. ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని అసెంబ్లీ నియోజక వర్గాల్లో వందకోట్ల రూపాయలు వ్యయం దాటిన విషయం కూడా చెప్తున్నారు. ఇలా డబ్బులు పంపిణీ చేసిన వారు కొన్ని నియోజకవర్గాల్లో డబ్బులు తీసుకున్నవారితో దేవునిపై ప్రమాణం చేయిస్తున్నారు. మరికొందరు ఏకంగా దేవాలయాలకే తీసుకువెళ్లి అక్కడ దీపం వెలిగించి దీపం పై ఒట్టుపెట్టిస్తున్నారు. మరి కొందరు పసుపు బియ్యంతో ప్రమాణాలు చేయిస్తున్నారు. మొత్తం మీద ఎన్నికలఖర్చు విపరీతంగా పెరిగిపోయింది. ప్రజాస్వామ్య వ్యవస్థ మనుగడకు ఇది ఏమాత్రం మంచిదికాదు. కోట్లాదిరూపాయలు ఖర్చుపెట్టినవారికి తమ పెట్టుబడి తిరిగి రాబట్టుకోవాలని ఉండడంసహజం. ఇలా రాజకీయ అవినీతి పెరగడానికి పరోక్షంగా ప్రజలు కూడా కారకులని విమర్శించే వారూ ఉన్నారు. 'పసరంబు దొంగదైనా పసరికాపరి తప్పు, ప్రభువు దుష్టుడైనాప్రజల తప్పు' అన్నట్టుగానే ఇలా కోట్లాది రూపాయలు వ్యయంచేసి నేరచరితులు, అవినీతి పరులు అందలం ఎక్కడంలో ప్రజల పాత్ర కీలకమని భావించేవారు ఉన్నారు. కొన్ని ప్రాంతాల్లో ఎన్నికలంటే హింసకు లైసెన్సుగా మారిపోయింది. రాజకీయానికి, రౌడీయిజానికి ఆయా ప్రాంతాల్లో విడదీయరాని బంధం ఏర్పడుతున్నది. దీంతో కొన్ని ప్రాంతాల్లో నిజాయితీగా ఓటు వేయాలనుకుంటూ డబ్బు తీసుకోవడానికి నిరాకరిస్తే ప్రత్యర్థి పార్టీకి చెందినవారిగా భావిస్తూదాడులకు తెగబడుతున్న సందర్భాలు కూడా ఉన్నాయి. ఇక ప్రభుత్వం ప్రజలకు ఓటు విలువ గూర్చి అవగాహన కల్పించేందుకు చేస్తున్న ప్రయత్నాలు కూడా క్షేత్రస్థాయిలో గ్రామీణులకు అంతగా చేరడంలేదనే చెప్పొచ్చు. ఎన్నికలు వస్తే ఓట్ల పండుగగా భావించి తమకు డబ్బులు ఇస్తారు అనేభావన ఇప్పటికీ ఎంతోమంది అమాయక గ్రామీణుల్లో నెలకొంది. కొన్ని ప్రాంతాల్లో డబ్బు కోసం ధర్నాలు కూడా చేస్తున్నారు. ఇక మధ్య తరగతి, ఆపై తరగతులకు చెందిన ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోవడం లేదు. మనం ఒక్కరం ఓటు వేయకపోతే జరిగేదేముంది? అన్నట్లుగా ఓటింగ్‌కు రావడం లేదు. అందుకే గత పదిహేడు సార్లు లోక్‌సభ ఎన్నికలు జరిగితే ఇప్పటివరకు డెబ్బై శాతం పోలింగ్‌కు చేరుకోలేదు. ముప్ఫైశాతం మంది ఓటర్లు పోలింగ్‌కు దూరంగానే ఉంటున్నారు. విద్యాధికులు, యువత పోలింగ్ రోజును సెలవు దినంగా భావించి విహారయాత్రలకు వెళ్తున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు. వారికి అధికారాన్ని ఇచ్చేది ఓటుహక్కు.దాన్ని యుక్తాయుక్త విచక్షణతో తప్పనిసరిగా వినియోగించుకోవాల్సిన ఆవశ్యకత గురించి, ఓటు విలువను గూర్చి ప్రజల్లో చైతన్యం మరింతగా తీసుకురావాల్సిన అవసరం ఉంది. ఎన్నికల కమిషన్ కూడా కొత్తచట్టాలు, నిబంధనలు రూపొందించకపోయినా ఉన్న చట్టాలను త్రికరణశుద్ధిగా పటిష్టంగా అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అటు ప్రజల్లో చైతన్యం, ఇటు ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడితే ఎంతటివారైనా శిక్షల నుంచి తప్పించుకోలేరనే సంకేతాలు పంపగలిగితే ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుంది.

# ప్రజల సమస్యలా, రాజకీయాలా! ఏవి ముఖ్యం?

*ప్రజల చేత ప్రజల కొరకు ప్రజలే నిర్మించుకునేది ప్రజాస్వామ్యం అంటారు. ఇక్కడ మనదేశంతోపాటు ఇతర చోట్ల ప్రజల స్థానంలో కార్పొరేట్లు అనేది వాస్తవంలో సర్వత్ర స్థిరపడింది. ఇందుకు ఇటీవల విస్తృతంగా వెలుగు చూసిన ఆర్థిక అసమానతలతోపాటు అనేకానేక గణాంక వివరాలు దీనిని ప్రస్ఫుటం గావిస్తున్నాయి. దశాబ్దం కిందటి స్టాక్ మార్కెట్ ఇండెక్స్ 25వేలనుండి ఇటీవల 75వేలకు అయింది. అదే దామాషాలో వాటి విలువ అప్పటి వంద లక్షలకోట్ల నుండి ఇప్పుడు 400లక్షల కోట్లకు చేరింది. దేశ జీడిపిని మించిపోయింది. ఇలాంటి సంక్షుభిత పరిస్థితులలో ఆయా రాజకీయపక్షాలు తమతమ రాజకీయ స్వార్థాలకన్నా ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి.*

**బి. లలితానంద ప్రసాద్**

ప్రజాస్వామ్యంలో రాజ్యాధికారానికి ఎన్నికలు తప్పనిసరి. ఎన్నికలు రాజకీయాలు అవిభాజ్యం. వీటి పరమార్థం ప్రజల సమస్యల పరిష్కారం. తద్వారా వారి జీవన ప్రమాణాల మెరుగుదల. ప్రజలందరి అందునా మరీ ముఖ్యంగా అట్టడుగు వారి జీవన స్థితిగతుల్ని మరింత ఉత్తమంగా ఉన్నతంగా ఉండేందుకు ప్రయత్నించడం.ఆయా రాజకీయ పక్షాల వారి నేతల సమస్త ఆలోచనలు, విధానాలు, ఆచరణలు ఈ లక్ష్యం దిశగాఉండాలి. ఎప్పటిలాగానే గత సంవత్సరం కొన్ని రాష్ట్రాలలో ఎన్నికల ముందు తర్వాత ఇప్పుడు ఈ సాధారణ ఎన్నికలలో సర్వత్ర జరుగుతున్నది ఇందుకు పూర్తిగా భిన్నం. ప్రజలు వారి సమస్యలు పూర్తిగా పక్కకు వెళ్లాయి. సమస్తం కేవలం రాజకీయాల కేంద్రంగా అనుక్షణం పరిభ్రమిస్తున్నాయి.దీనికి ఏదో ఒకటి, అరా వామపక్షాలు లాంటివి తప్ప ఏరాజకీయ పక్షం మినహాయింపు కాదనేది కటికవాస్తవం. ఆఖరికి ప్రజాప్రయోజనాలు పరిరక్షించాల్సిన మీడియా సైతం దీనికి అతీతం కాకపోవడం ఎంతైనా విచారకరం. అవి ఎవరి చేతుల్లో ఉన్నాయో వారికి అనుగుణంగానే అన్నివిధాలా ప్రవర్తిస్తాయి అనడానికి ఇవి నిదర్శనం. నిజానికి నేడు మనదేశంలో సమస్యలకు కొదవలేదు. అవి పేదరికం, నిరుద్యోగం, ఆర్థిక అసమానతలు, ధరల పెరుగుదల, సరైన పోషకాహారం, విద్య, వైద్యం లాంటి అత్యవసరాలు కొరత, సర్వత్రా నెలకొన్న అవినీతి, అలసత్వం, ద్విగుణీకృతం అవుతున్న ప్రాంతీయ సమానతలు, మౌలిక సదుపాయాల కొరత, నానాటికీ పెరుగుతున్న రుణభారం, పౌర జీవనంలో శృతిమించిన వివక్షతలు, సామాజిక జీవనంలో అవాంఛిత మత ప్రమేయం, ప్రజాస్వామ్యానికి మూలస్తంభాలైన స్వేచ్ఛ సమానత్వం, సౌభ్రాతృత్వం హరించడం, అమాయకులపై నిర్హేతుక దాష్టికం, ప్రభుత్వ అంగాల దుర్వినియోగం, సహజీవనం సమ భావనలకు తూట్లు పొడవడం, ఆశ్రిత కుబేరులని కాపాడిపెంచడం, నిష్కారణంగా అమాయకులపై దమన కాండ, నిరంకుశ ఏక వ్యక్తిస్వామ్యం, సమస్త విలువల నైతికత ప్రమాణాలకు తిలోదకాలు ఇవ్వడం లాంటివి అనేక ప్రజల బతుకులను అతలాకుతలం చేస్తున్నాయి నిత్యం. వారి దైనందిన జీవనాన్ని పలు రూపాల్లో దుర్భరం గావిస్తున్నాయి. వెరసి ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, లౌకికతత్వం, సమాఖ్యవ్యవస్థలకు ప్రమాదం వాటిల్లుతుందని ఆలోచనాపరులు ఆందోళన చెందుతున్నారు. ఇలాంటి వాటి పట్ల రాజకీయపక్షాల వైఖరి ఏమిటి? అసలు వీటి పట్ల వారికి ఏమైనా అవగాహన ఉందా? ఉంటే ఏమిటి? వీటిని గాని వీటిలో కొన్నింటినైనా వీరు ఏవిధంగా పరిష్కరించాలి అనుకుంటున్నారు? ప్రస్తుతం ఉన్న వాటికి ఎలాంటి మెరుగైన ప్రత్యామ్నాయాలు చూపించదలుచుకున్నారు? వీటిని తగు రీతిలో పరిశీలించి, విశ్లేషించి నివారణకు అవసరమైన తరుణోపాయాల విధానాలు ఏమిటి? వాటిని అమలుపరచడానికి తగిన కార్యాచరణ, అవసరమైన నిధులు సమకూర్చుకోవడం లాంటి వాటికి ఏ రాజకీయపక్షం అయినా ఏమాత్రమైనా సమగ్రంగా నిర్మాణాత్మక ప్రయత్నాలు చేస్తుందా? కానప్పుడు చేయనప్పుడు వీరి రాజకీయాలకు వీటి అస్తిత్వానికి అర్థం ఏమిటి? ఇలాంటి సవాలక్ష నిలదీసే ప్రశ్నలకు వీరి బదులు ఏమిటి? ప్రజాసమస్యలు పట్టని ఈ రాజకీయాలకు పరమార్థం ఏమిటి? రాజకీయాలు కేవలం అధికార కైవసం, అక్రమంగానైనా నిలబెట్టుకోవడం కోసమేనా?వీటి పర్యవసానంగా అంతర్జాతీయంగా వివిధ రకాల సూచికలలో మనదేశం అట్టడుగున ఉండడం సర్వసాధారణం అయింది. అది మానవ అభివృద్ధి సూచిక అయినా, బాలలు, మహిళలకు సంబంధించిన ఆరోగ్యం, పౌష్టికాహార అందుబాటు,బాలల వయసు, ఎత్తు, బరువుల దామాషాలకు సంబంధించింది ఏదైనా, మీడియా స్వేచ్ఛ అయినా, ఆర్థిక అంతరాలకు సంబంధించినా అదే అత్యంత కింది స్థాయి. పర్యవసానంగా తలసరి ఆదాయం, వినియోగం,



ఉత్పత్తిలో కూడా ఇదే అధ్వాన్నపరిస్థితి. ఇదిఅది అనికాదు. అన్నింటా ఒకే తీరు. పొరుగు చిన్న దేశాలైన బంగ్లాదేశ్, శ్రీలంక కన్నా దిగువన ఉండడం శోచనీయం. తలసరి ఆదాయం పరంగా 2022-23లో 189 దేశాల సరసన మన దేశం 147వ స్థానంలో నిలిచింది. అయితే ఆక్స్ఫామ్ నివేదిక ప్రకారం దేశ సంపదలు 40శాతం అపర కుబేరులు అయిన ఒకశాతం జనాభా దగ్గర పోగుపడింది. కొందరి సంపద అందరిది ఎలా అవుతుంది? సరైన పోషకాహారం లభించక దేశీయంగా యేటా 17లక్షల మంది మృత్యువాత పడుతున్నారు. వీటిని సవాలుగా తీసుకొని దిద్దుకొని మెరుగుపరుచుకునే ప్రయత్నాలు మాని అందరికీ వర్తింపచేయు వాటి ప్రమాణాలను ఆక్షేపించడం కొంతకాలం నుంచి ఆనవాయితీగా మారింది. తద్వారా దేశ ప్రతిష్టను పూర్తిగా మంట కలుపుతున్నారు. వీటికి సంబంధించి ఏ రాజకీయ పక్షాలు వారికి వంత పాడే మేధావులు అంతగా పట్టించుకోరు. వారి దృష్టిలో బహుశా ఇవి ప్రజలకు సమాజానికి సంబంధించినవి కావేమో!మనిషి జీవనం ఆహారంతో ముడిపడి ఉంటుంది. ఆహారం ఉపాధికి అనుసంధానం. రెండోది ఉంటే గాని మొదటిది ఉండదు. మొదటిది దానిపైఆరోగ్యం ఆయు ప్రమాణాలు ఆధారపడి ఉంటాయి. వీటికి అనుగుణంగా ఆయా సమాజాల సక్రమ మనుగడ, జీవన ప్రమాణాలు నిర్దేశితం అవుతాయి. ఈ రీత్యా దేశమంతట ప్రస్తుతం ప్రబలి ఉన్న నిరుద్యోగం, ప్రస్తుత భావితరాలను నిర్వీర్యంగావిస్తుంది. దీనికి పరిష్కారాలు ఎవరు పట్టించుకోరు. ఉన్న శ్రామిక శక్తి వినియోగంలో కూడా అసంఘటిత రంగం అత్యంత ఎక్కువగా ఉండటం గమనార్హం. అంటే దానిలో వారంతా ఉపాధి కల్పించువారి దయాదాక్షిణ్యాలపై పూర్తిగా ఆధారపడి ఉంటారు.వారి పనికి ఉపాధికి ఎలాంటి రక్షణ భద్రత ఆశించిన మేర ఉండవు. దేశవ్యాప్తంగా నిరుద్యోగులలో 83శాతం యువతే అంటూ ఇటీవల అంతర్జాతీయ కార్మిక సంస్థ వెల్లడించింది.ఇక సంఘటిత రంగంలో కూడా అవసరమైన విద్య, నైపుణ్యాల కొరత కారణంగా అవకాశాలు అనర్హుల మధ్యఅంతరాన్ని అంతకంతకు పెంచుతున్నాయి. దేశం మొత్తంమీద కేవలం ఏడుశాతం కళాశాలలో నూరుశాతం ప్రాంగణ నియమాలకు నోచుకుంటున్నాయి. ప్రాంగణ నియామకాలు తగ్గడానికి నైపుణ్యాల కొరత ముఖ్యకారణమని 66శాతం నియామక సంస్థలు చెబుతున్నాయి. వీటి ప్రభావం తయారీ రంగంపై పడుతుంది. ఆ సంస్థల తాజా విశ్లేషణ తక్షణ దిద్దుబాటు అవశ్యకత తెలుపుతుంది. దేశంలోని ప్రతి నలుగురు ఎంబిఏలలో ఒకరు, ఐదుగురు ఇంజినీర్లలో ఒకరు, ప్రతి మంది పట్టభద్రులలో ఒక్కరే ఉద్యోగ అర్హత కలిగి ఉన్నారంటే వాటి నాణ్యతకు ప్రతీకలివి. యేటా ఉద్యోగాల వేటలో కొత్తగా చేరే కోటి 30 లక్షల మందిలో అత్యధికులు నిరుద్యోగులుగానే మిగిలిపోతున్నారు. 25యేళ్లలోపు పట్టభద్రులు 42శాతం పైగా నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారని ఒక అధ్యయనంలో తేలింది. డిగ్రీలు, స్నాతకోత్సవ పట్టాలతో ఉద్యోగ అర్హతలేని కొత్త తరం సృష్టిలో తప్పు ఎవరిది? పది కోట్ల ఉద్యోగాలు ఉన్న అందిపుచ్చుకోవడానికి నైపుణ్య యువత లేదని అఖిలభారత సాంకేతిక విద్యామండలి స్వీయ విద్యుక్త ధర్మాన్ని గాలికి వదిలేసింది. రాజకీయాలకు ఇచ్చే ప్రాధాన్యత సమస్యల పరిష్కారానికి ఇవ్వని ప్రభుత్వాల దశాబ్దాల వైఫల్యాలకు తరతరాలు మూల్యం చెల్లిస్తున్నాయి. ఇటీవల యూపిలో ఐదవ తరగతి అర్హత గల పోలీసు ఉద్యోగాలకు 3700 మంది పిహెచ్‌డిలు అప్లై చేశారంటే పరిస్థితి ఎంత భయానకంగా ఉందో తెలుస్తుంది. నిరద్యోగానికి సంబంధించి మరో దయనీయ పార్శ్వ ఉంది.మనదేశంలో ఎంతగానో అభివృద్ధి చెందినదని ప్రచారంలో ఉన్న గుజరాత్‌తో సహా హర్యానా, పంజాబ్‌లతోసహా ఇతర రాష్ట్రాల నుండి ప్రాణాలకు తెగించి మరీ వేలాదిమంది ఇతర దేశాలకు ఉపాధి నిమిత్తం వలస పోతున్నారు. పలు రూపాల్లో దళారుల వంచనకు గురవుతున్నారు. వెళ్లిన చోట హింసల పాలవుతున్నారు.వీరిలో ఇటీవల యుద్ధ కేంద్రాలైన ఉక్రెయిన్, ఇజ్రాయిల్‌లకు వెళ్లడం గమనార్హం. ప్రజల చేత ప్రజల కొరకు ప్రజలే నిర్మించుకునేది ప్రజాస్వామ్యం అంటారు. ఇక్కడ మనదేశంతోపాటు ఇతర చోట్ల ప్రజల స్థానంలో కార్పొరేట్లు అనేది వాస్తవంలో సర్వత్ర స్థిరపడింది. ఇందుకు ఇటీవల విస్తృతంగా వెలుగు చూసిన ఆర్థిక అసమానతలతోపాటు అనేకానేక గణాంక వివరాలు దీనిని ప్రస్ఫుటం గావిస్తున్నాయి. దశాబ్దం కిందటి స్టాక్ మార్కెట్ ఇండెక్స్ 25వేలనుండి ఇటీవల 75వేలకు అయింది. అదే దామాషాలో వాటి విలువ అప్పటి వంద లక్షలకోట్ల నుండి ఇప్పుడు 400లక్షల కోట్లకు చేరింది. దేశ జీడిపిని మించిపోయింది. ఇలాంటి సంక్షుభిత పరిస్థితులలో ఆయా రాజకీయపక్షాలు తమతమ రాజకీయ స్వార్థాలకన్నా ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి.

" శత్రువుల నుంచి కాపాడుకోవాలంటే వాళ్లని మిత్రులుగా మార్చుకోవడమే ఉత్తమమైన మార్గం.



స్వామి వివేకానంద

" అంతరాయాలు కలుగుతున్న కొద్దీ సంకల్పాన్ని దృఢతరం చేసుకుంటూ పోవాలి.



శ్రీరమణ మహర్షి

# మానవ జీవితంలో టెక్నాలజీ పాత్ర

**ఐ.పి.రావు**

పెరుగుట విరుగుట కొరకే అని పెద్దలు చెబుతారు. ఆ మాట నిజమే అని ప్రస్తుత టెలికమ్యూనికేషన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ వ్యవస్థలో వాస్తవంగా కనపడుతుంది. టెలిఫోన్, టెలివిజన్, సెల్, కంప్యూటర్ వంటి వివిధ సాంకేతిక గాడ్జెట్లు అందుబాటులోకి రావడంతో భూమి మీద మానవుని మనుగడ పురోగతి నాగరికత చేతికి అందనంత ఎత్తులో ఎదిగింది.ఎంతో ఆర్థిక అభివృద్ధితోపాటు సామాజిక అభివృద్ధి జరిగింది.అయితే, సాంకేతిక పరిజ్ఞానం, టెక్నాలజీ రోజురోజుకు పెరిగి రోబొట్లు రావడంతో మానవుని జీవిత గమనంలో మానవుడు అవసరం లేని ఉత్పత్తి ఊపు అందుకుంది. దీంతో ఉద్యోగ అవకాశాలు మందగమనం పట్టడం ప్రారంభం కాగా నేడు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఎ.ఐ)తో మొత్తం మానవ సమాజంలో మానవ రహిత వస్తు, సేవారంగం ఉత్పత్తులు పెరుగుతూ, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కోల్పోయి, భవిష్యత్తులో మానవుని భవిష్యత్తును, జీవితాలను పెను ప్రమాదంలో పడేసే పరిస్థితి మన కళ్లముందు కనపడుతున్నాయి. దీనికి ప్రత్యక్ష సాక్షిగా ఈ 2024 జనవరి నుంచి మే మొదటివారంలో వివిధ కంపెనీలు 1,15,000వేల ఉద్యోగాలను టెర్మినేట్ చేసింది. ఇక భవిష్యత్తులో ఏం జరుగుతుందో చూడాలి మరి! ఇటువంటి సమయంలో ప్రపంచవ్యాప్తంగా వరల్డ్ టెలికమ్యూనికేషన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ సొసైటీ డే జరుపుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. మొదటి అంతర్జాతీయ టెలిగ్రాఫ్ కన్వెన్షన్ 1865 మే 17వ తేదీన పారిస్‌లో జరిగి ఐ.టి.ఇ (ఇంటర్నేషనల్ టెలికమ్యూనికేషన్స్ యూనియన్) సంస్థ స్థాపన తేదీని 1969 నుండి ప్రపంచ టెలికాం దినోత్సవంగా జరుపుకుంటున్నారు. ప్రపంచ మానవాళికి అనేక విధాలుగా సమాచారం అందించి అభివృద్ధిలో ప్రముఖపాత్ర పోషిస్తుంది. ఐ.టి.ఇలో 193 దేశాలు సభ్యత్వం కలిగి,900 బిజినెస్ కార్యక్రమాల్లో పాలుపంచుకుంటున్నాయి. అందులో భాగంగానే ఈ 2024 సంవత్సరాన్ని 'ది పవర్ ఆఫ్ డిజిటల్ ఇన్నోవేషన్ ఫర్ సస్టెయినబుల్ డెవ లప్మెంట్ అండ్ ప్రోస్పరిటీ ఫర్ ఆల్' అనే థీమ్‌తో జరుపుతున్నారు. మొదట్లో టెలిగ్రాఫ్ నెట్‌వర్క్, రేడియో సమాచారాలకే పరిమితమైన ఈ వ్యవస్థ ప్రస్తుతం శాటిలైట్ వ్యవస్థ. బ్రాడ్‌బాండ్, వైర్లెస్, ఇంటర్నెట్, ఏరోనాటి కల్, మెట్రోలాజికల్, టి.వి బ్రాడ్ కాస్టింగ్ తదితర అంశాల్లో ప్రముఖపాత్ర వహిస్తుంది. ఇటీవల కరోనా కాలంలో డిజిటల్ సమాచారమే ప్రపంచానికి, వివిధ దేశాల్లో రాష్ట్రాల మధ్య ప్రముఖపాత్ర పోషించింది. డిజిటల్ రూపంలోనే మానవుని అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా ఆర్థిక సంబంధమైన కార్యక్రమాలు ఆన్‌లైన్ ట్రాన్స్ఫర్‌లు, పర్చేజ్లు, ఆర్డర్లు, ప్రతీ దైనందిన కార్యక్రమాలు ఈరోజు డిజిటల్ రూపం సంతరించుకుని మానవుని అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ ప్రపంచంలోని అన్నిదేశాల అభివృద్ధికి,అన్ని రంగాల అభివృద్ధికి తోడ్పడుతూ కొత్తకొత్త పరిశోధనలతో కొత్తపుంతలు తొక్కుతోంది. ఫైనాన్స్, పారిశ్రామిక, మౌలిక రంగాలు, విద్యుత్, విద్య, పర్యావరణ, బ్యాంకింగ్ ఇన్సూరెన్స్, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ఇలా అనేక రంగాల్లో అభివృద్ధితోపాటు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తుంది.

# ప్రజావాక్కు



## ఆర్థిక సంక్షోభం దిశగా రాష్ట్రం

**ఆంధ్రప్రదేశ్** రాష్ట్రంలో ప్రస్తుతం అమలు చేస్తున్న జూన్ నెలలో కొత్తగా ఏర్పాటు కానున్న ప్రభుత్వం అమలు చేయబోయే ఉచిత సంక్షేమ పథకాల ద్వారా రాష్ట్రం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో పడే అవకాశం ఉంది. అధికారమే పరమావధిగా రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు ఓటర్లను ఆకర్షించేందుకు ఒకరిని మించి మరొకరు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పక్కకు పెట్టి ఆచరణసాధ్యంకాని అనేక హామీలను మేనిఫెస్టోలో ప్రకటించారు. రాష్ట్రవిభజన జరిగిన పదేళ్లు కావోస్తున్నా ఇప్పటివరకు అనేక అంశాల్లో వెనుకబడే ఉన్నాం.పూర్తిస్థాయిలో విద్య,వైద్యసదుపాయాలు, సాగునీటిప్రాజెక్టులు, భారీపరిశ్రమలు అందుబాటులోకి రాలేదు.రహదారుల నిర్వహణ అధ్వాన్నంగాఉంది.నగదు బదలీద్వారా వివిధసంక్షేమ పథకాలకు రూపకల్పన చేయాలి.

-గొనప అప్పన్న, విశాఖపట్నం

## సరిహద్దు గొడవలు

**భారత్ మయన్మార్** మధ్య ప్రారంభించిన కాలాడాన్ మల్టీ మోడ్ ప్రాజెక్టుగా ఉంది. ఇది చికెన్ నేక్‌గా పిలిచే ఈశాన్య భారతాన్ని మిగితా భూభాగంతో సన్నని ప్రాంతం చికెన్ నేక్‌గా పిలువబడుతుంది. ఇది భారతదేశాన్ని లేక భారత దేశ వ్యాపారాన్ని తూర్పు ఉత్తర ఆసియాతో కల్పుతుంది. ఇలా మయన్మార్‌తో దాదాపు 1600 కిలో మీటర్ల సరిహద్దు పంచుకుంటున్న భారత్‌లోని కోల్‌కత్తాలోని శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ పోర్ట్‌తో మయన్మార్‌లోని స్వీటెక్ పోర్టుతో కలుపబోతుంది. మధ్యన పలేట్వాపోర్టు జోయిన్ పూరి నుండి మొదలైన కోల్‌కత్తా పోర్ట్ స్వీటెక్ పోర్టుల వరకుఉన్న ఈ బృహత్తర ప్రాజెక్టు వ్యాపారపరంగా చాలా ముఖ్యమైనది.

-భారత అవినాష్, జనగామ

## పత్రికలు విలువైనవి

**దైనందిన** జీవితాలలో పత్రికలు చాలా విలువైనవి. అవినీతి, లంచాలు,స్కాంలు వగైరా ప్రచురించి,అవినీతి నీచులను మంచితనం ముసుగులో చెడ్డవారిని భయటకు తీసేవిపత్రికలు మాత్రమే.కానీ ఇప్పుడు పరిస్థితుల ప్రభావం వల్ల డబ్బున్న వారికి దాసోహం అంటున్నాయి. తప్పు చేసిన వాళ్ల ఎవరైనాసరే బయటకు లాగి,వారిని ప్రజల మధ్య నిలబెట్టాలి. అప్పుడు ఆ పత్రికకి విలువ.

-వి.వివేక్, విశాఖపట్నం

## బోర్డులు ఏర్పాటు చేయాలి

**పట్టణీకరణ** నగరీకరణ ముందు అప్పట్లో మన పెద్దలు అన్ని రకాల సామానులు వస్తువులు విక్రయించే దుకాణాలు ప్రాంతాలు ప్రదేశాలు, గుడి, మసీదు, బడి దవఖానాలకు పోయే దారులు, ఇతర పేరొందిన ప్రాంతాల దగ్గర ఉంటాయని బండ గుర్తుగా చెప్పేవారు. అందువలన ప్రజలకు దుకాణాలు ఎక్కడ ఉన్నవో తెలుసుకొనుటకు చాలా సౌకర్యవంతంగా ఉండేది. కానీ ప్రపంచీకరణ మొదలైన తర్వాత ప్రతి పల్లె, గ్రామం, పట్టణం నగరాలు మహానగరాలలో విస్తృతస్థాయిలో అత్యంత ఆధునిక సాంకేతికతతో కూడిన వ్యాపార వాణిజ్య సముదాయాలు విరివిగా వెలసిల్లినవి, వెలసిల్లుతూనే ఉన్నాయి. అత్యధిక విక్రయించే సామాన్ల వస్తువులు దుకాణాల పేర్లతో కూడిన బోర్డులు ఉంటున్నాయి. కానీ ప్రదేశం, ప్రాంతం సూచించే విధంగా బోర్డులు లేకపోవడం వలన అయోమయ పరిస్థితులు ఎదుర్కొనవలసి వస్తున్నది.

-దండంరాజు రాంచందర్ రావు, హైదరాబాద్

## విశ్వసనీయత కోల్పోయిన రేడియో

**రేడియోలో** ఏదైనా ప్రోగ్రామ్ మొదలయ్యే ముందు మోడీ గొంతు వినిపిస్తుంది. ప్రోగ్రామ్ మధ్యలో మోడీ పథకాల గురించిన ప్రకటన ఓ ఐదునిమిషాల పాటు వస్తుంది. మోడీ దేశంలో ఏ చిన్న గల్లీలో తిరిగినా దాని గురించిన ప్రత్యేక కార్యక్రమం ప్రసారమవుతుంది.రేడియో అంటే మోడీ అంటే రేడియో అన్నట్టుగాఉంది.మోడీ ఒక్కడే సంక్షేమపథకాలు అమలు చేస్తున్నట్లు ప్రజల కోసం కష్టపడుతున్నట్టు ప్రచారం చేస్తున్నారు. 24 గంటలు మోడీ భజనే చేస్తోంది రేడియో. దేశంలో మోడీ కాకుండా ఇంకా ఎంతో మంది నాయకులున్నారు వారేం పాపం చేశారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## ఉచితంగా ట్రైనింగ్ ఇవ్వాలి

**నిరుద్యోగ** సమస్యకి కొత్త పరిష్కారం లభించాలంటే వేరే రంగాలపై దృష్టిపెట్టాలి. స్వయం ఉపాధి, వ్యవసాయం, విదేశీయానం లాంటి వాటిపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి. ఉద్యోగం లేకపోతే అన్నీఆగిపోతాయి.ఆదాయం చాలాఅవసరం.వివాహం, సంతానం వగైరా ఉద్యోగం ఉంటేనే వీలుపడుతుంది. స్వయం ఉపాధి విద్యతో సంబంధం లేకుండా ప్రతీ వ్యక్తి తనకు నచ్చిన, వచ్చిన రంగాలలో ప్రభుత్వం ఉచితంగా ఆరు నెలల ట్రైనింగ్ ఇవ్వాలి. ఇలా ట్రైనింగ్ ఇచ్చిన వారికి ఉద్యోగాలలో అవకాశం కల్పించాలి.

-శశిధర్, విశాఖపట్నం

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# చేనేతకు చేయూత అవసరం

**రామ కిష్టయ్య సంగన భట్ల**

సనాతన సాంప్రదాయాలకు, ప్రాచీన సంస్కృతికి అనాదిగా ఆలవాలమైన భారతదేశంతో చేనేత విడదీయలేని బంధం అనుబంధం, సంబంధం కలిగి ఉంది. భారతీయ సాంస్కృతిక కళలో ముఖ్యమైనది, వారసత్వానికి ప్రతీక అయిన చేనేత ప్రపంచంలో అతికొద్ది దేశాలకు మాత్రమే కళ దేశానికి గర్వకారణం. స్వాతంత్ర్యోద్యమంలో ప్రధాన భూమిక పోషించి, స్వాతంత్ర్య సముపార్జనకు ఒక సాధనంగా నిలిచింది చేనేత. గాంధీజీ కూడా రాట్నంపై నూలు వడకడానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చారు. భారత స్వాతంత్ర్య ఉద్యమం జరుగుతున్న రోజులలో విదేశీ వస్త్రాలను బహిష్కరించాలన్న లక్ష్యంతో, స్వదేశీ ఉద్యమం వచ్చింది. మొదటిసారిగా 1905లో బెంగాల్ రాష్ట్ర రాజధాని కోలకత్తాలోని టౌన్‌హాల్లో సభ్యులంతా కలిసి ఆగస్టు ఏడున భారీ సమావేశం నిర్వహించి విదేశీ వస్త్రాలను బహిష్కరించడంతోపాటు దేశీయోత్పత్తుల పునరుద్ధరణకు పిలుపునిచ్చారు. భారతీయ చేనేతకు వేలసంవత్సరాల చరిత్ర ఉంది. ప్రపంచంలో అతికొద్ది దేశాలకు మాత్రమే ఈ ఘనతఉంది. పురాతన కాలం నుంచి భారతీయ చేనేత వస్త్రాలు ప్రపంచమంతా ఎగుమతులు చేయబడేవి. భారత దేశంలో అతి భారత ప్రాచీన పరిశ్రమ ఇది. ఒకప్పుడు దేశానికి పేరు తెచ్చిన, డబ్బు తెచ్చిన వందల ఏళ్ల క్రితం నుంచి విదేశీ మారకద్రవ్యాన్ని ఆర్జించిన ఘనత ఈ పరిశ్రమకు ఉంది. శాతవాహనుల కాలంలో ఇక్కడి వస్త్రాలు యూరప్‌కు ఎగుమతి అయిన ఆధారాలున్నాయి. రెండువేల సంవత్సరాల క్రితం హంస డిజైన్‌లో ఉన్న భారతీయ వస్త్రాలు ఈజిప్టులో కైరో నగరంలో మొదలయ్యాయి. కాలక్రమేణ బ్రిటిష్ పాలనలో, తర్వాత పారిశ్రామీకరణలో భాగంగా ఈ రంగంబాగా దెబ్బతిన్నది. అగ్గిపెట్టెలో పట్టే మస్లిన్ చీరలను నేసిన ఘన చరిత్ర ఉన్న దేశం మనది. తరతరాలుగా చేనేత కుటుంబాలలో వారసత్వ కళగా ఇది కొనసాగుతోంది. కొన్ని కుటుంబ సభ్యులంతా కలిసి మగ్గాల మీద బట్ట నేస్తుండడం ఇప్పటికీ కనిపిస్తుంది. ప్రముఖ చేనేత కేంద్రాలలోని గ్రామాలలో, ఉపాధి విషయంలో వ్యవసాయం తరువాత చేనేతదిరెండవ స్థానం. కుటీర పరిశ్రమ కింద కోట్లాది మందికిపైగా ఈ పరిశ్రమ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నది. ప్రత్యక్షంగా, పరోక్షంగా 70 లక్షల మందికి పైగా ఈ పరిశ్రమ ఉపాధి కల్పిస్తున్నది. వీరు మగ్గాల మీద వేసిన వస్త్రాలు దేశం మొత్తం వస్త్రాల ఉత్పత్తిలో 20 శాతానికిపైగా ఉంటాయి. ప్రపంచ చేనేత వస్త్రాలతో 90 శాతంపైగా భారతదేశంలో నేయబడతాయి. భారతదేశంలో దాదాపు 150 చేనేత కేంద్రాలున్నాయని అంచనా. నూలు, కాటన్, సిల్క్, పట్టు, ఇతర సహజంగా ఉపలబ్దమయ్యే నార, పీచులతో అద్భు




తమైన వస్త్రాలు తయారు చేస్తారు చేనేత కళాకారులు. 2008 నుండి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేనేత దినోత్సవాన్ని అధికారికంగా జరుపుతున్నది. 2008 ఆగస్టు 7న హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో జరిగిన చేనేత దినోత్సవ వేడుకలకు నాటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి హాజరైనారు. 2012, ఏప్రిల్ 6న రవీంద్ర భారతిలో వెంకన్న సారధ్యంలో చేనేత దినోత్సవ చరిత్ర, అవశ్యకతను వివరిస్తూ, స్వదేశీయం, సంగీత నృత్యరూపకం ప్రదర్శించారు. 2012 ఆగస్టు 7న దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట నుండి రాజ్‌ఘాట్ వరకు చేనేత వాక్ చేసి జాతీయ స్థాయిలో ఈ దినోత్సవంపై ఆసక్తిని కలిగించారు. 2014లో అదే రాజ్‌ఘాట్‌లో చేనేత దినోత్సవ ర్యాలీకి ముఖ్య అతిథిగా వచ్చిన అప్పటి కేంద్ర జౌళీ శాఖమంత్రి ప్రధానితో చర్చించి చేనేత దినోత్సవాన్ని అధికారికంగా చేస్తామని మాటిచ్చారు. అన్ని రాష్ట్ర ప్రభుత్వాల కేంద్ర ప్రభుత్వ అంగీకారంతో 2015, జులై 29న భారత ప్రభుత్వం ఆగస్టు 7ను జాతీయ చేనేత దినోత్సవంగా అధికారిక గెజిట్ విడుదల చేసింది. చేనేత పరిశ్రమ నేడు కుంటుపడింది. అనేక లోటుపాట్ల కారణంగా గిట్టుబాటు ధర లభించడం లేదు. ముడిసరుకు అందుబాటులో లేకపోవడం దారం, నూలు, చెట్లపూల రంగులు కొనుగోలు చేయడానికి ఎంతో దూరాలు వెళ్లాల్సి రావడం ముడిసరుకు ధరలు పెరుగుదల, కాటన్,నూలు, సిల్క్, జనప ధరలు పెరగడం, ఎరువులు, పురుగు మందులు, రసాయనాల ధరలు పెరగడం వల్ల కాటన్ ధరలు విపరీతంగా పెరిగాయి. చేనేత రంగంలో మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు లేకపోవడం, ఎన్నో ప్రాంతాలలో పరిశ్రమ కనీస అవసరాలైన నీరు, స్థలం, విద్యుత్ కూడా అందుబాటులో లేని స్థితి. రంగులు, డిజైన్లు క్షణక్షణం మారుతుంటాయి. కొత్త డిజైన్ల కొరత పరిశ్రమను దెబ్బతీస్తోంది. ఇది చేనేత కళాకారులు చేయలేక కాదు, డబ్బు పెట్టేవాళ్లు రిస్క్ లేకుండా వ్యాపారం చేయాలనుకోవడం కారణం. మార్కెట్ల సదుపాయాలు లేకపోవడం వల్ల చేనేత పరిశ్రమకు పేటెంట్ హక్కులు లేకపోవడంవల్ల రక్షణ లేదు. అన్ని సంప్రదాయ డిజైన్లు అనుకరించి నకళ్లు చేస్తున్నారు. చేనేత సహకార సంస్థలు రాజకీయ జోక్యంవల్ల అవినీతి వల్ల నష్టాల పాలు అయ్యాయి. కేంద్ర,రాష్ట్ర బడ్జెట్‌లలో సరైన నిధుల కేటాయింపులు లేకపోవడం, డిజైన్లు నకలు,కాపీ చేసి, పవర్లూమ్లులు అవే చేనేత అనిచెప్పుకుని చెలామణి అవుతున్నాయి. తెలంగాణలో చేనేతలో 40వేల కుటుంబాలకు సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయి. పోచంపల్లి, ఆలేరు, కనుకుల, శాయంపేట, కమలాపూర్, ఆర్మూర్, వెల్దూర్, వేములవాడలో బ్లాక్ లెవల్ క్లస్టర్లు ఏర్పాటయ్యాయి. బతుకమ్మ కోసం మహిళలకు ప్రభుత్వం చీరెలు అందించే పనికి సిరిసిల్ల నేత కార్మికులకు బాధ్యత అప్పగించి ప్రోత్సహిస్తున్నది. పోచంపల్లి హ్యాండ్లూమ్ పార్కు అభివృద్ధికి రూ. 15 కోట్లు కేటాయించారు. ప్రభుత్వాలు చేనేత రంగానికి తగు ప్రోత్సాహం అందించడంతోపాటు ప్రతిభారతీయుడు తాను కొనే దుప్పట్లు, తువాళ్లు, కర్టెన్లు మొదలైన నిత్యం వాడే వస్తువుల్లో కనీసం 15-20 శాతం చేనేత తయారీలు చేనేత వాడగలిగితే మన ప్రాచీన సాంస్కృతిక సంపద, వారసత్వం మనగలుగుతుంది. చేనేత మీద ఆధారపడ్డ లక్షలాది కుటుంబాలు మనుగడ సాగించగలుగుతాయి.

14-5pg5.qxd:14-5pg5.qxd 1/1/02 6:14 AM Page 1



# కూటమి అధికారంలోకి వస్తే జూన్5న జైలు నుంచి బయటకు..

## ఢిల్లీ సీఎం అరవింద్‌కేజ్రీవాల్



**న్యూఢిల్లీ, మే 13:** సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమిదే విజయమని, కూటమి అధికారంలోకి వస్తుందని, జూన్ ఐదవ తేదీనే తాను తీహార్ జైలునుంచి బయటికి వస్తానని, ఎన్నికల ఫలితాలు వెల్లడి అయినవెంటనే ఎన్డీయే భవిష్యత్తు తేలిపోతుందని ఢిల్లీ సీఎం అరవింద్‌కేజ్రీవాల్ పేర్కొన్నారు. మనీలాండరింగ్ కేసులు అరెస్టు అయిన కేజ్రీవాల్‌కు తాత్కాలిక బెయిల్ రావడంతో ఢిల్లీలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న సంగతి తెలిసిందే. జూన్ ఒకటవ తేదీ ప్రచారం ముగిసేంతవరకూ బెయిల్ మంజూరు చేసిన కోర్టు ఒకటవ తేదీ తర్వాత లొంగిపోవాల్సి ఉంటుందని వెల్లడించింది. ఒకటవ తేదీ ఏడుదశల ఎన్నికలకు చివరి రోజు అని జూన్4వ తేదీ ఓట్లలెక్కింపు జరుగుతుందని అన్నారు. ఆమ్ ఆద్మీపార్టీ కౌన్సిలర్ల సమావేశంలో కేజ్రీవాల్ మాట్లాడుతూ జైలు కస్టడీలో తనను మానసిక ఒత్తిడికి గురిచేసే ప్రయత్నాలు జరిగాయన్నారు. రెండు సిసిటివి కేమేరాలు తన సెల్‌లో ఏర్పాటు చేసారని, తన ఆహారాన్ని 13 మంది అధికారులు పరిశీలించేవారని, సిసిటివి ఫుటేజిని పిఎంఒకు పంపించేవారని, మోడీజీ తనను పర్యవేక్షించేవారని, మోడీకి తనపై అంత కక్ష ఎందుకో అర్థం కావడంలేద న్నారు. ఆప్ నాయకులను ప్రజలు గౌరవిస్తారని, బిజెపి అంటే ప్రజలకు భయమేనని, మా అభివృద్ధి పనులతో బిజెపికి కూడా భయమేనన్నారు. తాను రెండో తేదీ జైలుకు వెళతానని, ఎన్నికల ఫలితాలను జైలులో నుంచే పరిశీలిస్తానని, ఇండియా కూటమి అధికారంలోకి వస్తే తాను ఐదో తేదీనే బయటకు వచ్చేస్తానని అన్నారు. తన అరెస్టు తర్వాత ఎమ్మెల్యేలు చీలిపోకుండా ఎంతో ఐకమత్యంతో మెలగడంపై వారిని అభినందించారు. చీలిక తెచ్చేందుకు ఎంత ప్రయత్నించినా మా ఎమ్మెల్యేలు మరింత శక్తివంతంగాను ఐక్యంగాను నిలిచారని ఆయన కొనియాడారు.

**సుప్రీంకోర్టులో కేజ్రీవాల్‌కు మరోసారి ఊరట**

ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు సర్వోన్నత న్యాయస్థానంలో మరోసారి ఊరట లభించింది. మద్యం పాలసీ కేసులో అరెస్టైన ఆయనను ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. గత నెలలో కాంతి భాటీ అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు తిరస్కరించడంతో ఆయన సుప్రీం కోర్టును ఆశ్రయించాడు. ఈ పిటిషన్‌ను జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. పరిస్థితి తీవ్రంగా ఉంటే ఢిల్లీ లెఫ్టి నెంట్ గవర్నర్ వికె సక్సేనా చర్య తీసుకుం టారని, ఈ విషయంలో తాము జోక్యం చేసు కోలేమని స్పష్టం చేసింది. చట్టపరంగా ఈ పిటిషన్‌కు ఎటువంటి అర్హత లేదని ధర్మాసనం ఉద్ఘాటించింది.

## కేన్సర్ వెంటాడినా స్ట్రెచర్‌పై వచ్చి ఓటువేసిన మహిళ

**పాట్నా, మే 13:** బీహార్‌కు చెందిన సుభద్రాదేవి తన ఓటు హక్కును వినియోగించుకుని పౌరులందరికీ ఆదర్శంగా నిలిచారు. ఆమె కొన్నాళ్లుగా కేన్సర్‌తో పోరాడుతూ లేవలేని స్థితిలో ఉంది. బీహార్‌లోని దర్భాంగా స్థానిక పాఠశాలలో పోలింగ్ బూత్‌ను ఏర్పాటుచేసారు. చౌగ్మా ప్రాంతానికి చెందిన సుభద్రా దేవి తన ఓటు హక్కు వినియోగించుకోవాలనుకున్నారు. ప్రస్తుతంకేన్సర్‌తో బాధపడుతున్న ఆమె నడవలేని స్థితిలో ఉన్నారు. అయినా తన కర్తవ్యాన్ని నిర్వర్తించాలనే ఆశయంతో కుటుంబ సభ్యుల సహాయంతోస్ట్రెచర్‌పై వచ్చి ఓటు వేసారు. ఆమె కుమారుడు విజయ్‌కుమార్ మిశ్రా మాట్లాడుతూ తన తల్లి చాలా కాలంగా కేన్సర్‌తో బాధపడుతోందని, ఎక్కువ కాలం బతకనని తెలిసినా తన జీవితంలోని చివరి రోజుల్లో కూడా తన కర్తవ్యం మరిచిపోలేదు. ఈ రోజు మా అమ్మ ఓటువేసింది. ఆమె గత కొద్ది రోజులుగా నీరుమాత్రమే తీసుకుంటోంది. తన చివరికోరికగా ఓటు వేయడానికి తీసుకెళ్లమని అడిగిందని, అధికారుల సాయంతో ఆమె ఆశయం నెరవేర్చామని తెలిపారు. ప్రజలంతా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన అభ్యర్థించారు.

## నిజ్జర్ హత్య కేసులో ఆధారాల్లేవ్: జైశంకర్



**న్యూఢిల్లీ, మే 13:** నిజ్జర్ హత్యకేసుకు సంబంధించి పనికొచ్చే సమాచారం ఏదీ భారత్ చేతికి అందలేదని విదేశాంగశాఖ మంత్రి ఎస్ జైశంకర్ పేర్కొన్నారు. ఈ కేసు దర్యాప్తుకు సంబంధించి కెనడా ప్రభుత్వం నాలుగో అరెస్టు చేయడంపై సోమవారం ఆయన విలేకర్ల సమావేశంలో స్పందించారు. నిజ్జర హత్యపై కెనడా నుంచి ఎటువంటి విలువైన సమాచారం అందినా భారత్ కచ్చితంగా దానిపై దర్యాప్తు చేసేదన్నారు. 'అసలు మాకు ఇంత వరకు ఏ సమాచారం అందలేదు. ఆ కేసుకు సంబంధించి గత కొన్ని రోజుల్లో ఏ కీలక పరిణామాలు చోటు చేసుకొన్నాయో నాకు తెలియదు. సాధారణంగా విదేశీయులను అరెస్టు చేస్తే కాన్సులర్ విధానాల్లో భాగంగా ఆ దేశ దౌత్య కార్యాలయానికి సమాచారం అందించాలి. వాస్తవానికి భారత్–కెనడా మధ్య చర్చలు జరిగాయి. మీరు వేర్పాటువాదులు, నేరగాళ్లు, ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తున్నారని చెప్పాం. వారిలో చాలా మందిని భారత్‌కు అప్పటించాలని కోరాం. మా దౌత్య వేత్తలకు పొంచి ఉన్న ముప్పుపై వారి వదనద పలుమార్లు ఆందోళన వ్యక్తం చేశాం' అని జై శంకర్ పేర్కొన్నారు. నెహ్రూ వైఖరి కారణంగా చైనాతో తలెత్తిన సరిహద్దు వివాదానికి కాంగ్రెస్ మోడీని నిందిస్తోందని జై శంకర్ పేర్కొన్నారు. 'భారత్ నుంచి 1958–62లో లాక్కొన్న భూమి అని వెల్లడించరు. వారి తప్పు లేదన్నట్లే ఉంటారు. చైనా వైపు నుంచి సవాళ్లున్నాయి. ఆ దేశం ఒప్పందాలను ఉల్లంఘిస్తోంది. సరిహద్దుల్లో భారీగా సైనికులను మోహరించింది. ఓ పక్క కొవిడ్‌ను ఎదుర్కొంటూనే మన దేశం సరిహద్దుల్లో మోహరింపులు జరిపింది. దేశం మన సైన్యానికి మద్దతుగా ఉండాలి. మీ సైనికులను, ప్రజలను తక్కువ చేయడం బాధాకరం' అని వెల్లడించారు. భారత్‌కు ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం వచ్చే విషయంపై జై శంకర్ ఆశాభావంగా ఉన్నట్లు వెల్లడించారు. దానిపై చర్చలు ఊపందుకొన్నాయని చెప్పారు. ఐక్యరాజ్యసమితిలో సంస్కరణలకు ప్రపంచ దేశాలు అనుకూలంగా ఉన్నాయి. భారత అభ్యర్థిత్వానికి మద్దతునిస్తున్నాయని అన్నారు.

## రష్యా రక్షణ మంత్రిని మార్చిన పుతిన్

**మాస్కో, మే 13:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కీలక నిర్ణయం ప్రకటించారు. రక్షణ మంత్రి సెర్గేయి షోయిగును పదవినుంచి తప్పించారు. ఆయనను జాతీయ భద్రతా మండలి కార్యదర్శిగా నియమించారు. షోయిగుస్థానంలో



ఆండ్రీ బెలౌసోవ్‌కు రక్షణశాఖ బాధ్యతలు అప్పగించారు. ఐదోసారి అధ్యక్ష పదవిని చేపట్టిన తర్వాత పుతిన్ తీసుకున్న కీలక నిర్ణయం ఇదే మొదటిది. మరోవైపు ఉక్రెయిన్‌తో యుద్ధం ఇంకా కొనసాగుతున్న తరుణంలో ఆయన్ని తొలగించడంప్రాధాన్యత సంతరించుకుంది. పుతిన్‌ప్రమాణ స్వీకారం తర్వాత రష్యా రాజ్యాంగంప్రకారం మంగళవారం కేబినెట్ మొత్తం రాజీనామాచేసింది. ఉక్రెయిన్ ఈశాన్య ప్రాంతంలో రష్యా భూతల దాడులను మరింత తీవ్రంచేసింది. దీనితో వేలాదిమంది పౌరులు ఆప్రాంతాలు ఖాళీచేసి వెళ్లిపోయారు. మరోవైపు ఖర్కీవ్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఉక్రెయిన్ తమ దళాలను ఉపసంహరించుకుంది. దీనితోగ్రేజోన్‌లోని మరింతభూభాగం రష్యా చేతుల్లోకి వెళ్లింది. ఈ తరుణంలో రక్షణ మంత్రి మార్పు జరగడం గమనార్హం.

## దేశంలోని 13 విమానాశ్రయాలను పేల్చేస్తున్నాం..

### సిఐఎస్ఎఫ్‌కు బెదరింపు ఇ-మెయిల్



**న్యూఢిల్లీ, మే 13:** దేశంలోని 13 విమానాశ్రయాలను పేల్చి వేస్తున్నామంటూ సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సిఐఎస్ఎఫ్) కార్యాలయానికి ఇ–మెయిల్ వచ్చింది. వెంటనే అప్రమత్తమైన సిఐఎస్ఎఫ్ తనిఖీలు ప్రారంభించింధి. అయితే ఎక్కడా ఎలాంటి అనుమానాస్పద వస్తువు కనిపించకపోవడంతో ఊపిరి పీల్చుకుంది. లక్నోలోని చౌదరీ చరణ్‌సింగ్ అంతర్జాతీయ విమానాశ్రయం, భోపాల్, పాట్నా, జమ్మూకశ్మీర్, జైపూర్ తదితర విమానాశ్రయాలకు ఈ బాంబు బెదిరింపు వచ్చింది. దీంతో ఒక్కసారిగా కలకలం రేగింది. అయితే బాంబు బెదిరింపు ఉత్తదేనని బాంబ్ థ్రెట్ అసెస్‌మెంట్ ప్రకటించింది.

కాగా అంతకుముందు ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంతో పాటు పది ఆసుపత్రులకు కూడా ఇ–మెయిల్ ద్వారా బాంబు బెదిరింపు హెచ్చరికలు వచ్చాయి. దర్యాప్తు అనంతరం ఆ ఇ–మెయిల్స్ ఉత్తవేని తేల్చారు. ఇ–మెయిల్స్ పంపిన నిందితుల గుర్తింపు కోసం ప్రయత్నిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ నెల 1న ఢిల్లీలోని 100 స్కూళ్లు, నోయిడాలోని రెండు, లక్నో ఒక స్కూలుకు కూడా బాంబు బెదిరింపులు వచ్చాయి.

## త్వరగా పెళ్లి చేసుకోక తప్పేలా లేదు: రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ, మే 13:** రాహుల్ గాంధీ పెళ్లి ఎప్పుడు చేసుకుంటారనే విషయంపై సరదాగా స్పందించారు. జనం దీనిని ప్రస్తావించగా, ఇక పెళ్లి చేసుకోక తప్పేలా లేదని పేర్కొన్నారు. సోమవారం ఉత్తరప్రదేశ్‌లోని రాయబరేలీలో నిర్వహించిన లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో రాహుల్ గాంధీ మాట్లాడారు. ఈ క్రమంలోనే సభకు హాజరైన కొందరు జనం, రాహుల్ ఎప్పుడు పెళ్లి చేసుకుంటారంటూ నినాదాలు చేశారు. అప్పటి వరకూ సీరియస్‌గా సాగిన ప్రసంగాన్ని ముగిస్తూ, రాహుల్ దీనిపై స్పందించారు. 'ఇప్పుడిక నేను త్వరలో పెళ్లి చేసుకోక తప్పేలా లేదు) అని నవ్వుతూ వ్యాఖ్యానించారు. ఆ సమయంలో పక్కనే ఉన్న ప్రియాంకా గాంధీ కూడా నవ్వుతూ కనిపించారు.

## ముంబయిని చుట్టుముట్టిన తుఫాన్

### ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం పలు చోట్ల పోలింగ్‌కు అంతరాయం

**ముంబయి, మే 13:** ముంబయి మహానగరం ఈ సీజన్‌లో మొట్టమొదటి వర్షాలను చవిచూసింది. తీవ్రస్థాయిలో దుమ్ముతుపాను చెలరేగింది. ఆకాశం మొత్తం చీకటిమయంగా మారిపోయింది. వేసవి తాపంతో అట్టుడికిపోయిన ముంబయి నగర వాసులకు ఈవర్షం ఎంతో ఊరటనిచినచంది. అయితే నగరం మొత్తం దుమ్ముతోకూడిన ఈదురుగాలులతో నగరం నిండిపోయింది. ఈ ఆకస్మిక పరిణామంతో నగర ట్రాఫిక్ మొత్తం అస్తవ్యస్తం అయిపోయింది. తుపానుమాదిరిగా ఒక్కసారి విరుచుకుపడటంతో బాటసారులు ఎక్కడికక్కడ షెల్టర్లలో ఆశ్రయం పొందారు. ఘట్కోపర్, బాంద్రా కుర్లా, ధారావి ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఈదురుగాలులు, వర్షం



కురిసింది. ముంబయి ఎయిర్‌పోర్టులో ల్యాండింగ్ టేకాఫ్ ఆపరేషన్లు కూడా స్తంభించాయి. 30 నిమి షాలపాటు విమానాశ్రయ అధికారులు విమానాల టేకాఫ్ ల్యాండింగ్‌లను సస్పెండ్‌చేసారు. ఉరుములు మెరుపులతో కూడిన వర్షం, పెద్ద ఎత్తున ఈదురుగాలులలతో దుమ్ముకూడా లేస్తుందని వాతావరణశాఖ హెచ్చరించింది. గంటకు 60 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని, పాలఘర్, థాణె ప్రాంతాల్లో రానున్న నాలుగు గంటల్లో భారీ స్థాయిలో వర్షం కురిసే ప్రమాదం ఉందనిహెచ్చరించింది. దీనితో లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అనేక ప్రాంతాల్లో భారీ పవనాలు అనేకప్రాంతాల్లో పోలింగ్‌కు తీవ్ర అంతరాయం కలిగించాయి. ముంబయి పొరుగుననే ఉన్న నవీ ముంబయిలో అనేకచోట్ల వృక్షాలునేలకొరిగాయి. అరోలి సెక్టార్‌ఐదు ప్రాంతంలో చెట్లు కూలి పడ్డాయి. అయితే ఎవ్వరికీ గాయాలు కాలేదు. ట్రాఫిక్‌కు మాత్రం తీవ్ర అంతరాయం కలిగింది. ప్రయాణీకులు తమ వాహనాలను సుదూరంగా పార్కుచేయడంతో వృక్షాలు వాటిపై పడలేదు. భారీ ఎత్తున గాలులు వీచడంతో పోలింగ్‌కు అనేకచోట్ల అంతరాయం ఏర్పడింది.

## మోడీ ప్రసంగాలపై పిటిషన్‌ను తోసిపుచ్చిన ఢిల్లీ హైకోర్టు

**న్యూఢిల్లీ, మే 13:** లోక్‌సభ ఎన్నికల్లో 'మతపరమైన విభజన ప్రసంగాలు' చేయడం ద్వారా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఉల్లంఘించారని, ఆయనపై చర్యలకు ఎన్నికల కమిషన్‌ను ఆదేశించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు సోమవారం నాటు తోసిపుచ్చింది. పిటిషన్‌లో ఎలాంటి మెరిట్ లేదని, విచారణకు అర్హమైనది కాదని జస్టిస్ సచిన్ దత్తా తీర్పునిచ్చారు. పిటిషనర్లు చేసిన ఫిర్యాదును చట్టానికి అనుగుణంగా స్వతంత్రంగా అంచనా వేసి చర్య తీసుకునే అధికారం ఎన్నికల కమిషన్‌కు లేదని కోర్టు స్పష్టం చేసింది. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనకు పాల్పడినట్లు ముందుగానే పిటిషనర్ ఒక నిర్ణయానికి రావడం పూర్తిగా అనుచితమని కూడా కోర్టు తెలిపింది. ప్రధాన మంత్రి, ఇతర బిజెపి నేతల విద్వేష ప్రసంగాలపై ఈసీకి ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని పిటిషనర్లు తమ పిటిషన్‌లో పేర్కొన్నారు. రాజస్థాన్‌లోని బన్స్వారాలో ఈ నెల 21న ప్రధాన మంత్రి చేసిన ప్రసంగాన్ని వారు ప్రస్తావించారు. షహీన్ అబ్దుల్లా, అమితాబ్ పాండే, దేబ్ ముఖర్జీ అనే ముగ్గురు హైకోర్టులో ఈ పిటిషన్ వేశారు. విద్వేష ప్రసంగాలు చేసిన రాజకీయ నేతలపై ఎఫ్ఐఆర్ నమోదుతో సహా తక్షణ చర్యలు తీసుకునేలా ఈసీఐని ఆదేశించాలని కోర్టును వారు కోరారు.

## బ్రెజిల్‌లో ఆగని వర్షాలు..145కు చేరిన మృతులు



**బ్రెజిల్, మే 13:** ఉత్తర అమెరికా దేశం బ్రెజిల్‌లో గత రెండు వారాలుగా భారీ వర్షాలు కురుస్తున్న విషయం విదితమే. దీంతో ఇప్పటి వరకు పలు ఘటనల్లో మృతి చెందిన వారి సంఖ్య 145కు చేరుకుంది. అలాగే మరో 132 మంది అదృశ్యమైనట్లు ఆ దేశ పౌర రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. ముఖ్యంగా వర్షాల వల్ల రియో గ్రాండే దో సుల్ రాష్ట్రం తీవ్రంగా ప్రభావి తమైనట్లు పేర్కొంది. వరద భారీగా వస్తుండడంతో నదులన్నీ ప్రమాదకరం గా ప్రవహి స్తున్నాయి. దీంతో 6,19,000 మందిని సుర క్షిత ప్రాంతాలకు తరలించారు. రెస్క్యూ కార్యకలాపాలు ఇంకా కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి ప్రభుత్వం అత్యవసర వ్యయాన్ని రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించింది. అ సందర్భంగా బ్రెజిల్ ప్రెసిడెంట్ లులా డా సిల్లా మాట్లాడుతూ త్వరలోనే సాధారణ పరిస్థితులు నెలకొనేలా చూస్తామని తెలిపారు. తీవ్ర వర్షాల కారణంగా అన్నీ తిరిగి పొందలేదని మాకు తెలుసు. తల్లులు తమ పిల్లలను కోల్పోయారు. పిల్లలు తమ తల్లులను కోల్పోయారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే రెస్క్యూ కార్య కలాపాలను వేగవంతం చేశామని స్పష్టం చేశారు. అయితే భారీ వర్షాలు మరికొన్ని రోజులు కొనసాగే అవకాశం ఉందని అక్కడి వాతావరణ శాఖ హెచ్చరించింది. బ్రెజిల్‌లోని పరిస్థితిపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ స్పందించారు. బ్రెజిల్‌కు సహాయం అందించడానికి అక్కడి ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపారు.

## ఆప్ ఎంపి స్వాతి మలివాల్‌పై సిఎం సహాయకుని దాడి



**న్యూఢిల్లీ, మే 13:** మద్యం కుంభకోణం కేసులో ఉక్కిరి బిక్కిరి అవుతున్న ఆప్ మరో వివాదంలో చిక్కుకుంది. ఆప్ రాజ్యసభ ఎంపి ఢిల్లీ మహిళా కమిషన్ మాజీ చైర్‌పర్సన్ స్వాతిమలివాల్ సంచలన ఆరోపణలుచేసారు. ఢిల్లీ సీఎం అరవింద్‌కేజ్రీవాల్ సహాయకుడు తనపై దాడిచేసారని ఆరోపించారు. అందుకు సీఎం నివాసమే వేదిక కావడంప్రాధాన్యతను సంతరించుకుంది. ముఖ్య మంత్రి నివాసంనుంచి ఉదయం 9.30 గంటల సమయంలో పోలీసులకు ఫోన్‌కాల్ వచ్చింది. కేజ్రీవాల్ సన్నిహితుడు బిభవ్‌కుమార్ తనపై దాడిచేసారని స్వాతి ఫోన్‌లో చెప్పినట్లు తెలుస్తోంది. సీఎం సూచన మేరకే ఈ దాడి జరిగిందని ఆమె వెల్లడించినట్లు తేలింది. దాంతో పోలీసులు సివిల్ లైన్స్‌లో ఉన్న సీఎం నివాసానికి చేరు కున్నారు. అయితే అక్కడ ఆమె కనిపించలేదు కొద్దిసేపటికి స్టేషన్‌కు వచ్చిన ఆమె తర్వాత ఫిర్యాదు చేస్తానంటూ అక్కడి నుంచి వెళ్లిపోయారని పోలీసులు తెలిపారు. ఇటీవలి కాలంలో బిభవ్ కుమార్ వార్తల్లోనిలిచారు. ఆయన నియామకంచట్టవిరుద్ధమని పేర్కొంటూ సీఎం వ్యక్తిగత కార్యదర్శి హోదానుంచి ఢిల్లీ విజిలెన్స్ విభాగం కుమార్‌ను తొలగించింది. అలాగే లిక్కర్ కేసులోను ఈడీ ఆయనకు సమన్లు కూడా ఇచ్చింది.

## నన్ను, నాతల్లి పైనా ప్రజ్వల్ అత్యాచారం చేసాడు

### పోలీసులకు బాధితురాలి వాంగ్మూలం



**బెంగళూరు, మే 13:** లోక్‌సభ ఎన్నికలవేళ హసన్ సెక్స్ కుంభకోణం కర్ణాటకలో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ వ్యవహారంపై సిట్ దర్యాప్తు కూడా ముమ్మరంచేసింది. లైంగిక వేధింపులకు సంబంధించి ఫిర్యాదు చేసిన మహిళ హసన ఎంపి ప్రజ్వల్‌రేవణ్ణకు సంబంధించి షాకింగ్ అంశాలు వెల్లడించింది తన తల్లిపై నాలుగైదేళ్లక్రితం బెంగళూరులోని నివాసంలో ప్రజ్వల్‌రేవణ్ణ అత్యాచారానికి పాల్పడినట్లు ఆ మహిళ ఆరోపించింది. దీనికి సంబంధించి సిట్ అధికారుల ఎదుట వాంగ్మూలం ఇచ్చింది. అంతేకాకుండా ప్రజ్వల్ విడియోకాల్‌లో బెదిరించి తన దుస్తులు విప్పించాడని తెలిపింది. ఆయన మా అమ్మకు ఫోన్‌కాల్‌చేసి విడియోకాల్‌లో మాట్లాడాలని నన్ను బలవంతంచేసే వాడని, నా దుస్తులు విప్పాలని అడిగేవాడని, నేను నిరాకరిస్తే నాకు మా అమ్మకు హాని తలపెడతానని బెదిరించేవాడని ఆమె పోలీసులకు ఫిర్యాదులో వివరించింది. ప్రజ్వల్, ఆయన తండ్రి హెచ్‌డి రేవణ్ణ కూడా తన తల్లిపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఆమె తెలిపింది.

# 'పోల్' పదనిసలు



రాయ్‌బరేలి ఎన్నికల సభలో మాట్లాడుతున్న రాహుల్ గాంధీ

## రాయ్‌బరేలితో విడదీయలేని బంధం: రాహుల్

**రాయ్‌బరేలి, మే 13:** గాంధీ కుటుంబం నిరంతరం రాయ్‌బరేలి నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం కృషిచేస్తుందని, ప్రధాని మోడీ మాత్రం ఆదాని అంబానిల సంక్షేమానికి పాటుపడతారని ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ ఎద్దేవా చేసారు. నామినేషన్ వేసిన తర్వాత మొట్టమొదటి ఎన్నికల సభలో ఆయన ప్రసంగించారు. రాయ్‌బరేలి ప్రజలతో తన కుటుంబానికి ఎంతో అనుబంధం ఉందని అందుకే తాను స్వయంగా ఇక్కడి నుంచి పోటీచేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. మోడీ ప్రభుత్వంపై విమర్శలతో ధ్వజమెత్తిన రాహుల్ సుమారు 16 లక్షల కోట్లరూపాయల రుణాలను పారిశ్రామిక వేత్తలకోసం రద్దు చేసారని, ఈ మొత్తం 24 ఏళ్లపాటు ఎంజిఎన్‌రేగా కార్మికులుకు ఇచ్చే ఉపాధి వేతనంతో సమానమని, కేవలం 22నుంచి 25 మంది టాప్ పారిశ్రామికవేత్తల రుణాలను మొత్తంరద్దుచేసి వారి శ్రేయస్సు కోసం మాత్రమే పాటుపడుతున్నారన్నారు. తనబామ్మ ఇందిరాగాంధీ, తన తండ్రి రాజీవ్ గాంధీ, తన తల్లి సోనియా గాంధీలు రాయ్ బరేలి ప్రజల జీవనస్థితిగతులు మెరుగు పరిచేందుకు ఎంతో కృషిచేసారన్నారు. 2004నుంచి తన తల్లి ఈనియోజకవర్గం నుంచి ప్రాంతినిధ్యం వహిస్తున్నారని, అంతకు ముందు మాజీ ప్రధానులు ఇందిరా గాంధీ, రాజీవ్‌గాంధీలు ప్రాతినిధ్యం వహించారన్నారు. రైతులు, నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యలను ఫోకస్‌చేయడంలో మీడియా కూడా విఫలం అయిందని కేవలం బడా పారిశ్రామికవేత్తల పెళ్లి వేడుకలను ప్రసారంచేసేందుకే ప్రాధాన్యతనిచ్చాయన్నారు. ఇండియా కూటమి అధికారంలోకి రాగానే పేద కుటుంబాల జాబితాను రూపొందించి సాలీనా లక్ష రూపాయలు లేదా 8500 నెలసరి మొత్తం బ్యాంకు ఖాతాలకే బదలీ చేస్తామని, కుటుంబంలో పెద్దగా ఉన్న మహిళ ఖాతాకు జమచేయడం జరుగుతుందన్నారు. సన్న చిన్నకారు రైతుల రుణాలను రద్దుచేస్తామని, కనీస మద్దతుధరకు చట్టబద్ధత తెస్తామన్నారు. అగ్నివీర్ స్కీంను మొత్తం రద్దుచేస్తామని, యువతకు శాశ్వత ప్రాతిపదికన ఉద్యోగ కల్పన ఉంటుందని, పింఛను సదుపాయంతో సైన్యంలో నియామకాలుంటాయన్నారు. ప్రభుత్వరంగ సంస్థల్లోయువకులకు ఏడాదిపాటు అప్రెంటిస్‌షిప్ కల్పిస్తామని, వారిమెరిట్ ఆధారంగా శాశ్వత ఉద్యోగాలు అందుతాయన్నారు. ఐదోదశలో రాయ్ బరేలి ఎన్నికలు జరుగుతున్నాయి. మే 20వ తేదీ పోలింగ్ ఉన్న ఈనియోజకవర్గంలో బిజెపి ఉత్తరప్రదేశ్ మంత్రి దినేశ్‌ప్రతాప్ సింగ్‌ను ఈస్థానం నుంచి పోటీకి దించింది.

## దిలీప్‌ఘోష్ కాన్వాయ్‌పై రాళ్లదాడి

**కోల్‌కత్తా, మే 13:** సార్వత్రిక ఎన్నికలపరంగా పశ్చిమబెంగాల్‌లో అనేక చోట్ల ఉద్రిక్త వాతావరణం, ఘర్షణలు జరిగాయి. ఎనిమిది నియోజకవర్గాల్లో పోలింగ్ సందర్భంగా టిఎంసి, బిజెపి కేడర్‌మధ్య అనేక చోట్ల ఘర్షణలు చోటుచేసుకున్నాయి. మొత్తంగా 1088 ఫిర్యాదులు ఇవిఎంలు పనిచేయక పోవడంపైనే అందాయి.పోలింగ్ కేంద్రాల్లోకి ఏజెంట్లను అనుమతించకపోవడంపైనా ఫిర్యాదులు అందాయి. అధికార టిఎంసి, బిజెపి కొన్ని చోట్ల తీవ్రస్థాయి ఘర్షణలకు దిగారు. బర్ధమాన్ దుర్గాపూర్ లోక్‌సభ నియోజకవర్గంలో ఎక్కువ ఘర్షణలు చెలరేగాయి. కాల్నాగేట్‌లో బిజెపి అభ్యర్థి దిలీప్‌ఘోష్ తీవ్ర నిరసన ఎదుర్కొన్నారు. ఫిరానయదులు రావడంతో పోలింగ్ బూత్‌లోకి వెళుతున్న తరుణంలోనే టిఎంసి మద్దతుదారులు ఆయన్ను అడ్డుకుని నిరసన ప్రదర్శనచేసారు. గోబాక్ నినాదాలుచేసారు. బిజెపి నేత కాన్వాయ్‌పై రాళ్లదాడి చేసారు. కొన్ని కార్లు ధ్వంసం అయ్యాయి. పారా మిలిటరీ దళాలు అల్లరమూకను అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించారు. వెనువెంటనే ఘోష్ కార్‌పై రాళ్ల వర్షం కురిపించారు. సెక్యూరిటీ సిబ్బందికిపైతీ తీవ్రగాయాలయ్యాయి. తృణ మూల ్కు చెందిన కీర్తి ఆజాద్, దిలీప్‌ఘోష్ కేడర్‌ల మధ్యనే వాగ్వా దాలు అనేకచోట్ల జరిగాయి. అయితే ఇద్దరు అభ్యర్థులు కూడా ఒక పోలింగ్‌బూత్‌వద్ద పరస్పరం ఆలింగనం చేసుకున్నారు. అంతకు ముందు దిలీప్‌ఘోష్ మాట్లాడుతూ టిఎంసి గూండాలు పోలింగ్ ఏజంట్లను బూత్‌లలోకి వెళ్లనీయడంలేదని ఆరోపించారు. గ్రామాల్లోకి వెళుతుండగా మహిళలు తనకు ఎదురువచ్చి మేం ఓటు వేయగలమా అని ప్రశ్నిస్తున్నా రని, ఓటర్లను బెదిరించడం టిఎంసికి అలవాటేనని ఆరోపించారు. ప్రిసైడింగ్ అధికా రులతోపాటు ఏజెంట్లను కూడా టిఎంసి గూండాలు పోలింగ్ కేంద్రాల్లోకి వెళ్లనీయడం లేదన్నారు. ఓటమిని ముందే పసిగట్టిన దిలీప్‌ఘోష్ ఉద్రిక్తతలను రెచ్చగొడుతున్నారని టిఎంసి కూడా ఆరోపించింది. బీర్‌భుమ్; కృష్ణనగర్ నియోజకవర్గాల్లో కూడా ఘర్షణలు జరిగాయి. బిజెపి కార్యకర్తలు టిఎంసి మద్ద తుదారులకు అనేకచోట్ల పరస్పర దాడులు జరిగాయి. బిజెపి అభ్యర్థి అమృతారాయ్ టిఎంసి ఫైర్‌బ్రాండ్ మహువా మోయిత్రాపై కృష్ణనగర్‌లో పోటీచేస్తున్నారు. ఆమె ఇద్దరు గాయపడినకార్యకర్తలను పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లడం కనిపించింది.

తెహట్టా ప్రాం తంలో సిపిఎం కార్యకర్త టిఎంసి మద్దతు దారులతో జరిగిన ఘర్షణలో తీవ్రంగా గాయపడ్డాడు. కేంద్రబలగాలు ఓటర్లను భయపెడుతున్నాయని బీర్‌భుమ్ పరిసర ప్రాంతాల్లో టిఎంసి కేడర్ నిరసన తెలిపారు.

## బెంగాల్ మహిళల ఆత్మగౌరవంతో ఆటలొద్దు:మమత

**బోంగాంవ్(బెంగాల్), మే 13:** బెంగాల్ మహిళల ఆత్మగౌరవం, మహిళల హుందాతనంతో ఆటలాడుకోవద్దని అవాస్తవాలు, అరాచకాలతో మరింత ఉద్రిక్తతలను రెచ్చగొట్టవద్దని ప్రధాని మోడీపై టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీ ధ్వజమెత్తారు. బోన్‌గాంవ్ ప్రాంతంలో ఎన్నికల రాయలీలో మాట్లాడిన టిఎంసి సుప్రీమో బిజెపి పాలిత రాష్ట్రాల మాదిరిగా బెంగాల్‌లో ఉండదని గుర్తుంచుకోవాలని మోడీకి హితవుపలికారు. మహిళల ఆత్మగౌరవంతో ఆటలాడుకోవవద్దని, మా తల్లులు, సోదరిల హుందతనాన్ని రచ్చకీడ్చవద్దంటూ ధ్వజమెత్తారు. అయితే ఇటీవల వెలుగులోకి వచ్చిన విడియోలో బిజెపి నాయకుడు ఒకరు విపక్ష నేత ఆదేశాలమేరకే మహిళలు నిరసన ప్రదర్శన నిర్వహించారని, మొత్తం కుట్రవెనుక సువేందు



అధికారి ఉన్నారని స్వయంగా బిజెపి నాయకుడు చెప్పడంతో వివాదం మరింత తీవ్రస్థాయికి చేరింది. మరో విడియోలో ఒక మహిళల బృందం గతంలో అత్యాచారం ఫిర్యాదులుచేసిన వారు బిజెపి నాయకులు తమపై ఖాళీ కాగితాలపై సంతకాలు తీసుకున్నారని, ఫిర్యాదులు చేస్తామని వాటిని పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారని ఫిర్యాదులు చేయడం కనిపించింది. మా మహిళల జోలికి రావద్దని మీ ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ కాదని, బెంగాల్ మహి ళలు ఆత్మగౌరవంతో జీవిస్తారని పేర్కొన్నారు.



## నామినేషన్ దాఖలు చేసిన మీసా భారతి

**పాట్నా, మే 13:** భారతదేశంలో నాలుగో దశ లోక్‌సభ ఎన్నికలు తొమ్మిది రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో మొత్తం 96 పార్లమెంటరీ నియోజకవర్గాల్లో ఓటింగ్ జరుగుతోంది. ఇంకా మూడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఈ తరుణంలో పాటలీపుత్ర లోక్‌సభ నియోజకవర్గం నుంచి రాష్ట్రీయ జనతాదళ్ అభ్యర్థి 'మిసా భారతి' సోమవారం లోక్‌సభ ఎన్నికలకు నామినేషన్ దాఖలు చేశారు. 'మిసా భారతి' లోక్‌సభ ఎన్నికలకు నామినేషన్ సమయంలో బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూప్రసాద్ యాదవ్, ఆర్జేడీనేత తేజ్ ప్రతాప్‌యాదవ్ కూడా పాల్గొన్నారు. ఆమె విలేకరులతో మాట్లాడుతూ బీహార్‌కు ప్రధాని మోడీ, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేసిందేమీలేదని ఆరోపించారు.

14-5p-6exHMNWJQE.qxd:14-5p-6exHMNWJQE.qxd 1/1/02 6:25 AM Page 1



# సూర్యోదయానికి ముందే పోలింగ్ బూత్‌ల వద్ద జనం



శ్రీకాళహస్తిలో పోలింగ్ బూత్‌ల వద్ద బారులు తీరిన జనం

**శ్రీకాళహస్తి,మే 13 ప్రభాతవార్త :** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో 2024లో సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌కు సంబంధించి సోమవారం సూర్యోదయానికి ముందే ఓటర్లు పోలింగ్ బూత్‌ల వద్ద జనం గుమిగూడారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలనే లక్ష్యంతో ముందుకు వచ్చారు. ముఖ్యంగా మైనారిటి ముస్లింలు, మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఇక పోలింగ్ రోజు హైదరాబాదు,బెంగుళూరు నుంచి ప్రత్యేక బస్సుల్లో ఓటర్లు కదలి వచ్చారు. వందల సంఖ్యలో ఓటర్లు వచ్చారు. ఇక ఉదయం నుంచి భానుని ప్రతాపాన్ని లెక్క చేయక పట్టణంలోనూ, పల్లె ప్రాంతాల్లో జనం మధ్యాహ్నం భోజనం చేయకుండా ఓట్లు వేయటానికి నిరీక్షించారు. ఇక సాయంత్రం పట్టణంలోని పలు ప్రాంతాల్లో బూత్ క్యాప్చరింగ్‌కు ప్రయత్నించినప్పటికి ప్రతి పక్షం అడ్డుకున్నారు. అవకాశం కల్పించలేదు.

## ఎండలను లెక్క చేయని ఓటర్లు

**శ్రీకాళహస్తిలో పోలింగ్‌రోజు దుకాణాలు బంద్:** శ్రీకాళహస్తి పట్టణంలో పోలింగ్ సందర్భంగా సోమవారం పలు దుకాణాలు బంద్ చేసారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పోలింగ్ సరళిని గమనిస్తే ఉదయం 9గంటలకు 8.2 శాతం,11గంటలకు 28.34శాతం మధ్యాహ్నం 1గంటకు 46.85 శాతం మధ్యాహ్నం 3గంటలకు 61.52శాతం సాయంత్రం 5గంటలకు 72.34 శాతం వెరసి 2,48,536 మందికి గాను 1,79,790 ఓట్లు పోలైనట్లు అధికారులు ప్రకటించారు. పట్టణంలో సాయంత్రం 6గంటలకే పోలింగ్‌ను బంద్ చేసారు.

**మొరాయించిన ఈ వి ఎంలు:** శ్రీకాళహస్తి పట్టణంలోని 68 పోలింగ్ బూత్‌లలో మున్సిపల్ కమిషనర్ రమేష్‌బాబు చక్కటి ఏర్పాట్లు చేసారు. ఎండలను పరిగణలోకి తీసుకొని షామియానాలు ఏర్పాటు చేసారు. స్ట్రాంగ్ రూంను స్కిట్ కళాశాలలో ఏర్పాటు చేసారు. ఇక్కడ పలు మార్లు ఏర్పాట్లను కలెక్టర్ ప్రవీణ్ కుమార్ పర్యవేక్షించారు. ఉదయం పలు కేంద్రాల్లో ఈవిఎంలు మొరాయించి సుమారు రెండు గంటల పాటు పోలింగ్ ఆలస్యం అయ్యింది. అలాగే సాలిపేట పోలింగ్ బూత్‌లో కూడా ఈ వి ఎంలు మొరాయించాయి. ఇక పలు గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఈ విఎంలు మొరాయించాయి. అయితే వెంటనే పోలింగ్ అధికారులు సరిదిద్దారు. పోలింగ్ సరళిని ఓ వైపు వైకాపా అభ్యర్థి బియ్యపు మధుసూధనరెడ్డి, మరో వైపు తెలుగుదేశం అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి పోతుగుంట రాజేష్‌నాయుడు పర్యవేక్షించారు.



## ప్రజల మనోభావాలను అంత తేలికగా అంచనా వేయలేం

### - మాజీ ఎంపి రాజగోపాల్

**విజయవాడ,మే13,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో రాజకీయాలను,ప్రజల మనోభావాలను అంత తేలికగా అంచనా వేయలేమని విజయవాడ లోక్‌సభ నియోజకవర్గ మాజీ ఎంపీ లగడపాటి రాజగోపాల్ స్పష్టం చేసారు. ఇప్పుడు రాజకీయాల్లో పార్టీల గెలుపు, ఓటములపై అంత సునాయాసంగా ప్రికిడిక్షన్ చెప్పలేమన్నారు. లగడపాటికి ఆంధ్ర ఆక్టోపస్‌గా పేరుంది. ఎన్నికల్లో ఎవరు గెలుస్తారనే విషయంపై లగడపాటి గతంలో తన సర్వే ఫలితాలు వెల్లడించేవారు. ఈ ఫలితాలు కొంచెం అటూఇటూగా కచ్చితంగా ఉండటంతో.. ఆయన సర్వేలపై ప్రజల్లో ఎంతో ఆసక్తి ఉండేది. అయితే, 2018 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు,ఏపీ ఎన్నికలపై ఆయన సర్వే ఫలితాలు తారుమారయ్యాయి. ఆ తర్వాత ఆయన తన అంచనాలను వెల్లడించడం మనేశారు. విజయవాడ తూర్పు నియోజకవర్గంలో లగడపాటి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ బూత్ లను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతే..2019 నుంచి తాను సర్వేలు చేయడం మానేశానని చెప్పారు. గతంలో రాజకీయాల్లో ఉన్నప్పుడు ప్రజల నాడి ఎలా ఉంది అనే విషయాన్ని తెలుసుకునే వాడినని తెలిపారు. ఇప్పుడు రాజకీయాల్లో లేనని..ం ాజకీయాల్లోకి వచ్చే ఆలోచన కూడా లేదని చెప్పారు. ఏపీలో ఓటింగ్ బాగా జరుగుతోందని లగడపాటి అన్నారు. మధ్యాహ్నం క్యూలైన్లలో ఓటర్లు తక్కువగా ఉంటారని ఓటు వేయడానికి వచ్చాఽన్నారు. ఓటర్లు బారులతీరి ఉన్నారని చెప్పారు. అత్యంత విలువైన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించేకోవాలని పిలుపునిచ్చారు. పోలింగ్ నేపథ్యంలో సగం హైదరాబాద్ ఖాళీ అయిపోయిందని చేప్పారు.

# తిరుమల సమాచారం

## పద్మావతి పరిణయోత్సవాలకు నారాయణగిరి ఉద్యానవనం ముస్తాబు

### -17నుండి శ్రీనివాసుడి పరిణయ వేడుకలు



**తిరుమల,ఏమే 13ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామికి కలి యుగంలో నారాయణవనంలోని పద్మావతిదేవి తో జరిగిన వివాహఘట్టాన్ని తలపిస్తూ ప్రతి ఏటా మూడురోజులు ఈ పరిణయోత్సవాలు తిరుమల తిరుపతి దేవస్థానమ్ నిర్వహిస్తుంది. ఇందుకు తిరుమలలోని నారాయణగిరి ఉద్యానవనంలో ప్రత్యేక కల్యాణవేదికను తీర్చిదిద్దుతారు. నారాయణవనంలోని ఆకాశ రాజు కుమార్తె పద్మావతిని వివాహమాడిన శుభసందర్భంలో నేటికీ వైశాఖమాసంలో పద్మావతి పరిణయోత్సవాలు జరిపిస్తారు. మూడురోజులపాటు జరిగే ఈ పరిణయోత్స వాల్లో శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి రోజుకో వాహనంపై వేంచేపుచేసి నారాయణగిరి ఉద్యానవనాల్లోని పెళ్ళివేదికకు చేరుకుంటారు. ఇక్కడ మంగళవాయిద్యాల నడుమ, ఛత్ర చామరలతో కల్యాణవేదికలో అమ్మవార్లు, స్వామివారిని కొలువుదీర్చి కల్యాణఘట్టాన్ని శాస్త్రోక్తంగా జరిపిస్తారు. తొలిరోజు 17వతేదీ శుక్రవారం సాయంత్రం ఆలయంనుండి ఉభయదేవేరులతో కలసి మలయప్పస్వామి గజవాహనంపై కల్యాణవేదికకు చేరుకుంటారు. అక్కడ ఆలయ అర్చకులు, అధికారులు ప్రత్యేకంగా ఫల,పుష్పాలతో తీర్చిదిద్దిన కల్యాణ మండపం వేదికపై స్వామిఅమ్మవార్లను కొలువుదీర్చుతారు. ఆగమోక్తంగా కల్యాణ ఘట్టాన్ని జరిపిస్తారు. కొలువు,ఎదురుకోలు, పూలబంతులాట, నూతన వస్త్రాలు ధరింపజేయడం వంటివి అర్చకులు జరిపిస్తారు. తొలిరోజు వేడుక ముగిసిన తరువాత స్వామి అమ్మవార్లు తిరిగి మంగళవాయిద్యాల నడుమ ఆలయానికి చేరుకుంటారు. 18వతేదీ శనివారం సాయంత్రం యధావిధిగా స్వామివారు, అమ్మవార్లు అశ్వవాహనంపై, పల్లకీపై నారాయణగిరి ఉద్యానవనం చేరుకుంటారు. అక్కడ శాస్త్రోక్తంగా కల్యాణఘట్టాన్ని నిర్వ హిస్తారు. యధాతధంగా రెండవరోజు పూల బంతులాట ముగిసిన తరువాత ఆలయానికి వేంచేపుచేస్తారు. చివరగా 19వతేదీ ఆదివారం సాయంత్రం మలయప్పస్వామి తనకెంతో ఇష్టమైన గరుడవాహనాన్ని అధిరోహించి, అమ్మవార్లు పల్లకీపై నారాయణగిరి ఉద్యాన వనాలకు చేరుకుంటారు. అక్కడ శాస్త్రోక్తంగా వివాహఘట్టాన్ని జరిపించి నివేదనలు సమర్పిస్తారు. ఈ మూడురోజుల కల్యాణ ఘట్టానికి నారాయణగిరి ఉద్యానవనంలోని వేదికను పూర్తిగా అలంకరిస్తారు.

## వేసవి సెలవులు.. భక్తులతో కొండ కిటకిట



**తిరుమల,మే 13 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం వేసవిసెలవులతో తిరుమలలో భక్తులు భారీగా ఉన్నారు. తెలుగురాష్ట్రాల్లో ఎన్నికలు జరిగినా తమిళనాడు, కర్నాటక ,తెలంగాణా రాష్ట్రాల నుండి భక్తులు పెద్దసంఖ్యలో వచ్చారు. వరుసగా మూడురోజులుసెలవులు రావడం, వేసవిసెలవులు తోడవడంతో భక్తులు తిరుమలకు చేరుకోవడంతో కొండ కిటకిటలాడుతోంది. సోమవారం ఉదయం భక్తులు పోటెత్తారు. భక్తులు వేలాదిమంది బారులుతీరి నిలబడ్డారు. వేసవిసెలవులు....ఆపై తమతమ మొక్కుబడులు తీర్చుకునేందుకు సామాన్యభక్తులు పెద్ద సంఖ్యలో ఏడుకొండలకు చేరుకోవడంతో విపరీతంగా రద్దీ ఏర్పడింది. దర్శనానంతరం తిరుగుప్రయాణంలో భక్తులు బస్సులకోసం తంటాలు పడ్డారు.

# ఇస్రో యువికా 2024 కార్యక్రమం ప్రారంభం

- ఈ సారి 355 మంది విద్యార్థులు ఎంపిక
- వర్చువల్ విధానంతో ఇస్రో చైర్మన్‌చే ప్రారంభం
- షార్‌లో డైరెక్టర్ ఆధ్వర్యంలో కార్యక్రమం

**శ్రీహరికోట (తడ), మే 13 ప్రభాతవార్త :** ఇస్రో 2024 సంవత్సరానికి సంబంధించి యువికా 2024 కార్యక్రమం సోమవారం నుంచి ప్రారంభమైంది. ఈ నెల 24వ తేదీ వరకు జరిగే యువికా కార్యక్రమాలలో 355 మంది విద్యార్థులు పాల్గొంటున్నారు. శ్రీహరికోటకు చెందిన 51 మంది విద్యార్థులు ఇందులో ఉన్నారు. వీరికి పలు ఇస్రో కేంద్రాల్లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆదివారం వీరంతా భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోటకు చేరుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు చత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్, ఒరిస్సా, పశ్చిమబెంగాల్‌లకు చెందిన యువకులు ఇందులో ఉన్నారు. సోమవారం ఇస్రో అధికారులు తెలిపిన వివరాల మేరకు, ఆన్‌లైన్ విధానంలో ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ బెంగళూరు నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. శ్రీహరి కోటలోని బ్రహ్మప్రకాష్ హాలులో పలువురు అధికారులు, శాస్త్రవేత్తలు ఇందులో పాల్గొన్నారు. షార్ డైరెక్టర్ ఎ.రాజరాజన్, పలువురు డిప్యూటీ డైరెక్టర్లు, విద్యార్థులు పాల్గొన్న కార్యక్రమంలో విద్యార్థులను సైన్స్ పట్ల అవగాహన, ఉత్సాహం కలిగి



షార్‌లో జరిగిన యువికా కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, విద్యార్థులు

ఉండాలని ప్రోత్సహించారు. రెండువారాల పాటు జరిగే కార్యక్రమం కోసం షార్‌లో వివిధ ప్రసంగాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ట్రైనింగ్ క్లాసులతో పాటు యోగా సందర్శన, క్రీడలు నిర్వహిస్తున్నామన్నారు.

## ఇంద్రకీలాద్రిపై శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరుని కల్యాణోత్సవం



క్యూలైన్లు తనిఖీ చేస్తున్న ఇఓ కెఎస్ రామారావు

**ఇంద్రకీలాద్రి, మే 13, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో వెలసిన శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివార్లకు సోమవారంనాడు వైభవంగా కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. అర్చకస్వాములు ముందుగా శ్రీ స్వామి అమ్మవార్లను నూతన వధూవరులుగా అలంకరించి చూడముచ్చటగా ముస్తాబు చేసిన ప్రత్యేక వేదికపై వేంచేపు చేశారు. అనంతరం తలంబ్రాల వేడుకలు, మంగళసూత్రధారణలు నిర్వహించి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఇఓ కెఎస్ రామారావు పాల్గొన్నారు.

**- ఇఓ తనిఖీలు:** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో సోమవారం నాడు ఇఓ కెఎస్ రామారావు తనికీలు నిర్వహించారు. క్యూలైన్లు, ప్రసాదాల కౌంటర్లు, డోనర్ కౌంటర్లను, తదితర సౌకర్యాలపై ఇఓ పరిశీలించారు. భక్తుల కందుతున్న సేవలను తెలుసుకున్నారు. సిబ్బందికి పలుసూచనలను చేశారు.

# మృత్యుంజయునికి అభిషేకాలు

**శ్రీకాళహస్తి, మే 13 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వ రాలయం సోమవారం మృత్యుంజయస్వామికి షోడషాభిషేకాలు నిర్వహించారు. ఆలయంలో మృత్యుంజయ లింగానికి విశేష ప్రాధాన్యత ఉంది. కష్ట కాలంలోనూ, కరువు కరాళ నృత్యం చేస్తున్న సమయంలోనూ మృత్యుంజయస్వామికి విశేష పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో శివయ్యకు ప్రీతి పాత్రమైన రోజు కాబట్టి దూర ప్రాంతాలు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. దాంతో శివయ్యకు విశేష సంఖ్యలో అభిషేకాలు నిర్వహించారు. కాగా ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం, మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది.

**నిత్యకళ్యాణంకు విశేష స్పందన:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది. ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్మ్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆద్మాత్మిక చింతక కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వ హిస్తున్నారు. సోమవారం ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యా ణోత్సవానికి విశేష స్పందన వచ్చింది. గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమాలు నిర్వహించారు.

**మృత్యుంజయునికిషోడషాభిషేకాలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుం జయస్వామికి సోమవారం ప్రత్యేకాభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో వారంలో ప్రతి రోజూ ఏదో ఉత్సవం నిర్వ హించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమ వారం ఉదయం నుంచి అంగరంగ వైభ వంగా పూజలు నిర్వహించారు. ఇక్కడి మృత్యుంజయ స్వామి ఆలయంలో వర్షాభావం ఉన్నపుడు స్వామికి పూజలు నిర్వహించారు.

# అనంతలో పలు చోట్ల హింసాత్మకం, నేతల కార్లు ధ్వంసం

### - ఎమ్మెల్యే పెద్దారెడ్డి, మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి హౌస్ అరెస్ట్



బెస్తరపల్లిలో టిడిపి వర్గీయుల కారు ధ్వంసమైన దృశ్యం

**అనంతపురం, మే 13 ప్రభాతవార్త బ్యూరో** ఉమ్మడి అనంతపురం జిల్లాలో సోమవారం ఎన్నికల పోలింగ్ సందర్భంగా పలు చోట్ల హింసాత్మక సంఘటనలు చెదురు మొదురు ఘటనలు చోటు చేసుకున్నాయి. పోలీసులు తగిన చర్యలు వెంటనే తీసుకోకపోతే ఇంకా పెద్ద ఎత్తున హింసాత్మక సంఘటనలు చోటు చేసుకునేవి. కాడిపత్రి పట్టణంలోని ఓం శాంతి నగర్‌లో పోలింగ్ సరళిని పరిశీలించే సమయంలో వైసీపీ, టీడీపీ రెండు వర్గాలు రాళ్ల రువ్వుకున్నారు. ఈ సంఘటనలో ఎమ్మెల్యే పెద్దారెడ్డి, ఆయన ఇద్దరు కుమారులు హర్షవర్దన్‌రెడ్డి, సాయి ప్రతాప్‌రెడ్డితోపాటు మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి, టిడిపి అభ్యర్థి జెసి అస్మిత్‌రెడ్డిలను పోలీసులు హౌస్ అరెస్ట్ చేయాల్సి వచ్చింది. తాడిపత్రిలోని ఓం శాంతి నగర్‌లో పోలింగ్ కేంద్రంలో ఘర్షణ జరుగుతోందని ఎమ్మెల్యే పెద్దారెడ్డి కుమారుడు హర్షవర్దన్‌రెడ్డి పోలింగ్ బూత్‌కు వెళ్తుండగా, అదే సమయంలో మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి కూడా అక్కడకు వచ్చినట్లు సమాచారం. అదే సమయంలో ఎ మ్మెల్యే పెద్దారెడ్డి కూడా ఆ పోలింగ్ కేంద్రం వద్దకు చేరుకున్న నేపథ్యంలో టిడిపి, వైసీపీ వర్గాలు పరస్పరం రాళ్ల దాడులు చేసుకున్నాయి. ఈ రాళ్ల దాడుల్లో బిఎస్‌ఎఫ్ జవాన్‌కు తలకు గాయం అయినట్లు ఇరు వర్గాల వారి కార్ల అద్దాలు పగిలినట్లు తెలివచ్చింది. ఈ సంఘటన జరిగిన వెంటనే జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఇరు వర్గాలపై పోలీసులు లాఠీ చార్జీ చేయడంతో పరిస్థితి సర్దుమనిగింది. అదే విధంగా హిందూపురం నియోజకవర్గం చిలమత్తూరు మండలంలోని హస్నేనాపురంలో టిడిపి,

వైసీపీ కార్యకర్తల మధ్య గొడవ జరిగింది. ఈ సంఘటనలో వైసీపీ నేత పురుషోత్తం రెడ్డి తలకు తీవ్రగాయాలయ్యాయి. ఈ సంఘటనలో రెండు స్కార్పియో వాహన అద్దాలు పగలగొట్టినట్లు సమాచారం. కళ్యాణదుర్గం నియోజకవర్గం కుందుర్పి మండలం బెస్తరపల్లిలో కూడా టిడిపి, వైసీపీ కార్యకర్తల మధ్య ఘర్షణ జరిగింది. టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు సమీప బంధువు ధర్మతేజకు సంబంధించిన కారు అద్దాలను వైసీపీ వర్గీయులు పగలగొట్టినట్లు సమాచారం.

## ఇది ప్రభుత్వ.. అనుకూలతకు సంకేతమా? వ్యతిరేకతకు సంకేతమా..?

### - వైఎస్సార్సీ, టిడిపిలు ఎవరి ధీమా వారిదే

అనంతపురం, మే 13 ప్రభాతవార్త బ్యూరో ఉమ్మడి అనంతపురం జిల్లాలో పలు పోలింగ్ బూతుల్లో ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం అవుతుందని సమాచారం ఉన్నా.. ఉదయం 6:30 గంటలకు ఎక్కడ చూసినా ఓటర్లు క్యూ కట్టారు. మహిళలు, వృద్దులు పెద్ద సంఖ్యలో క్యూలలో నిల్చున్నారు. సోమవారం రాత్రి 7 గంటలైనా కొన్ని ప్రాంతాల్లో ఓ టర్లు క్యూ లైన్‌లో ఉన్నారు. పెద్ద ఎత్తున ఓటర్లు క్యూలు కట్టి తమ ఓటు హక్కును నమోదు చేసుకున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 70 శాతం పైగా ఓట్లు నమోదు కావడం విశేషం. రాప్తాడు లాంటి నియోకవర్గాల్లో కూడా ఓటింగ్ సరళిని పరిశీలిస్తే పెద్ద ఎత్తున ఓట్లు పోలయ్యాయి. జిల్లాలోని 14 శాసనసభస్థానాల్లో ఓటింగ్ శాతం బాగా పెరిగింది. ఓటింగ్ శాతం బాగా పెరగడానికి కారణం ప్రభుత్వంపై ఉన్న సానుకూలతేనని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలే దీనికి కారణం అని వైసీపీ వర్గీయులు చెబుతున్నారు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలతోపాటు సీఎం మ ఏనిఫెస్టోలో చెప్పిన విధంగా అన్ని అమలు చేశారని, ఆ నమ్మకం ప్రస్తుతం కూడా పె రిగిందని, వైసీపీ మేనిఫెస్టోను నమ్మి ఓటర్లు ఈ విధంగా తీర్పు ఇస్తున్నారని, అందుకే పెద్ద ఎత్తున ఓటర్లు క్యూ లైన్‌లో నిలబడి తమ ఓటు హక్కు వినియోగించు కున్నారని వైసీపీ నేతలు చెబుతున్నారు. అయితే టిడిపి నేతలు మరోవిధంగా అభిప్రాయ పడుతున్నారు. భారీ ఎత్తున ఓటర్లు క్యూ కట్టి తమ ఓటు హక్కు వినియోగించడం వెనుక రాష్ట్ర ప్రభుత్వంపై వ్యతిరేకతేనని సీఎం జగన్ నేతృత్వంలోని వైసీపీ ప్రభుత్వాన్ని దించి వేసి టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఆధ్వ ర్యంలో కూటమి కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చే సేందుకు ఓటర్లు ఇలా స్పందించారని అ భిప్రాయ పడ్డారు. పోలింగ్ సరళిని బట్టి టిడిపి నేతృత్వంలో ప్రభుత్వం రావడం ఖాయమని టిడిపి వర్గాలు ధీమా వ్యక్తం చేశారు. దేశ విదేశాల నుంచి తమ ఓటు హక్కును వినియోగిం చుకున్నారని చంద్రబాబు నాయకత్వంలో ప్రభుత్వం రావాలన్నదే వారి ఉద్దేశ్యం అన్నారు.

# చిత్తూరు జిల్లా పోలింగ్‌లో ఉద్రిక్తత

- పుంగనూరు నియోజకవర్గం బురగమందలో ముగ్గురు 'దేశం' ఏజెంట్లు కిడ్నాప్
- వారిని పీలేరులో గుర్తించి విధులకు హాజరు పరచిన పోలీసులు
- గుడిపాలలో వైఎస్సార్సీ ఏజెంట్‌పై తెలుగుదేశం నేత కత్తితో దాడి
- సాయంత్రం 5 గంటల వరకు 74.93 శాతం పోలింగ్

**చిత్తూరు, మే 13 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లాలో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ఉద్రిక్త వాతావరణంలో ముగిసింది. పోలింగ్ రోజు ప్రత్యర్థి పార్టీల ఏజెంట్ల కిడ్నాప్‌లు, ఏజెంట్లపై హత్యాయత్నం, ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల మధ్య వాగ్వివాదం లాంటి ఘటనల నడుమ పోలింగ్ ప్రక్రియ పూర్తయ్యింది. జిల్లాలో ఉదయం 7 గంటలకు మందకోడిగా ప్రారంభమైన పోలింగ్ క్రమేపీ ఊపందుకొంది. సాయంత్రం 5 గంటల వరకు 74.93 శాతం పోలింగ్ జరిగింది. సాయంత్రం 6 గంటలు దాటిన పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు బారులు తీరడంతో పోలింగ్ కేంద్రాలకు వచ్చిన ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకొనే వరకు పోలింగ్ నిర్వహించాలని ఎన్నికల కమీషన్ ఆదేశించడంతో ఓటింగ్ ప్రక్రియ కొనసాగుతుంది. జిల్లాలోని పుంగనూరు నియోజకవర్గం సదుం మండలం బురగమంద పోలింగ్ బూత్‌కు చెందిన ముగ్గురు తెలుగుదేశం పార్టీ ఏజెంట్లను పోలింగ్ ప్రారంభానికి ముందే కిడ్నాప్ చేయడంతో కలకలం రేపింది. ఈ మేరకు రాజంపేట జిల్లా తెలుగుదేశం అధ్యక్షుడు జగన్‌మోహన్‌రాజు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో స్పందించిన పోలీసులు రంగంలోకి దిగి కిడ్నాప్‌కు గురైన తెలుగుదేశం పార్టీ ఏజెంట్ల కోసం గాలింపులు చేపట్టారు. ఈ విషయంను ఎలక్షన్ కమీషన్ సైతం సీరియస్‌గా తీసుకోవడంతో పోలీసులు కిడ్నాప్‌కు గురైన ఏజెంట్లు ఎక్కడ వున్నారనే విషయంను గుర్తించారు. కిడ్నాప్‌కు గురైన ముగ్గురు తెలుగుదేశం పార్టీకి చెందన ఏజెంట్లు పీలేరులో వున్నట్లు గుర్తించిన పోలీసులు హుటాహుటిన అక్కడికి వెళ్ళి కిడ్నాప్‌కు గురైన తెలుగుదేశం పార్టీకి చెందిన ముగ్గురు ఏజెంట్లను తమ వెంట తీసుకొని బూరగమంద పోలింగ్ స్టేషన్‌లో విధులకు హాజరు పరచడంతో పోలింగ్ ప్రశాంతంగా ప్రారంభమైంది. జిల్లా కేంద్రం చిత్తూరు నియోజకవర్గ పరిధిలోని గుడిపాల మండలం మండికృష్ణాపురం పోలింగ్ బూత్‌లో వైకాపా ఏజెంట్‌గా వున్న సురేష్‌పై తెలుగుదేశం నాయకుడు చంద్ర కత్తితో దాడి చేయడంతో అతనికి తీవ్ర గాయాలు అయ్యాయి. కత్తితో గాయడిన సురేష్‌ను చికిత్స నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చిత్తూరులో డిఇఓ కార్యాలయం ప్రక్కన వున్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రంలో తెలుగుదేశం ఏజెంట్‌గా విధులు నిర్వహిస్తున్న అతనిపై వైకాపా ఏజెంట్ దాడి చేయడంతో ఉద్రిత్తత చోటు చేసుకొంది. తమ ఏజెంట్‌పై దాడి చేసిన వైకాపా ఏజెంట్‌ను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ తెలుగుదేశం ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్‌నాయుడు, మాజీ మేయర్ కఠారి హేమలత తదితరులు ఆందోళనకు సిద్ధం కావడంతో పోలీసులు తెలుగుదేశం ఏజెంట్‌పై దాడి చేసిన వైకాపా ఏజెంట్‌ను అరెస్టు చేశారు. మండల కేంద్రం గుడిపాలలోని పోలింగ్ బూత్‌లో ఒకే పార్టీకి ఓట్లు నమోదు అవుతున్నాయని కొంతమంది వైకాపా అభ్యర్థి ఎంసి విజయానందరెడ్డి దృష్టికి తీసుకెళ్ళడంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ఒకేసారి అక్కడికి తెలుగుదేశం అభ్యర్థి గురజాల జగన్మోహన్‌నాయుడు, వైకాపా అభ్యర్థి ఎంసి విజయానందరెడ్డిలు చేరుకోడంతో ఇద్దరి మధ్య వాగ్వివాదం చోటు చేసుకొంది. నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, ఎస్పీ మణికంఠ చందోలు, డిఎస్పీ రాజగోపాల్‌రెడ్డిలు అక్కడికి చేరుకొని పరిస్థితులను చక్కదిద్దడంతో పోలింగ్ మళ్ళీ ప్రారంభం అయ్యింది.



గాయపడిన వైఎస్సార్సీ ఏజెంట్



అనకాపల్లి కూటమి ఎంపి అభ్యర్థి సిఎం రమేష్ అతని సొంత నియోజకవర్గం జమ్మలమడుగులోని స్వగ్రామం పొట్లదుర్తిలో కుటుంబ సమేతంగా ఓటును వినియోగించుకున్నారు
-ప్రభాతవార్త, విశాఖపట్నం



రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి తన కుటుంబ సమేతంగా ఓటును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికల్లో ఓటర్లంతా వైసిపికి మద్దతుగా నిలిచారన్నారు.
- విశాఖపట్నం, ప్రభాతవార్త



జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో గల 210 పోలింగ్ బూత్ నందు జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ తన కుటుంబ సభ్యులతో, ఆంధ్రయూనివర్సిటీ హైస్కూల్‌లో గల 183వ పోలింగ్ బూత్ నందు జీవీఎంసీ అదనపు కమీషనర్ కెఎస్ విశ్వనాథన్ అతని సతీమణితో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. -ప్రభాతవార్త, విశాఖపట్నం

# ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

## విశాఖ జిల్లా కలెక్టర్ డాక్టర్ మల్లిఖార్జున్ ... పెద్దసంఖ్యలో ఓటేసిన యువతీ, యువకులు









11లో






ఎన్నికల పోలింగ్ రోజున విశాఖ కూటమి ఎంపీ అభ్యర్థి ఎం. శ్రీభరత్ సోమవారం సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామివారిని దర్శించుకున్నారు. తనకు విజయావకాశాలు మెండుగా కలిగించాలని ప్రార్థించారు.
-విశాఖపట్నం, ప్రభాతవార్త

# విశాఖ నగరంలో భారీ వర్షం

## ఉక్కపోతతో ఉపశమనం పొందిన ప్రజలు.. ఏయులో తడిసిపోయిన ఎన్నికల సామగ్రి



11లో

### సిబిఎస్ఈ పది, పన్నెండు ఫలితాల్లో...

# శ్రీప్రకాష్ విద్యానికేతన్ ప్రభంజనం

**విశాఖపట్నం, మే 13, ప్రభాతవార్త:** సిబియస్ఇ పది, పన్నెండవ తరగతి పరీక్షా ఫలితాలలో నూటికి నూరు శాతం ఉతీ ్ణర్ణత సాధిస్తూ విశాఖపట్నం శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ ప్రభంజనం సృష్టించింది. విద్యార్థులు మరోసారి 484 , 459 (పన్నెండవ తరగతి) మార్కులు సాధించారు. పదవ తరగతిలో 255 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా రౌతుల సాయి అభిరామ్ (484/500) హర్షషా (484/500) ఆడారి హరిప్రియ (483/500) నైతిక్ జైన్ (483/500) మండా లక్ష్మి సమిత (481/500) సేఖ్ అరి ్వయా (481/500) మార్కులు సాధించదారు 62మంది విద్యార్థులు 90శాతం కి పైగా మార్కులు సాధించారు. పన్నెండవ తరగతిలో 44మంది విద్యార్థులు పరీక్ష కు హాజరు కాగా పల్లా విజయకుమార్, (459) దవళ సుబ్రహ్మణ్య ఆదిత్య (458) టి గణేష్ (452) డి సత్యశ్రీ అనురాధ (449) ఎంప సోహన్‌నాయుడు (448) మార్కులు సాధించారు. 5మంది విద్యార్థులు 90శాతం పైగా మార్కులు సాదించారు. ఈసందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ చిట్టూరి వాసుప్రకాష్ అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

## సిబిఎస్ఈ ఫలితాల్లో బాలికలదే పై చేయి

11లో

## అనకాపల్లి జిల్లాలో పోలింగ్ ప్రశాంతం

11లో

ఎలమంచిలి, పాయకరావుపేటలో చెదురుమదురు ఘటనలు మినహా... 70.37 శాతం ఓటింగ్ నమోదు

# ఓటును వినియోగించుకున్న ప్రముఖులు

## ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాలకు క్యూ...ఈవిఎంల్లో భవితవ్యం నిక్షిప్తం



మాజీమంత్రి అయ్యన్నపాత్రుడు



కూటమి ఎంపి అభ్యర్థి శ్రీభరత్ దంపతులు



కుటుంబ సమేతంగా ఓటు వేసిన భీమిలి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు




సతీమణితో వచ్చి ఓటేసిన గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు



వంశీకృష్ణ శ్రీనివాస్ దంపతులు



విశాఖ కలెక్టర్ మల్లిఖార్జున్



పశ్చిమ అభ్యర్థి ఆడారి





భీమిలి వైసిపి అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, అతని కుమార్తె






విష్ణుకుమార్ రాజు, వైసిపి అభ్యర్థి కన్నబాబు రాజు



ఎంపి గొల్ల బాబూరావు



విశాఖ జేసి విశ్వనాథన్ దంపతులు



కూటమి ఎంపి అభ్యర్థి కొత్తపల్లి గీత



పాయకరావుపేట అభ్యర్థి వంగలపూడి అనిత



నగర మేయర్ హరి వెంకటకుమారి కుటుంబం



ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కెఏ పాల్



సిపిఎం అభ్యర్థి అత్తిలి విమల



ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి



సిపి రవిశంకర్ అయ్యన్నార్

# ప్రజలంతా ఓటు వేయాలి...

## టీడీపీ సీనియర్ నేత కంచర్ల అచ్చుతరావు

విశాఖపట్నం, మే 13, ప్రభాతవార్త



టీడీపీ సీనియర్ నేత ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత ప్రముఖ ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత ప్రముఖ సీని నిర్మాత కంచర్ల అచ్చుతరావు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ మేరకు ఆయన తన కుమారుడు ఉపేంద్రగాడి అడ్డా సిని మా హీరో కంచర్ల ఉపేంద్రతో కలిసి తూర్పు నియోజకవర్గం పరిదిలో ఎంవిపి సెక్టర్ 10లో సోమవారం ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈసందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజలంతా ఓటు హక్కు వినియెగించుకోవాలని కోరారు. ముఖ్యంగా యువత ముందుకొచ్చి ఓట్లు వేయాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం వంటిది అని గుర్తు చేశారు. ఒక్క ఓటు వేయకుంటే ఏమవుతుందిలే అన్న నిర్లప్త ధోరణి పనికి రాదు అని అన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అందరూ సహకరించాలని ఆయన కోరారు.

# 23న శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో మన్యసూక్తహోమం

## 1వ తారీఖున శ్రీహనుమత్ జయంతి

విశాఖపట్నం, మే 13, ప్రభాతవార్త



స్థానిక నగర మెయిన్ రోడ్డు పూర్ణామార్కెట్ దరిలో వేంచేసిన శ్రీ అంజనేయస్వామి వారి దేవస్థానంలో ఈనెల 23న వైశాఖ పౌర్ణమి నాడు ఉదయం 9గంటలకు మాన్యసూక్తహోమం జరిగింది. రుసుము 516/-సదరు హోమం ప్రతి నెల ఔర్ణమి తిధి నాడు జరుగును హోమం ఫలితం నరగోషా శుత్రుగోషా బుణబాధ, గ్రహదోషా నివారణ, కార్యసిద్ధి కలుగునని తెలిపారు. జూన్ నెలలో వైశాఖ బహుళ దశమి శనివారం శ్రీ ఆంజనేయస్వామి వారి దేవాలయంలో హనుమత్ జయంతి ఉత్సవం అత్యంత వైభవంగా జరుగునని అన్నారు. రుసుము 216/- దేవస్థాన కౌంటర్ వద్ద చెల్లించి రశీదు పొందవలెనుని మే 31వతారీఖు తరువాత ప్రత్యేక పూజ బుకింగ్ చేయబడదు అని తెలిపారు. పూజ అనంతరం సాయంత్రం దేవస్థానం ప్రసాదం స్వీకరించాలని దేవాలయం కార్యనిర్వహణాధికారి అల్లు జగన్నాథం ఒక ప్రకటనలో తెలిపారు.

# ఆరిలోవలో మొరాయించిన ఈవీఎంలు ... ఇబ్బందుల్లో ఓటర్లు

## భారీ వర్షంలో ఓటు హాక్కును వినియోగించుకన్న ఓటర్లు

ఆరిలోవ, మే 13, ప్రభాతవార్త

రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హాక్కును వినియోగించుకోవాలని ఆరిలోవ ప్రాంతంలో కొన్ని చోట్ల ఓటర్లు ఉదయం నుండే గంటల తరబడి క్యూలో నిలబడి విసుగెత్తిపోయారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో కొంత మందిఓటర్లు ఇంటికి వెనుతిరిగే పరిస్థితి తలెత్తింది. ఆదర్శనగర్ పోలింగ్ కేంద్రం వద్ద నిలబడేందుకు నీడ లేక ఎండలోనే ఓటర్లు ఇబ్బందులకు గురయ్యారు. దీంతో పాటు ఈవీయంలు మొరాయింపుతో పోలింగ్ నెమ్మదిగా సాగింది. మండే ఎండాల్లో ఓటు వేసేందుకు మహిళలు, వృద్ధులు, వికలాంగులు, బారులు తీరారు.

### భారీ వర్షంలో చిక్కుకున్న ఓటర్లు ....

ఆరిలోవలో పలు చోట్ల ఈవీఎంలు మొరాయించడంతో ఓటర్లు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.సాయంత్రం 6 గంటలు దాటిన ఓటర్లు బారులు తీరారు. సాయంత్రం కురిసిన భారీ వర్షానికి ఓటర్లు తడిసి ముద్దయ్యారు. ఆరిలోవ హిందీ కాలేజ్ వద్ద ఉన్న పోలింగ్ బూత్ నెంబర్ 38లో మొత్తం 1289 ఓటర్లు ఉన్నారు. ఈవీఎంలు సాంకేతిక లోపాలు కారణంగా సాయంత్రం 6గంటలు దాటిన ఓటర్లు మాత్రం క్యూలోనే ఉండడంతో 240 మంది ఓటర్లుకు ఎన్నికల అధికారులు టోకెన్లు ఇచ్చారు. అయితే ఒక్కసారిగా కుండపోత వర్షం కురవడంతో ఓటర్లు తడిసి ముద్దయిన ఓటు హాక్కును మాత్రం వినియోగించుకోలేని విశేషం.

# వాగ్వాదాలుమినహా పోలింగ్ ప్రశాంతం..!

## ఇవిఎంలు మొరాయించడంతో ఆలస్యంగా ప్రారంభం ఓటేసిన ఎంపి మాధవి-కేంద్రాల్లో బారులుతీరిన ఓటర్లు





కొయ్యూరు, మే13, ప్రభాతవార్త

చిన్నచిన్న వాగ్వాదాలు, తోపులాటలు మినహా మండలంలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా సాగింది. మండలంలోని 56పోలింగ్‌బూత్‌లకుగాను కొన్నిబూత్‌లలో తొలుత ఇవిఎంలు మొరాయించడంతో ఉదయం 8గంటలకు ఇవిఎంలకు కూడా పోలింగ్ ప్రారంభం కాలేదు. అలాగే ఎన్నికల సరైన వెలుతురులేక ఒకర్తకు గుర్తులు సరిగ్గాకనబడక ఓటర్లు ఓటేసేందుకు కొంత ఇబ్బంది పడ్డారు. దీనితో ఓటింగ్ ఆలస్యమవుతుండటంతో పోలింగ్‌కేంద్రాలవద్ద ఓటర్లు బారులు తీరాల్సిన పరిస్థితి నెలకొంది. మండలంలోని కొమ్మిక, మర్రివాడ బూత్‌లవద్ద చిన్నచిన్న వాగ్వాదాలు, తోపులాటలు మినహా మండలంలో పోలింగ్ ప్రశాంతంగానే సాగింది. మధ్యాహ్నం 3గంటలకు మండలంలో సుమారు 42శాతం పోలింగ్ నమోదైంది. బూత్‌లవద్ద టెంట్‌లు, తాగునీరు వంటి సౌకర్యాలు కల్పించడంతో ఓటర్లు హర్షం వ్యక్తంచేశారు. ఈ మారుమూల మావోయిస్టు ప్రభావితమైన బూదరాళ్లపంచాయితీ బాలరేవుల, బూదరాళ్ల, అలాగే ఎం.భీమవరం, పలకజీడి పోలింగ్‌బూత్‌లలో కూడా పోలింగ్ ప్రశాంతంగా సాగింది. ఈ ప్రాంతాల్లో ఎటువంటి అవాంఛనీయసంఘటనలు జరక్కుండా పోలీసుబలగాలు మోహరించాయి. పోలింగ్ సందర్భంగా ఎటువంటి ఇబ్బందులు జరక్కుండా కొయ్యూరు సిఐ వెంకటరమణ, కొయ్యూరు, మంప ఎస్‌ఐలు రామకృష్ణ, లోకేష్‌కుమార్, అదనపు ఎస్‌ఐ దేవుడు నేతృత్వంలో సిబ్బంది గస్తీ నిర్వహించారు. కాగా మండలంలోని శరభన్నపాలెంలో అరకుఎంపి మాధవి తన ఓటుహక్కు వినియోగించుకున్నారు. పోలింగ్‌కేంద్రాలకు దగ్గరలో రాజకీయపార్టీలు శిబిరాలు ఏర్పాటుచేసుకుని, ఓటర్లకు స్లిప్‌లను అందించి తమవైపు తిప్పుకునే ప్రయత్నం చేసినట్టు కనిపించింది.

# ఓటేయడానికి వెళ్లా గుండెపోటుతో మృతి



కొయ్యూరు, మే13, ప్రభాతవార్త

ఓటుహక్కు వినియోగించేవడానికి వెళ్లా ఒక ఓటరు గుండెపోటుకుగురై మృతిచెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని కినపర్తి గ్రామానికి చెందిన నర్సిశ్రీనివాస్(35) సోమవారం ఓటుహక్కు వినియోగించుకునేందుకై పెదమాకవరం బైక్‌పై వెళ్తుండగా, మార్గమధ్యలో వలసంపేట గ్రామ సమీపానికి వచ్చేసరికి కుప్పకూలిపోవడంతో కేడీపేట పిహెచ్‌సికి తరలించగా అప్పటికే మృతిచెందినట్టు వైద్యాధికారి తెలిపినట్టు సర్పంచ్ కేమెల్‌శ్రీనివాస్ తెలిపారు. మృతునికి చిన్నవయస్సు ఆడపిల్లలు సంతానంగా గల శ్రీనివాస్ కుటుంబానికి ప్రభుత్వం ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని సర్పంచ్ కోరుతున్నారు.



14, 24, 25 వార్డుల ఇంచార్జి కర్రి మురళీకృష్ణరెడ్డి ఓటు హక్కు వినియోగించు కోవడం జరిగింది. రాష్ట్ర ప్రజలందరికీ మా నమ్మకం నువ్వే జగన్ అంటూ ప్రతీ కుటుంబానికి సంక్షేమం అందేలా చేస్తున్న వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మద్దతుగా అభివృద్ధి ముఖ్య లక్ష్యంగా ముందుకు సాగుతున్న జగన్మోహన్‌రెడ్డికి మద్దతుగా కర్రి మురళీకృష్ణరెడ్డి ఓటు హక్కుని వినియోగించుకోవడం జరిగింది. విశాఖపట్నం, ప్రభాతవార్త

# పోలింగ్ సరళి పరిశీలించిన గంటా

విశాఖపట్నం, మే 13, ప్రభాతవార్త




భీమిలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు సోమవారం భీమిలి నియోజకవర్గంలో ఓటింగ్ సరళిని పరిశీలించారు. వేకువజామునే అశీలు మెట్టలోని సంపత్ వినాయ కుడిని దర్శించుకుని సింహాచలం వెళ్లారు. అక్కడ నృసింహస్వామి వారి దర్శనం



చేసుకున్నారు రాష్ట్రానికి పూర్వ వైభవం రావాలని ప్రజలకు మంచి జరగాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం సింహాచలం తదితర ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.ఆయన వెంట టిడిపి భీమిలి ఇంచార్జీ కోరాడ రాజబాబు జనసేన ఇంచార్జీ పంచకరల సందీప్, ఏపీ టీఎస్ మాజీ చైర్మన్ కొయ్యప్రసాదరెడ్డి తదితరులు ఉన్నారు.

# విశాఖ తూర్పులో ఓటు వేసిన బి.వి.రామ్



విశాఖపట్నం, మే 13, ప్రభాతవార్త

తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రాయ్ తన ఓటు హక్కును ఉపయోగించుకున్నారు. విశాఖ తూర్పు నియోజకవర్గం పరిధిలోని వెంకోజీపాలెం లోని జీవీఎంసీ ఎలిమెంటరీ పాఠశాలలో..పోలింగ్ బూత్ నెంబరు 21/273 లో ఓటు వేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరికీ సంక్షేమంతో పాటు రాష్ట్రం అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. విశాఖ నగరవ్యాప్తంగా ఓటర్లు తమ ఓటు హక్కును ఉపయోగించుకుం టున్నారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్నప్పటికీ క్యూలైన్‌లలో నిలబడి మరీ తమ రాజ్యాంగ హక్కును సద్వినియోగించురున్నారు.



# ప్రోసైడింగ్ అధికారి పై చర్యలు తీసుకోవాలి

## ఎంపీ అభ్యర్థి కొత్తపల్లిగీత

విశాఖపట్నం,మే 13 ప్రభాతవార్త

పోలింగ్ స్టేషన్‌లో ప్రోసిగింగ్ అధికారి ఆధ్వర్యంలో వైసీపీకి ఓటువేయ్యామని ఓటర్లుకు సూచిస్తూన్నారని అల్లూరి సీతారామరాజు జిల్లా ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీత అభ్యతరం వ్యక్తంచేసారు. సోమవారం ఎన్నికల సందర్భంగా నరసాపురం గ్రామం పోలింగ్ బూత్ పరిశీలించేందుకు వెళ్లిన ఆమెకు ఈ ఘనటను పరిశీలించారు. దీంతో ఆమెఒక విడియోను చేసి ఎన్నికల అధికారి ప్రోసైడింగ్ అధికారి తోపాటు పోలింగ్ కేంద్రంలో పాల్గోన్న ఉద్యోగుల పై చర్యలు తీసుకోవాలని ఆమె ఎన్నికల అధికారిని కోరారు.

# ముగిసిన పోలింగ్ సమయం...

## ఉత్సహంగా ఓటువేసిన యువత - ఎండా, వానకు లెక్కచేయని ఓటర్లు - క్యూలో ఉన్నవారికి ఓటేసే అవకాశం - విశాఖలో 59.39 శాతం ఓట్లు నమోదు

విశాఖపట్నం,మే 13 ప్రభాతవార్త



చదురుమదురు ఘటనల మినహా ఉత్తరాంధ్రలో సాయంత్రం 6గంటల కు పోలింగ్ సమయం ముగిసింది. 6గంటల సమయానికి క్యూలో ఉన్న వారికి ఓటువేసేందుకు అవకాశం కల్పించారు, రాష్ట్ర వ్యాప్తంగా ఓటరు చైతన్యం వెల్లివిరిసింది. ఈ ఏడాదే ఓటు హక్కు వచ్చిన యువత మొదగి ఓటు వేసేందుకు చాలా ఉత్స హం చూపించారు. వీరిలో చాలామంది ఉద్యోగరిత్య తెలంగాణా రాష్ట్రంలో కూడా స్థిరపడి ఉన్నారు. ఓటేసేం దుకు అక్కడ నుండి వచ్చి మరీ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఓటర్లు ఉదయం నుంచి పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. అయితే కొన్ని పోలింగ్ కేంద్రాలలో ఈవీఎంలు మోరాయించడంతో ఓటింగ్ ఆలస్యంగా ప్రారంభమైంది. దీంతో ఓటర్లు కొంత అసహనంకు గురైయ్యారు. గ్రామీణ ప్రాంతాలలో పాటు పట్టణాల్లోనూ ఉత్సాహంగా ప్రజలు ఓటింగ్‌లో పాల్గోన్నారు. దీంతో గతంలో కంటే పోలింగ్ శాతం పెరుగుతుందని ఎన్ని కల అధికారులు అంచనా వేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరి ఉండటంతో రాత్రి 10 గంటల వరకు కొనసాగుతుందని అంచనా వేస్తూన్నా రు. పోలింగ్ సమయం ముగిసే సరికి దాదాపు 75 శాతం పోలింగ్ సమోదైనట్లు తెలుస్తోంది. తుది పోలింగ్ శాతం పై మగళవారం ఉదయానికి పూర్తి స్పష్టత వచ్చే అవకాశముందని భావిస్తున్నారు. ఎండా వానను సైతం ఓటర్లు లెక్కచేయకుండా చైత్యంతో తమ తీర్పును నిక్షిప్తం చేశారు. సాయంత్రం 6 గంటలకే పోలింగ్ సమయం ముగిసినా అప్పటికే పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరిన ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకొనేందుకు క్యూలైన్లలో వేచి ఉన్నారు. దీంతో వీరందరికీ ఓటు వేసేందుకు ఈసీ అవకాశం కల్పించాంది. సాయంత్రం 5 గంటలకు వరకు దాదాపు ఉత్తరాంధ్రలో ఎస్.కోట-73.19 శాతం, భీమిలి-60.67శాతం, విశాఖతూర్పు- 60.53శాతం, విశాఖ దక్షిణం-53.31శాతం, విశాఖ ఉత్తరం- 54 శాతం, విశాఖ పశ్చిమ 56.49 శాతం, గాజువాక -58.23శాతం, విశాఖ పి.సి -59.39 శాతం, పెందుర్తి -56.50శాతం నమోదైనట్లు తెలిసింది. కాగా మరికొన్ని పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ కొనసాగింది. సోమవారం ఉదయం 7 గంటలకు మొదలైన పోలింగ్ అరకు, పాడేరు, రంపచోడవరంలో సాయంత్రం 4 గంటలకే ముగియగా కురుపాం, పాలకొండ, సాలూరులో సాయంత్రం 5గంటలకే పరిసమాప్తమైంది. మిగతా చోట్ల సాయంత్రం 6గంటలకే పోలింగ్ సమయం ముగిసినా దాదాపు అన్నిచోట్ల ఓటుహక్కు వినియోగించుకొనేందుకు జనం పెద్ద ఎత్తున క్యూలైన్లలో వేచి ఉండటంతో అందరికీ స్లిప్పులు ఇచ్చిన ఎన్నికల సంఘం అధికారులు, వారందరికీ ఓటు హక్కు వినియోగించుకొనేందుకు అవకాశం కల్పించడంతో పోలింగ్ శాతం భారీగా నమోదయ్యే అవకాశం ఉంది.



# పోలింగ్‌లో మొరాయించిన ఇవియంలు : బారులు తీరిన ఓటర్లు

రాజవొమ్మంగి, మే 13, ప్రభాతవార్త





సార్వత్రిక ఎన్నికల నేపద్యంలో సోమవారం మండలంలో జరిగి పోలింగ్‌లో ఉదయమే ఇవియంలు మొరాయించడంతో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఎదురు చూసి కొంతమంది ఇళ్ళకు వెళ్ళిపోయారు. రాజవొమ్మంగి మండలంలో 52 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు ఉదయం ఏడు గంటలకే బారులు తీరారు జెడ్డంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, యంపిపి పాఠశాలల్లో పోలింగ్ కేంద్రాలు ఇవియం మొరాయించారు. కొమరాపురంలో ఇవియం పనిచేయకపోవడంతో గిరిజనులు తమ ఓటుహక్కును వినియోగించుకోవడానికి అక్కడే కొంత మంది కూర్చొవడం జరిగింది. చికిలింతలో ఒకే పోలింగ్ కేంద్రంలో 1,083 ఓటర్లు ఒక్కసారిగా రావడంతో కిక్కిరిసిపోయి కనీసం ఓటు వేసి రావడానికి వీలులేని పరిస్థితి ఏర్పడింది. రాజవొమ్మంగిలో కూడా ఇవియంలుపనిచేయలేదు. కొంత మంది ఓటర్లుకు స్లిప్పులు అందకపోవడంతో ఓటుహక్కును వినియోగించుకోలేదు.

### మండలంలో పోలింగ్ వివరాలు ఇలా ..

చెరుకుంపాలెంలో 566 ఓట్లుకు 408 మంది ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఉర్లాకులపాడు 461 మందికి362మంది, చెరుకుంపాలెం 337కు 274 మంది, అమీనాబాద్‌లో 824 మందికి 625 మంది, అమీనాబాద్ 438 మందికి 350 మంది, జెడ్డంగి ఒక బూత్ 904 మంది ఓటర్లుకు 616 మంది,జెడ్డంగి రెండో బూత్‌లో 859 మందికి 601 మంది, జడ్డంగి మూడో బూత్‌లో 760 మందికి 506 మంది, మారేడుబాకలో 374 మందికి 333 మంది, ఉర్లాకులపాడులో 618 మందికి 371 మంది, వంచంగిలో 494 మందికి 423 మంది, కరుదేవపాలెంలో 709 మందికి 571 మంది,వాతంగి ఒక బూత్‌లో348 మందికి 269 మంది, వాతంగి రెండో బూత్‌లో 397 మందికి 352 మంది, ఒగిపాలెంలో 606 మందికి 520 మంది,చికిలింతలో 1,083 మందికి 818 మంది, కొమరాపురంలో 346 మందికి 301 మంది, లోదొడ్డి 816 మంది ఓటర్లు 652 మంది, లాగరాయి ఒకబూత్‌లో 775 మందికి 548 మంది,లాగరాయి రెండో బూత్‌లో 567 మందికి 414మంది, కింద్రలో 529 మందికి 420 మంది, కొత్తకింద్రలో 513మంది 396 మంది, అనంతగిరిలో స 581 మందికి 454 మంది, లబ్బర్తి ఒక బూత్‌లో 893 మందికి 617 మంది, లబ్బర్తి రెండో బూత్‌లో 1,003 మందికి 722 మంది, శరబవరంలో 806 మందికి 593 మంది, శరబవరం రెండో బూత్‌లో 475 మందికి 324 మంది, కొండపల్లిలో 572మందికి 423మంది, బడదనాంపల్లిలో 492మందికి 357 మంది, రాజవొమ్మంగి 70 బూత్‌లో 683మందికి 520 మంది, రాజవొమ్మంగి 71 కేంద్రంలో 714 మందికి 460 మంది, రాజవొమ్మంగి 72 కేంద్రంలో 846మందికి 646మంది, రాజవొమ్మంగి 73 కేంద్రంలో 801 మందికి 627 మంది, రాజవొమ్మంగి 74 కేంద్రంలో 939 మందికి 686 మంది, 75 కేంద్రంలో 651మందికి440 మంది, 76 కేంద్రంలో 575మందికి 374 మంది, సూరంపాలెంలో 492 మందికి 401 మంది, అమ్మిరేకులలో 645 మందికి 551 మంది, అప్పలరాజుపేటలో 203 మందికి 172 మంది, దూసరపాము 80 బూత్‌లో 744 మందికి 584 మంది, దూసరపాము 81 కేంద్రంలో 769 మందికి 617 మంది, సింగంపల్లిలో 430 మందికి 327 మంది, వట్టిగడ్డ 83 కేంద్రంలో 481 మందికి 347 మంది, వట్టిగడ్డ 84 కేంద్రంలో 793 మందికి 599 మంది, తంటికొండలో 619 మందికి 504మంది, దోనెలపాలెంలో 461మందికి 369మంది,దోనెలపాలెంలో 727 మందికి 549 మంది ఓటుహక్కును వినియోగించుకోవడం జరిగింది. చీడిపాలెం, తాళ్ళపాలెం, బలిజిపాడు, గొబ్బిలమడుగు, చీడిపాలెం గ్రామాల్లో జరిగిన పోలింగ్ వివరాలు తెలియాల్సి ఉంది.

# ఓటుహక్కు వినియోగించుకున్న పాడేరు వైసిపి అసెంబ్లీ ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు

## కూటమి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గిడ్డిఈశ్వరి

పాడేరు,మే13,ప్రభాతవార్త



పాడేరు అసెంబ్లీ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాడేరు అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజు జి.మాగుల మండలం కిల్లంకోట తన స్వగ్రామంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.అలాగే కూటమి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గిడ్డిఈశ్వరి తన ఓటును తలారిసింగి పోలింగ్ కేంద్రంలో ఓటున హక్కును వినియోగిం చుకున్నారు.సోమవారం ఉదయం తలారిసింగి స్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రానికి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గిడ్డి ఈశ్వరి వెళ్లి తన ఓటుహక్కును వినియోగించుకున్నారు.అలాగే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు తన ఓటును కిల్లంకోట పోలింగ్ కేంద్రంలో ఓటుహక్కును వినియోగించుకున్నారు.పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి,డాక్టర్ తమర్భ నరసింగరావు ఓటు హక్కును వినియోగించుకున్నారు.



# పాడేరు ఓటు హక్కును వినియోగించుకున్న జనసేన ఇన్‌చార్జి వంపూరు గంగులయ్య



పాడేరు,మే13,ప్రభాతవార్త:

సార్వత్రిక ఎన్నికల్లో పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలి ంగ్ కేంద్రంలో జనసేన పార్టీ పాడేరు ఇన్ చార్జి వంపూరు గంగులయ్య తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడేరులో కూటమి అభ్యర్థి గిడ్డి ఈశ్వరి ఘన విజయం సాదించనున్నారని గంగులయ్య ధీమా వ్యక్తం చేసారు.

# అల్లూరి జిల్లాలో ప్రశాంతంగా పోలింగ్

పాడేరు,మే13,ప్రభాతవార్త:



సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ అల్లూరిసీతారామరాజు జిల్లాలో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘట ను జరగకుండా ప్రశాంతంగా ముగిసాయి. అయితే కొన్ని చోట్ల ఈవిఎంలు కొద్ది సేపు పనిచేయకపోవడంతో ఆలస్యంగా పోలింగ్ ప్రారంభం అయింది.అల్లూరిసీతారామ రాజు జిల్లా పాడేరు డివిజన్ పరిధిలో ఉన్న పాడేరు,అరకు అసెంబ్లీ నియోజకవ ర్గాలతో పాటు రంపచోడవరం నియోజక వర్గాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగాయి. అల్లూరి జిల్లా ఏజెన్సీ పాడేరు,చింతపల్లి,జి.మాడుగుల,అరకు ప్రాంతాల్లో మధ్యాహ్నం పోలింగ్ జరుగుతున్న సమయంలో భారీ వర్షం కురవడంతో ఓటువేయడానికి పోలింగ్ కేంద్రాలకు వెళ్లిన ఓటర్లు కొంత ఇబ్బందులకు గురయ్యారు.పాడేరు డివిజన్ పరిధిలోఉన్న పాడేరు,జి,మాడుగుల,చింతపల్లి, జికెవీధి,కొయ్యూరు,హుకుంపేట,పెదబయిలు, ముంచంగిపుట్టు, డుంబ్రిగుడ, అరకులోయ, అనంతగిరి మండలాల్లో సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి.ఎక్కడా ఎటువంటి సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ భారీ బందోబస్తును ఏర్పాటు చేసారు.పాడేరు మండలంలో సోమవారం ఉదయాల్లో ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లడంతో మధ్యాహ్నం సమయానికే యాభై శాతం వరకూ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.అయితే ఈ ఎన్నికల్లో అల్లూరి జిల్లాలో ఏ నియోజకవర్గంలో చూసినా ఏ పోలింగ్ కేంద్రాలు వద్ద చూసినా మహిళా ఓటర్లు ఓటర్లు బారులు తీరి ఉన్నారు.అల్లూరి జిల్లా కేంద్రంలో పాతపాడేరు పోలింగ్ కేంద్రంలో కొంత సేపు ఈవిఎంలు పనిచేయకపోవడంతో ఎన్నికల అధికారులు సరిచేసి ఈవిఎంలు పనిచేసేలా చర్యలు తీసుకున్నారు.దీంతో అక్కడ పోలింగ్ జోరవందుకుంది.అలాగే ఓటు వేయడానికి చంటి పిల్లలతో ఎండను సైతం లెక్కచేయకుండా పోలింగ్ కేంద్రాలు వద్దకు వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు.కొంత మంది వృద్ధులు,వికలాంగులు పోలింగ్ కేంద్రాలకు పలువురు సహకారంతో వచ్చి ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు.పాడేరు మండలంలో మధ్యాహ్నంతో ఓటింగ్ ప్రకృయ పూర్తి కావడంతో దుమ్మాపుట్టు, దబ్బాపుట్టు పోలింగ్ కేంద్రాలు ఖాళీగా కనిపించాయి. అయితే ఈఎన్నికల్లో ఓటు వేయడానికి మహిళలు,పురుషులు కూడా ఎంతో ఉషారుగా పోలింగ్ కేంద్రాలకు చేరుకోవడం ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగింది.పాడేరు నియోజకవర్గంఅనధికారికంగా 2లక్షల44 వేల,925 మంది ఓటర్లు ఉండగా 1లక్ష12వేల,298 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.48.850 శాతం ఓటర్లు పోలింగ్ శాతం నమోదు అయింది.అలాగే రంపచోడవరం నియోజకవర్గంలో సుమారు 68 శాతం ఓట్లు పోలయ్యాయి.అరకువేలీ నియోజకవర్గంలో 55.85 శాతం ఓటర్లు తమోటు హక్కును వినియోగం చుకున్నారు.పాడేరు మాజీ జెడ్పీటిసి రొబ్బా ఉషారాణి,మాజీ ఎస్టీఒ రొబ్బానాగభూషణంరాజు,పాడేరు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు,కిల్లురమేష్ నాయుడు,రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు తదితరులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.అల్లూరి సీతారామరాజు జిల్లాలో మొత్తం48.87 శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్టు అనధికారికంగా అందిన సమాచారం. ఇదిలా ఉండగా మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో కూడా ఈ సారి ఎన్నికలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరగడం ఇదే ప్రధమంగా చెప్పవచ్చు.

# పాడేరు ఎమ్మెల్యేగా యాభైవేల మెజార్టీతో గెలుస్తా

## వైసిపి పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజు ధీమా



పాడేరు,మే13,ప్రభాతవార్త

సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పాడేరు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా యాభై వేల ఓట్లు మెజార్టీతో గెలుస్తానని వైఎస్ఆర్ కాం గ్రెస్ పార్టీ పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజు ధీమా వ్యక్తం చేసారు.సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో పోలింగ్ సరళిని పరిశీలించేందుకు వచ్చిన వైసిపి అభ్యర్థి విశ్వేశ్వరరాజు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వైసిపి మేనిఫెస్టో రాష్ట్రంలో ఉన్న అనివర్గాల ప్రజలకు ముఖ్యంగా గిరిజన ప్రజలకు ఎంతగానో ఆకర్షించిందని అలాగే వైసిపి ప్రభుత్వం అమలు చేసిన నవరత్నాలు అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసిందని ఈ ఎన్నికల్లో గిరిజన ప్రజలంతా వైసిపికే మళ్లీ పట్టంకట్టనున్నారని మళ్లీ రాష్ట్రముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టనున్నారని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజు పేర్కొన్నారు.

# పాడేరు ప్రాంతంలో పోలింగ్‌కు ఎండ..వర్షం దెబ్బ

పాడేరు,మే13,ప్రభాతవార్త:

సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌కు ఎండతో పాటు మధ్యాహ్నం నుంచి భారీ వర్షం పడటంతో ఓటర్లు ఓటుహక్కును వినియోగించుకోడానికి ఇబ్బందులు పడ్డారు.సోమవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ విపరీతమైన ఎండ కాయడంతో ఎండలో దూర ప్రాంతాలనుంచి పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు ఎండలో నడుచుకుంటూ పోలింగ్ కేంద్రాలకు వచ్చి క్యూలో ఉండి ఓటుహక్కును వినియోగించుకున్నారు.అలాగే ఎండ తీవ్రంగా ఉండటంతో కొంతమంది వృద్దులు,ఓటర్లు ఓటువేయ డానికి రాలేకపోయారు.అయితే మధ్యాహ్నం పోలింగ్ జరుగుతున్న సమయంలో 2.30 గంటల నుంచి భారీ వర్షం పోలింగ్ సమయం నాలుగు గంటల వరకూ వర్షం పడుతునే ఉండటంతో కొంత మంది తడిచి ముద్దయర్యారు.పోలింగ్ కేంద్రాలకు సకాలంలో వచ్చిన ఓటర్లకు ఓటు వేసేందుకు ఎన్నికల అధికారులు అవకాశం కల్పించారు.

# కూనవరం మండలంలో 81.50 శాతం పోలింగ్ నమోదు

కూనవరం, మే 13, ప్రభాతవార్త



కూనవరం మండలంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మండలంలో 81.50 శాతం పోలింగ్ అయినట్లు అసిస్టెంట్ ఎలక్ట్రోల్ రిటర్నింగ్ అధికారి స్థానిక తహసీల్దార్ మురళీకృష్ణ తెలిపారు. ఉదయం 7గంటలకే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరి ఉన్నారు. ఇక్కడ ఓటు హక్కు ఉండి జీవనోపాధికై ఇతర ప్రాంతాల్లో నున్న వారు సైతం వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. మహిళలు, వృద్దులు, కొత్తగా ఓటు హక్కు పొందిన యువతీ యువకులు సైతం ఓటు హక్కును వినియోగించుకున్నారు. గంటల తరబడి పోలింగ్ బూత్‌ల వద్ద క్యూలో నిలబడి ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రత్యేక దళాలు, పోలీసులు ఎటువంటి ఘర్షణలు జరగకుండా గట్టి బందోబస్తు నిర్వహించారు. పోలింగ్ సరళిని ఎప్పటికప్పుడు స్థానిక తహసీల్దార్ పర్యవేక్షించడం జరిగింది.

### మహిళ మృతి..

మండలంలోని రేగులపాడు గ్రామంలో పైదా పార్వతి (42) అనే మహిళ ఉదయం ఓటు హక్కును వినియోగించుకుని ఇంటికి వెళ్లిన వెంటనే తీవ్ర అస్వస్థతకు గురైంది. దీంతో ఆమెను చింతూరు వైద్యశాలకు తరలించారు. అక్కడ మృతిచెందడం జరిగింది. గుండె సమస్య వ్యాధితో మృతి చెందినట్లు ఎడిషనల్ డిఎంహెచ్ఓ వైద్యులు పుల్లయ్య విషయాన్ని వెల్లడించారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న వైసీపీ అసెంబ్లీ అభ్యర్థి యువి రమణమూర్తి

యలమంచిలి, మే 13, ప్రభాతవార్త




యలమంచిలి పట్టణంలో 41వ పోలింగ్ కేంద్రంలో వైసిపి అసెంబ్లీ అభ్యర్థి యువి రమణమూర్తి రాజు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా యువి రమణమూర్తి రాజు మాట్లాడుతూ జగనన్న పెట్టిన సంక్షేమ పథకాలే గెలిపిస్తాయని ఈ సారి 175కి 175 అసెంబ్లీ సీట్లు వైఎస్సార్సీపి కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ అసెంబ్లీ నియోజకవర్గంలో తనకు 25 వేల ఓట్ల మెజార్టీ రావడం ఖాయం అని అన్నారు. ముఖ్యంగా మహిళలు కోసం చేపట్టిన సంక్షేమ పథకాలే ఈ ప్రభుత్వానికి ఆదర్శంగా నిలిచాయని అన్నారు ఆయనతోపాటు స్థానిక ఎంపీపీ బోదుపు గోవింద్, శేఖర్ తదితరులు ఉన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న కూటమి జనసేన అసెంబ్లీ అభ్యర్థి సుందరపు విజయకుమార్

యలమంచిలి, మే 13, ప్రభాతవార్త



యలమంచిలి నియోజకవర్గ రాంబిల్లి మండలం మామిడివాడ కొత్తూరులో తన స్వగ్రామంలో కూటమి జనసేన అసెంబ్లీ అభ్యర్థి సుందరపు విజయకుమార్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కూటమి విజయం సాధించక తప్పదని ప్రజలే దీనికి నిదర్శనని వారు కూటమి పక్కన ఉన్నారని అన్నారు. తనకు ప్రజల ఆశీర్వాదం తప్పకుండా లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడడం పక్కా ఖాయమని తెలిపారు.

## ఎన్నికలు సందర్భంగా మునగపాక విచ్చేసిన సీఎం రాజేష్

మునగపాక, మే 13, ప్రభాతవార్త



ఎన్నికలు సందర్భంగా మునగపాక గ్రామం యలమంచిలి నియోజకవర్గం తెలుగుదేశం ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరావు సీఎం రమేష్ సోదరులు సీఎం రాజేష్ విచ్చేశారు. మునగపాక మండల పార్టీ ప్రెసిడెంట్ జనసేన టెక్కలి పరశురాం డొక్కా నాగభూషణ్ వెలగా మురళి నాయుడు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా కలెక్టర్

పాడేరు,మే13,ప్రభాతవార్త



జిల్లా కలక్టర్ ఎం.విజయ సునీత తన ఓటు హక్కును పాదేరు వినియోగించుకున్నారు. కలెక్టర్ బంగ్లాకు సమీపంలో ఉన్న శ్రీకృష్ణాపురం గిరిజన సంక్షేమ ప్రభుత్వ ఆశ్రమ బాలికోన్నత పాఠశాలలో ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఉదయం 7గం.కే పోలింగ్ కేంద్రానికి చేరుకొని పోలింగ్ సరళిని పరిశీలించిన కలెక్టర్ అనంతరం తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు వజ్రాయుధం అని ఓటు కలిగిన ప్రతి ఒక్కరూ వారి ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకొని ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని, సిబ్బంది విధులను పర్యవేక్షించారు.

## వెబ్ కేస్టింగ్‌ను పర్యవేక్షించిన సాధారణ పరిశీలకులు, జిల్లా ఎన్నికల అధికారి

పాడేరు, మే13,ప్రభాతవార్త



జిల్లా కేంద్రము కలక్టరేట్ జిల్లా కమాండ్ కంట్రోల్ కేంద్రంలో ఏర్పాటు చేసిన వెబ్ కేస్టింగ్‌ను సాధారణ పరిశీలకులు కె.వివేకానందన్, జిల్లా ఎన్నికల అధికారి, కలక్టర్ ఎం.విజయ సునీత, సబ్ కలెక్టర్ ధాత్రి రెడ్డి పరిశీలించి జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న పోలింగ్ సరళిని పర్యవేక్షించారు. అదేవిధంగా సెక్టార్ అధికారులకు, రూటు అధికారులకు పోలింగ్ అనంతరం రక్షణతో సురక్షితంగా తిరిగి రిసెప్షన్ కేంద్రానికి చేరుకునేందుకు సూచనలు జారీ చేశారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న పిడబ్ల్యుడి ఓటర్లు

పాడేరు,మే13,ప్రభాతవార్త



జిల్లాలో వివిధ ప్రాంతాలలో పలువురు పిడబ్ల్యుడి ఓటర్లు ఉత్సాహంగా ఓటింగులో పాల్గొన్నారు. పెదబయలు మండలం గొమంగి పోలింగ్ కేంద్రములో విభిన్న ప్రతిభావంతుడైన ఓటరు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదే విధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన 278వ పోలింగ్ కేంద్రంలో కొట్టగుల్లి మహేష్ బాబు అనే 23సం.ల పిడబ్ల్యుడి ఓటరు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జేసి

పాడేరు,మే13,ప్రభాతవార్త



పాడేరు రిటర్నింగ్ అధికారి జేసి భావన వశిష్ట్ జీ.మాడుగుల మండలంలో పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి నియోజక వర్గంలో పోలింగ్ సరళిని పరిశీలించారు. జీ.మాడుగుల మండలం సెక్టార్ 42లో గల 234, 236, 238, 240, 243, 244, 245 నంబర్లు గల పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటర్లకు పలు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించామని ఓటు హక్కు వినియోగంపై చైతన్య పరిచామని ఓటర్లు అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కనీసం 85శాతం పోలింగ్ జరిగేందుకు సహకరించాలని కోరారు.

## జిల్లా కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని తనిఖీ చేసిన సాధారణ పరిశీలకులు

పాడేరు,మే13,ప్రభాతవార్త



సాధారణ పరిశీలకులు కె.వివేకానందన్ జిల్లా కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని తనిఖీ చేసి ఆ కేంద్రాలలో విధులు నిర్వహిస్తున్న వివిధ విభాగాల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికలకు సంబంధించిన ప్రకటనలు, పెయిడ్ న్యూస్, సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్ తదితర అంశాలపై ఆరా తీశారు. అదేవిధంగా బోర్డర్ చెక్ పోస్టుల వెబ్ కాస్టింగ్, టివి ఛానళ్ళను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ బి.పద్మావతి, నోడల్ అధికారులు పి.గోవిందరాజులు, పి.రాములు, రమేష్ కుమార్‌రావు, రామకృష్ణ, ఎల్.వి.వెంకట రావు తదితరులు పాల్గొన్నారు.

## సమర్థ ప్రభుత్వాన్ని ఎన్నుకోండి

### ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

పాడేరు,మే13,ప్రభాతవార్త



అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఉన్న మనం మన ఓటు హక్కు ద్వారా సమర్థ ప్రభుత్వాన్ని ఎన్నుకునే అవకాశం ఉంటుందని ప్రతి ఒక్కరికీ ఆ స్పృహ ఉందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, డా.తమర్ల నరసింహారావు దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం భాగ్యలక్ష్మి మీడియాతో మాట్లాడుతూ గత సార్వత్రిక ఎన్నికల కంటే ఈ ఎన్నికల్లో అత్యధికంగా పోలింగ్ నమోదయ్యే అవకాశముందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆ మాదిరిగానే రాజకీయ పార్టీలు, ఎలక్షన్ కమిషన్ కూడా ఓటర్లకు అవగాహన కల్పించిందని చెప్పారు. ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఈరోజు ఓటు వేస్తేనే రేపు ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు వస్తుందని అన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ మంత్రి కిడారి

పాడేరు,మే13,ప్రభాతవార్త



2024 సార్వత్రిక ఎన్నికల్లో డా.బాబా సాహెబ్ అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కు వినియోగించుకొన్న తెలుగు దేశం పార్టీ అరకు పార్లమెంట్ అధ్యక్షులు మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ వారితో పాటు తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ సెల్ మోహన్ కృష్ణ, టిడిపి డివిజన్ నాయకులు పొంగి పాండు రంగస్వామి, కిల్లో సిద్ధార్థ, గడుతుల మురళి తదితరులు పాల్గొన్నారు.

## గాజువాక జడ్పీ హైస్కూల్లో తాత్కాలికంగా నిలిచిన పోలింగ్..!

గాజువాక, మే13,ప్రభాతవార్త



గాజువాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 21వ పోలింగ్ కేంద్రంలో పోలింగ్ నిలిచి పోయింది. ఈవీఎం మిషన్ సరిగా పనిచేయకపోవడంతో అధికారులు పోలింగ్‌ను తాత్కాలికంగా నిలిపివేశారు. మొత్తం పోలైన ఓట్లు 324 కాగా ఈవీఎంలో 334 ఓట్లు పోలైనట్లు చూపిస్తుంది. దీంతో మిషన్ సరిగా పనిచేయలేదని భావించిన అధికారులు తాత్కాలిక పోలింగ్‌ని నిలిపివేశారు. దీంతో ఓటర్లు కొంత ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కొన్నారు. అనంతరం ఎన్నికల అధికారులు సరి చేసి మళ్ళీ పోలింగ్‌ను ప్రారంభించారు.

## గాజువాకలో సతీ సమేతంగా ఓటు వేసిన వైసీపీ అభ్యర్థి అమర్

గాజువాక, మే 13,ప్రభాతవార్త



గాజువాక అసెంబ్లీ నియోజవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్నాథ్ సతీ సమేతంగా సోమవారం తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. తన కుటుంబ సమేతంగా వచ్చి మింది జిల్లా పరిషత్ హైస్కూల్లో ఓటు వేశారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా ఓటు హక్కు వినియోగించు కోవాలని ఓటర్లకు సూచించారు. తనతో పాటు భార్య హిమ గౌరీ తల్ల నాగమణి, చెల్లి తదితరులు ఉన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న అధ్యాపకులు

గాజువాక,మే 13,ప్రభాతవార్త



సార్వత్రిక ఎన్నికలలో మల్కాపురం సెయింట్ జోసెఫ్స్ పాఠశాలలో రాజనీతి శాస్త్ర అధ్యాపకులు ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, వై.అనసూయ దేవి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ కుల మతాలకు, డబ్బుకు అతీతంగా ఓటును వినియోగించుకోవడం ప్రతి పౌరుడి ప్రధాన బాధ్యత అని అన్నారు.

## తొత్తులకి, పొత్తులకు బుద్ధి చెప్పనున్న ప్రజలు

గాజువాక,మే 13,ప్రభాతవార్త



తొత్తులకి, పొత్తులకి గాజువాక నియోజకవర్గ ప్రజలు బుద్ధి చెప్పనున్నట్లు విశాఖ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సత్యారెడ్డి అన్నారు. సోమవారం గాజువాకలో ఆయన మాట్లాడుతూ గాజువాక నియోజకవర్గంలో తనకు లక్షన్నర పైగా మెజార్టీ వస్తుందన్నారు. ఓట్ల లెక్కింపు రోజున బ్యాలెట్ బాక్స్‌లు ఓపెన్ చేస్తే అసలు విషయం తెలుస్తుందన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజలు తీర్పు ఇవ్వనున్నట్లు తెలిపారు.

## ఓటర్లతో కిక్కిరిసిన పోలింగ్ కేంద్రాలు

### -మండుటెండను సైతం లెక్క చేయని ఓటర్లు

గాజువాక, మే 13, ప్రభాతవార్త



ఎన్నికల సంగ్రామంలో పాల్గొనేందుకు ఓటర్లు పోలింగ్ బూతులు దగ్గర బారులు తీరారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు ఓటర్లు నడుంబిగించారన్నట్టు కనిపిస్తోంది. గాజువాక నియోజకవర్గంలో ఓటర్ల తీరు. పలు వార్డులలో ఏర్పాటుచేసిన పోలింగ్ బూతులకు సోమవారం తెల్లవారుజామునే 7గంటల నుంచి అధిక సంఖ్యలో ఓటర్లు పాల్గొనడం విశేషం. మండుటెండకు కూడా లెక్కచేయకుండా మహిళలు పురుషులు పెద్ద ఎత్తున రోడ్లపైనే బారులు తీరారు. ఓటర్లలో చైతన్యం పెరిగిందని సమగ్ర నాయకున్ని ఎన్నుకునేందుకు ప్రతి ఓటరు స్వచ్ఛందంగా ఈ మహాసంగ్రామంలో పాల్గొంటున్నారని పలువురు విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనా ఈ మార్పు పెనుమార్పుగా సరైన నాయకుడు ఎన్నుకునేందుకు దిక్సూచిగా మారనున్నది అన్నది వాస్తవం.

## ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

డుంబ్రిగుడ రూరల్, మే 13, ప్రభాతవార్త



మండలంలోని 18 పంచాయితీల్లో సోమవారం నిర్వహించిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసింది. మండల వ్యాప్తంగా అన్న 48 పోలింగ్ కేంద్రంలో ప్రజలందరూ తమ తమ ఓటు హక్కును విని యోగించుకున్నారు. ఈ పోలింగ్ కేంద్రాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు సిసి కెమెరాలు, పోలీసు బందోబస్తుతో ఎన్నికలను సజావుగా జరిపించారు. ఏ కేంద్రంలో కూడా ఎటువంటి వంశీ లేని సంఘటన లేక పోవడంతో పోలింగ్ అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. మండల వ్యక్తంగా ప్రజలు ఓటు హక్కును సాయంత్రం వరకు వినియోగించుకున్నారు. సాయంత్రం వర్షం పడినప్పటికీ ఓటు హక్కును వదులు కోకుండా వినియోగించుకున్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర

ముంచంగిపుట్టు, మే 13, ప్రభాతవార్త



ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, మూర్తి దంపతులు ముంచంగిపుట్టులోని తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా జల్లిపల్లి సుభద్ర మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఓటు హక్కును వినియోగించుకొని దేశ, రాష్ట్ర నిర్మాణంలో తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని, ప్రజల శ్రేయస్సు, సంక్షేమం-అభివృద్ధి కోసం ఆలోచించే నాయకుల్ని ఎన్నుకోవాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. పేదల గురించి అత్యుత్తమ సమాజ నిర్మాణం కోసం ఆలోచించే నేతను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు.

## మండలంలో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

హుకుంపేట, మే 13, ప్రభాతవార్త



సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మండలంలో సోమవారం జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరిగింది. పోలింగ్ ప్రారంభమైన కేంద్రాల్లో అక్కడక్కడ కొద్దిసేపు ప్రారంభంలో ఈవీఎంలు కొంతసేపు మొరాయించినప్పటికీ ఆ తర్వాత యధావిధిగా పోలింగ్ నమోదు కార్య క్రమం జరిగింది. మండల కేంద్రంలోని 143,144 పోలింగ్ కేంద్రాలతో పాటు పలు పోలింగ్ కేంద్రాలలో అరగంట లేటుగా ప్రారంభమైంది. మండల వ్యాప్తంగా 33 పంచాయితీలు ఉండగా 55 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు జరిగింది. ఉదయం 6గంటల నుంచి ఓటర్లు పోలింగ్ కేంద్రాల్లో ఓటు వేసేందుకు బారులు తీరారు. ఒకరి ఓట్లు మరొకరు వేయడంతో ఓటు హక్కు వినియోగించుకోవడానికి వచ్చిన ఓటర్లు తమ ఓటు హక్కును ముందుగా వేయడం జరిగిందని అధికారులు చెప్పడంతో విస్మయం చెందారు. తమ ఓటును ఇంకొకరు వేస్తుంటే ఆధారాలు చూపించమని అడగకుండా మీరేం చేస్తున్నారని ఓటర్లు నిలదీశారు. దీంతో అధికారులు కొంత సమయము ఇమ్మని ప్రత్యామ్నాయం చేస్తామని వారికి నచ్చచెప్పి పంపించడం జరిగింది. అయితే మధ్యాహ్నం అధికంగా ఉండటంతో బార్లు తిరిగిన ఓటర్లు ఇబ్బందులు పడ్డారు. చంటి పిల్లలను చంకలో ఎత్తుకొని మహిళ ఓటర్లు ఓటు వేసేందుకు పాల్గొన్నారు. నూతన ఓటును పొందిన గిరి యువత ఉత్సాహంగా ఓటు వేసేందుకు పాల్గొన్నారు. సాయంత్రం నాలుగు గంటలకు పోలింగ్ ప్రక్రియ ముగియాల్సి ఉన్నప్పటికీ ఆ సమయానికి ఓటర్లు బార్లు తీరు ఉండడంతో మారు మూల పంచాయితీలలో సాయంత్రం 7గం.ల వరకు ఓట్లు నమోదు ప్రక్రియను ఎన్నికల సిబ్బంది చేపట్టారు. సాయంత్రం వర్షం కురవడంతో క్యూలైన్‌లో నిలిచిన ఓటర్లు పలు ఇబ్బందులు పడ్డారు. వర్షం కారణంగా విద్యుత్‌కు అంతర్యం జరగడంతో రాత్రి 7గం.ల వరకు 59శాతం ఓట్లు నమోదు అయ్యాయి. విద్యుత్ అంతరయం ఏర్పడడంతో కొంతవరకు ఓట్లు వేసేందుకు ఓటర్లు ఇబ్బంది పడ్డారు. టార్చిలైట్లు మరి సెల్ ఫోన్ల సహాయంతో ఓటింగ్ పోలింగ్ ప్రక్రియ చేపట్టారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న పోలీస్ కమిషనర్ రవిశంకర్

### పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా చర్యలు -కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి సమీక్ష -సమస్యాత్మక పోలీంగ్ కేంద్రాల సందర్శన

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖ నగర పోలీస్ కమిషనర్ డా.ఏ.రవి శంకర్ సోమవారం ఉదయం చిన్నవాల్తేరు జీవీఎంసీ ప్రైమరీ పాఠశాలలో పోలింగ్ బూత్ వద్ద తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా జరిగేలా సీపీ రవిశంకర్ చర్యలు తీసుకున్నారు. ఉదయం నుండి ఏకకాలంలో కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన బందోబస్తు విధులను సమీక్షించారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అంతరాయాలు లేకుండా సకాలంలో ఓటింగ్ ప్రక్రియ ప్రారంభ అయ్యే విధంగా ఓటింగ్ జరుగుతున్న సరళని, పరిస్థితులను పరిశీలించారు. ఎగైల్ ఆప్



వినియోగిస్తూ రద్దీ అధికంగా ఉండే ప్రాంతాలతో పాటుగా, పలు ప్రాంతాలలో అప్రమత్తంగా ఉండటం కోసం సిబ్బందికి సందేశాలు పంపారు. వారు వెళ్ళ వలసిన చోటుకు దిశానిర్దేశం చేశారు. అదే విధంగా బాడీ వార్న్ కెమెరాలతో రియల్ టైమ్ మానిటరింగ్ చేస్తూ, అధికారులు, సిబ్బందిని అప్రమత్తం చేశారు. అనంతరం పోలింగ్ జరుగుతున్న సమయంలో పలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించి అధికారులకు, సిబ్బందికి ఆయా ప్రాంతాలలో పరిస్థితుల దృష్ట్యా పలు ఆదేశాలను జారీ చేశారు. ఓటర్లను ఎవరూ ప్రభావితం చేయకుండా అన్ని ప్రాంతాలలో తగు సిబ్బందితో పూర్తి నిఘా ఏర్పాటు చేయడంతో పాటుగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, పోలింగ్ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేటట్లు చర్యలు తీసుకున్నారు.

## అరకులోయలో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

అరకులోయ, మే 13, ప్రభాతవార్త



రాష్ట్రవ్యాప్తంగా జరిగిన నాలుగవ విడత ఎన్నికల్లో భాగంగా అరకు పార్లమెంటు, అసెంబ్లీ పరిధిలో జరిగిన ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7గంటలకు ప్రారంభమైన పోలింగ్, సాయంత్రం వరకు కొనసాగింది. అరకులోయ నియోజకవర్గం పరిధిలోని 304 పోలింగ్ కేంద్రాల్లో జరిగిన ఎన్నికలకు సంబంధించి సాయంత్రం నాలుగు గంటల వరకు 55.85శాతం ఓటింగ్ నమోదు అయింది. తుది ఓటింగ్ శాతం ఇంకా ప్రకటించాల్సి ఉంది. కాగా అరకులోయ నియోజకవర్గం పరిధిలో అనంతగిరి మండలంలో పోలింగ్ కేంద్రాలకు వెళ్తున్న బొలోరో జీపు బోల్తాపడగా, పలు ప్రాంతాల్లో చిన్న చిన్న సమస్యలు ఎదురయ్యాయి. ఇవి తప్పా అరకు అసెంబ్లీ పరిధిలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. కాగా అరకులోయలో ప్రతి రోజు వర్షం కురుస్తుండడంతో ఈ ఎన్నికలలో వర్షం అడ్డంకిగా నిలుస్తుందని భావించినప్పటికీ, సాయంత్రం నాలుగు గంటల తర్వాత వర్షం కురవడంతో అధికారులు, ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. అరకులోయలో ప్రతిరోజు వర్షం కుండపోతగా కురుస్తుండడంతో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రా లకు ఉదయం నుండే బారులు తీరారు. అరకులోయ అసెంబ్లీ పరిధిలో ఉదయం పలు పోలింగ్ కేంద్రా లు వద్ద ఈవీఎంలు మొరాయించడంతో పోలింగ్ కొంత ఆలస్యం జరిగింది. అయితే ఆర్ఓ వి.అభిషేక్ పర్యవేక్షణలో చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడే పరిష్కరించారు. దీంతో పోలింగ్ యధావిధిగా సాయంత్రం వరకు జరిగింది. ఇదిలా ఉండగా నిన్నటి వరకు తమను గెలిపించాలని విస్తృత ప్రచారాలు చేపట్టిన ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు, స్వతంత్ర అభ్యర్థులు నేడు ఓటింగ్ ఫలితం కోసం వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారు. కాగా అరకు అసెంబ్లీ పరిధిలో అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ పెదబయలు మండలం సేకరి గ్రామంలో తమ ఓటు హక్కును వినియోగించుకోగా, వైసీపీ పార్టీ అరకు ఎంపీ అభ్యర్థి ని డా.తనూజరాణి హుకుంపేట మండలం అడ్డుమండలో తమ ఓటు హక్కు వినియోగించు కున్నారు. అలాగే వైసిపి ఆరుకు అసెంబ్లీ అభ్యర్థి రేగం మత్స్యలింగం హుకుంపేట మండలం కొంతిలి గ్రామంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా స్వతంత్ర అభ్యర్థులు సివేరి అబ్రహం అరకు లోయ మండలం మాదల పంచాయితీ బట్టి వలస గ్రామంలో తమ ఓటు హక్కును వినియోగించుకోగా, సమర్ధి రఘునాథ్ స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. అలాగే మరి కొంతమంది రాజకీయ ప్రముఖులు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## అరకులోయలో 55.85 శాతం పోలింగ్ నమోదు

### విజయవంతంగా ముగిసిన సార్వత్రిక ఎన్నికలు

అరకులోయ, మే 13, ప్రభాతవార్త

2024 సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతగా ముగిసాయి. అరకు వ్యాలీ అసెంబ్లీ నియోజక వర్గం పరిధిలోని ఆరు మండలాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విజయవంతంగా పోలింగ్ ప్రక్రియ నిర్వహించారు. ఉదయం 5.30గంటలకు మాక్ పోలింగ్ నిర్వహించారు. 7గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. 9గంటలకు 7శాతం, 11గంటలకు 17.93 శాతం, మధ్యాహ్నం 1గంటకు 32.46 శాతం, 3గంటలకు 51.80శాతం ఓటింగ్ పూర్తయ్యింది. సాయంత్రం నాలుగు గంటలకు 55.85 శాతం నమోదయ్యింది. తుది ఓటింగ్ శాతం ప్రకటించాల్సి ఉంది. అరకు వ్యాలీ అసెంబ్లీ నియోజక వర్గం పరిధిలో 17 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. అరకు వ్యాలీ నియోజక వర్గంలో 304 పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. 2.45 లక్షల మంది ఓటరులు ఉన్నారు. మహిళలు 1.26 లక్షల మంది, పురుషులు 1.19 లక్షల మంది, థర్డ్ జెండర్‌లు ఏడుగురు ఉన్నారు. పోలింగ్ కేంద్రాలలో దివ్యాంగులకు, వృద్ధులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అదే విధంగా పోలింగ్ కేంద్రాలు దూరంగా ఉన్న గ్రామాలకు రవాణా సదుపాయాలు సమకూర్చి ఓటింగ్ శాతం పెంచడానికి చర్యలు చేపట్టారు. అరకు వ్యాలీ అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, ఐటిడిఏ పి.ఓ. వి.అభిషేక్ నిరంతరం పోలింగ్ సరళిని పర్యవేక్షించి పోలింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు.

## మావోయిస్టుల కంచుకోటలో ప్రశాంతంగా ఎన్నికలు

### డ్రోన్ కెమెరాలతో పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేసిన పోలీస్ యంత్రాంగం -ప్రజల సహకారంతో సజావుగా ఎన్నికలు నిర్వహించగలిగాం: సీఐ అప్పలనాయుడు

గూడెంకొత్తవీధి, మే 13 ప్రభాతవార్త



మండలంలో మావోయిస్టు కంచుకోటలుగా పేరుగాంచిన మారుమూల ప్రాంతమైన కుంకుంపుడిలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. గతంలో ఎన్నడు లేని విధంగా ఓటర్లు ధైర్యంగా ముందుకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జీకేవిధి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అప్పలనాయుడు ఆధ్వర్యంలో పోలీసు యంత్రాంగం డ్రోన్ నిఘా నేత్రాల సహాయంతో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను నిర్వహించారు. మండలంలో అన్ని పోలింగ్ కేంద్రాలలో ఎప్పటికప్పుడు సీఐ అప్పలనాయుడు పర్యవేక్షిస్తూ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ సజావుగా ఎన్నికలు జరిగాయని ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రజలు సహకరించారని మావోయిస్టు ప్రాబల్య ప్రాంతాలలో కూడ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆధునిక యంత్రాల సహాయంతో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు నడుమ ఎన్నికలు నిర్వహించగలిగామన్నారు. ప్రతి ఎన్నికలలో ప్రజలు సహకరించాలని ప్రజాస్వామ్య దేశంలో అవాంఛనీయ ఘటనలకు అవకాశం లేకుండా ప్రశాంత ఎన్నికల నిర్వహణ సక్రమంగా జరగాలన్నారు.

## జోగులపై ఎన్నికల కమిషన్ ఫిర్యాదు చేస్తా.. అభ్యర్థి అనిత

నక్కపల్లి, మే 13, ప్రభాతవార్త



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కంబాల జోగులు ఎన్నికల నియమ నిబంధనలను పాటించకుండా కోడ్ అమలులో ఉన్నప్పటికీ కారుకు జెండా మెడలో కండువేసుకొని ఆయా పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సరులను పరిశీలించేందుకు రావడం దారుణమైన చర్యని దీనిపై ఎన్నికల కమిషన్‌కు జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేస్తానని టిడిపి పాయకరావుపేట అభ్యర్థి వంగలపూడి అనిత చెప్పారు మండలంలోని డిఎల్ పురం ఓటింగ్ సరళిని పరిశీలించేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చిన ఆమె సోమవారం ఉదయం స్థానిక విలేకరులతో మాట్లాడారు. కారుకు జెండా కట్టి మెడలో పార్టీ కండువ వేసుకొని పోలింగ్ కేంద్రాల్లో రావడం వలన అది ప్రచారం కిందే వస్తదని ఈ నిబంధన పాటించకుండా వ్యవహరించారని ఆమె అన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు ప్రభావాన్ని చూస్తుంటే ఎన్డీఏ గాలి వీస్తుందని ఆ పరిస్థితిని తట్టుకోలేక చాలా చోట్ల రాష్ట్రంలో వైసిపి చెందినవారు గొడవలు సృష్టించడానికి ప్రయత్నించారని ఇది దారుణమైన చర్యని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కొన్నిచోట్ల ఈవీఎం స్మరించినప్పటికీ ఓటరు పట్టుదలతో ఓటింగ్ను ఉపయోగించుకున్నారనీ ఆమె చెప్పారు. ఎన్నికల పరిస్థితులు చూస్తుంటే ఓటురు ఆదరించిన రీతిని బట్టి రాష్ట్రంలో ఉమ్మడి ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు అవడం ఖాయమని దేశంలో ప్రధాన మంత్రిగా నరేంద్ర మోడీ అనకాపల్లి పార్లమెంటు పరిధిలో ఎంపీగా సీఎం రమేష్, పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గానికి తను ఎమ్మెల్యేగా గెలుపొందడం ఖాయమని ఆమె జోష్యం చెప్పారు. ఆమెతోపాటు బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, గింజాల శ్రీనివాసరావు, కొండ కాసులు, గంట నరసింగరావు, ఏడిద సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## ప్రశాంతంగా పేట పోలింగ్.. అంతంత మాత్రంగా బందోబస్తు...

### అక్కడక్కడ తోపులాటలు... చదరగొట్టిన పోలీసులు... కొన్నిచోట్ల మొరాయించిన ఈవీఎంలు... అప్రమత్తమైన పోలింగ్ సిబ్బంది...

నక్కపల్లి/పాయకరావుపేట /ఎస్.రాయవరం/కోటవురట్ల, మే 13, ప్రభాతవార్త





పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ఎన్నికల ప్రక్రియలో భాగంగా అన్నిచోట్ల చిన్న చిన్న సంఘటనలు తప్ప పోలింగ్ మాత్రం ఆర్.ఓకే. గీతాంజలి ఆధ్వర్యంలో సోమవారం ప్రశాంతంగా జరిగింది. ఆయా పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు ఉదయం 6గంటలకే ఓటు వేసేందుకు ఎగబడ్డారు 7గంటల సమయానికి చాలా పోలింగ్ కేంద్రాల్లో ఓటు వేసేందుకు పెద్ద ఎత్తున బారులు తీరారు. నక్కపల్లి మండలం బంగారమ్మపేట, వేంపాడు తోపాటు ఒకటి రెండు చోట్ల ఈవీఎంలు మొరాయించడంతో ఒక్కసారిగా అప్రమత్తమైన అధికారులు వాటిని సరిచేసి ఓటింగ్‌కు సిద్ధమయ్యారు. పాయకరావుపేట నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో చిన్న చిన్న సంఘటనలు మినహా అన్నిచోట్ల పోలింగ్ ప్రశాంతంగా సాగడం మేకాకుండా ఎస్.రాయవరం మండలం కొత్త రేవు పోలవరం, నక్కపల్లి మండలం ఉపమాక, నక్కపల్లిపట్నం, వేంపాడు, డివిల్ పురం, గుడి చెర్ల, చందనాడ తదితర చోట్ల టిడిపి, జనసేన, వైకాపా వర్గాల మధ్య స్వల్ప సంఘటనలు చోటు చేసుకోవడంతో సిఐ విజయకుమార్ ఇతర సిబ్బంది పోలీస్



పెట్రోలింగ్ సిబ్బంది అప్రమత్తమై సరి చేశారు. గుడిచర్లలో ఏజెంట్ల మధ్య జరిగిన స్వల్ప ఘర్షణకు పోలింగ్ నిలుపుదల చేయాలని టిడిపి ప్రతినిధి పట్టుపట్టారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి సరి చేయడంతో కొంత మేరకు పోలింగ్ జరగడానికి అవకాశం ఏర్పడింది ప్రధానంగా పోలింగ్ కేంద్రాల వద్ద సరైన రీతిలో భద్రత లేకపోవడం వలన కొంత ఇబ్బంది ఎదురైంది. బారులు తీరిన ఓటురలను నియంత్రించడంలో ఇబ్బందులు పడ్డారు. పాయకరావుపేట, కోటవురట్ల, ఎస్. రాయవరం మండలాల్లో పోలింగ్ సక్రమంగా జరిగింది. నక్కపల్లి మండలం ఉపమాక, రాజయ్యపేట, నక్కపల్లి తదితర ప్రాంతాల్లో ఓటు వేసేందుకు ఓటర్లు బార్లు తీరారు. కొన్నిచోట్ల పోలింగ్ ముగిసే సమయానికి క్యూలైన్‌లో ఉండి పోవడం వలన చివరి వారికి స్లిప్పు ఇచ్చి పోలింగ్ కొనసాగించారు. పోలింగ్ ముగిసే సమయానికి పాయకరావుపేట నియోజకవర్గంలో 62:38% పోలింగ్ నమోదయింది. ఎండ అధికంగా ఉండడం వలన కొన్నిచోట్ల ఎన్నికల సిబ్బంది ప్రత్యేకమైన టెంట్లు ఏర్పాటు చేసినప్పటికీ మరికొన్నిచోట్ల ఎండలో నిల్చుని ఓటు హక్కును వినియోగించుకున్నారు. పలుచోట్ల మహిళలు పెద్దఎత్తున ఓటును వినియోగించు కోవడానికి తరలివచ్చారు. మరికొన్నిచోట్ల వికలాంగులను సైతం పోలింగ్ కేంద్రం వద్దకు తీసుకువచ్చి ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి వారి సహకారంతో ఓటు వినియోగించుకొనగా మరి కొంతమంది ఓట్లు కనిపించ లేదని ఆవేదన వ్యక్తం చేసిన సందర్భాలు ఉన్నాయి. ఆ విధంగా పోలింగ్ కేంద్రం నుంచి నిరాశతో వెనుకకు వెళ్ళిపోయారు. పోలింగ్ సరళి వెబ్ కెమెరా ఆర్వో కార్యాలయం నుంచి పరిశీలిస్తూ పోలింగ్ సిబ్బందికి ఎప్పటికప్పుడు ఆర్వో కే.గీతాంజలి సూచనలిస్తూ పోలింగ్ నిర్వహణను కొనసాగించారు.

## పోలింగ్‌ను పరిశీలిస్తున్న టీడీపీ అభ్యర్థి వంగలపూడి అనిత..

నక్కపల్లి/పాయకరావుపేట, మే13, ప్రభాతవార్త





పాయకరావుపేట అసెంబ్లీ నియోజ వర్గానికి సంబంధించి సోమవారం జరిగిన పోలింగ్ సరళిని టీడీపీ ఉమ్మడి అభ్యర్థి వంగలపూడి అనిత క్షుణ్ణంగా పరిశీలించారు. నక్కపల్లి, పాయకరావు పేట, ఎస్.రాయవరం, కోటవురట్ల మండలాలలో పాటు వేంపాడు డి.ఎల్. పురం, నెల్లిపూడి తదితర ప్రాంతాల్లో ఆమె పరిశీలించి అక్కడున్న టీడీపీ ముఖ్య నాయకులకు సమాచారం అడిగి తెలుసుకున్నారు. ప్రశాంతంగా జరిగేటట్లు చూసుకోవాలని ఆమె వారి మద్దతుదారులకు చెప్పారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న పేట అభ్యర్థులు..

నక్కపల్లి, మే 13, ప్రభాతవార్త







పాయకరావుపేట అసెంబ్లీ నియోజక వర్గానికి సంబంధించిన ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు వంగలపూడి అనిత (టిడిపి), ఉమ్మడి అభ్యర్థి కంబాల జోగులు (వైకాపా), వడ్డమూరి కృష్ణ స్వరూప్ (దళిత బహుజన పార్టీ) తోపాటు వారి పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటు వేశారు. వంగలపూడి అనిత నక్కపల్లి హైస్కూల్లో ఉన్న (209) పోలింగ్ కేంద్రంలో ఓటు వేయగా, ఎస్.రాయవరం మండలం తిమ్మా పురం శివారు కోనవానిపాలెం(247) పోలింగ్ బూత్‌లో ఓటు వేయగా దళిత బహుజన పార్టీ ఎంపీ అభ్యర్థి, పాయకరావుపేట అసెంబ్లీ నియోజక వర్గం అభ్యర్థి వడ్డమూరి కృష్ణ స్వరూప్ పాయకరావుపేట ఇందిరా కాలనీ వద్ద ఉన్న(79)వ పోలింగ్ బూత్‌లో ఓటు వేయగా, జై భారత్ పార్టీ తరుపున దూలపల్లి నాగేశ్వరరావు డివిల్ పురంలో తన ఓటును ఉపయోగించుకున్నారు. ఇండిపెండెంట్ అభ్యర్థి యేసు దేవవరంలో తన ఓటును వేశారు.

## ఎన్నికల తీరును వెబ్ కెమెరా ద్వారా పరిశీలిస్తున్న ఆర్.ఓ గీతాంజలి

నక్కపల్లి, మే 13, ప్రభాతవార్త



పాయకరావుపేట అసెంబ్లీ నియోజక వర్గానికి సంబంధించిన పోలింగ్ సరళిని ఎప్పటికప్పుడు తెలుసుకునే విధంగా నక్కపల్లి ఆర్.ఓ కార్యాలయం నుంచి ఆర్.ఓ కే.గీతాంజలి ఎప్పటికప్పుడు కెమెరాస్ ద్వారా పరిశీలించారు. ఎక్కడైనా మందకొడిగా పోలింగ్ కొనసాగిన ఇబ్బందులు ఎదురైనా వెంట వెంటనే సిబ్బందిని అప్రమత్తం చేస్తూ పోలింగ్ కొనసాగేటట్లు చర్యలు చేపట్టారు.





అరకులోయ మండలం కొత్త బల్లు గూడా పోలింగ్ స్టేషన్లో ఓటు హక్కును వినియోగించుకున్న గవర్నర్ కోట ఎమ్మెల్సీ డా. కుంభరవిబాబు దంపతులు, ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ, వైసీపీ అరకు అసెంబ్లీ అభ్యర్థి రేగం మత్స్యలింగం, మాజీ మంత్రి కిడారి శ్రావణ్‌కుమార్, అరకు అసెంబ్లీ స్వతంత్య్ర అభ్యర్థి సివేరి అబ్రహం తదితరులు (అరకులోయ, ప్రభాతవార్త)

## గంటా శ్రీనివాసరావుని అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి సిద్ధపడ్డారు..

పీఎం పాలెం, మే 13, ప్రభాతవార్త



ఈ రోజు జరిగిన ఎలక్షన్స్‌లో భీమిలి అసెంబ్లీ ఓటర్స్ ఏక పక్షంగా, సైకిల్ గుర్తుపై వోట్ వేసి, గంటా శ్రీనివాసరావుని అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి సిద్ధపడ్డారని ఆనందబాబు గొల్లంగి రాష్ట్ర టీడీపీ బీసీ ఫెడరేషన్ వైస్-ప్రెసిడెంట్ అన్నారు. ప్రజలు మార్పు కోరుకున్నారని భీమిలి అభివృద్ధి చేయాలంటే గంటాకే సాధ్యమని, భీమిలీ ఓటర్లు నిర్ణయించారని విశాఖ ఎంపీగా మతుకుమిల్లి భరత్ ను, 7 నియోజక వర్గ ఓటర్లు ఆమోదించి, గెలిపిస్తున్నారని విశాఖలో రికార్డ్ స్థాయిలో అసెంబ్లీకి పోటీ చేసిన కూటమి అభ్యర్థులను, మెజార్టీ ఓట్లతో విశాఖ పార్లమెంట్ ఓటర్స్, నిర్ణయించుకొని, గెలిపిస్తున్నారని ఇది తథ్యం అని ఆయన అన్నారు. విశాఖ పార్లమెంట్ ఎంపీగా భరత్ లక్ష ఓట్ల మెజార్టీ పైగా సాధించ బోతున్నారని జూన్ 4 సాయింత్రానికి ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ కూటమి 152 ఎంఎల్యే సీట్లు, 23 ఎంపీ సీట్లను గెలవబోతుందని ఆంధ్రప్రదేశ్ సీఎంగా చంద్రబాబుని ఎన్నుకోబోతున్నామని అమరావతి రాజధానిగా చంద్రబాబు కూటమి నాయకత్వంతో ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చేయ బోతున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఈ రోజు కొత్త తీర్పుతో కూటమి నాయకత్వాన్ని కోరుకున్నారని ముఖ్యంగా కొత్తగా ఫస్ట్ టైమ్ ఓటు వేసిన కోటి మంది యువతీ యువకులు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకత్వానికి ఓటు వేసి ఆంధ్రప్రదేశ్ నూ అప్పజెప్పారు.

## ప్రశాంతంగా పోలింగ్

యలమంచిలి, మే 13, ప్రభాతవార్త



యలమంచిలి మునిసిపాలిటీ పరిధి గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ బూతులు వద్ద ఉదయం నుండి బారులు తీసి నిలిచిన ఉన్నారు. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన పోలింగ్ మందకోడిగా సాగింది. పలు పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ ప్రక్రియ మరి నెమ్మదిగా జరగడంతో వృద్ధులు జూలైలో నిలబడేందుకు చాలా అవస్థలు పడ్డారు. యలమంచిలి పట్టణంలోని స్టేషన్లో ఉన్న పోలింగ్ కేంద్రం వద్ద పోలీసుల పర్యవేక్షణ అంతంత మాత్రం గానే నెలకొంది. సెల్‌ఫోన్లను నిషేధిస్తామని కొందరు వద్దనుండి సెల్‌ఫోన్లను లోపల కనిపించట్లేదు. కొందరు సెల్‌ఫోన్లతోటే పోలింగ్ కేంద్రాల్లోకి వెళ్తున్నారు. పట్టణంలోని 41వ పోలింగ్ కేంద్రం వద్ద వైఎస్ ఆర్సిపి అభ్యర్థి యువి రమణ మూర్తి రాజు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 175 అసెంబ్లీ స్థానాలు గాను 175 అసెంబ్లీ స్థానాలు గెలుచుకుంటామని ప్రజలు ఎవరిని అడిగిన జగనన్నకే ఓటు వేశామని చెబుతున్నారని దీంతో తాను 25వేల ఓట్ల మెజార్టీతో గెలుస్తానని భీమా వ్యక్తం చేశారు. కోటమీ అభ్యర్థి జనసేన అసెంబ్లీ అభ్యర్థి సుందరపు విజయ్ కుమార్ తన ఓటు హక్కును కొత్తూరులో వినియోగించుకున్నారు. ఆయన మాట్లాడుతూ కోటమికి విజయ అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ప్రజలు మార్పును కోరు కుంటున్నారని తప్పకుండా తాను గెలుస్తానని భీమా వ్యక్తం చేశారు. ఇంకా ఎర్రవరంలో పోలింగ్ కొనసాగుతుందని పూర్తిగా పోలింగ్ శాతం ఇంకా రాలేదని సాయంత్రం 6గం.కి 68శాతం పోలింగ్ నమోదయ్యిందని తెలిపారు.

## అధికారులపై ఆగ్రహించిన అయ్యన్న

నర్సీపట్నం, మే 13, ప్రభాతవార్త



నర్సీపట్నం టౌన్ స్థానిక గర్ల్స్ హైస్కూల్లో సోమవారం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలు పోలింగ్ బూత్ లలో సరైన వసతులు కల్పించక పోవడం పట్ల నర్సీపట్నం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చింతకాయల అయ్యన్న పాత్రుడు అధికారులపై ఆగ్రహించారు. ఓటర్లకు మంచినీళ్లు కూడా ఏర్పాటు చేయలేదని ఈసీకి ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు. ఓటు వేసేందుకు వచ్చిన వృద్ధులు ఆయన వద్ద పోలింగ్ స్టేషన్లో సరైన వసతులు ఏర్పాటు చేయలేదని ఎండ వేడిమికి విలవిలలాడుతున్నామని కనీసం మంచినీళ్లు కూడా ఇవ్వలేదన్నారు. వాతావరణ ఉష్ణోగ్రత పెరగడంతో వృద్ధులు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేస్తానని ఆయన అన్నారు.

## ఓటు వేసిన వైసీపీ, టీడీపీ అభ్యర్థులు





నర్సీపట్నం, మే 13, ప్రభాతవార్త

నర్సీపట్నంలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరుగుతుంది. ఏడు గంటలకి పోలింగ్ ప్రారంభం అవుతుందని తెలిసినా, ముందుగా ఓటు వేయాలనే ఉద్దేశంతో పెద్ద సంఖ్యలో ఓటర్‌లు పోలింగ్ బూతులు ఎదుట బారులు తీరారు. నర్సీపట్నం అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి చింత కాయల అయ్యన్న పాత్రుడు, తన కుటుంబ సభ్యులతో కలిసి బాలికల హైస్కూల్లో ఓటు హక్కు విని యోగించుకున్నారు. అలాగే నర్సీపట్నం వైసీపీ అభ్యర్థి పెట్ల ఉమా శంకర్ గణేష్ పెదబొడ్డేపల్లి అర్సీఎం పాఠశాలలో కుటుంబ సభ్యులతో కలిసి తన ఓటు హక్కు వినియోగించుకున్నారు.

## మండలంలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

### 80 శాతం దాటి 85% నమోదు కావచ్చు -జీడిగుమ్మలలో రాత్రి వరకు కొనసాగిన పోలింగ్

గొలుగొండ, మే 13, ప్రభాతవార్త




సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సోమవారం నిర్వహించిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మండలంలో 54 పోలింగ్ కేంద్రాల ద్వారా 80 శాతం దాటి 85% వరకు పోలింగ్ నమోదయ్య అవకాశం స్పష్టంగా ఓటర్ల చైతన్యం ద్వారా తెలియ వస్తుంది. చీడిగుమ్మల పోలింగ్ కేంద్రం వద్ద రాత్రి వరకు పోలింగ్ కొనసాగుతూనే ఉంది. బూతులు ద్వారా రెండు చోట్ల ఏర్పాటు చేసిన ఈ పోలింగ్ కేంద్రంలో కేంద్రాల్లో 40, 41, 42 పోలింగ్ కేంద్రంలో ఓటర్లు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. ప్రధాన రహదారికి ఆనుకొని ఉండడం బూతులు సంఖ్య ఇరుకుగా వరుస క్రమంలో ఉండడంతో ఓటర్లు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈవీఎం మిషన్లో కొంతసేపు మొరాయించడం ఓటర్ లకు సహనాన్ని పరీక్షించేయనే చెప్పవచ్చు. అలాగే మిగతా 50 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రశాంతంగా సాగింది. గోల్కొండ పోలింగ్ కేంద్రంలో రెండు పర్యాయాలు వివాదం చోటుచేసుకుంది. పోలీసులు చెదరగొట్టి పోలింగ్ సజావుగా సాగేందుకు తగును చర్యలు తీసుకున్నారు. మొత్తం పోలింగ్ స్టేషన్లో 80% దాటి రికార్డు స్థాయిలో 86 కూడా చేరుకోవచ్చని అంచనాలు సాయంత్రానికి నమోదైన వివరాలు ఆధారంగా తెలుస్తుంది. పూర్తిస్థాయిలో వివరాలు అందాల్సి ఉంది. కొన్ని పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ముగిసిన ప్పటికీ మరికొన్ని కేంద్రాల్లో కూడా కొనసాగడంతో పూర్తిస్థాయి నమోదు వివరాలు వెలువరించలేక పోతున్నాము. అటు ఓటర్లు ఇటు ఇరు పార్టీలు ఒక అవగాహనతో పనిచేసిన విధంగా ఈ పోలింగ్ జరిగిందని ఉదాహరణకు చెప్పవచ్చు. గతం కంటే ఈ ఎన్నికలు పూర్తి ప్రశాంతంగా వాటర్ స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకొని ఉత్సాహంగా వెనితిరిగారు. గొలుగొండ ఎస్సై బి.కృష్ణారావు అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక హోదాల ద్వారా పర్యవేక్షణ కొనసాగించారు. వీరికి తోడు స్పెషల్ స్క్వాడ్‌లు, మొబైల్ టీంలు విస్తృతంగా అన్ని కేంద్రాల్లో పర్యవేక్షణ కొనసాగించాయి.

## గెలుపుపై ధీమా వ్యక్తం చేసిన అయ్యన్న

### ఏఎల్ పురం పోలింగ్ కేంద్రాలను సందర్శన

నర్సీపట్నం, మే 13, ప్రభాతవార్త



నర్సీపట్నం నియోజకవర్గంలో తన గెలుపు ఖాయమని ఓటర్లంతా చైతన్యంగా తమ ఓటు హక్కు ఓటు హక్కును వినియోగించుకుని కూటమి అభ్యర్థిగా తనను గెలిపిస్తున్నారని మాజీమంత్రి కూటమి అభ్యర్థి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. మండలంలో ఏఎల్ పురం పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఇక్కడ సౌకర్యాలను ఓటింగ్ సార్లని పరిశీలించారు. పోలింగ్ బూతుల్లో అధికారులను కలిసి ఓటింగ్ త్వరగా జరిగేలా చూడాలని, ఇబ్బందులను కూడా అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ నర్సీపట్నం నియోజవర్గంలో తన గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఇక రాష్ట్రంలో కూటమి ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ప్రజలంతా ఆలోచన అవగాహనతో ఓటు హక్కును వినియోగించుకుంటున్నారని అయ్యన్న అన్నారు. ఓటర్లు పూర్తిస్థాయి అవగాహనతోనే తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారని అన్నారు. ఉదయం ఆరున్నరకే పోలింగ్ కేంద్రాలకు తరలిన విధానాన్ని బట్టి మెజార్టీ స్థాయిలో కూటమి అధికారంలోకి వస్తుందని అన్నారు. స్థానిక నాయకులు మాజీ జెడ్పిటిసి చిటికెల తారక వేణుగోపాల్, పార్టీ ముఖ్య నాయకులు లాయర్ ప్రకాష్ పాల్గొన్నారు.

## ప్రశాంతంగా సాగిన పోలింగ్..

ఎటపాక, మే 13, ప్రభాతవార్త



మండలంలో పోలింగ్ ప్రశాంతంగా కొనసాగింది. పలు పోలింగ్ బూత్‌ల్లో పోలింగ్ ఈవి.ఎంలు మోరాయించి పోలింగ్ ఆలస్యంగా మందకొడిగా సాగిన పోలింగ్ కేంద్రాల్లో ఎటువంటి ఘర్షణలు జరగలేదు. ఓటర్లు మాత్రం తమ ఓటు హక్కును ఎండలు సైతం లెక్కచేయకుండా బూత్‌ల్లో బారులు తీరి ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలో 76.51శాతం పోలింగ్ నమోదు అయినట్లు అధికారులు వెల్లడించారు.

## ఈవీఎంల మొరాయింపుతో పలు చోట్ల రాత్రి వరకు కొనసాగిన పోలింగ్

### ఆలస్యమైన ఓటు హక్కును వినియోగించుకున్న ఓటర్లు



గూడెంకొత్తవీధి, మే 13, ప్రభాతవార్త

మండలంలో ఏబులం, రింతాడ, దేవరపల్లి పోలింగ్ కేంద్రాలలో రాత్రి 10గంటల వరకు పోలింగ్ కొనసాగింది. పలుచోట్ల ఈవీఎంల మొరాయింపులతో ఇబ్బందులు తలెత్తడంతో ఓటు వేసేందుకు వచ్చిన ప్రజలు ఇక్కట్లు ఎదుర్కొన్నారు. కనీస సదుపాయాలు కల్పించకపోవడంతో ప్రజలు నిర్వహణ అధికారులపై మండిపడ్డారు. ఎంత ఆలస్యమైనా ఓట్లు వినియోగించుకుంటామని ఎన్నికల నిర్వహణ అధికారులు సహకరించాలని కోరారు. ముందస్తుగా ఈవీఎంలు సరి చేసుకొనుంటే సమస్యలు తలెత్తేవి కావని పలుచోట్ల 9గంటలకు పోలింగ్ మొదలైందని ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టకపోవడంతో 10గం.ల వరకు ఓటు వేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న అవంతి



భీమునిపట్నం, మే 13, ప్రభాతవార్త

మే 13న సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నాలుగోసారి తన ఓటు హక్కును కుటుంబ సమేతంగా భీమిలీ నియోజకవర్గం వైసీపీ పార్టీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు వినియోగించుకున్నారు.



## ఉపమాక వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న వంగలపూడి అనిత..

నక్కపల్లి, మే 13, ప్రభాతవార్త

పాయకరావుపేట టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి వంగలపూడి అనిత సోమవారం ఉపమాక వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎన్నికల పోలింగ్ సర్వేని పరిశీలించేందుకు వెళ్లే ముందు వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆమె వెళ్లారు.

## ఎన్నికల నియమావళి ఉల్లంఘించిన వైకాపా అభ్యర్థి

ఎస్.రాయవరం, మే 13, ప్రభాతవార్త



సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గ వైకాపా అసెంబ్లీ అభ్యర్థి కంబాల జోగులు ఎన్నికల నియమావళి ఉల్లంఘించారు. సోమవారం ఎన్నికల సరళిని పరిశీలించడానికి మండలంలోని తిమ్మాపురం గ్రామంలో గల బూత్ వద్దకు తన వాహనంలో వచ్చారు. తన ఎన్నికల నియమావళి ప్రకారం ఎటువంటి గుర్తులు, జెండాలు చూపకూడదు అని ఉన్నప్పటికీ తన వాహనానికి వైకాపా జెండాను కట్టి, తన మెడలో వైకాపా కండువా వేసుకుని రావడంతో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ అభ్యంతరం వెలిబుచ్చారు. ఈ సందర్భంగా కొద్దిపాటి వాగ్వాదం జరిగిన తర్వాత జనసేన అదనపు ఎస్పీ భాస్కర్ కు ఫిర్యాదు చేయగా జెండా తొలగించకపోతే ఎన్నికల ఉల్లంఘన కేసు నమోదు చేస్తామని జెండా వెంటనే తొలగించాలని హెచ్చరించారు.

## మండలంలో ప్రశాంతంగా పోలింగ్

(కోటవురట్ల - ప్రభాతవార్త)



కోటవుట్ల మండలంలో పోలింగ్ ప్రశాంతంగా జరుగుతుంది. మండలంలో మొత్తం44549 ఓటర్లు ఉండగా, అందులో పురుష ఓటర్లు 21705, మహిళా ఓటర్లు 22754 మంది ఉన్నారు. మండలంలో పోలింగ్ మందకొడిగా సాగుతున్నప్పటికీ ఉదయం 11 గంటల సమయానికి మండలంలో 12% ఓట్లు పోలయ్యాయి. పోలింగ్ కేంద్రానికి ఓటర్లు బార్లు తీరి ఓట్లు వేయడానికి నిలుచున్నారు. పోలింగ్ ప్రశాంతంగా జరగడానికి పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు. మొబైల్ పోలీసులు జనాలు గుంపులుగా లేకుండా ప్రశాంతంగా ఓటింగ్ జరిగేటట్లు బందోబస్తు నిర్వహిస్తున్నారు. కొన్ని గ్రామాలు పాత గుడివాడ, వెంకటాపురం, కైలాస పట్నం గ్రామాలలో వాగ్వాదం చోటు చేసుకుంది. మండలంలో పాత గొట్టివాడు గ్రామంలో పోలింగ్ కేంద్రం వద్ద ఇరు పార్టీలకు చెందిన కార్యకర్తలు బాహాబాహికి దిగారు. వైసీపీకి చెందిన కార్యకర్త ఒకరు ఓటర్ల క్యూ లైన్‌లో ప్రచారం చేస్తున్నారంటూ టిడిపి కార్యకర్తలు గొడవకు దిగారు. దీంతో పోలింగ్ బూత్ వద్ద కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. బందోబస్తులో ఉన్న పోలీసులు ఇరువురిని చెదరగొట్టి యధావిధిగా పోలింగ్ జరిగేటట్లు చర్యలు చేపట్టారు. ఇప్పటికీ మండలం మొత్తం 72% శాతం పోలింగ్ అయినట్లు అధికారులు వివరించారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

### మండుటెండను సైతం లెక్క చేయకుండా ఎన్నికల్లో పాల్గొన్న ఓటర్లు -కొత్త రేవుపోలవరంలో వైకాపా తెదేపా బాహాబాహి -పోలింగ్ కేంద్రాల వద్ద నేతల ప్రచారం కానరాని పోలీసులు

ఎస్.రాయవరం, మే 13, ప్రభాతవార్త



సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పాయకరావు పేట నియోజకవర్గం ఎస్.రాయవరం మండలంలో ఎన్నికలు సజావుగా ముగిసాయి. సోమవారం ఉదయం 6గం.ల నుండి ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. 7గం.లకు పోలింగ్ ప్రారంభించగా జనం బారులు తీరారు. అవ్వా, తాతలు, మహిళలు, వృద్ధులు, వికలాంగులు, యువతి యువకులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సాయంత్రం 6గం.ల వరకు పోలింగ్ నిర్వహించగా కొత్త రేవుపోలవరం గ్రామంలో స్వల్ప హింసాత్మక ఘటన జరిగింది. వైకాపా, తెదేపా కార్యకర్తలు ఒకరిని ఒకరు దూషించుకుంటూ ఘర్షణకు దిగడంతో కొద్దిగా ఉద్రిక్త వాతావరణం జరగగా పోలీసులు వచ్చి చెదరగొట్టారు.

### కొరవడిన పోలీస్ నిఘా ..

ఎన్నికల పోలింగ్ బూత్ వద్ద నాయకులు తమ ప్రచారాన్ని కొనసాగిస్తున్నప్పటికి పోలీసులు నిఘా కొరవడింది. మండల కేంద్రమైన ఎస్.రాయవరం పోలింగ్ కేంద్రాన్ని ఏఎస్పీ భాస్కర్ పరిశీలించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పలు జాగ్రత్తలు సూచించారు. ఈయన వెంట నక్కపల్లి సీఐ అప్పన్న, ఎస్.రాయవరం ఎస్ఐ విభూషణరావు ఇతర సిబ్బంది ఉన్నారు.



భీమునిపట్నం మండలం తాళ్లవలస గ్రామ పంచాయితీలో శాంతియుతంగా పోలింగ్ జరిగింది. దీనికి ఓటర్లు తమ అమూల్యమైన ఓటును వినియోగించుకోవడానికి క్యూ పద్ధతిని చక్కగా పాటించారు. (భీమునిపట్నం -ప్రభాతవార్త)

# ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

విశాఖపట్నం, మే 13, ప్రభాతవార్త



జిల్లాలో సార్వత్రిక ఎన్నికల ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. షెడ్యూల్ ప్రకారం సోమవారం ఉదయం 7గంటలకు జిల్లా వా వ్యప్తంగా పోలింగ్ ప్రక్రియ పార ంభమయ్యింది. అక్కడక్కడా ఈవీఎంల్లో స్వల్ప అవాంతరాలు తలెత్తగా వెంటనే అధికారులు స్పందించి సరిచేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 1991 పోలింగ్ కేంద్రాల్లో తొలుత పోలింగ్ ముదకొడిగా ప్రారంభమైనప్పటికి ఆ తరువాత జెరుందుకుంది. ఉదయం 6గంటల నుంచి పోలింగ్ కేంద్రాల వద ఓటర్ల బారులు తీరి ఉన్నారు. జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డా. ఎ మల్లికార్జున ఆదేశాల మేరకు ఉదయం 5.30గంటలకే చాలా పోలింగ్ కేంద్రాల్లో మాక్ పోలింగ్ ప్రక్రియను పూర్తి చేశారు. ఎండను దృష్టిలో ఉంచుకొని పోలింగ్ కేంద్రాల్లో నీడ కోసం టెంట్లు వేశారు. తాగునీరు బయోటాయిలెట్లు వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు వృద్ధులు, విభినన ప్రతిభావంతుల కోసం వేయి వీల్ చైర్లు అందుబాటులో ఉంచారు పోలింగ్ కేంద్రాల్లోకి చేరుకోవడానికి ర్యాంపులు కూడా ఉండటంతో దివ్యాంగులకు ఎక్కడా ఎటువంటి ఇబ్బందీ కలగలేదు అంధుల కోసం అభ్యర్థుల జాబితాలను బ్రెయిలీ లిపిలో పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటుల ఉంచటం విశేషం. జిల్లాలోని మొత్తం 11మోడల్ పోలింగ్ కేంద్రాల్లో మరిన్ని అదనపు హంగులు ఏర్పాటు చేశారు.

**కంట్రోల్ రూమ్ నుంచి కలెక్టర్ పర్యవేక్షణ:**

జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డా ఏ మల్లికార్జున కలెక్టరేట్‌లోని ఎన్నికల కం ట్రోల్ రూమ్‌నుంచి పోలింగ్ ప్రక్రియను రోజంతా పర్యవేక్షించారు. ఉదయం 5గంటలకే కలెక్టరేట్ కు చేరుకున్నఆయన కమాండ్ కంట్రోల్ రూమ్‌ను సందర్శించి అక్కడ పరిస్థితిని గమనించారు. డ్యాష్ బోర్డు ద్వారా పోలింగ్ కేంద్రాలను చూశారు. అప్పటి నుంచి వెబ్ కాస్టింగ్ ద్వారా ఆర్‌ఓల ద్వారా పోలింగ్ బూత్‌ల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వచ్చారు. అవసరమైన మేరకు అదేశాలను జారీ చేసి పోలింగ్ సిబ్బందిని నడిపంచారు. ఉదయం నిర్ణీత సమయానికి మాక్ పోల్ పూర్తిచేసేవిధంగా పోలింగ్ సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఈవీఎంలో్ల సమస్యలు తలెత్తిన చోట, వెంటనే సంబంధిత అధికారులను హెచ్చరించి వాటిని సరిచేసి పోలింగ్ కొనసాగే విధంగా చర్యలు తీసుకున్నారు. క్లిష్టతరమైన పోలింగ్ కేంద్రాలు ప్రాంతాలపై మరింత దృష్టి సారించారు. ఎక్కడా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అధికార యంత్రాంగాన్ని కలెక్టర్ సమిష్టిగా నడిపించారు.

**పోలింగ్ కేంద్రాలను సందర్శించిన పరిశీలకులు:**

ఎన్నికల సాధారణ పరిశీలకులు అమిత్ శర్మ పోలీసు పరిశీలకులు అమిత్‌కుమార్ వ్యయ పరిశీలకులు రెంగ రాజన్ ఇతర నియోజకవర్గాల వ్యయ పరిశీలకులు అక్తా జైన్ సౌమ్య పాండేజైన్ సోమవారం జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా పర్యటించారు. పోలింగ్ తీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. మైక్రో అబ్జర్వర్ల ద్వారా పోలింగ్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఆయా నియోజకవర్గాల పరిస్థితిని దగ్గరగా పరిశీలించారు. పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగేందుకు తగిన సూచనలు చేశారు.

**పటిష్ట ఏర్పాట్లు చేసిన అధికారులు... ఉత్సాహం చూపిన ఓటర్లు:**

జిల్లాలో సాధారణ ఓటర్లతో పాటు అధికారులు రాజకీయ ప్రముఖులు ఉత్సాహం చూపారు ఉదయం నీర్ణిత సమయానికి మొదలైన పోలింగ్‌రాత్రి పొద్దుపోయే వరకు కొనసాగింది. సాయంత్రం 6గంటలకే పోలింగ్ సమయం ముగిసినప్పటికీ చాలా మంది పోలింగ్ కేంద్రాల బయట క్యూలేన్లలో బారులు తీరారు. దీన్ని గమనించిన అధికారులు తక్షణ చర్యలు తీసికున్నారు. ఎన్నికల కోడ్ వచ్చిన నాటి నుంచి జిల్లా కలెక్టర్ నిర్వహించిన ఓటర్ చైతన్య కార్యక్రమాలు సత్ఫలితాలను ఇచ్చాయి సోమవారం ఉదయం నుంచే ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. గంటల పాటు వేచి ఉండి మరీ...తమ ఓటు హక్కను వనియోగించున్నారు. అధికార యంత్రాంగం కూడా ఆయా పోలింగ్ కేంద్రాల తగిన ఏర్పాట్లు చేశారు. ఓటర్లు సులభంగా అర్థమయ్యేలా అభ్యర్థుల వివరాలతో కూడిన జాబితాలను గోడలపై అతికించారు ఎన్‌ఎస్‌ఎస్ , ఎన్‌సిసిపి రెడ్ క్రాస్ లాంటి సంస్థల నుంచి వాలంటీర్లను ఎన్నికల ప్రక్రియలో వినియోగించి ఓటర్ల సహాయ సహకారాలు అందించేలా చర్యలు తీసుకున్నారు. కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి నిరంతరం పోలింగ్ ప్రక్రియను పరిశీలించి నిర్ణయాలు ఫలించాయి. జిల్లాలో గతం కంటే పోలింగ్ శాతం పెరగడానికి దోహదం చేశాయి ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5గంటలకు వరకు సాగిన ప్రక్రియలో పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో 59.39శాతం పోలింగ్ నమోదయ్యాంది సాయంత్రం 6గంటలకు క్యూ లైన్లలో వేచి ఉన్న ఓటర్లందరూ ఓటు హక్కు వినియోగించుకునేలా అధికారులు ఏర్పాటు చేయటంతో రాత్రి వరకు పోలింగ్ కొనసాగింది.

**ఓటును వినియోగించుకున్న అధికార ప్రముఖులు:**

చినవాల్తేరు కొటక్ సెలెసియన్ స్కూలక్షలో ఏర్పాటు చేసిన పీఎస నెం. 175లో జిల్లా కలెక్టర్ డా ఎ మల్లికార్జున తమ ఓటు హక్కను వినియోగించుకున్నారు. ఏయూ ఇంగ్లీషు మీడియం స్కూలో లోని 183 వ కేంద్రంలో ఏడీసీ కె ఎస్ విశ్వనాధన్ సతీసమేతంగా ఓటేశారు. తూర్పు నియోజకవర్గం పరిధిలోని జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని పీఎస్ నెం,210 లో తమ ఓటు హక్కను జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ వినియోగించుకున్నారు. ఇదిలా ఉండగా రాజకీయ ప్రముఖులు శ్రీభరత్ మతుకుమిల్లి రామ్‌నగర్ పోలింగ్ కేంద్రంలో వంశీకృష్ణ శ్రీనివాస్ శివాజీపాలెం ఏయూ మహిళా క్యాంపస్లో, సీతమ్మధార పీఎస్ 176లో కె కె రాజు, శ్రీకృష్ణ విద్యామందిర్లో వాసుపల్లి గణేష్‌కుమార్ పీజీవీఆర్ నాయుడు (గణబాబు) గోపాలపట్నం లో తమ ఓటు హక్కను వినియోగించుకున్నారు.







## రాజమండ్రిలో ఓటు హక్కు వినియోగించుకున్న కొత్తపల్లి గీత

విశాఖపట్నం, మే 13, ప్రభాతవార్త

రాజమండ్రి వద్ద ఓటు హక్కున అరకు ఎంపీ కొత్తపల్లి గీత వినియోగించుకున్నారు. స్థానిక రౌండ్ ఫార్క్ వద్ద 144పోలింగ్ బూత్ వద్ద ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయకం ఏడు గంటలకే బారులు తీరిన జనం మధ్య లైన్‌లోనుంచొని సాధరణ వ్యక్తి లా ఓటు హక్కును వినియోగించుకున్నారు ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటు హక్కను అందరూ వినియోగించుకోవాలని ఇది ఒక అద్భుతమైన అవకాశం అని తెలియజేశారు.

## కూటమి గెలుపు తథ్యం : పల్లా శ్రీనివాసరావు

విశాఖపట్నం, మే 13, ప్రభాతవార్త

ఈ ఎన్నికల్లో కూటమి విజయం తథ్యం అని, గాజువాక కూటమి ఎమ్మెల్యేగా తాను ముఖ్యమంత్రి గా చంద్రబాబు నాయుడు ఖాయమని జనసేన, బీజేపీ తెదేపా కూటమి గాజువాక అసెంబ్లీ అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. సోమవారం గాజువాక హైస్కూల్ రోడ్లో గల జిల్లా పరిషత్ ప్రాథమిక స్కూల్లో కుటుంబ సమేతంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈసందర్భంగా పల్లా శ్రీనివాసావు మాట్లాడుతూ గాజువాక నియోజకవర్గం ఎక్కడ చూసినా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి భారీగా తరలివచ్చారని ఇతర రాష్ట్రాల నుంచి కూడా ఓటు హక్కును వినియో గించుకుంటున్న యువతీ యువకుల సంఖ్య కూడా అధికంగా ఉండడంతో రాష్ట్రంలో మార్పు రావాలి బాబు కావాలి ఉద్యోగం రావాలి అన్ని ఉద్దేశంతోనే ఓటర్లు ముందుకొచ్చి తమ ఓటు హక్కని వినియోగించుకుంటున్నారన్నారు. గెలుపుపై ఈరోజు జరగబోయే ఎలక్షన్ పోలింగ్ శాతమే నిదర్శనం అన్నారు. ఓటర్లకు సరైన సదుపాయాలు కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలం అయ్యారని కొన్ని చోట్ల ఓటర్లు ఎండలోనే బారులు తీరి ఉన్నారని వారికిటెంట్‌ల ద్వారా నీడ కల్పించకపోవడం కనీసం మంచి నీరు కూడా అందించకపోవడంతో ఓటర్లు ఇబ్బందికర పరిస్థితి ఎదర్కొన్నారని అన్నారు పల్లా వెంట ఆయన సతీమణి లావణ్య, తండ్రి మాజీ ఎమ్మెల్యే సింహాచలం తల్లి కుటుంబ సభ్యులు ఉన్నారు.

## విశాఖ నగరంలో భారీ వర్షం

విశాఖపట్నం,మే 13 ప్రభాతవార్త

నగరంలో సోమవారం రాత్రి భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి భానుడు ప్రతాపం తీవ్రంగా ఉన్నప్పటికీ సాయంత్రం కొంత ఉపశమనం కలిగించింది. అయితే రాత్రి ఏడు గంటల నుండి నగరం అంతట భారీ వర్షం కురిసింది. ఆంధ్రా యూనివర్సిటీలో సార్వత్రిక ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన టెంట్లు , ఇతర సామగ్రి తడిచిపోయాయి. అక్కడ సిబ్బంది వర్షానికి తడిసి ఇబ్బందులు పడ్డారు. మరో వైపు కొన్ని పోలింగ్ సెంటర్లు వద్ద ఓట్లు వేసేందుకు లైనుల్లో ఉండగా వారి కూడా తడిచి ముద్దయ్యారు. వర్షం వచ్చిన వారు మాత్రం లైన్లులోనే ఉన్నారు.

## రాష్ట్రాన్ని రక్షించుకోవడానికి ఓటర్లు పోటెత్తుతున్నారు

**-భీమిలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు**

విశాఖపట్నం, మే 13, ప్రభాతవార్త

జగన్మోహన్‌రెడ్డి దుర్మార్గపు పాలనకు చరమగీతం పాడి రాష్ట్రాన్ని రక్షించుకోవడానికి ఓటింగ్ కు జనం పోటెత్తుతున్నారని భీమిలి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి మాజీమంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. ఎంవివిపి కాలనీలో సోమవారం ఓటు హక్కు వినియోగించుకున్న అనంతరం తనను కలిసిన విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు వినియోగించుకోవడానికి హైదరాబాద్ సహా ఇతర రాష్ట్రల నుంచి పెద్దఎత్తున తరలి వస్తున్నారని వాహనాల రద్దీతో టోల్‌గేట్ల దగ్గర గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోతోందని చెప్పారు. పౌరుల హక్కులను హరిస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి ఉదయం 6గంటల నుంచే పోలింగ్‌కేంద్రాల్లో నిలబడి ఉన్నారని అన్నారు. పోలింగ్ సరళి చూస్తుంటే కూటమి కి వన్‌సైడ్ విక్టరీగా తెలిసిపోతుందని పేర్కొన్నారు. పోస్టల్ ఓటింగ్ లో కూటమికి 85శాతం మొగ్గు చూపినట్టు ప్రాధమిక సమాచార బట్టి తెలుస్తోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కూటమి అభ్యర్థులు భారీ మెజారిటీలతో గెలవబోతున్నారని తెలిపారు. జూన్ 4న జగన్ రాజీనామా ,జూన్ 4న జగన్ రాజీనామా జూన్ 9న ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం ఖాయమన్నారు. ఎన్నికల్లో ఓటమి తప్పదని వైసీపీ నాయకులకు తెలిసిపోయిందని చెప్పారు. నిరాశలో వారు గొడవలకు దిగే అవకాశం ఉన్నందున టిడిపీ శ్రేణులు సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేశారు.

## సిబిఎస్‌ఈ ఫలితాలలో శ్రీ చైతన్య విజయభేరీ

విశాఖపట్నం, మే 13, ప్రభాతవార్త




సోమవారం విడుదలైన 10వ తరగతి సిబిఎస్‌ఈ 2024 ఫలితాలలో శ్రీచైతన్య స్కూల్ టెక్నొ విద్యార్థులు అత్యధిక మార్కులతో అద్భుత విజయాన్ని సాదించారు. ఒక్క విశాఖ సిటీ నుంచే 493మార్కులతో చరిత్ర తిరగరాశారు పి.హర్షవర్ధన్ అనే విద్యార్థి 500గాను 493 మార్కులు సాధించారు. 485(97శాతం)కి పైగా 5గురు విద్యార్థులు 480(96శాతం) కి పైగా 13గురు విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి సంచలనం సృష్టించారు. అంతేకాక 95 మంది విదా ్యర్థులు 450 (90శాతం) కిపైగా మార్కులు 274మంది విద్యార్థులు 400 (80శాతం) కి పైగా మార్కులు సాధించి రికార్డు సాధించడం నిజంగా గర్వకారణంగా ఉందని శ్రీ చైతన్యస్కూల్ ఉత్తరాంధ్ర ఎ జి ఎమ్ -ఎమ్ వి సురేష్ తెలిపారు. ఈసందర్భంగా శ్రీచైతన ్య స్కూల్ ఉత్తరాంధ్రా ఎజిఎమ్ -ఎమ్ వి సురేష్ రీజనల్ ఇన్‌చార్జిస్ ఆలీ, రమణ, ప్రసాద్ అకడమిక్ కోఆర్డినేటర్స్ రాజేశ్, అర్జున్ అలాగే ప్రిన్సిపాల్స్ సూర్యనారాయణ నాగేశ్వరరావు శ్రీలక్ష్మి రవికిరణ్ అకడమిక్ డీన్‌లు విద్యార్థులకు తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. ఈసందర్భంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ సీమ మాట్లాడుతూ ఇంతటి అదు ్భతమైన ఫలితాలు సాధించడానికి మా స్కూల్ ప్రోగ్రాములు అధ్యాపక , అధ్యాపకేతర సిబ్బంది, మా విద్యార్థుల కృషి తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉన్నాయని తెలిపారు. ఈసందర్భంగా 2023సంవత్సరంలో ఐఐటి జెఈఈ మెయిన్, అడ్వాన్స్‌డ్ నిట్ లాంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరిలీ ఫస్ట్ ర్యాంకులు సాధించిన విద్యార్థులు మా చైతన్య స్కూల్ విద్యార్థులేనని ఆమె మరోసారి గుర్తు చేసుకున్నారు.

## వర్షంలోనూ ఓటేసిన 30వ వార్డు ప్రజలు

విశాఖపట్నం, మే 13, ప్రభాతవార్త



స్థానిక జీవీఎంసీ పరిధిలో వున్న 30వ వార్డులో వున్న 170, 171, 172వ పిఎస్ లో పోలింగ్ కేంద్రాలలో 150 మంది వున్నా వర్షంలో కూడా తమ ఓటు హక్కును వినియోగించుకుని మరీ వాళ్ల ఇళ్లకు వెళ్లారు.వాళ్లకి ఓటు హక్కు మీద వున్న అవగాహన అటువంటిదని తెలుస్తుంది.



విశాఖ పార్లమెంట్ కూటమి అభ్యర్థి ఎం. శ్రీభరత్, తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే కూటమి అభ్యర్థి వెలగపూడి రామకృష్ణబాబు తమ ఓటు హక్కును వినియోగించుకొని తిరిగి వెళ్లిపోతూ ఓటర్లకు అభివాదం చేశారు.
- విశాఖపట్నం, ప్రభాతవార్త

## సిబిఎస్‌ఈ ఫలితాల్లో బాలికలదే పైచేయి

విశాఖపట్నం,మే 13 ప్రభాతవార్త

సిబిఎస్‌ఈ పదో తరగతి పరీక్ష ఫలితాలు సోమవారం విడుదలయ్యాయి. ఈ మేరకు విజయవాడలో పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్. సురేష్ కుమార్ 2023–24 పదోవతరగతి ఫలితాలను విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా రెగ్యూలర్ విద్యార్థులు 6,16,617 మందిలో 5,34,574 (86.69 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారని సురేష్‌కుమార్ తెలిపారు. బాలురు 84.32 శాతం, బాలికలు 89.17 శాతం ఉత్తీర్ణత సాధించారని అన్నారు. అదేవిధంగా 11,645 పాఠశాలల నుంచి పరీక్షలు రాశారు.

**బాలికలదే పై చేయి...**

ఈ సారి మొత్తం 6.23 లక్షల మంది విద్యార్థులు టెన్త్ పరీక్షలు రాశారు. టెన్త్ ఫలితాల్లో బాలికలదే పై చేయిగా నిలిచింది. బాలుర ఉత్తీర్ణత శాతం 84.32 , బాలికల ఉత్తీర్ణత శాతం 89.17గా ఉంది. మొత్తం 86.69 శాతం మంది విద్యార్థులు పరీక్షల్లో ఉత్తీర్ణలయ్యారు. ఫలితాల్లో పార్వతీపురం మన్యం జిల్లా టాప్‌గా నిలిచింది.

**మే 24 నుంచి జూన్ 3 వరకు సప్లిమెంటరీ ...**

ఈ ఫలితాల్లో 69.29 శాతం మంది ఫస్ట్ క్లాస్ లోపాస్ కాగా, 11.87 శాతం సెకండ్ క్లాస్ లో 5.56 శాతం మంది థర్డ్ క్లాస్‌లో సాధించారు. మే 24 నుంచి జూన్ మూడు వరకు పదో తరగతి సప్లిమెం టరీ పరీక్షలు నిర్వహించనున్నారు. మంగళవారం నుండి రీవాల్యుయేషన్, రీకౌంటింగ్ అప్లికేషన్లు స్వీకరించనున్నారు. మరో నాలుగు రోజుల్లో ఎస్‌ఎస్‌సీ వెబ్‌సైట్ నుంచి టెన్త్ మెమోలు డౌన్‌లోడ్ చేసుకునేందుకు అవకాశం కల్పించనున్నారు.

## నేటి నుంచి ఇస్కాన్ భారత్ యువజన మండలి సమావేశం

విశాఖపట్నం,మే 13 ప్రభాతవార్త

ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మందికి సనాతన ధర్మాని బోధిస్తున్న ఇస్కాన్ యువజన విభాగమైన ఇస్కాన్ భారత్ యువజన మండలి (ఐ.ఐ.వై.సి) వార్షిక వ్యూహాత్మిక ప్రణాళికా పమావేశానికి విశాఖ సాగర నగరం వేదిక కానుంది. ఈనెల 14 నుంచి 16వ తారీకు జరగనున్న ఈ పమావేశానికి సుమా రుగా 200 మంది యువ ఆధ్యాత్మిక నాయకులు , వరిష్ఠ సన్యాసులు మాజరు కానున్నారు.ఈ సమా వేశాంలో ఇస్కాన్ సాగర్ నగర్ వాశాఖపట్నం వారు ఆతిథ్యం ఇస్తున్నారు.ప్రముఖ ఇస్కాన్ స్వామి జీ పరమ పూజ్య భక్తిప్రచార పరివ్రాజక స్వామి మహరాజు, ఇస్కాన్ పూణె , హైదరాబాద్ మందిర అధ్య క్షులు శ్రీమాన్ రాధేశ్యామ్ ప్రభు తదితరులు ఈ సమావేశానికి హాజరు కానున్నారు.ఈ కార్యక్రమానికి హాజరవుతున్న భక్తులందరు ఐ.ఐ.టి. వంటి ప్రతిలష్మాత్మక కళాశాలలో ఇంజినీరింగ్ విధ్యనభ్యసించి మంచి బహుళ సంస్థలలో ఉద్యోగం చేస్తూ చాలా పిన్న వయస్సులోనే ఉద్యోగాలను త్యజించి పూర్తి కాల ఆధ్యత్మిక సాధన సేవ మరియు ప్రచారానికి జీవితాన్ని అంకితం చేసిన వారే.ప్రతిరోజు ఉదయం 4 గంటల 30 నిచిషాలకు మంగళ ఆరతితో ప్రారంభమయ్యే కార్యక్రమం సాయంత్రం 9 గంటలకు ముగుస్తుంది.కార్యక్రమంలో భాగంగా పతీరోజూ ఉదయం ,సాయంత్రం చక్కని భజన కీర్తనలు మరియు ప్రవచన కార్యక్రమాలు ఉంటాయి.కేవలం ఒక్క క్షణ కాలం ఒక్క సాధుపురుషుని సాంగత్య తీసుకుంటే విజమవంతమవుతుందనేది సకలశాస్త్రాల సారం .మరి ఇంతమంది సాధుపురుషుల సాంగత్య మూడు రోజులు తీసుకునే దివ్య అవకాశాన్ని గరిండి వేరేగా చెప్పాల్సిన అవసరం లేదు.

## 11వ వార్డులో వైసీపీ, టీడీపీ వర్గాల మధ్య ఘర్షణ

ఆరిలోవ, మే 13, ప్రభాతవార్త

అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల పోలింగ్ వేళ తూర్పు నియోజకవర్గం 11వ వార్డు 46 బూత్‌లో వైసీపీ, టీడీపీ వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. 11వ వార్డు 46వ బూత్‌లో వైసీపీ నాయకులు, వాలంటర్లీ బూత్‌లో ప్రవేశించిన పోలీసులు వారికి సహకరిస్తున్నారని, టీడీపీ బూత్ ఏజెంట్లకు మాత్రం అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారని టీడీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేయడంతో తగదా మొదలైయింది. ఓ కాన్సిస్టేబుల్ వైసీపీకి ఓటు వేయాలని ఓటర్లకు చెపుతున్నాడని తెదేపా నాయకులు ఆ కాన్సిస్టేబుల్‌పై ఘర్షణకు దిగారు.

దీంతో ఆ ప్రాంతం మంతా ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. వెంటనే సీఐ గోవిందరావుకు కలుగుచేసుకొని సమస్యను సర్దుమనిగించే ప్రయత్నం చేశారు.

## రిసెప్షన్ సెంటర్లకు చేరుకుంటున్న పోలింగ్ సిబ్బంది

విశాఖపట్నం,మే 13 ప్రభాతవార్త

ఎన్నికల నేపధ్యంలో ఓటింగ్ అనంతరం పోలింగ్ కేంద్రాల వద్దనుండి ఈవీఎంలను ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఏడు రిసెప్షన్ కేంద్రాలకు చేరుకుంటున్నారు. ఆయా నియోజకవర్గాలకు చెందిన కౌంటర్ల వద్ద పోలింగ్ సామగ్రిని సిబ్బంది అందజేస్తున్నరు. స్ట్రైకింగ్ ఫోర్స్, మొబైల్ టీంల సహకారంతో పటిష్ట బందోబస్తు నడుమ ఆయా నియోజవర్గాలకు చెందిన పోలింగ్ సామగ్రిని తరలించిన సెక్టోరల్ అధికారులు. సామగ్రి అప్పగింత ప్రక్రియను ఆయా నియోజకవర్గాల ఆర్వోలు, ఇతర అధికారులు పర్యవేక్షిప్తున్నారు.

## ఓటు వేసిన అభ్యర్థులు, ఎమ్మెల్సీ

రాజవొమ్మంగి, మే 13, ప్రభాతవార్త






13 తేదీ సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌లో రంపచోడవరం నియోజకవర్గ పోటీలో ఉన్న అభ్యర్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అడ్డతీగల మండలం పాపంపేటలో వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి నాగులపల్లి ధనలక్ష్మి, ఎల్లవరంలో ఎమ్మెల్సీ అనంత సత్యఉదయ్ భాస్కర్ ఓటువేసారు. రాజవొమ్మంగి మండలం అనంతగిరి గ్రామంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మిరియాల శిరీషాదేవి, లోదొడ్డి గ్రామ పోలింగ్ కేంద్రంలో సిపియం ఎమ్మెల్యే అభ్యర్థి లోతా రామారావు ఓటుహక్కును వినియోగించుకున్నారు. రాజవొమ్మంగి మండలంలో ఓట్ల పోలింగ్ పరిస్థితిని వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి నాగులపల్లి ధనలక్ష్మి జెడ్డంగి,






రా జ వొ మ్మ ం గి , దూసరపాము పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మిరియాల శిరీషాదేవి, సిపియం అభ్యర్థి లోతా రామారావులు పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు,

## అనకాపల్లి జిల్లాలో పోలింగ్ ప్రశాంతం

**అక్కడక్కడ చెదురు ముదురు ఘటనలు -జిల్లాలో 70.37 శాతం పోలింగ్**

అనకాపల్లి, మే 13, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లాగా ఏర్పడిన తర్వాత జరిగిన మొదటి ఎన్నికలు అక్కడక్కడ చెదురు ముదురు ఘటనలు మినహా ప్రశాంతంగానే జరిగాయి. జిల్లా మొత్తం 12,89,371 మంది ఓటర్లకు అధికారులు 1529 కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఎండకు భయపడి ఉదయం నుంచి ఓటర్లు క్యూ లైన్లులో బారులు తీరడం కనిపించింది. జిల్లాలో మాడుగుల, చోడవరం, అనకాపల్లి నియోజకవర్గాలలో విద్యుత్ అంతరాయం, ఈవీఎంలు మొరాయించడం వలన ఆయా బూత్‌లలో రాత్రి 8గంటలు దాటినా పోలింగ్ కొనసాగుతూనే ఉంది. అనకాపల్లి, గవరపాలెంలో 229, 230 పోలింగ్ బూత్‌లలో ఈవీఎంలు మొరాయించడంతో సుమారు 3గంటలు పోలింగ్ నిలిచిపోయింది. రాత్రి 8గంటలైనా ఓటర్లు బారులు తీరారు. మహిళలు గంటలకొద్దీ క్యూలైన్లలో ఉండి అసహనం వ్యక్తం చేస్తూనే ఓటు వేసి కదిలారు. కాగా పాయకరావుపేట నియోజకవర్గంలో కొత్త రేవుపాలెం గ్రామంలో తెలుగు దేశం, వైసీపీ శ్రేణుల మధ్య ఘర్షణలు చెలరేగి కుర్చీలతో కొట్టుకున్నారు. అలాగే యలమంచిలి నియోజకవర్గం, మునగపాక మండలం, నాగులాపల్లి గ్రామంలో సమయం దాటిందంటూ 7గురిని ఓటు వేయడానికి అధికారులు అనుమతించలేదు. దీంతో టీడీపీ మండల అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు, జనసేన నాయకులు యల్లపు వెంకట భాస్కరరావు ఆధ్వర్యంలో ఇరు పార్టీల కార్యకర్తలు పోలింగ్ కేంద్రాల ఎదుట ఆందోళన కార్య క్రమం చేపట్టారు. సీసీ కెమెరాలను పరిశీలించి సకాలంలో ఏడుగురు ఓటర్లు పోలింగ్ కేంద్రాల్లో అడుగు పెట్టిన విషయం పరిశీలించి, వారికి ఓటు హక్కు కల్పించే వరకూ ఇక్కడినుండి కదిలేది లేదని బైఠాయిం చారు. పీవో ఎమ్మెల్యే కన్నబాబు కు తొత్తుగా వ్యవహరిస్తున్నారని, అతనిపై చర్యలు తీసు కోవాలంటూ నినాదాలు చేశారు. కాగా జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో పోలింగ్ శాతం గణనీయంగా పెరగడం విశేషం. సోమవారం రాత్రి 8గంటలు వరకు నమోదు అయిన ఓటింగ్ శాతం ఈ విధంగా ఉంది. అనకాపల్లి 76.58శాతం, యలమంచిలి 67.98శాతం, పాయకరావుపేట 62.38శాతం, నర్సీపట్నం 67.95శాతం, చోడవరం 72.13శాతం, మాడుగుల 71.00శాతం పోలింగ్ నమోదైంది. కాగా జిల్లా సగటు చూస్తే 70.37శాతంగా ఉంది. రాత్రి పది గంటల వరకు 70.37శాతం నమోదు అయింది.

## గాజువాకలో పోలింగ్ ప్రశాంతం

**కేంద్రాల వద్ద బారులు తీరిన ఓటర్లు -అక్కడక్కడ మోరాయించిన ఈవీఎంలు -ఓటు హక్కును వినియోగించుకున్న ప్రముఖులు -పర్యవేక్షించిన ఎన్నికల అధికారులు -70% పైగా పోలింగ్ నమోదు**

గాజువాక,మే 13,ప్రభాతవార్త



నియోజకవర్గంలోని గాజువాక,పెదగంట్యాడ మండల పరిధిలో గల 303 పోలింగ్ కేంద్రా లలో సోమవారం జరిగిన 2024 సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 8గం. నుంచి సాయంత్రం 6గం. వరకు జరిగిన పోలింగ్‌లో సుమారు 2లక్షల 10వేలు పై చిలుకు మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండుటెండను సైతం లెక్క చెయ్యకుండా ఓటర్లు ఉదయం 7గం.ల నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. కొన్ని చోట్ల ఈవీఎంలు మొరాయించడంతో పోలింగ్ కొన్ని నిమిషాల పాటు అంతరాయం ఏర్పడింది. దీంతో ఓటర్లకు కొంత అసౌకర్యం కల్గిన ఎన్నికల అధికారులు చొరవతో సరిచేసి మళ్ళీ పోలింగ్ ప్రారంభించారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఉదయం నుంచే తమ ఓటు హక్కును వినియో గించుకోవడం కోసం ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్దబారులు తీరారు. మహిళలు యువకులు, ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొన్నారు. క్యూలైన్లో నిరీక్షించలేక కొంత మంది ఓటర్లు మరలా వద్దామని తమ ఇండ్లకు వెళ్లిపోయారు. ఉదయం 11కి 23శాతం ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోగ అది సాయంత్రం 6గం లకు ముగింపు జరిగేసమయానికి 70శాతం పైగా నమోదుఅయ్యింది. కొన్ని చోట్ల ఓట్లు గల్లంతు అవడంతో ఓటర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. మరి కొన్ని చోట్ల ఓటర్లకు సరైన సదుపాయాలు కల్పించక పోవడంతో ఓటర్లు అసహనం వ్యక్తం చేసారు వికలాంగులకు, వృద్ధులకు, అంధులకు ఓటు హక్కు వినియోగించు కునేలా తగిన ఏర్పాట్లు చేశారు 6గం. లోపు క్యూ లైన్లో ఉన్నవాళ్ళకి మాత్రమే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించారు 6గం తరవాత ఓటర్లు లోపలకి వెళ్లకుండా పోలింగ్ కేంద్రాలను గేట్‌లతో మూసేశారు. రాత్రి 11గం వరకు ఓట్ల నమోదు కార్యక్రమం జరిగింది నియోజకవర్గంలో సుమారు 3లక్షల 33వేలు 611ఓటర్లు లుఉండగా వారిలో పురుషులు 1లక్ష 67వేలు 112,స్త్రీలు 1లక్ష 66వేలు 487 మంది కాగ ట్రానజెండర్ 13,కొత్తగా నమోదు చేసుకున్న వారు 8408 మంది ఓటర్లు ఉన్నారు. అసెంబ్లీ బరిలో 14మంది పోటీ పడగా, విశాఖ పార్లమెంట్ కు 33మంది బరిలో నిలిచారు. సుమారు 70శాతం (2లక్షల 10వేలుపై చిలుకు) మంది పైగా ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఎన్నికల అధికారి లక్ష్మణరెడ్డి తెలిపారు. గాజువాక జిల్లా పరిషత్ పాఠశాలలో గాజువాక కూటమి అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు కుటుంబ సమేతంగా ఉదయం 10గం.లకే ఓటు హక్కును వినియోగించుకోగా, వైకాపా అభ్యర్థి గుడివాడ అమరనాథ్ మింది ప్రభుత్వ పాఠశాలలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. పెదగంట్యాడ మండలంలో గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించు కున్నారు. నడుపూరులో యూనియన్ నాయకులు మంత్రి రాజశేఖర్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. రూట్ అధికారులు సెక్టోరల్ అధికారులు ఆయా పోలింగ్ కేంద్రాలలో జరుగుతున్న ఎన్నికల పోలింగ్‌ను పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు రిటర్నింగ్ అధికారికి నివేదికను పంపారు ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద గాజువాక పోలీసులతోపాటు కేంద్ర బలగాలు బందోబస్త్ కాశారు. ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలకు తావులేకుండా పోలీసులు ఎక్కడికక్కడ నిఘా పెట్టారు. కాగా దేశ వ్యాప్తంగా జరిగిన ఈ ఎన్నికల ఫలితాలు జూన్ 4తేదీన వెలువడనున్నాయి.

## ఓటు కనిపించకపోవడంతో బాధపడ్డ ఆ దివ్యాంగుడు..

నక్కపల్లి, మే 13, ప్రభాతవార్త



నక్కపల్లికి చెందిన ఒక దివ్యంగుడు తనకు ఓటు హక్కు వచ్చింద గురించి ప్రతి ఎలక్షన్‌లో ఓటు వినియోగించుకుంటున్నానని నా ఓటు ఓటరు జాబితాలో లేకపోవడం చాలా బాధ కలిగిందని పోలింగ్ కేంద్రం నుంచి వెదుతిరిగి వెళ్లిపోయిన ఆ దివ్యాంగుడు ఆవేదన..! నక్కపల్లి పట్టణానికి చెందిన సాధనాల శ్రీనివాసరావు అనే మెకానికల్ ఇంజనీర్ తన ఓటు హక్కును వినియోగించు కునేందుకు నక్కపల్లి 209 పోలింగ్ కేంద్రానికి వచ్చారు. అక్కడ తన ఓటు కనిపించకపోవడంతో కొంతసేపు ఎక్కడుందని జాబితాలన్నీ పరిశీలించగా తన పేరు కనిపించకపోవడంతో ఆవేదనతో వెనుకకు వెళ్ళిపోయారు.

14-5P7exHMNWJQE.qxd:14-5P7exHMNWJQE.qxd 1/1/02 6:51 AM Page 1



# గంటల తరబడి క్యూలైన్లలో నిలబడి ఓట్లు వేసిన మహిళలు

## -మూడు అడుగుల వెడల్పుతో అదే ప్రవేశద్వారం, అదే వెలుపలి ద్వారం -మహిళలు, పురుషులకు ఒకే ద్వారం



జగ్గయ్యపేట జిల్లా పరిషత్ బాలికల హైస్కూలులోని పోలింగ్ కేంద్రంలో ఇబ్బందులు పడుతూ బారులు తీరిన మహిళలు

**జగ్గయ్యపేట, మే 13, ప్రభాతవార్త :** ఇప్పటి వరకు ఎప్పుడూ లేని విధంగా ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలు ఓటర్లకు ప్రత్యక్ష నరకాన్ని చవిచూపించాయి. ఎన్‌టిఆర్ జిల్లా 'జగ్గయ్యపేట' నియోజకవర్గ పరిధిలో మొత్తం 222 పోలింగ్ కేంద్రాలు ఉండగా వీటిలో దాదాపు నాల్గవ వంతు గల పోలింగ్ కేంద్రాలు ఓటర్ల సహనాన్ని పరీక్షించాయి. రెండు నుండి నాలుగు గంటలపాటు క్యూలైన్లలో నిలబడి ఉక్కపోత, దాహంలను సహిస్తూ మహిళలు పడిన కష్టాలను వర్ణించటానికి మాటలు చాలవు. పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేసే సందర్భంలో ప్రభుత్వ యంత్రాంగం ఇలా ఏవిధంగా నిర్ణయం తీసుకుందనే ప్రశ్నకు ఎవరికి అంతుచిక్కని సమాధానంగానే ఈ నిర్ణయం మిగిలిపోయింది. జగ్గయ్యపేట జిల్లా పరిషత్ బాలికల హైస్కూలులో ఒకే చోట గల గదుల్లో మొత్తం ఐదు పోలింగ్ స్టేషన్లు ఏర్పాటుచేశారు. ఇందులో 67వ నెంబర్ పోలింగ్‌బూతు వద్ద మహిళలు చిత్రహింసలకు గురయ్యారు. పురుషులకు, స్త్రీలకు ఒకే ప్రవేశద్వారంలో పోలింగ్ కేంద్రం ఏరా ్పటుచేశారు. చిత్రం ఏమిటంటే ఓటు వేసిన వారు తిరిగి అదే మార్గంలో వెలుపలకు రావాల్సి వుంది. అసలే పోలింగ్ యంత్రాలు పలుచోట్ల మొరాయిస్తూ ప్రారంభంలోనే కాలహరణ చేశాయి. ఉదయం వేళలో ఎండవేడిమి పెరగకముందే ఓటు వేసి వెళ్ళాలని వచ్చిన ఓటర్లకు చాలా చోట్ల చుక్కెదురైంది. ఇవిఎంలు పనిచేయటానికి పది హేను నిముషాలకు పైగా కాలహరణ అయ్యింది. దీంతో పోలింగ్ ప్రారంభం కాకముందే ఉదయం గం.7.15లకే ఓటర్లు పోలింగ్ కేంద్రం నుండి స్కూలు బయట రోడ్డుపై వంద అడుగుల వరకు క్యూలైన్‌లో నిలిచిపోయారు. పిల్లలతో వచ్చిన తల్లులు, వృద్ధులు, అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న వారు గంటల తరబడి నిరీక్షించటం దుర్భరంగా మారింది. 67వ పోలింగ్ కేంద్రం వద్ద మహిళలు తాము భరించలేని పరిస్థితులను అధిగమించేందుకు పోలీసులతో వాగ్వాదపడాల్సి వచ్చింది. పోలీసులు కూడా నిర్దాక్షిణ్యంగా మహిళలపట్ల వ్యవహరించారు. చాలా మంది తిరిగి ఇండ్లకు వెళ్ళిపోయారు. తిరిగి మధ్యాహ్నం పోలింగ్ కేంద్రాలకు వచ్చిన వారికి అప్పటి కూడా ఈసమస్యలు పరిష్కారం కాకపోటంతో తప్పనిసరై రెండు గంటలపైబడి క్యూలైన్‌లో నిలబడి ఓటుహక్కు వినియోగించుకోవాల్సి వచ్చింది. పట్టణమే కాకుండా నియోజకవర్గ పరిధిలోని జగ్గయ్యపేట, వత్సవాయి, పెనుగంచిప్రోలు మండల గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లో కూడా ఓట్లు వేసే ప్రక్రియలో తాత్సారం చోటుచేసుకుంది. మంచినీటిని సరిపడ ఏర్పాటు చేయకపోవటంతో దాహంతో చాలా మంది అవస్థలు పడ్డారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఓటర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని దాదాపు 90 శాతం వరకు పోలింగ్‌లో పాల్గొన ్నట్లు సమాచారం తెలిసింది. ఈవార్త ప్రచురించే వరకు ఇంకా కొన్ని కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియ, పోల్ అయిన ఓట్ల వివరాల స్పష్టతను అధికారులు ఇవ్వలేకపోయారు. రాత్రి పదకొండు గంటల సమయం దాటుతుందనే సమాచారం మాత్రం ఇవ్వగలిగారు. సాయంత్రం గం.6ల వరకు పోల్ అయిన వివరాల ప్రకారం 78.20 శాతం నమోదైంది. అయితే ఆరుగంటలకు గేట్లు మూసివేసిన తర్వాత కూడా క్యూలైన్స్ ఎక్కువగా ఉండటంతో కొన్ని కేంద్రాల్లో ఓటింగ్‌కు చాలా సమయం పట్టింది. ఇంతకు ఓటర్లు పెద్దసంఖ్యలో హాజరై ఓటు హక్కు వినియోగించుకోవటంపై రెండు ప్రధాన పార్టీల్లోను అంతర్మధనం మొదలైంది. ప్రభుత్వ వ్యతిరేకత వలననే అని తెలుగుదేశం, జనసేన, బిజెపి భావిస్తుండగా, వైఎస్ జగన్మోహనరెడ్డి పథకాలు కొనసాగాలని కోరుతున్నందునే పోలింగ్ శాతం పెరిగిందని వైఎస్ఆర్‌సిపి నేతలు భావిస్తున్నారు. ఫలితాలు వచ్చే వరకు నీళ్ళు నమలటం తప్పదని పరిశీలకులు అంటున్నారు. ఆదివారం రాత్రి, సోమవారం ఉదయం కూడా మురికివాడల్లోని పలు కుటుంబాలకు రెండు పార్టీల వారు మరోమారు కుటుంబానికి ఇంత అంటూ నగదు పంపిణీచేశారనేది తెల్లవారేసరికే బహిరంగ రహస్యమే అయ్యింది.

# దాడులు.. ప్రతిదాడులు

- దద్దరిల్లిన ఉమ్మడి గుంటూరు జిల్లా
- పల్నాడులో పేట్రేగిన హింస
- పలుచోట్ల ఇవిఎంలు ధ్వంసం
- ఎన్నికల నిర్వహణలో పోలీసు వైఫల్యం

**మాచర్ల, మే 13 ప్రభాతవార్త** దాడులు.. ప్రతిదాడులతో ఉమ్మడి గుంటూరు జిల్లా దద్దరిల్లింది. ప్రధాన రాజకీయ పార్టీలైన టీడీపీ, వైసీపీ నేతలు, కార్యకర్తలు కర్రలు, రాడ్లతో హల్‌చల్ చేశారు. ఒకరిపై ఒకరు రాళ్లు రువ్వుకున్నారు. తాజా మాజీ ప్రజాప్రతినిధులను అని కూడా చూడలేదు.. అసెంబ్లీ అభ్యర్థులనీ లెక్క చేయలేదు. వాహనాలను ధ్వంసం చేశారు. పల్నాడు జిల్లా రెంటచింతల మండలం రెంటాలలో హింస పెట్రేగిపోయింది. పోలింగ్‌కు అరగంట ముందు గ్రామంలోని టీడీపీ నేతలను వైసీపీ నేతలు చావబాదారు. పోలింగ్ సరళిని పరిశీలించేందుకు వెళ్లిన కూటమి అభ్యర్థి బ్రహ్మారెడ్డిపై మహిళలు కారం చల్లారు. ఆయన వాహనాన్ని ధ్వంసం చేయడమే కాకుండా నిప్పంటించి దగ్ధం చేశారు. ఇదే మండలంలోని పాలు వాయిగేటులో తాజా మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి చేదు అనుభవం ఎదురైంది. పోలింగ్ పరిశీలనకు వెళ్లిన ఆయన వాహనంపై రాళ్లు రువ్వారు. రామకృష్ణారెడ్డి తనయుడికి, కారు డ్రైవర్‌కు గాయాలయ్యాయి. మహిళలు దుర్భాషలాడుతూ విరుచుకుపడ్డారు. తుమృకోట, జెట్టిపాలెం, పాలువాయిగేటుతో పాటు కారంపూడి మండలంలోని ఒప్పిచర్లలో ఈవీఎంలను ధ్వంసం చేశారు. ఆయా చోట్ల ప్రత్యామ్నాయ ఈవీఎంలు ఏర్పాటు చేసి పోలింగ్ కొనసాగించారు. గురజాల నియోజకవర్గంలోని తంగెడలో వైసీపీ కార్యకర్తలు పెట్రోలు బాంబులతో విరుచుకుపడ్డారు. టీడీపీ నేతల గృహాలపై దాడులు చేశారు. కాగా తెనాలిలో వైసీపీ అభ్యర్థి తాజా మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ఓటరుపై చేయగా ఆ ఓటరు తిరిగి ఎమ్మెల్యే చెంప చెళ్లు మనిపించడంతో ఆయన అనుయాయులు ప్రతిదాడి చేశారు. నరసరావుపేట కూటమి అభ్యర్థి చదలవాడ అరవింద్‌బాబు కారు ధ్వంసం చేశారు. దీనికి ప్రతీగా టీడీపీ కార్యకర్తలు వైసీపీ అభ్యర్థి గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఇల్లు ముట్టడించారు. పోలీసులు రబ్బర్ బుల్లెట్ల కాల్పులతో చెదరగొట్టారు. అలాగే కూటమి నరస రావుపేట ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణ దేవరాయలు దొండపాడులో పోలింగ్ సరళిని పరిశీలిస్తుండగా ఆయన కారును వైసీపీ మూకలు ధ్వంసం చేశా యి. ముప్పాళ్ల మండలం చాగంటి వారిపాలెంలో కన్నా లక్ష్మీనారాయణ కారు అద్దాలను వైసీపీ మూకలు పగులకొట్టాయి. ముప్పాళ్ల మండలం నార్నెపాడులో అంబటి రాంబాబు అల్లుడు ఉపేష్ చౌదరి కారును ధ్వంసం చేశారు. నకరికల్లు మండలం చీమలమర్రిలో వైసీపీ శ్రేణులు ఈవీఎంలను ధ్వంసం చేశాయి.

మాదల, తొండపిలో రాళ్ల దాడి జరగగా, తొండపిలో 30 మందికి, మాదలలో 10 మందికి గాయాలయ్యాయి.

దొడ్లేరులో పరస్పర దాడులు జరగగా 20 మందికి గాయాలయ్యాయి. నకరికల్లు మండలం గుండ్లపల్లెలో ఈవీఎంలను టీడీపీ శ్రేణులు పగులకొట్టగా వైసీపీ నేతలు రీపోలింగ్‌కు డిమాండ్ చేస్తున్నారు.

# నెల్లూరు జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

## ఓటు హక్కు వినియోగించుకున్న పలువురు ప్రముఖులు, డికేడబ్ల్యూ కళాశాలలో ఓటు వేసిన కలెక్టర్

**నెల్లూరు అర్బన్, మే 13, ప్రభాతవార్త** 2024 సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రక్రియ జిల్లాలో ప్రశాంతంగా ముగిసింది. జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో సోమవారం ఉదయం ఏడు గంటలకు మొదలైన పోలింగ్ రాత్రి వరకు కొనసాగింది. ఉదయం నుంచి అన్ని పోలింగ్ స్టేషన్ల వద్ద క్యూలైన్లలో ఓటర్లు బారులు తీరి పెద్ద ఎత్తున ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సోమవారం సాయంత్రం ఐదు గంటల వరకు జిల్లా వ్యాప్తంగా సుమారు 70 శాతానికి పైగా పోలింగ్ నమోదైంది. ఉదయం 9 గంటలకు 9.51 శాతం, 11 గంటలకు 23.77 శాతం, మధ్యాహ్నం ఒంటిగంటకు 42.38 శాతం, మూడు గంటలకు 58.14 శాతం, సాయంత్రం ఐదు గంటల వరకు 69.95 శాతంగా పోలింగ్ నమోదైంది. సాయంత్రం 6 గంటల తరువాత కూడా పెద్ద ఎత్తున ఓటర్లు ఓటేసేందుకు క్యూలైన్లు వేచి ఉన్నారు. సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఓటర్లకు అధికారులు ఓటు హక్కు కల్పించారు.

- కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి పోలింగ్ సరళి పరిశీలించిన కలెక్టర్...

జిల్లా వ్యాప్తంగా 2470 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియ కొనసాగగా, వెబ్ కాస్టింగ్ ద్వారా నెల్లూరు మున్సిపల్



కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి పోలింగ్ సరళిని కలెక్టర్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో నెలకొన్న చిన్న చిన్న సమస్యలను అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించారు. సాయంత్రం వరకు కూడా కమాండ్ కంట్రోల్ సెంటర్‌లోనే పోలింగ్ సరళిని కలెక్టర్ పరిశీలించి, ఎప్పటికప్పుడు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగిందని, అక్కడక్కడ మాక్ పోలింగ్ సమయంలో ఈవీఎంలు మొరాయించగా, సకాలంలో ఇబ్బందులు పరిష్కరించి పోలింగ్ ప్రారంభించినట్లు కలెక్టర్ చెప్పారు. సాయంత్రం 6 గంటల లోగా పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించినట్లు కలెక్టర్ చెప్పారు.

**- డీకే డబ్ల్యూ కళాశాలలో ఓటు హక్కు వినియోగించుకున్న కలెక్టర్, పలువురు ప్రముఖులు**

నెల్లూరు డీకేడబ్ల్యూ కళాశాలలో కలెక్టర్ హరి నారాయణన్ దంపతులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. జిల్లాలో పలువురు ప్రముఖులు క్యూలైన్లలో నిల్చుని కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు.

పొదలకూరు మండలం తోడేరులో మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, నెల్లూరు మాగుంట లేఔట్‌లోని ఎస్ఆర్‌కె హైస్కూల్‌లో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ప్రశాంతి రెడ్డి, కొండాయపాలెం గేట్ సెంటర్‌లోని మున్సిపల్ ప్రాథమికోన్నత పాఠశాలలో విజయసాయి రెడ్డి, అల్లిపురంలో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఆనం రామనారాయణ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఆదాల ప్రభాకర్ రెడ్డి, జడ్పి చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, మేయర్ స్రవంతి ఇంకా పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

## ఎప్ సెట్ అగ్రికల్చర్, ఫార్మసీ ప్రాథమిక కీపై

# అభ్యంతరాలకు ముగిసిన గడువు

## నిపుణుల కమిటీ పరిశీలన తర్వాత ఫైనల్ కీ విడుదల

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం నిర్వహించిన ఎప్ సెట్- 2024 పరీక్షలు ఈ నెల 7 నుంచి 11 వరకు రెండు తెలుగు రాష్ట్రా ల్లోనూ ప్రశాంతంగా ముగిశాయి. ఈ నెల 7, 8 తేదిల్లో అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలు జరిగాయి. అగ్రి కల్చర్, ఫార్మసీకి రెండు రాష్ట్రాల నుంచి 99,890 దరఖాస్తులు వచ్చాయి. వారిలో 96 శాతం మంది విద్యార్థులు పరీక్షలకి హాజరయ్యారు. వారికి ప్రాథమకి కీని శనివారమే(మే 11) నుంచే అందుబాటులో ఉంచారు. అగ్రి కల్చర్, ఫార్మసీ పరీక్షకి సంబంధించిన ప్రాథమిక కీపై అభ్యంతరాలు ఉంటే సోమవారం ఉదయం 11 గంటల వరకు అభ్యంతరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. సోమవారంతో అభ్యంతరాల గడువు ముగిసింది. ఇక ఇంజినీరింగ్ పరీక్షలు ఈ నెల 9 నుంచి 11 వరకు నిర్వహించారు. ఇంజనీరింగ్‌కి తెలంగాణ నుంచి 2,06,472 మంది ఏపీ నుంచి 49,071 మంది దరఖాస్తు చేసుకున్నారు. పరీక్షలు 9 నుంచి 11 వరకు మూడు రోజులపాటు కొనసాగాయి. రెండు రాష్ట్రాల్లో కలిపి 94శాతం మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. పరీక్షలకు హాజరైన విద్యార్థులకు సంబంధించిన రెస్పాన్స్ షీట్స్‌తోపాటు ప్రాథమిక కీని ఆదివారం (మే12న)న ఎప్ సెట్ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు.

## ఇసికి ఫిర్యాదుల వెల్లువ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 13:** ఎన్నికల వేళ ఈసీకి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. మూడు పార్టీలు పోటీలు పడి ఫిర్యాదులు చేసుకున్నాయి. సోమవారం ఉదయం ఓటేసేందుకు వచ్చిన సికింద్రాబాద్ బిజెపి అభ్యర్థి కిషన్‌రెడ్డి మోడీ పేరును ప్రస్తావించారంటూ కాంగ్రెస్ ఫిర్యాదు చేసింది. మల్కాజ్‌గిరి బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావుపై కూడా ఈసీకి కాంగ్రెస్ ఫిర్యాదు చేసింది. వారు పోలింగ్ స్టేషన్ల నుంచి బయటకు వచ్చిన తర్వాత ఓటర్లను ప్రభావితం చేసే విధంగా వ్యాఖ్యలు చేశారని ఫిర్యాదులో పేర్కొంది. కొడంగల్‌లో ఓటేసిన సిఎం రేవంత్‌రెడ్డి ప్రెస్ మీట్ పెట్టడం కోడ్ ఉల్లంఘణ కిందకే వస్తుందని పేర్కొంటూ బిజెపి నాయకుడు,మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఆజంపురాలోని ఓ పోలింగ్ బూత్‌కు వెళ్లిన హైదరాబాద్ బిజెపి ఎంపీ అభ్యర్థి కొంపెల్ల మాధవీలత ఓటర్ల ఐడెంటిఫికేషన్ చెక్ చేశారు. బురఖాలు తీసి మరీ చూడడం వారిని అవమానించడమేనని పేర్కొంటూ ఎంఐఎం ఈసీకి ఫిర్యాదు చేసింది. దీంతో ఆమెపై కేసు నమోదైంది. ఇదిలా ఉండగా గోషామహల్ రాజాసింగ్ ఆయన ఓటును వినియోగించుకునేందుకు మంగళ్‌హాట్ పరిధిలోని ఎస్ఎస్‌కే జూనియర్ కాలేజీకి వెళ్లారు. ఓటు వేసేందుకు పోలింగ్‌బూత్‌లోకి వెళ్లిన ఆయన పోలింగ్ అధికారులపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఎన్నికల స్క్వాడ్ ఫిర్యాదు మేరకు మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్‌లో రాజాసింగ్‌పై కేసు నమోదు చేశారు.

## డిజిపిసహా ఓటువాక్కు వినియోగించుకున్న పోలీసు ఉన్నతాధికారులు

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో డిజిపి రవిగుప్తా సహా పలువురు పోలీసు ఉన్నతాధికారులు కుటుంబసభ్యులతో కలిసి ఓటుహక్కు వినియోగించుకున్నారు. నగరంలోని జూబ్లీ హిల్స్‌లో గల సెంట్రల్ నర్సరీలో డిజిపి రవి గుప్తా కుటుంబసభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఎసిబి డిజి సి.వి. ఆనంద్ జూబ్లీ హిల్స్‌లో తన కుటుంబసభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగిం చుకున్నారు. నిఘా విభాగం అధిపతి బి. శివధర్‌రెడ్డి తన సతీమణితో కలిసి గోపన్‌పల్లిలోని గిరిజన ప్రాథమిక పాఠశాలలో ఓటు హక్కు వినియోగిం చుకున్నారు. సిటీ కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి మణికొండలో తన కుటుంబసభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. సిఐడి చీఫ్ శిఖా గోయల్ వెంకటగిరిలో గల వాల్టర్ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో ఓటుహక్కు వినియోగించుకున్నారు. రైల్వే అదనపు డిజిపి మహేష్ భగవత్ కుందన్‌బాగ్‌లో గల చిన్మయ



పాఠశాలలో కుటుంబసభ్యులతో కలిసి ఓటుహక్కు వినియోగించుకున్నారు.

# కిషన్‌రెడ్డి, కెటిఆర్‌పై ఇసి చర్యలు తీసుకోవాలి

## నిబంధనలు ఉల్లంఘించడం బాధ్యతారాహిత్యం

## సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సోమవారం జరిగిన లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌లో ఎన్నికల నిబంధనలు అతిక్రమించిన బీజేపీ, బీఆర్ఎస్ నేతలపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ డిమాండ్ చేశారు. బీజేపీ నాయకులు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మల్కాజ్‌గిరి లోక్‌సభ అభ్యర్థి ఈటల రాజేందర్‌తోపాటు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కేటీ రామారావుపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని నారాయణ డిమాండ్ చేశారు. బాధ్యతాయుతమైన వ్యక్తులుగా ఉంటూ వారు ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించారని నారాయణ మండి పడ్డారు. ఎన్నికల నిబంధనలను అతిక్రమించిన వారిపై ఇసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**నాగపట్నం ఎంపి సెల్వరాజన్ మృతికి నారాయణ, కూనంనేని సంతాపం**

తమిళనాడు రాష్ట్రంలోని నాగపట్నం ఎంపీగా కొనసాగుతున్న సీపీఐ పార్టీకి చెందిన సెల్వరాజన్ సోమవారం ఉదయం మరణించారని.. ఆయన మృతికి సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ, సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్య దర్శి కూనంనేని సాంబశివరావు సంతాపం ప్రకటించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సెల్వరాజన్ మృతి దళిత, బహుజనులకు, సీపీఐ పార్టీకి తీరని లోటన్నారు. మంగళవారం నాగపట్నంలో జరిగే సెల్వరాజన్ అంత్యక్రియలకు తాను హాజరుకానున్నట్టు నారాయణ సోమవారం ఒక వీడియో ప్రకటనలో తెలిపారు.

## సమస్యలు పరిష్కరించాలంటూ..

# ఎన్నికల బహిష్కరణ

## పలుచోట్ల రోడ్లపై బైఠాయింపు

## తాగునీరు, రోడ్లు, విద్యుత్, మైనింగ్‌లపై ఆందోళన

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త:** తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వ్యాప్తంగా పలు జిల్లాల్లో ఓటర్లు లోక్ సభ ఎన్నిల పోలింగ్‌ను బహిష్కరించారు. తమ సమస్యలను తీర్చితేనే కాని ఓటు వేసేది లేదని కరాఖండితంగా చెబుతున్నారు. వాళ్లను బుజ్జగించి ఓట్లు వేసేలా అధికారులు సర్ది చెప్పే ప్రయత్నాలు చేస్తున్నా పలు చోట్ల వాటిని ఖాతరు చేయడం లేదు. రాష్ట్రంలోని ఆదిలాబాద్, నాగర్‌కర్నూలు, ఖమ్మం, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ తదితర జిల్లాల్లోని వివిధ ప్రాంతాల్లోని ఓటర్లు ఓటు వేయకుండా నిరసన తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం బావోజిపేట్ గ్రామంలో తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామస్థులు ఎన్నికలను బహిష్కరించారు. గ్రామానికి రోడ్లు వేయాలని, త్రీఫేజ్ విద్యుత్ అందించాలని డిమాండ్ చేవ్మారు. అధికారులు నచ్చచెప్పే ప్రయత్నం చేసినా, తమ సమస్యలు పరిష్కరించిన తదుపరే ఓట్లు వేస్తామని స్పష్టం చేశారు.

రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలంలోని కొడిచెర్ల గ్రామ వాసులు ఎన్నికలను బహిష్కరించారు. తమకు ప్రత్యేక పోలింగ్ బూత్ ఏర్పాటు చేయాలని గతంలో పలుమార్లు చెప్పినా అధికారులు పట్టించుకోకపోవడంతో ఎన్నికలను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించి రోడ్డుపై బైఠాయించారు. కొత్తూరు తహసీల్దార్ తన సిబ్బందితో కలిసి గ్రామానికి చేరుకుని నిరసన చేస్తున్న వారితో సంప్రదింపులు జరిపారు. రాబోయే ఎన్నికలకు ప్రత్యేక పోలింగ్ బూత్‌ను ఏర్పాటు చేస్తామని రాతపూర్వకంగా హామీ ఇవ్వడంతో శాంతించారు. అలాగే ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలంలోని రాయమాదారం గ్రామసుథలు ఎన్నికలను బహిష్కరించారు. ఉదయం ఆ గ్రామం నుండి ఓటు వేయడానికి ఒక్కరు కూడా ముందుకు రాలేదు. తమ గ్రామంలో సమస్యలను పరిష్కరించాలని ఆందోళన చేశారు. రైతులు తమ పొలాలకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఎస్ఎస్పీ కాలువపై వంతెన లేక సమస్యలు ఎదుర్కొంటున్నామని వాపోయారు. అధికారులు స్పష్టమైన హామీ ఇవ్వాలని రహదారిపై గ్రామస్థులు బైఠాయించారు. పోలింగ్ ప్రారంభమైన తరువాత గంట సమయం పూర్తి అయినా ఎవరూ ఓటు వేయకపోవడంతో మండల అధికారులు అక్కడకు చేరుకున్నారు. తొలుత పోలింగ్ కేంద్రం ఎదుట ఆందోళన చేసిన వారిని దూరంగా పంపించారు. గ్రామ శివారుకు వెళ్లి అక్కడ ఆందోళన చేస్తున్న గ్రామస్థులతో తహశీల్దారు, ఎంపీడీఓ, ఎస్సై సంప్రదింపులు జరిపారు. ఎన్నికల తర్వాత తమ వారి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని నచ్చచెప్పి హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. తదుపరి గ్రామస్థులు ఓట్లు వేశారు. కాగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని పలు గ్రామాల్లో ఓటర్లు ఎన్నికలను బహిష్కరించారు. కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని అమరగిరిలో తాగు నీరు, విద్యుత్, రహదారుల సమస్యలను పరిష్కారం చేయాలని గిరిజనులు ఓట్లు వేయకుండా నిరసన వ్యక్తం చేశారు. నాగర్‌కర్నూలు జిల్లా పరిధిలోని బల్మూర్ మండలం మైలారంలో ప్రజలు ఓట్లు వేయకుండా నిరసన వ్యక్తం చేవారు. తమ గ్రామంలో నిర్వహిస్తున్న ఐనింగ్‌కు అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఓటింగ్‌ను బహిష్కరించారు. పోలింగ్ బూత్‌లలో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల తరపున ఒక్క ఏజెంట్ కూడా రాలేదు,

# సిఎం రేవంత్‌రెడ్డిపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు



కొడంగల్‌లో పోలింగ్ సరళిపై వివరాలు తెలుసుకుంటున్న డి.కె.అరుణ

## బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డి.కె.అరుణ

**కొడంగల్, మే 13, ప్రభాతవార్త:** కొడంగల్‌లో సిఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల కమిషన్ నిబంధనలు అతిక్రమించడంపై రాష్ట్ర, కేంద్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశామని బిజెపి జాతీయ ఉపాధ్య క్షురాలు, మహబుబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి డి.కె.అరుణమ్మ తెలి పారు. మంగళవారం వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలో పర్యటించి పోలింగ్ ప్ర క్రి యను పరిశీలించారు. అనంతరం కొడంగల్‌లో చిట్‌చాట్‌లో మాట్లాడుతూ కొడంగల్‌లో సిఎం ఎన్నికల కమిషన్ నిబంధనలు అతిక్రమించారని, ఓటమి భయంతో ముఖ్యమంత్రి అసహనంతో ఫ్రస్టేషన్‌లో మాట్లాడుతున్నారని చెప్పారు. పోలింగ్ కొనసాగుతున్న సమయంలో ప్రెస్‌మీట్ పెట్టడం ఎన్నికల నిబంధనలకు విరుద్ధమని అన్నారు. ప్రధాని నరేంద్రమోడీని తిట్టడం, రాజకీయాలు మాట్లాడడం కరెక్ట్ కాదని, ఇది ఇసి నిబంధనలకు విరుద్ధమని, ఈ విషయంపై ఇప్పటికే రాష్ట్ర, కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. సిఎం స్థాయిలో ఉండి ఈ విషయం తెలుసుకోకపోవడం అవగాహన రాహిత్యమేనన్నారు. ఎంపిగా గెలువగానే మహబుబ్‌నగర్ పరిధిలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని, ఓటమి భయంతోనే రేవంత్ అబద్ధపు మాటలు, టైంపాస్ మాటలు మాట్లాడుతున్నాడని విమర్శించారు. 69 జిఒ కోసం రేవంత్‌రెడ్డి ఎందుకు పోరాటాలు చేయలేదని ప్రశ్నించారు. దమ్ముంటే జూరాల నుంచి పాలమూరు ప్రాజెక్టుకు నీళ్ల తీసుకునేలా అడ్మినిస్ట్రేషన్ అనుమతులు ఇప్పించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టులు, కమీషన్‌లు రేవంత్‌కు అలవాటని, దశాబ్దాల తరబడి రాజకీయాల్లో ఉన్న తాను రేవంత్ రెడ్డిలాగా అలోచిస్తే దేశంలో కోటీశ్వరులుగా ఉండేటోళ్లమన్నారు. ప్రజలకు ఏమిచేస్తారో చెప్పకుండా ఓటుకు డబ్బు అని ప్రజల్ని అలవాటు చేయడం కరెక్ట్ కాదని మెడికల్ కాలేజీ కావాలంటే సెంట్రల్ గవర్నమెంట్ నిబంధనలు, మార్గదర్శకాలు లేకుండా ఎలా ఇస్తారని అన్నారు. ఎన్నికల్లో తాను గెలిస్తే కొడంగల్ రూపురేఖలు మారుస్తానని తెలిపారు.

## డ్రైవింగ్ లైసెన్స్ పొందడం ఇకపై ఈజీ

### రవాణా శాఖ కొత్త మార్గదర్శకాలు

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త :** ద్విచక్ర, మూడు చక్రాల లేదా నాలుగు చక్రాల వాహనా లను లైసెన్స్ ఇకపై సులభంగా లభిస్తుంది. ఈ మేరకు రవాణా శాఖ కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. 2024 తాజా డ్రైవింగ్ లైసెన్స్ అప్‌డేట్ నియమాలతో ఈ మార్పులు అన్ని ప్రైవేట్ డ్రైవింగ్ పాఠశాలలు, సంస్థలకు వర్తిస్తా యి.

## ఓటు హక్కు వినియోగించుకున్న ట్రాన్స్‌జెండర్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 13:** తెలంగాణ వ్యాప్తంగా 17 లోక్‌సభ నియోజక వర్గాల్లో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. కాగా, రాష్ట్రం లోని ట్రాన్స్‌జెండర్స్ తమ ఓటుహక్కును వినియోగించుకుని ఆదర్శంగా నిలిచారు. పెద్దపల్లి జిల్లా రామగుండంలో పలువురు ట్రాన్స్‌జెండర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే నారాయణపేట జిల్లా జాజాపూర్ గ్రామ పంచాయతీ పరిధి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ట్రాన్స్‌జెండర్ జనని ఓటు వినియోగించుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం మనకు కల్పించిన ఓటుహక్కును విజ్ఞతతో ఆలోచించి వినియోగించు కోవాలన్నారు.

అన్నివిధాలుగా అండగా ఉండే వ్యక్తులనే ఎన్నుకోవాలని వారు సూచించారు. ఓటువేయడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు.

14-5pg8exHMNWJQE.qxd:14-5pg8exHMNWJQE.qxd 1/1/02 6:30 AM Page 1





సోమవారం హైదరాబాద్‌లో ఓటేసి సిరాగుర్తును చూపిస్తున్న చిరంజీవి దంపతులు, మోహన్‌బాబు, రామ్‌చరణ్, అల్లుఅర్జున్, ఎన్టీఆర్, రాజమౌళి దంపతులు

# ఓటు వేసిన సినీ ప్రముఖులు

## ఓటు హాక్కు కాదు, బాధ్యత అని వ్యాఖ్యలు

**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త:** తెలంగాణలో జరుగుతున్న లోక్ సభ ఎన్నికల పోలింగ్‌లో పలువురు సినీ ప్రముఖులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. సోమవారం జరిగిన పోలింగ్‌లో సినీ నటులు, దర్శకులు, నిర్మాతలు, ఇతర విభాగాలకు చెందిన వారు తమ కుటుంబాలతో కలిసి వచ్చి ఓటు వేశారు. ఇందులో భాగంగా హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో సినీ నటుడు మెగాస్టార్ చిరంజీవి తన ఓటు హక్కు వినియోగించుకున్నారు.

ఆయనతో పాటు, సతీమణి సురేఖ, కుమార్తె సష్మిత కూడా ఓటు వేశారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ ప్రజలు, ముఖ్యంగా యువత ముందుకొచ్చి ఓటు వేయాలని పిలువునిచ్చారు. ఓటు మన హక్కే కాదన్న చిరంజీవి అది మన అందరి బాధ్యత అని స్పష్టం చేశారు. పెద్ద సంఖ్యలో ప్రజలు ఇళ్ల నుండి బయటకు వచ్చి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఫిల్మ్‌నగర్‌లోని పోలింగ్ కేంద్రంలో స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ ఓటు వేశారు. దేశ ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్య ప్రక్రియను విజయవంతం చేయాని సూచించారు. సికింద్రాబాద్‌లోని పద్మారావునగర్ వాకర్స్ టౌన్ హాల్‌లో దర్శకుడు కమ్ముల శేఖర్ కుటుంబ సమేతంగా వచ్చి ఓటు వేశారు. ప్రతీ పౌరుడు బాధ్యతగా ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్నారు. నానక్‌రామ్‌గూడలో హీరో నరేష్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. జూబ్లీహిల్స్ ఓబులరెడ్డి పాఠశాలలో నటుడు జూనియర్ ఎన్టీ రామారావు కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఫిల్మ్‌నగర్ కల్చరల్ సెంటర్‌లో సినీ దర్శకులు రాఘవేంద్రరావవు, సినీ నటుడు మంచు మనోజ్ ఓటు వేశారు. అలాగే మంచు మోహన్‌బాబు, మంచు విష్ణువర్ధన్, నటుడు నాగచైతన్య, దర్శకులు ఎస్ఎస్ రాజమౌళి దంపతులు, దర్శకుడు తేజా ఓటు హక్కును వినియోగించుకున్నారు.

### ఎపి, ఒడిశాలోనూ ఘర్షణలు, ఉద్రిక్తత

## బెంగాల్‌లో బిజెపి అభ్యర్థి కాన్వాయ్‌పై రాళ్లదాడి

### పలుచోట్ల మొరాయించిన ఇవిఎంలు

### పోలింగ్ ఏజెంట్లను బూత్‌లలోకి రానీయని అల్లరిమూకలు

### సాయంత్రం ఐదు గంటల సమయానికి 62.31% పోలింగ్



శ్రీనగర్‌లో సోమవారం ఓటేసేందుకు బారులు తీరిన ప్రజలు

# నాలుగో విడత హింసాత్మకం

**న్యూఢిల్లీ, మే 13:** సార్వత్రిక ఎన్నికల్లో నాలుగో విడత జరిగిన 96 నియోజకవర్గాల్లో సాయంత్రం ఐదు గంటల సమయానికి 62.31శాతం పోలింగ్‌నమోదయింది. పదిరాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల్లోని 96 నియోజకవర్గాలు, ఆంధ్రప్రదేశ్, ఒడిశాలోని కొన్ని నియోజకవర్గాలకు జరిగిన పోలింగ్‌లో అక్కడక్కడా ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. ఇవిఎంలను ఎత్తుకెళ్లడం, కొన్ని చోట్ల ఇవిఎం లు మొరాయించడం, రాజకీయ పార్టీల కార్యకర్తలు గ్రామాల్లో పరస్పరం దాడులకు దిగడం వంటి సంఘటనలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్, పశ్చిమబెంగాల్‌లలోనే ఎక్కువ హింసాత్మక ఘటనలు జరిగాయి. ఎన్నికల సంఘం వివరాలప్రకారం సాయంత్రం ఐదు గంటల ప్రాంతానికి 62.31శాతం పోలింగ్‌జరిగిందని తేలింది. జమ్ముకాశ్మీర్‌లో అతితక్కువ ఓటింగ్ నమోదయింది. 35.75శాతం మాత్రమే ఉన్నాయి. పశ్చిమబెంగాల్‌లో అత్యధికంగా అంటే 75.66శాతం పోలింగ్ జరిగింది. ఇతర రాష్ట్రాలపరంగా ఆంధ్రప్రదేశ్‌లో సాయంత్రం ఐదు గంటలప్రాంతానికి 68.04 శాతం, బీహార్‌లో 54.14 శాతం, జార్ఖండ్‌లో 63.14శాతం, మధ్యప్రదేశ్‌లో 68.01శాతం, మహారాష్ట్రలో 52.49శాతం, ఒడిశాలో 62.96శాతం, తెలంగాణలో 61.16శాతం, ఉత్తరప్రదేశ్‌లో 56.35శాతం చొప్పున నమోదయ్యాయి. హైదరాబాద్‌లో బిజెపి అభ్యర్థి మాధవీలత ఓటర్ల స్లిప్పులను తనిఖీచేయడం, వారిని బురఖాలు తీయాలని ఒత్తిడిచేయడంతో రిటర్నింగ్ అధికారి ఆమెపై కేసునమోదుచేయాలని ఆదేశించారు. ఇక ఆంధ్రప్రదేశ్‌లో అయితే టిడిపి వైఎస్సార్‌పీఈ పరసర్ం దాడులకు దిగాయి. పల్నాడు, కడప, అన్నమయ్య, చిత్తూరు, కోనసీమ వంటి జిల్లాల్లో ఈ సంఘటనలు జరిగాయి. వేమూరు,దర్శి, ఇఛ్ఛాపురం, కుప్పం, మాచెర్ల, మార్కాపురం, పాలకొండ, పెదకూరపాడు నియోజకవర్గాల్లో భారీ స్థాయిలో అల్లర్లు జరిగాయి. తెనాలి ఎమ్మెల్యే శివకుమార్ ఓటరుపై చేయిచేసుకోవడంతో కేసునమోదుచేసి పోలింగ్‌ముగిసేంతవరకూ గృహనిర్భంధంలో ఉంచాలని ఆదేశాల జారీ అయ్యాయి. రైల్వే కోడూరులో దళవాయిపల్లిగ్రామంలో ఇవిఎంను ధ్వంసంచేసారు. ఇదేవిధంగా ఆంధ్రలో పలుచోట్ల హింసాత్మక సంఘటనలకు దారితీసాయి. ఉత్తరప్రదేశ్‌లలో కొన్ని చోట్ల పోలింగ్‌ను బహిషనకరించారు. షాజహాన్‌పూర్‌లోని కొన్ని గ్రామాల్లో రోడ్లసౌకర్యంలేదని, అభివృద్ధిలేదని నిరసన తెలుపుతూ పోలింగ్‌బహిష్కరించారు. పశ్చిమబెంగాల్‌లోని ఎనిమిది నియోజకవర్గాల్లో అల్లర్లు జరిగాయి. టిఎంసి బిజెపి అభ్యర్థుల మద్దతుదారులు పలుచోట్ల ఘర్షణలకు దిగారు. బీర్‌భుమ్, బర్ధమాన్ దుర్గాపూర్ లోక్‌సభస్థానాలపరిధిలో భారీ ఎత్తున అల్లర్లు జరిగాయి. బిజెపి అభ్యర్థి దిలీప్‌ఘోష్ కాన్వాయ్‌పై రాళ్లదాడిజరిగింది. ఎన్నికల సంఘం ఇక్కడ 1088 ఫిర్యాదులు వచ్చాయని, ఇవిఎంల పనిచేయకపోవడం ఏజెంట్లను బూత్‌ల్లోకి రానీయక పోవడం వంటి ఫిర్యాదులువచ్చినట్లు ఎన్నికలసంఘంప్రకటించింది. బర్ధమాన్ దుర్గాపూర్ అభ్యర్థి దిలీప్‌ఘోష్ కాన్వాయ్‌పై రెండుచోట్ల రాళ్లదాడిజరిగింది. బీర్‌భుమ్ పరిధిలోకి వచ్చే నానూర్‌లో బిజెపి కార్యకర్తలు టిఎంసి కేడర్‌తో ఘర్షణకు దిగారు. పోలింగ్ ఏజెంట్లను బూత్‌లలోకి రానీయడంలేదని వాదులాట జరిగింది. కృష్ణనగర్ నియోజకవర్గంలోని చాప్రా ప్రాంతంలో బిజెపి కార్యకర్తలు టిఎంసి మద్దతుదారులను దాడిచేసి కొట్టినట్లు ఫిర్యాదులు వచ్చాయి. బిజెపి అభ్యర్థి అమృతారాయ్ ఇద్దరు గాయాలయిన వ్యక్తులను చాప్రా పోలీస్‌స్టేషన్‌కు తీసుకువెళ్లి ఫిర్యాదుచేసారు. టిఎంసి, బిజెపి, కాంగ్రెస్ సిపిఐఎం కూటమి వేరువేరుగా ఫిర్యాదులు చేసాయి. ఓటర్లను భయపెట్టి భౌతిక దాడులకు దిగి ఏజెంట్లను రానీయకుండాచేసారని పలుచోట్ల ఫిర్యాదులుచేసుకున్నారు.

ఒడిశాలో కూడా అనేక చోట్ల ఇవిఎంలు మొరాయించాయి. 65 బ్యాలట్ యూనిట్లు 83 కంట్రోల్ యూనిట్లు, 110 వివిపాట్‌లను మార్చినట్లు ఎనినకల అధికారులు తెలిపారు. ఒడిశాలో విధినిర్వహణలో అలక్ష్యం ప్రదర్శించినందుకుగాను ఇద్దరు పోలింగ్ సిబ్బందిని ఎన్నికల సంఘం సస్పెండ్‌చేసింది. జార్ఖండ్‌లో సెక్యూరిటీ దళాలు మావోయిస్టుల కట్టడిని భగ్నంచేసాయి. ఓటర్లను పోలింగ్ బూత్‌లకు రాకుండా అడ్డుకుంటున్నారన్న వార్తలతోఅప్రమత్తం అయ్యారు. సోనాపి, మోరాంగ్‌పాంగా ప్రాంతాల్లో వెస్ట్ సింఘ్‌భుమ్ జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో మావోయిస్టుల అలికిడి సమాచారంరావడంతో రక్షణ దళాలు అప్రమత్తం అయ్యాయి. జమ్ముకాశ్మీర్‌లో ఓటింగ్‌ప్రశాతంగంగాముగిసింది. అబ్దుల్లా కుటంబీకులు మొత్తం శ్రీనగర్ నియోజకవర్గంలో ఓటువేసారు. నాలుగో విడతలో తెలంగాణలో 17, ఆంధ్రప్రదేశ్‌లో 25, ఉత్తరప్రదేశ్ 13, బీహార్ ఐదు, జార్ఖండ్ నాలుగు, మధ్యప్రదేశ్ ఎనిమిది, మహారాష్ట్రలో 11, ఒడిశాలో నాలుగు, పశ్చిమబెంగాల్‌లో ఎనిమిది, జమ్ముకాశ్మీర్‌లో ఒకస్థానంలో ఎన్నికలు జరిగాయి. నాలుగు విడతలు పూర్తయ్యేసరికి మొత్తం 379 స్థానాల్లో పోలింగ్ పూర్తి అయింది. మిగిలిన స్థానాలకు ఈనెల 29, 25, జూన్ ఒకటి తేదీల్లో పోలింగ్ జరుగుతుంది. మొదటి మూడుదశల్లో పోలింగ్‌శాతం తొలతి విడత 66.14శాతం, రెండో విడత 66.71శాతం, మూడో విడత 65.68శాతం చొప్పుననమోదయింది.



## కొడంగల్‌లో ఓటు వేసిన తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి

**కొడంగల్,మే 13ప్రభాతవార్త:** పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సోమవారం కొడంగల్ నియోజకవర్గంలోని కొనసాగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.నియోజకరవ్గంలోని మద్దూర్ మండలం లోని పలు పోలింగ్ బూత్‌లలో ఈవీఎంలు మొరాయించగా పోలింగ్‌కు కొద్దిసేపు అంతరాయం ఏర్పడినట్లు సమాచారం. ఉదయం 7 గంటల నుంచి ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటల దాకా కొనసాగింది.మధ్యాహ్నం 1 గంట వరకు 45శాతం పోలింగ్ కొనసాగగా సాయంత్రం 5 గంటల వరకు 65.54శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి లింగ్యానాయక్ తెలిపారు.కాగా సీఎం రేవంత్‌రెడ్డి భార్య,కూతురుతో కలిసి హైద్రాబాద్ నుంచి నేరుగా కొడంగల్‌కు చేరుకొని పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాల 237 పోలింగ్ బూత్‌లో ఓటుహక్కును వినియోగించుకోగా మాజీ ఎమ్మెల్యే పట్నం నపనరేందర్‌రెడ్డి కోస్గీ మండలంలోని మీర్జాపూర్‌లో భార్యతో కలిసి ఓటుహక్కును వినియోగించుకు న్నారు.ఇదిలావుండగా బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి డికె.అరుణమ్మ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ సరళిని పరిశీలించారు.కాగా పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌లో భాగంగా పోలింగ్ కేంద్రాల దగ్గర ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా డిఎస్పీ కరుణాసాగర్‌రెడ్డి,సీఐ శ్రీధర్‌రెడ్డి,ఎస్సై భరత్‌రెడ్డిలు ప్రత్యేక పోలీసు బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. కొడంగల్ పట్టణానికి చెందిన అశోక్‌కుమార్ కులకర్ణి,శీలాదేవి దంపతుల పెద్ద కుమారుడు కర్నాల్ రవికుమార్ మొదటిసారి కొడంగల్‌లో తన ఓటుహక్కును వినియోగించుకున్నారు.ఆర్మీలో ప్రస్తుతం శ్రీనగర్‌లో కర్నాల్‌గా విధులు నిర్వహిస్తున్న ఆయన గతంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కును వినియోగించుకోగా ప్రస్తుతం ఓటు వేసే సమయానికి కొడంగల్‌కు రావడంతో మొదటిసారి ప్రత య్క్షంగా ఓటుహక్కును వినియోగించుకోవడం సంతోషంగా ఉందన్నారు.



సోమవారం ఓటేసి సిరా గుర్తును చూపుతున్న మంత్రి పొన్నం దంపతులు, మాజీ మంత్రులు కెటిఆర్ దంపతులు, హరీష్‌రావు దంపతులు, ఈటల రాజేందర్ దంపతులు

## దేశ భవితకు భరోసానిచ్చేది ఓటు హాక్కు

### టిఎస్‌ఆర్టీసీ ఎండి సజ్జన్నార్



**హైదరాబాద్, మే 13, ప్రభాతవార్త :** భారత రాజ్యాంగం కుల మత వర్గాలకు అతీతంగా ప్రతీ ఒక్కరికీ సమానంగా ఓటు హక్కును వినియోగించుకునే అవకాశాన్ని కల్పించిందని టీఎస్ఆర్టీసీ ఎండి విసి సజ్జన్నార్ అన్నారు. సార్వత్రిక ఎన్నికలలో భాగంగా సోమవారం ఆయన హైదరాబాద్ చిరాక్ పబ్లిక్ స్కూల్‌లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవితకు భరోసానిచ్చే ఓటును నిస్వార్థంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకుని సమర్థ నాయకులను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతీ పౌరుడు ఓటు వేయడాన్ని సామాజిక బాధ్యతగా గుర్తించి ఎన్నికల పోలింగ్‌లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఏమాత్రం ఆలస్యం చేయకుండా పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటు వేయాలనీ, ముందు ఓటు వేసిన తరువాతనే ఇతర పనులు చూసుకోవాలని చెప్పారు. కాగా, ఓటు హక్కు వినియోగించుకునేందుకు సొంతూళ్లకు వెళ్లే వారి కోసం టీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసిందన్నారు. తిరుగు ప్రయాణంలోనూ అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా సజ్జన్నార్ వెల్లడించారు.

## హైదరాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి మాధవిలతపై కేసు

**మలక్‌పేట, మే 13 ప్రభాతవార్త :** హైదరాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి మాధవిలతపై కేసు నమోదు అయిన సంఘటన మలక్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం మలక్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని సైదాబాద్ డివిజన్ అస్మాన్‌ఘడ్‌లోని హోలీ మదర్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ నెం. 64 కేంద్రానికి హైదరాబాద్ పార్లమెంట్ నుండి బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాధవిలత విచ్చేసి పోలింగ్ బూత్‌లో ఓటు వేయడానికి వచ్చిన మైనార్టీ మహిళ నిఖాబ్‌ను తీయమని చెప్పడంతో బిఎల్ఓ అభ్యంతరం వ్యక్తం చేస్తూ మలక్‌పేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో హైదరాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి మాధవిలతపై కేసు నమోదు చేయడం జరిగిందని పోలీసులు తెలిపారు. క్రైం నెంబర్ 186/2024, అండర్ సెక్షన్ 186, 171(సి), 505(1)(సి) ఐపిసి సెక్షన్ 132 ఆఫ్ ఆర్‌పి యాక్ట్ క్రింద కేసు నమోద చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు పేర్కొన్నారు.

## తమ ఓటు తమకు వేసుకోలేకపోయారు..

### హైదరాబాద్‌లో మాధవీలత, అక్బరుద్దీన్ ఒవైసీ

### మల్కాజ్‌గిరిలో సునీత... చేవెళ్లలో కాసాని జ్ఞానేశ్వర్

**హైదరాబాద్, మే13,ప్రభాతవార్త:** లోక్‌సభ ఎన్నికల్లో ఎంపి అభ్యర్థులకు విచిత్ర పరిస్థితి నెలకొంది. తమ ఓటు తమకు వేసుకోలేకపోయారు. దీనికి కారణం వేరే నియోజకవర్గాల్లో ఓటు హక్కు ఉండటమే. హైదరాబాద్ పార్లమెంట్ స్థానానికి బిజెపి తరపున అభ్యర్థిగా పోటీ చేసిన మాధవీలత తమ సొంత నియోజకవర్గంలో ఓటుహక్కును వినియోగించుకోలేకపోయారు. మాధవీలత ఇళ్లు ఈస్ట్‌మారేడ్‌పల్లిలోని మహేంద్ర హిల్స్‌లో ఉండటమే కారణం. ఇది మల్కాజ్‌గిరి నియోజవకర్గంలోకి వస్తుంది. ఫలితాంగా ఈమె తన ఓటును తనకు వేసుకోలేకపోయారు.

అలాగే హైదరాబాద్ ఎంపి అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీ నివాసం రాజేంద్రనగర్ పరిధిలో ఉంది. ఈప్రాంతం చేవెళ్ల నియోజకవర్గంలోకి వస్తుంది. అక్కడ ఎంఐఎం పార్టీ అభ్యర్థి ఎవరూ బరిలో లేరు. దీంతో తన ఓటు వేరొకరికి వేయాల్సిన పరిస్థితి నెలకొంది. కాంగ్రెస్ మల్కాజ్‌గిరి ఎంపి అభ్యర్థి పట్నం సునీతా మహేందర్‌రెడ్డికి కూడా ఇలాంటి పరిస్థితి ఎదురైంది. ఆమె ఓటు తాండూరు అసెంబ్లీ పరిధిలో ఉంది. ఆప్రాంతం చేవేళ్ల నియోజకవర్గం పరిధిలోకి వస్తున్నందున తన ఓటు తాను వేసుకోకుండా ఇతరులకు వేయాల్సిన పరిస్థితి నెలకొంది. అలాగే చేవెళ్ల బిఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటు ఉంది. ఇది మల్కాజ్‌గిరి లోక్‌సభ నియోజకవర్గంలోకి రావడంతో తన ఓటును వేరే వారికి వేయాల్సిన పరిస్థితి నెలకొంది.



సోమవారం కాగజ్‌నగర్‌లో కాలితో ఓటు వేస్తున్న దివ్యాంగుడు

## దున్నపోతుపై వచ్చి తొలి ఓటువేసిన యువకుడు



**పాట్నా, మే 13:** జీవితంలో తొలి ఓటు వేసిన ఒక యువకుడు ఈ సందర్భం తన జీవితంలో ఎప్పటికీ గుర్తుండిపోఎవాలనివనిఊత్నరీతిలోపోలింగ్‌కేంద్రానికి వెళ్లాడు. దున్నపోతుపై పోలింగ్‌కేంద్రానికిచేరుకుని ఓటు హక్కు వినియోగించుకున్నాడు. బీహార్ రాష్ట్రంలోనిఉజియార్‌పూర్ లోక్‌సభ స్థానంలో ఈఘటన చోటుచేసుకుంది. సమస్తిపూర్‌జిల్లాలోని ఉజియార్‌పూర్ లోక్‌సభ నియోజకవర్గానికిచెందిన యువకుడికి ఇటీవలే ఓటుహక్కువచ్చింది. దాంతో తన తొలి ఓటు ఎప్పటికీ గుర్తుండిపోవాలని కొత్తగా ఆలోచించాడు. నల్లచొక్కాగ్రేకల్ ప్యాంట్‌ధరించి తనకు ఆకుపచ్చ తలపాగా చుట్టి దున్నపోతుపై పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటువేసాడు. దున్నపోతు తలకు కూడా ఆకుపచ్చ తలపాగా చుట్టాడు. ఈ విడియో ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అయింది. దానితో నెటిజన్లు పోస్టులు కూడా వెల్లువెత్తించారు.

# చెమట ఎక్కువగా పడుతోందా ?

కాలమేదైనా.. ఏ సీజన్‌లో ఉండే సమస్యలు ఆ సీజన్‌లో ఎదురవుతూనే ఉంటాయి. ఇక ఎండాకాలంలో తలెత్తే సమస్య గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఓ వైపు భానుడి భగభగలు, మరోవైపు వడగాలులు. వీటి ప్రభావంతో అడుగు బయట పెట్టాలంటేనే భయమేస్తుంది. దీనికి తోడు చెమట చికాకు. అయితే కొందరిలో ఈ సమస్య మరింత ఎక్కువగా కనిపిస్తుంటుంది. ఫ్యాన్లు, కూలర్ల ముందు కూర్చున్నా కొంతమందిని చెమట సమస్య వదలదు. దీన్ని నిర్లక్ష్యం చేస్తే డీ హైడ్రేషన్‌కి గురయ్యే ప్రమాదం ఉంటుందంటున్నారు నిపుణులు. అలా జరగకుండా ఉండాలంటే ఏం చేయాలో తెలుసుకుందాం రండి..



చెమట ఎక్కువగా పట్టడానికి హార్మోన్ల స్థాయుల్లో మార్పులు, అధిక బరువు, మధుమేహం, ఆందోళన, కోపం, శ్వాసకోశ, గుండె సంబంధిత సమస్యలు, మెనోపాజ్.. ఇలా వివిధ కారణాలు వల్ల చెమట ఎక్కువగా పట్టే అవకాశం ఉంటుందట! అయితే చెమట వల్ల శరీరంలోని మలినాలు, వ్యర్థ పదార్థాలు బయటికి వెళ్లిపోవడం మాట వాస్తవమే అయినప్పటికీ ఇది మరీ అధికంగా ఉంటే మాత్రం ఈ సహజసిద్ధమైన చిట్కాలు పాటించాలని సూచిస్తున్నారు నిపుణులు.

**ఈ మిశ్రమంతో..** కొంతమందికి చంకల్లో ఎక్కువగా చెమట పడుతుంటుంది. అలాంటి వారు ఈ చిన్న చిట్కా ప్రయత్నించడం మంచిది. కొద్దిగా కార్న్‌స్టార్చ్‌లో కాస్త బేకింగ్ సోడా, సరిపడినంత ఎసెన్షియల్ ఆయిల్ కలిపి పేస్ట్‌లా చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని చంకల్లో అప్లై చేసి అరగంటపాటు అలాగే ఉంచుకోవాలి. ఆ తర్వాత శుభ్రం చేసుకుంటే సరిపోతుంది. ఇలా తరచూ చేస్తుంటే కొద్ది రోజుల్లో అధిక చెమట సమస్య నుంచి విముక్తి పొందచ్చు.

**జ్యూసులు ఇలా !...** ఎండాకాలంలో ఏ పండ్ల రసమైనా



లొట్టలేసుకుంటూ మరీ తాగేస్తుంటాం. కానీ ఏదైనా ఔషధ గుణాలున్న పానీయాలు తాగమంటే మాత్రం మొహం తిప్పేసుకుంటాం. అయితే అధిక చెమట సమస్యతో బాధపడేవారికి ఇలాంటి ఔషధ గుణాలున్న జ్యూసులు బాగా ఉపయోగపడతాయి. ముఖ్యంగా గోధుమగడ్డి జ్యూసు, టొమాటో రసం.. వంటి వాటిలో సి.బి6, బి12 విటమిన్లు, ఫోలికామ్లం, ఇతర ఖనిజాలు ఎక్కువ మొత్తంలో లభిస్తాయి. ఇవన్నీ శరీరం నుంచి ఎక్కువ మొత్తంలో విడుదలయ్యే చెమటను తగ్గిస్తాయి. తద్వారా శరీరం డీహైడ్రేషన్‌కు గురికాకుండా జాగ్రత్తపడచ్చు.

**నీటి మోతాదు తగ్గకుండా ...** వేసవిలో డీ హైడ్రేషన్‌కు గురికాకుండా ఉండాలంటే నీళ్లు ఎక్కువగా తాగడం తప్పనిసరి. దీంతో పాటు పాలకూర, క్యాలీఫ్లవర్, పుచ్చకాయ, ద్రాక్ష, తర్బూజా.. వంటి కూరగాయలు, పండ్లు తీసుకోవడం తప్పనిసరి. ఇవన్నీ శరీరం నుంచి విడుదలయ్యే చెమటను తగ్గించడంతో పాటు జీవక్రియల్ని వేగవంతం చేస్తాయి. డీహైడ్రేషన్‌కి గురికాకుండా కాపాడతాయి.

**వేడి తగ్గడానికి ఇలా ...** ★. పచ్చిమిర్చి, మసాలాలు.. వంటి కొన్ని ఘాటైన పదార్థాలు కూడా శరీరంలో అధిక వేడి పుట్టించి ఎక్కువ చెమట విడుదలయ్యేలా చేస్తాయి. కాబట్టి ఈ కాలంలో వీటిని తీసుకోవడం తగ్గించాలి.

★. కెఫీన్ నాడీ వ్యవస్థను ప్రేరేపించి శరీరంలో అడ్రిలిన్ హార్మోన్‌ను విడుదల చేస్తుంది. తద్వారా శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది. కాబట్టి కాఫీని సాధ్యమైనంత తక్కువగా తీసుకోవడం ఉత్తమం.

★ ఒత్తిడి, ఆందోళనలు వంటివి తగ్గించుకోవడం కూడా ముఖమే. అలాగే ఈ కాలంలో శరీరానికి గాలి తగిలేలా వదులుగా ఉండే దుస్తులు, అది కూడా కాటన్ దుస్తుల్ని ధరిస్తే సౌకర్యవంతంగా ఉంటుంది. □

# దేశంలోనే సంపన్న ముస్లిం మహిళగా..



వ్యాపార కుటుంబం ఆమెది. కానీ దానిపై ఆసక్తి లేదు. నాన్న కోసం తప్పక రావాల్సిన పరిస్థితి. 'సర్లే కొన్ని నెలలు చేసి నా వల్ల కాదు' అని చెప్పేద్దాం అను కున్నారు. అలాంటి ఆమె పాదరక్షల సంస్థ'మెట్రో'ని దేశవ్యాప్తం ఎలా చేశారు? సంస్థను లాభాల బాటలో నడిపిస్తూ దేశంలోనే సంపన్న ముస్లిం మహిళగా ఎలా ఎదిగారో తెలియాలంటే ఫరా మాలిక్ భాంజీ ప్రయాణాన్ని చదివేయాల్సిందే!

చిన్నప్పుడు సెలవులొస్తే చాలు.. వాళ్ల 'మెట్రో షూస్'కి వెళ్లేవారట ఫరా. నాన్న, తాత కస్టమర్లకు పాదరక్షలు అందిస్తూ బిజీగా ఉంటే ఈమె గల్లాపెట్టె దగ్గర కూర్చొనేవారు. వాటిలో చిల్లర డబ్బులన్నీ లెక్క పెట్టడం ఆమెకో ఇష్టమైన వ్యాపకం. ఈమెది ముంబయి. యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్ నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. సొంతంగా ఏదైనా చేయాలనుకుంటున్న తనను తండ్రి కుటుంబ వ్యాపారంలోకి ఆహ్వానించారు. 'మెట్రో బ్రాండ్స్'.. తాతగారి హయాంలో మెట్రోషూస్‌గా ముంబయిలో ప్రారంభమైంది. పేరున్న రిటైల్ సంస్థగా ఎదిగింది. సినిమా తారలు, ప్రముఖులు, ఏర్‌హోస్టెస్.. అంతెందుకు, ముంబయికి కొత్తగా ఎవరొచ్చినా తప్పక చూసే వాటిల్లో మా మెట్రో కూడా ఉండేది. అంత ఫేమస్ అయినా నాకు దానిపై ఆసక్తి ఉండేది కాదు. లెక్కలంటే ప్రాణం. దానికి సంబంధించి ఏదైనా చేయాలనుకున్నా. అదే నాన్నతో చెబితే 'వ్యాపారం కూడా లెక్కలకు సంబంధించు' అన్నారు. ఆ ఆలోచన నాకు కూడా బాగానే అనిపించింది. అందుకే సరేనన్నా'నంటారు ఫరా.

**బార్‌కోడ్ ప్రవేశపెట్టి...** ఏడాది.. ఎలాగోలా కళ్లు మూసుకుంటే సరిపోతుంది అనుకోలేదు ఫరా. కొన్నాళ్లు చేసినా తనదైన ముద్ర వేయాలనుకున్నారు. అది 2000వ సంవత్సరం. మార్కెటింగ్ విభాగంలో చేరారు ఆమె. అప్పటికి వాళ్ల దగ్గర కస్టమర్లకు కాగితపు రసీదులు ఇచ్చే విధానమే ఉండేది. దాన్ని డిజిటల్ బాట పట్టించాలి అనుకున్నారామె. ఉత్పత్తులకు బార్‌కోడ్ విధానం ప్రవేశపెట్టారు. దీంతో ధర కనుక్కొని, లెక్కలేసి రసీదులిచ్చే విధానానికి స్వస్తి పలికినట్టయ్యింది. సమయం ఆదా అవడమే కాదు, వ్యాపారమూ పెరిగింది. అది చూసి ఆమెను ఈ రంగంలోనే కొనసాగేలా ఒప్పించాలి అనుకున్నారు వాళ్ల నాన్న. ఆశ్చర్యంగా.. ఫరాకీ దీనిపై ఆసక్తి కలిగింది. దీంతో ఒక్కో విభాగం గురించి తెలుసుకున్నారు. బిజినెస్ మేనేజ్‌మెంట్‌పై భిన్న కోర్సులూ చేశారు. ఒక్కో మెట్టూ ఎక్కుతూ డైరెక్టర్ స్థాయికి ఎదిగారు. వారసురాలైనా ఈ క్రమంలో ఎన్నో ఇబ్బందులు. సప్లయర్లు తనతో మాట్లాడటం కాదు.. కనీసం ముఖం చూడటానికీ ఇష్టపడేవారు కాదు. పెద్దవాళ్లతో మాట్లాడతామనో, మగవాళ్లెవ్వరూ లేరా అనో అడిగేవారట. 'మీ సందేహాలేంటో చెప్పండి. నేనవి తీర్చలేను అనిపించినప్పుడు వాళ్లనే పిలుస్తా' అనే వారట. ఎంత ఓపిగ్గా అన్నీ వివరించేవారో.. అంతే కచ్చితంగానూ వ్యవహరిస్తారట. అలా తన పని తనంతోనే అడ్డంకులను దాటుకుంటూ వచ్చారు ఫరా.

**దేశవ్యాప్తంగా స్టోర్లు...** ఆన్‌లైన్ అమ్మకాలు ఇప్పుడు సర్వసాధారణం. కానీ.. దాదాపు 15 ఏళ్ల క్రితమే దానికి శ్రీకారం చుట్టారు ఫరా. 2010లో వెబ్‌సైట్ ఏర్పాటు చేసి, ఆన్‌లైన్ అమ్మకాలు ప్రారంభించారు. అంతేకాదు.. అప్పటివరకూ సొంత తయారీ, దేశీ సంస్థల ఉత్పత్తులను రిటైలింగ్ చేసేది మెట్రో. దానికి విదేశీ పాదరక్షలను జోడించి 'మెట్రో బ్రాండ్స్'గా మార్చారు. 800కు పైగా శాఖలతో సంస్థను దేశమంతా విస్తరించారు. 'సాంకేతికత సాయంతో ఏ పనైనా సులువవుతుందని నమ్ముతాన్నేను. దాన్నే అనుసరించి విజయవంత మయ్యా. ఇక ఇంటర్నెట్ అందుబాటులోకి వచ్చాక ప్రపంచమంతా అరచేతిలోకి వచ్చింది. అలాంటప్పుడు విదేశీ ఉత్పత్తులను అందుబాటులోకి ఎందుకు తీసుకురాకూడదు అనుకున్నా'నసే ఫరా స్కెచర్స్, క్రాక్స్, క్లార్క్స్ వంటి అంతర్జాతీయ సంస్థలతో ఒప్పందం చేసుకొని పాదరక్షల రంగంలో మెట్రోని లీడర్‌గా నిలిపారు. ఫ్యాషన్, ఆధునిక ధోరణులను అందిపుచ్చుకోవడంలో ఫరా ఎప్పుడూ ముందే అంటారంతా. ఆమె మాత్రం పొరపాట్లు చేస్తే నాన్న కోపపడకపోగా వెన్ను తట్టేవారు. తప్పులు చేయందే నేర్చుకోవడం ఎలా సాధ్యమనేవారు. అలా నాకు ప్రయోగాలు చేసే అవకాశం దక్కింది అని నవ్వేస్తారామె. 2021లో మెట్రోని ఐపిఓగానూ తీసుకొచ్చారు. నాయకురాలిగా ఫోర్బ్స్ జాబితా కెక్కారు. అన్నట్టూ దేశంలోనే అత్యంత సంపన్న ముస్లిం మహిళ ఫరానే! ఆమె రూ.28 వేల కోట్ల వ్యాపార సామ్రాజ్యాన్ని నడిపిస్తున్నారు. □

# తెలియకుండానే ఖర్చు !

ఆన్‌లైన్‌లో తగ్గింపు అని కనిపించినా, సరదాగా బయటికి వెళ్లినా ఒకటో రెండో డ్రెస్సులు వెంటబెట్టుకొచ్చేస్తారు. అప్పటికే బోలెడు క్రీములు ఇంట్లో ఉన్నా.. ఎవరో సిఫారసు చేశారనో, తక్కువకే వస్తున్నాయనో మరిన్ని తెచ్చేస్తుంటారు. అప్పుడు అమ్మల నుంచి ఎదురయ్యే ప్రశ్న ఇప్పటికే ఉన్నాయిగా? మళ్లీ ఇవన్నీ ఎందుకు? దండగ ఖర్చు కాకపోతే' అనే కదూ! నిజంగానే ఎందుకిలా కొనేస్తాం?



✪ కొన్ని వస్తువులు, దుస్తులు ఎంత నచ్చినా ఆర్థిక పరిస్థితి అనుకూలించక కొనలేరు కొందరు. అదలా మనసులో నాటుకుపోతుందేమో.. సొంతంగా సంపాదించడం మొదలు పెట్టాక తెలియకుండానే అలా ఖర్చు చేస్తుంటారు. కొందరికి ఆర్థిక పరిస్థితులు బాగున్నా అల మరాలు నింపేస్తారుగా అంటే.. దానికీ కారనముంది అంటున్నాయి కొన్ని పరిశోధనలు. ఆత్మ విశ్వాసంగా కనిపించడానికి అమ్మాయిలు ఎంచుకునే మార్గాల్లో దుస్తులూ ఒకటి. వాళ్ల వ్యక్తిత్వం, స్టైల్‌ని వాటి ద్వారా వ్యక్తపరుస్తారట. అందుకే ఎన్ని ఉన్నా తాజా ధోరణులను తెలుసుకుని మరీ వేసుకున్నా వేసుకోకపోయినా దుస్తులు, చెప్పులు వగైరా కొంటూనే ఉంటారు. ఇంకొందరైతే అలా కొనడం ద్వారా ఒత్తిడి దూరమైనట్లుగా భావిస్తారు. అందుకే 'ఎందుకింత ఖర్చు' అన్నా తీరు మాత్రం మార్చుకోలేరు.

✪. బ్యూటీ ఉత్పత్తుల మాటేంటి? ముఖ్యమైన సందర్భం.. అందంగానో, నలుగురిలో ఉత్తమంగానో కనిపించాలనుకుంటారు. తీరా ఏ కాటుకో, మరేదో కనిపించదు.. చూసేవాళ్లకు చిన్నగానే కనిపిస్తుంది. మనసులో ఆ లోటు వాళ్లకి తెలుస్తూనే ఉంటుంది. సందర్భమేదైనా 'పర్‌ఫెక్ట్'గా ఉండాలనుకునే అమ్మాయిలే ఎక్కువ. అలాంటివాళ్లు వీటినెలా తట్టుకుంటారు చెప్పండి. అందుకని ముందుగానే సిద్ధంగా ఉండాలన్న తాపత్రయంలో తెలియకుండానే ఇలా ఖర్చు చేస్తుంటారు.

✪ ఈ తీరు ఇబ్బంది కదా! అంటే.. అవుననే అంటున్నాయి అధ్యయనాలు. ఖర్చు పెట్టే స్థోమత ఉందన్న ధైర్యం, అందుబాటులో ఉన్న క్రెడిట్ కార్డు అనవసర ఖర్చేమో అన్న ఆలోచనే రానీయడం లేదట. కాబట్టి, నెలకి దుస్తులు, సౌందర్య ఉత్పత్తులకు ఇంత అని బడ్జెట్ పెట్టుకోవాలి. దాన్ని తు.చ. తప్పకుండా పాటించడమే దీనికి సరైన పరిష్కారం అంటున్నారు నిపుణులు. ఒకవేళ దానిలో మిగిలితే మరుసటి నెలకు బదిలీ చేసుకోవచ్చు. పరిధి దాటితే మాత్రం అడ్డుకట్ట వేసు కోవడం ఒక్కటే మార్గం. ప్రయత్నిస్తారా మరి? □

# తినేముందు నీళ్లలో నానబెట్టాలి!

మామిడి పండ్లను చూస్తే క్షణమైనా ఆగలేం.. వాటి రుచిని ఆస్వాదించే దాకా మనసు మనసులో ఉండదు. అయితే ఆ ఆతృతే వద్దంటున్నారు నిపుణులు. ఎందుకంటే ఈ పండ్లను తినే ముందు కాసేపు నీళ్లలో నానబెట్టడం వల్ల ఆరోగ్యపరంగా బోలెడు ప్రయోజనాలు చేకూరతాయని చెబుతున్నారు. మరి, అవేంటో తెలుసుకుందాం..

ఎంతసేపు నానబెట్టాలి ?

.. 'ఎ', 'సి', 'ఇ', 'కె', 'బి', విటమిన్లతో పాటు ఫోలేట్..



వంటి పోషకాలు మిళితమై ఉన్న మామిడి పండ్లు రుచిలోనేకాదు ఆరోగ్యాన్ని అందించడంలోనూ మిన్నే ! ముఖ్యంగా చర్మం, జుట్టు సంరక్షణ విషయాల్లో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని చెబుతున్నారు నిపుణులు. అయితే ఈ ప్రయోజనాలన్నీ చూకూరాలంటే తినే ముందు వాటిని 1-2 గంటల పాటు నీటిలో నానబెట్టడం మంచిదంటున్నారు. ఒకవేళ వెంటనే తినాలనుకునే వారు కనీసం పావుగంట పాటైనా నీటిలో నానబెట్టాలట!

**చలువ చేస్తుంది ! ...** వేసవిలో తప్ప ఇతర సీజన్లలో దొరకవని కొందమంది అమితంగా వీటిని లాగించేస్తుంటారు. దీనివల్ల శరీరంలో ఎక్కువ వేడి ఉత్పత్తవుతుంది. ఫలితంగా జీర్ణ సంబంధిత సమస్యలు, ముఖంపై మొటిమలు.. వంటివి తలెత్తుతాయి. ఈ సమస్యలను దూరంగా ఉండాలంటే తినే ముందు మామిడి పండ్లను నీళ్లలో నానబెట్టాలి. తద్వారా పండ్ల నుంచి శరీరంలో వేడి ఉత్పత్తి చేసే గుణాలు తొలగిపోతాయంటున్నారు నిపుణులు.

**రసాయనాలు తొలగాలంటే...**

మామిడి పండ్లు త్వరగా పండడానికి వివిధ రకాల రసాయనాలు ఉపయోగిస్తారన్న విషయం తెలిసిందే. ఇలా వాడిని రసాయనాలు పండు తొక్కపై చేరతాయి. అది గమనించకుండా వాటిని ఆదరాబాదరాగా శుభ్రం చేసుకొని తీసుకుంటే.. ఆరోగ్యానికే ప్రమాదం! తద్వారా వివిధ ఆరోగ్య సమస్యలొస్తాయి. కాబట్టి వీటికి దూరంగా ఉండాలంటే తినే ముందు మామిడి పండ్లను నీటిలో నానబెట్టడమొక్కటే మార్గం! తద్వారా పండు తొక్కకు అంటుకున్న రసాయనాలు తొలగిపోతాయి.



**బరువూ తగ్గచ్చు!...** మామిడి పండ్లలో ఉండే ఫైటో కెమికల్స్, బయోయాక్టివ్ సమ్మేళనాలు కొవ్వు కణాలు కొవ్వు సంబంధిత జన్యువులపై ప్రభావం చూపుతాయి. ఈ క్రమంలో మామిడి పండ్లను నీటిలో నానబెట్టడం వల్ల ఈ సమ్మేళనాల గాఢత తగ్గి, శరీరానికి హానికరమైన కొవ్వుని కరిగించడంలో తోడ్పడుతాయి. తద్వారా బరువూ అదుపులో ఉంచుకోవచ్చు. ఆరోగ్యాన్నీ కాపాడుకోవచ్చు. అయితే బరువు తగ్గాలంటే మాత్రం పండ్లను షేక్స్, స్మూతీస్ రూపంలో కాకుండా నేరుగా తినడమే మంచిదంటున్నారు నిపుణులు. □

# సెలవుల్లో పిల్లలకు నైపుణ్యాలు

వేసవి సెలవుల్లో పిల్లలంతా అల్లరే అల్లరి. ఆట, పాటలతో ఇల్లంతా సందడిగా చేస్తారు. ఆ వినోదానికి విజ్ఞానాన్నీ జోడించాలంటున్నారు నిపుణులు. ఈ సెలవుల్లో వారికి కొన్ని పాఠాలు నేర్పిద్దామిలా.. ఈ రోజుల్లో స్వీయ రక్షణ చాలా ముఖ్యం. ఆడపిల్లలకైతే మరీనూ, ఎప్పుడు, ఎక్కడ ఎలాంటి ఘటనలు ఎదురవుతాయో తెలీక స్కూళ్లకు, కాలేజీలకు



వెళ్లిన పిల్లలు ఇంటికి వచ్చేదాకా గుమ్మం బయట కాపలా ఉండాల్సి వస్తోంది. తమని తాము రక్షించుకునే విధంగా పిల్లల్ని ఇప్పటి నుంచే తీర్చిదిద్దాలి. మంచి, చెడులకు వ్యత్యాసాన్ని చెబుతూ శారీరకంగా, మానసికంగా వాళ్లని శక్తిమంతంగా చేసే మార్షల్ ఆర్ట్స్ క్లాసుల్లో చేర్చాలి.

★ పోటీ ప్రపంచంలో తమని తాము నిరూపించుకుని అవకాశాలను అందిపుచ్చుకోవాల్సి వస్తోంది. అందుకే మీ పిల్లలకు మక్కువ ఉన్న రంగాల్లో రాణించే విధంగా అవసరమైన నైపుణ్యాలను అందించేలా ప్రయత్నించండి.

★ సెలవుల్ల కూడా తరగతులు,చదువు అంటే పిల్లలకు బోర్ కొట్టేస్తుంది. అటా కాకుండా మీరేం నేర్పించాలనుకున్నా ఒక టాస్క్‌లా ఇచ్చి అది పూర్తిచేసిన వారికి బహుమతులు ఇవ్వండి. వారిలో నేర్చుకోవాలనే తపన పెరుగుతుంది.

★ సమ్మర్ క్యాంపులకు పంపే ఏర్పాట్లు చేయండి. దీనివల్ల కొత్తవారిని కలవడం, మాట్లాడటం, మసలుకోవడం వంటివి నేర్చుకుంటారు తెలియని వాళ్లతో పిల్లల్ని ఎలా పంపుతాం. అని భయ పడితే అమ్మమ్మ, నాన్నమ్మల దగ్గరకు పంపండి. □

## చెలి చిట్కా

మిక్సీలో మినపప్పు గ్రైండ్ చేసేటప్పుడు ఫ్రిజ్‌లోని నీరు కొద్దిగా పోయండి పిండి బాగా పొంగుతుంది. □

# గాజుని సులువుగా మెరిపిద్దాం !

ఆరోగ్య స్పృహ, అలంకరణపై శ్రద్ధ.. ఇంట్లో గాజు వస్తువుల వాడకాన్ని పెంచేశాయి. ఇవి చూడ్డానికి ఎంతందంగా



ఉన్నా.. ఇవి ఎప్పటికప్పుడు శుభ్రపరచకపోతే దుమ్ము, జిడ్డు వంటి వాటితో మరకలు పడతాయి. అలాగని శుభ్రం చేసేటప్పుడు ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా.. అవి పగిలిపోతాయి. అలాకాకూడదంటే ఈ చిట్కాలు పాటించండి మరి.

✪ గాజు వస్తువులను శుభ్రం చేసేటప్పుడు పీచుకి బదులు స్పాంజ్‌ని వాడాలి. దీన్ని వాడేందుకు సబ్బుకి బదులు లిక్విడ్ సోప్ ఎంచుకోవడం మంచిది. చేతులు పట్టని గాజు వస్తువుల్లోకి మెత్తటి ఫోమ్,లేదా కుచ్చుల నరబష్‌తో శుభ్రపరిస్తే సరి.

✪ గ్లాస్‌వేర్‌ని క్లీన్ చేయడానికి చన్నీళ్లకు బదులుగా వేడినీళ్లను వాడండి. ఇవి బ్యాక్టీరియాలను సులువుగా తొలగిస్తాయి. గ్రీజు, జిడ్డు మరకల్ని త్వరగా వదలగొడతాయి.

✪ కఠిన రసాయనాలతో కూడిన క్లీనర్లను గాజుపాత్రల్ని కడగడానికి వాడటం మంచిది కాదు. ఇవి వాటికుండే సహజమెరుపుని తగ్గిస్తాయి. బదులుగా వెనిగర్, నిమ్మ, బేకింగ్ సోడా వంటివి వినియోగించొచ్చు.

✪ గాజు పాత్రల్ని ఓసారి వేణ్నీళ్లలో శుభ్రపరిచి నిమ్మచెక్కలతో రుద్దితే దానిమీదే పేరుకున్న మురికి తొలగిపోతుంది. అంతేకాదు.. ఆహారపదార్థాలు,తేనీటి వాసనలు, మరకలు వంటివీ దూరమవుతాయి. చివరిగా టూత్ పేస్ట్‌ని ఉపయోగించీ గాజు పాత్రల్ని శుభ్రపరచుకోవచ్చు. □

# బాధ్యతల నడుమే భగవద్భక్తి

ఒకసారి రామకృష్ణ పరమహంస వద్దకు ఉన్నతోద్యోగి అయిన ఓ గృహస్థ భక్తుడు వచ్చాడు. అతడు గురువర్యా! నాకు కార్యాలయ ఒత్తిళ్లు, కుటుంబ బాధ్యతలు పెరిగిపోయాయి. ఆధ్యాత్మిక సాధన కొనసాగించలేకపోతున్నాను. సంసార కర్తవ్యం నిర్వర్తిస్తున్నప్పుడు భగవంతుడిపై ధ్యాస ఉండటం లేదు. ఆధ్యాత్మిక కార్యకలాపాల కారణంగా ఇంటి విషయాల్లో సరైన నిర్ణయాలు తీసుకోలేకపోతున్నాను. రెంటికీ సమన్వయం కుదర్చటం ఎలా? అనడిగాడు అది విన్న రామకృష్ణ పరమహంస నాయనా! అదంత కష్టమైనదేం కాదు. మనసులో దేనికెంత చోటు ఇవ్వాలో తెలిస్తే.. అయోమయం, అల జడులు ఉండవు. ఉదాహరణకు వడ్లు దంచే స్త్రీలనే చూడు. ధాన్యం దంచుతుంటారు. రోట్లో గింజల్ని కదిలిస్తుంటారు. నలిగిన గింజల్ని పైకి తోడుతుంటారు. మరోవైపు పక్కనున్న చంటిబిడ్డని లాలిస్తుంటారు. అదే సమయంలో అటుగా వచ్చిన కొనుగోలు దారులతో బేరసారాలు సాగిస్తుంటారు. ఇన్ని పనులు చేస్తున్నా, రోకలి పోటుకు చేయి ఎక్కడ నలిగిపోతుందోనని మనసును ముప్పావు శాతం వేళ్ల మీదే ఉంచుతారు. అలాగే గృహస్థులు నాలుగోవంతు మనసుతో సంసార విధులు నిర్వహించాలి. మిగిలిన మూడొంతులా భగవంతుడి మీదుంచాలి అంటూ హితవు పలికారు. □



ఆధ్యాత్మికం

# తోతాపురి మామిడి పచ్చడి

కావాల్సినవి : తోతాపురి పచ్చి మామిడికాయ-ఒకటి, అల్లం-చిన్నముక్క, పచ్చిమిర్చి-నాలుగు, నువ్వులు-రెండు టేబుల్‌స్పూన్లు, ఉప్పు-తగినంత, తాలింపు కోసం, జీలకర్ర, ఆవాలు-అర టీస్పూన్ చొప్పున, ఎండుమిర్చి- ఒకటి.

**తయారీ :** మామిడికాయ చెక్కు తీసి చిన్న ముక్కలుగా కోసుకుని పక్కన పెట్టుకోవాలి. అల్లం ముక్కను శుభ్రంగా కడిగి తురమాలి. కడాయిలో నూనె వేడిచేసి పచ్చిమిర్చి, అల్లం తురుము వేసి వేయించాలి. తర్వాత మామిడిముక్కలు, ఉప్పు వేసి మరికాసేపు వేయించాలి. మామిడి ముక్కలు మెత్తగా అయ్యేంతవరకు ఉడికించి చల్లార్చాలి. నువ్వులను నూనె లేకుండా వేయించి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు ఉడికించిన మామిడిముక్కలు, అల్లం తురుములో నువ్వులు వేసి మిక్సీ జార్‌లో మెత్తగా పేస్టు చేయాలి. కడాయిలో నూనె వేడిచేసి ఆవాలు, జీలకర్ర ఎండుమిర్చి వేసి తాలింపు పెట్టాలి. ఇది అన్నంలోకే కాకుండా చపాతీల్లోకి బాగుంటుంది. □



# మొరాయించిన ఈవీఎంలు.. ఇబ్బందులు పడ్డ ఓటర్లు

## గంటల తరబడి క్యూలైన్లలో ఓటర్లు - ప్రశాంతంగా పోలింగ్



కోటబొమ్మాళి, మే 13, ప్రభాతవార్త

టెక్కలి నియోజకవర్గంలో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికలు ఒకటి రెండు చోట్ల చదురు ముదురు ఘర్షణలు తప్ప అంతటా ప్రశాంతంగా ముగిసాయి. ఉదయం 7 గంటలకు ప్రారంభం కావల్సిన ఓటింగ్ విధానం ఈవిఎంలు మొరాయించడంతో మండలం జియన్నపేట, చీపుర్లపాడు గ్రామాలతో పాటు కొన్ని చోట్ల 9 గంటలకు మరికొన్ని చోట్ల 10 గంటలకు ప్రారంభమయ్యాయి. నిమ్మాడలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, టెక్కలి శాసనసభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు, శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడులు కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. టెక్కలిలో టెక్కలి నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్, సంతబొమ్మాళిలో జై భారత్ పార్టీ టెక్కలి నియోజకవర్గ అభ్యర్థి బైపల్లి పరమేశ్వరరావులు వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అయితే పోలింగ్ కేంద్రాల వద్ద పూర్తి స్థాయిలో టెంట్లు వేయకపోవడంతో గంటల సమయం ఓటర్లు ఎండలో క్యూలో ఉండి నానా ఇబ్బందులు పడుతూ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మరో వైపు ఉక్కబోతల మధ్య ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరిన ఓటర్లు నానా అవస్థలు పడ్డారు.

# మండలంలో పోలింగ్ ప్రశాంతం

కొత్తూరు, మే 13, ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలంలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. మండలంలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. మండలంలో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇదిలా ఉండగా ఉదయం ఏడు గంటలకే ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరడం గమనార్హం. మండలంలో సాయంత్రం ఐదు గంటలకు 65.25 శాతం పోలింగ్ నమోదైంది. మండలంలో కొన్ని చోట్ల ఈవీఎంలు మందకొడిగా సాగడంతో పలు కేంద్రాల్లో పోలింగ్ ఆలస్యంగా జరిగింది. ఉదయం నుంచే ఎండ తీవ్రంగా ఉండడంతో కొన్ని గ్రామాల్లో ఓటర్లు ఉదయం పూట కేంద్రాలకు తక్కువ మంది వచ్చారు. సాయంత్రం మూడు గంటలకు మేఘామృతం కావడంతో పాటు ఈదురు గాలులు వీచి వర్షం పడడంతో పలు గ్రామాల్లో పోలింగ్‌కు కొద్దిపాటి అంతరాయం ఏర్పడింది. సాయంత్రానికి వాతావరణం చల్లబడడంతో ఓటర్లు ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాలకు చేరుకుని ఆరు గంటల తర్వాత బారులు తీరి ఓటు హక్కు కోసం వేచి ఉండడం విశేషం. అలాగే ఓటు వేసేందుకు యువత పెద్దఎత్తున వచ్చారు.



పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం దిమిలి పంచాయతీ పరిధిలో గల అతి చిన్న పోలింగ్ కేంద్రం బొడ్డగూడలో 129 మంది ఓటర్లు ఉండగా 103 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఎన్నడూ లేని విధంగా స్థానిక సంస్థల ఎన్నికలు తలపించే విధంగా వలస ఓటర్లు ఇతర ప్రాంతాల నుంచి ప్రైవేటు బస్సుల్లో గ్రామాలకు తీసుకుని వచ్చి ప్రతిష్టాత్మకంగా పలు పార్టీలు ఓట్లు వేయడం గమనార్హం. వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే రెడ్డి శాంతి మాతల, నివగాం, వసప, కుంటిభద్ర, కొత్తూరు, పారాపురం గ్రామాలతో సహా పలు పోలింగ్ కేంద్రాలు సందర్శించారు. అదే విధంగా కూటమి అభ్యర్థి మామిడి గోవిందరావు కొత్తూరు మండలంలో మెట్టూరు, పారాపురం కొత్తూరు తదితర పోలింగ్ కేంద్రాలు సందర్శించి ఓటింగ్ సరళిని పరిశీలించారు.



# ఓటేసిన వందేళ్ల వృద్ధురాలు



మెళియాపుట్టు, మే 13, ప్రభాతవార్త

మెళియాపుట్టి మండలంలో సిరియాకండి గ్రామపంచాయతీ 2024 సార్వత్రిక ఎన్నికల్లో 240 పోలింగ్ బూత్‌లో వందేళ్ల వృద్ధురాలు ఓటు వేసి అందరికీ ఆదర్శంగా నిలిచింది. అంపురం ఎండమ్మ వీల్‌చైర్ సహకారంతో ఓటు హక్కు వినియోగించుకున్నారు. తన ఓటు హక్కు వినియోగించుకోవడం ఆనందంగా ఉందని అంపురం ఎండమ్మ సంతోషాన్ని వ్యక్తం చేశారు. మండలంలో 53% ఓట్లు నమోదయ్యాయి. మండలంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రక్రియ ముగిసింది.

# ఓటు హక్కు వినియోగించుకున్న డిప్యూటీ సీఎం

సాలూరు, మే 13, ప్రభాతవార్త



డిప్యుటీ సీఎం, వైఎస్సార్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పీడిక రాజన్నదొర పట్టణ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లో తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. పట్టణ పరిధిలో కొన్ని చోట్ల ఈవీఎంలు మొరాయించడంతో కొంతఆలస్యం జరిగింది. అలాగే ఓటింగ్ కూడా మందకొడిగా సాగింది. మండలంలో కోటియ సమస్యాత్మకమైన గ్రామాల గిరిజన ఓటర్‌లకు డొంకల వెలగవలస, నేరళ్లవలస పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. గిరిశిఖర పంచాయతీలు గంజాయి భద్ర, పెట్టు చెన్నూరు, కొదమ దిన్నరాయి తదితర కేంద్రాల్లో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఓటర్లు ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ కేంద్రాల వద్ద తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓవరాల్‌గా 70 శాతం ఓటింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు.


# సజావుగా ఎన్నికల పోలింగ్ ప్రక్రియ

## రాత్రి 8గం. వరకు కొనసాగిన పోలింగ్ -6గం.కు 73.26 శాతం నమోదు

నెల్లిమర్ల, మే 13, ప్రభాతవార్త



నెల్లిమర్ల నియోజక వర్గంలో ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగింది. అన్ని కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియ ఉదయం 7 గంటల కే ప్రారంభం అయినప్పటికి చాలా చోట్ల ఇవిఎం యంత్రాలు మొరాయించడంతో పోలింగ్ ప్రక్రియకు అవాంతరం ఏర్పడింది. అవసరమైన చర్యలు చేపట్టి పోలింగ్ ప్రక్రియను నడిపించారు. సాయంత్రం ఆరు గంటలకు పోలింగ్ సమయం ముగిసినా పలుచోట్ల ఇంకా బారులు తీరి ఉన్నారు మండలంలోని సతివాడ, గుషిణి గ్రామాల్లోనూ,నగర పంచాయితీ పరిధిలోని జరజాపుపేటలోనూ ఆరు గంటల తర్వాత కూడా పోలింగ్ ప్రక్రియ కొనసాగింది. నెల్లిమర్ల నియోజక వర్గ కూటమి అభ్యర్థి లోకం నాగమాధవి భోగాపురం మండలంలోని గాబువానిపేట పోలింగ్ కేంద్రంలోనూ, వైసిపి అభ్యర్థి బడ్డుకొండ అప్పలనాయుడు డెంకాడ మండలం మోపాడలోనూ, ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు) నెల్లిమర్ల మండలం మొయిద గ్రామంలోనూ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాగా నెల్లిమర్ల నియోజక వర్గ పోలింగ్ సరళి ఇలా కొనసాగింది. ఉదయం 9 గంటలకు 7.51 శాతం, 11. గంటలకు 19.37 శాతం, ఒంటి గంటకు 35.69 శాతం, 3 గంటలకు 50.52 శాతం, 4 గంటలకు 57.04 శాతం,5 గంటలకు 69.49 శాతం, 6 గంటలకు 73.26 శాతం పోలింగ్ నమోదయింది. ఇంకా పోలింగ్ కొనసాగుతోంది. పూర్తయ్యేసరికి 80శాతానికి చేరే అవకాశం ఉంది.



### తంగుడుబిల్లిలో వృద్ధురాలు మృతి

నెల్లిమర్ల మండలం తంగుడుబిల్లి పోలింగ్ కేంద్రానికి ఓటు వేసేందుకు వచ్చిన ఓ వృద్ధురాలు పాలూరి పెంటమ్మ (65) ఓటు వేసేందుకు క్యూలైన్‌లో నిల్చుని కుప్పకూలి ప్రాణాలు కోల్పోయింది. సిబ్బంది వెంటనే 108 వాహనానికి సమాచారం ఇచ్చినప్పటికి ప్రయోజనం లేకపోయింది. వారు వచ్చే సమయానికే వృద్ధురాలు మరణించినట్లు 108 వాహన సిబ్బంది ధృవీకరించారు. దీంతో చేసేదేమీ లేక మృతదేహాన్ని కుటుంబీకులు అక్కడి నుంచి ఇంటికి తరలించారు. ఈ సంఘటన తప్ప ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగుకుండా ప్రశాంతంగా జరిగింది.

# ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

విజయనగరం, మే 13, ప్రభాతవార్త ప్రతినిధి



జిల్లాలో ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. షెడ్యూల్ ప్రకారం సోమవారం ఉదయం 7 గంటలకు జిల్లా వ్యాప్తంగా పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. అక్కడక్కడా ఈవిఎంల్లో స్వల్ప అవాంతరాలు తలెత్తగా, వెంటనే అధికారులు స్పందించి సరిచేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 1,847 పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. తొలుత మందకొడిగా ప్రారంభమైన పోలింగ్ క్రమేణా ఊపందుకుంది. సోమవారం సాయంత్రం చీకటి పడిన తర్వాత కూడా పలు పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. ఈ నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా పోలింగ్ శాతం ఎంత అనేదానిపై ఇంకా క్లారిటీ రాలేదు. కాగా జిల్లాలో పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించకున్నారు. జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి స్థానిక కనపాక వద్ద ఉన్న పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆమె స్వయంగా క్యూలైన్లో వేచి ఉండి, తమ వంతు వచ్చాక ఓటు వేశారు. జిల్లా ఎస్పీ దీపిక తోటపాలెంలోని పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ. మాజీ ఎం.పి బొత్స ఝాన్సీ లక్ష్మి కుటుంబ సమేతంగా ఎం.ఆర్.కళాశాలలో తమ ఓటుహక్కును వినియోగించు కున్నారు. మాజీ కేంద్రమంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజు తన కుటుంబ సభ్యులతో కలిసి కంటోన్మెంట్ సెయింట్ మేరీస్ పాఠశాలలో ఓటుహక్కు వినియోగించుకున్నారు. జడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు చీపురుపల్లి బాలికల గురుకుల పాఠశాలలో ఓటు వేశారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి కుటుంబ సమేతంగా జొన్నగుడ్డి పాఠశాలలో ఓటు హక్కును వినియోగించకున్నారు. ఎం.పి బెల్లాన చంద్రశేఖర్ కుటుంబ సమేతంగా చీపురుపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.





# జిల్లాలో ప్రశాంతంగా పోలింగ్

పార్వతీపురం, మే 13, ప్రభాతవార్త

జిల్లాలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. సాలూరు, కురుపాం, పాలకొండ నియోజకవర్గాల్లో సాయంత్రం ఐదు గంటలకు పోలింగ్ ముగిసింది. పార్వతీపురం నియోజకవర్గంలో సాయంత్రం ఆరు గంటల కు పోలింగ్ ముగిసింది. జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి నిశాంత్‌కుమార్ సోమవారం ఉదయం నుంచి జిల్లాలో ఎన్నికల ప్రక్రియను ఉద్యాన కళాశాలలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నుంచి పర్యవేక్షణ చేశారు. నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు ఆ యా నియోజకవర్గాల్లో పర్యవేక్షణ కొనసాగించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో పూర్తిస్థాయి ఏర్పాట్లు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎండ వేడిమి తట్టుకునేందుకు టెట్లను ఏర్పాటు చేయడంతో ఓటర్లు క్యూలైన్‌లో ఉన్నప్పటికీ ఎండ వేడిమికి గురి కాకుండా అవసరమైన ఏర్పాట్లు చేశారు. అంతేకాకుండా ముందస్తు జాగ్రత్తగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఉదయం నుంచే ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునుటకు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం 7 గంటల నుంచి ఓటర్లు క్యూలైన్‌లో నిలుచున్నారు. అందులో మహిళలు సైతం క్యూలైన్‌లో అధికంగా కనిపించారు.ఓటింగ్ ఉదయం తొమ్మిది గంటల నుంచి 6.30 శాతం, 11 గంటలకు నాటి 15.54 శాతం మధ్యాహ్నం ఒంటి గంట నాటికి 34.99 శాతం మధ్యాహ్నం 3 నాటికి 51.75 శాతం పోలింగ్ నమోదైంది. ఇప్పటి వరకు అందిన సమాచారం మేరకు సాయంత్రం ఐదు గంటల నాటికి 63.51 శాతం పోలింగ్ నమోదైంది.

# గజపతినగరంలో ప్రశాంతంగా పోలింగ్

## 78.37 శాతం నమోదు



గజపతినగరం, మే 13, ప్రభాతవార్త

2024 సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి సోమవారం జరిగిన పోలింగ్ గజపతినగరం నియోజక వర్గంలో చెదురు మదురు ఘటనలు మినహా ప్రశాంతయుత వాతావరణంలో జరిగింది. ఆరు గంటల సమయం ముగిసేసరికి 76 శాతం పోలింగ్ నమోదయినట్లు అధికారులు వెల్లడించారు. ఇంకా కొన్ని పోలింగ్ స్టేషన్‌లలో పోలింగ్ ప్రక్రియ కొనసాగుతోంది. ఆరు గంటల సమయానికి క్యూ లైన్‌లో ఉన్న ఓటర్లందరికి స్లిప్పులు అందజేసి పోలింగ్ ప్రక్రియ కొనసాగిస్తున్నారు. దీంతో మొత్తం పోలింగ్ శాతం ఇంకా పెరిగే అవకాశం ఉంది. ఉదయం 7 గంటలకు ప్రారంభమయిన పోలింగ్ మందకొడిగా సాగి, తొమ్మిది గంటల తర్వాత కొంత ఊపందుకుంది. కొన్ని చోట్ల ప్రారంభంలోనే ఇవిఎంల మొరాయించడంతో పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ ప్రక్రియ కొంత జాప్యం జరిగింది. 9 గంటల కు 10.28 శాతం, 11 గంటలకు 19.57 శాతం, ఒంటి గంటకు 41.27 శాతం, 3 గంటల సమయానికి 56.38 శాతం, ఐదు గంటలకు 66.27 ఆతం, 6 గంటలకు 76 శాతం, 7 గంటలకు 78.37 శాతం నమోదయినట్లు అధికారులు వెల్లడించారు.



### ఓటేసిన ఎంఎల్ఎ అబ్యర్థులు



వైసిపి ఎంఎల్ఎ బొత్స అప్పలనర్సయ్య తన సతీమణితో కలిసి వచ్చి పురిటిపెంట 84వ నంబరు బూత్‌లో ఓటు హక్కు ను వినియోగించుకున్నారు. అలాగే టిడిపి,జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ తన స్వగ్రామం గంట్యాడలో కుటుంబ సమేతంగా ఓటు వేశారు.


### కొత్త శ్రీరంగరాజపురంలో ఉద్రిక్తత

మండలంలోని కొత్తశ్రీరంగ రాజపురంలో కొద్ది సేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.పోలింగ్ ప్రిసైడింగ్ అధికారి ఓ వృద్దురాలి ఓటు విషయంలో టిడిపికి అనుకూలంగా ఓటు వేశారనే అనుమానంతో వైసిపి ఏజెంట్లు దు పిఓతో వాగ్వివాదానికి దిగారు. ఈ క్రమంలో పిఓను పిడిగుద్దులతో బాదారు. వెంటనే పోలీసులు రంగంలోనికి దిగి ఏజెంట్లను అదుపులోనికి తీసుకన్నారు. దీంతో కొద్ది సేపు పోలింగ్‌నకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.ఆ తర్వాత యధావిదిగా పోలింగ్ కొనసాగింది.

# మందకొడిగా పోలింగ్

## 74.65 శాతం పోల్ -స్వల్ప ఘటనలు మినహా ప్రశాంతం

ఆముదాలవలస, మే 13, ప్రభాతవార్త



సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పోలింగ్ ప్రారంభం నుంచి మందకొడిగా ఓటింగ్ సాగింది. 15వ నెంబర్ పోలింగ్ బూత్ అక్కులపేటలో ఉదయం పోలింగ్ ప్రారంభం నుంచి ఈవీఎం మొరాయించింది. సాంకేతిక లోపాన్ని సరిదిద్దిన గంట తర్వాత పోలింగ్ ప్రారంభమైంది. బొబ్బిలిపేటలో కూడా మొరాయించడంతో సాంకేతిక సిబ్బంది వాటిని సరిదిద్దారు. మధ్యాహ్నం మూడు గంటల సమయానికి 57% వరకు పోలింగ్ అయ్యింది. పోలింగ్ సమయం ముగిసిన తర్వాత బొబ్బిలిపేట, అక్కులపేట, కుమ్మరిపేట గ్రామాల్లో ఓటర్లు క్యూలైన్‌లో ఉండడంతో పోలింగ్ పూర్తయ్యేసరికి అరగంట ఆలస్యమైంది. పోలింగ్ ముగిసే సమయానికి ఆముదాలవలస నియోజకవర్గంలో 74.65 శాతం జరిగినట్లు తెలిసింది. 1,44,714 ఓట్లు పోలైనట్లు సమాచారం. రూరల్ ప్రాంతాల నుంచి ఇంకా పూర్తి సమచారాం అందవల్సి ఉంది. పోలింగ్ ఆరంభంలోనే పొందూరు మండలం గోకర్ణపల్లిలో జనరల్ ఏజెంట్లు పోలింగ్ కేంద్రం వద్ద ఉండడంపై చెలరేగిన వివాదంలో నలుగురుకు తీవ్ర గాయాలు కాగా ఒకరి పరిస్థితి విషమంగా మారింది. వెంటనే పోలీసులు అప్రమత్తమై క్షతగాత్రులను రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. కుద్దిరాంలో వైసీపీ వర్గానికి చెందిన వ్యక్తి టీడీపీకి చెందిన వారిని గాయపరిచారు. డమ్మీ ఈవీఎంలను కేంద్రం వద్ద తిప్పడంతో వివాదం మొదలైంది. చెదురు మదురు ఘటనల మినహా ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. సాయంత్రానికి పోలింగ్ శాతం మెరుగుపడే అవకాశాలు ఉన్నాయి. స్పీకర్ తమ్మినేని సీతారాం తన స్వగ్రామం తొగరాంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. టీడీపీ అభ్యర్థి రవికుమార్ ఓటు హక్కను పెనుబర్తి గ్రామంలో వినియోగించుకున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి సనపల అన్నాజీరావు ఓటు హక్కు కొర్లకోటలో వినియోగించుకున్నారు. 59 పోలింగ్ కేంద్రాల్లో 1,11,932 ఓట్లు ఒంటి గంట సమయానికి నమోదయ్యాయి. పోలీస్ అధికారులు ఫ్లయింగ్ స్క్వాడ్, సెక్టార్ అధికారుల పర్యవేక్షణ చేశారు. స్వల్ప ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. అన్ని పోలింగ్ కేం ద్రాల్లో ఈవీఎంలను పార్టీల ప్రతినిధుల సమక్షంలో సీలు చేసి ఎచ్చెర్ల మండలం చిలకపాలెంలో ఉన్న శివాని కాలేజీ స్ట్రాంగ్ రూంకు ఎన్నికల అధికారులు తరలిస్తున్నారు.



శ్రీకాకుళం వార్త



# ప్రశాంతంగా సార్వత్రిక ఎన్నికలు

## మూడు చోట్ల ఉద్రిక్తత -కొన్ని చోట్ల ఈవీఎంలు మొరాయింపు

రేగిడి, మే 13, ప్రభాతవార్త



రాజాం నియోజకవర్గం రేగిడి, సంతకవిటి, వంగర, రాజాం మండలాల్లో సోమవారం సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఉదయం ఏడు గంటలకే ప్రారంభించిన పోలింగ్ పెద్ద సంఖ్యలో ఓటర్లు హాజరయ్యారు. రేగిడి మండలం సంకిలి, పెద్దపుర్లి, వావిలివలస గ్రామ పోలింగ్ కేంద్రాల వద్ద వైసీపీ, టీడీపీల మధ్య స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. బూరాడ, సంకిలి గ్రామాల్లో ఈవీఎంలు 45 నిమిషాలు మొరాయించడంతో ఓటర్లు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పెద్దపుర్లిలో అక్కడ వైసీపీ నాయకులు రిగ్గింగ్‌కు ప్రయత్నించగా టీడీపీ ఎదుర్కొని పోలీసులు చెదరగొట్టారు. అంబాడ వెంకటాపురంలో పోలింగ్ బూత్‌ల్లోనే వైసీపీ, టీడీపీ వర్గీయులు స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. పీఓ సర్దుబాటు చేయడంతో సద్దుమణిగింది. రాజాం మండలం ఓమ్మి, చీకటిపేట ఈవీఎంలు మొరాయించడంతో గంట ఆలస్యంగా ప్రారంభమైంది. సంతకవిటి మండలంలో ఒకటి, రెండు చోట్ల స్వల్ప ఘర్షణలు పడ్డారు. అయితే పోలింగ్ కేంద్రాల వద్ద సరైన బందోబస్తు లేక కొంత మేర సిబ్బంది ఇబ్బందులు పడ్డారు.



# ప్రశాంతంగా ఎన్నికలు

కంచిలి, మే 13, ప్రభాతవార్త



కంచిలి మండలంలో సోమవారం జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మండలంలో ఉదయం ఏడు గంటలకి ప్రారంభమైన ఎన్నికలు ఓటింగ్ కార్యక్రమం మందకొడిగా సాగినప్పటికీ 11 గంటలకి చాలాచ ఓట్ల 30శాతం పోలింగ్ జరిగింది. మధ్యాహ్నం 3 గంటల సమయంలో 50శాతం పోలింగ్ జరిగింది. కొన్ని చోట్ల ఈవీఎంలు మొరాయించినప్పటికీ తర్వాత అధికారులు వెంటవెంటనే చర్యలు చేపట్టడంతో ఓటర్లకు ఇబ్బంది లేకుండా ఓటింగ్ కార్యక్రమం జరిగింది. జాడుపూడి, గోకర్ణపురంలో వైఎస్సార్ పార్టీ కూటమి నాయకులు మధ్య చిన్నపాటి ఘర్షణలు జరిగాయి. వెంటనే పోలీసులు కలుగజేసుకోవడంతో ఘర్షణలు సద్దుమణిగాయి. జాడుపూడిలో ఉదయం 10 గంటల సమయంలో ఒక్కసారిగా ఓటర్లు రావడంతో కొంత మేర ఇబ్బందులు ఏర్పడ్డాయి. చాలా చోట్ల పోలీస్‌సిబ్బంది ఒకరిద్దరు మాత్రమే ఉన్నారు. అయితే ఎటువంటి సంఘటనలు జరగకపోవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఇరుపార్టీల నాయకులు ఓటర్లుకు ఇబ్బందులు లేకండా వ్యవహరిస్తున్నారు.

# చెదురు మదురు ఘటనలు మినహా ప్రశాంతంగా పోలింగ్

ఇచ్ఛాపురం, మే 13, ప్రభాతవార్త



సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్ఛాపురంలో చెదరుమదురు ఘటనలు మినహా ప్రశాంతంగా పోలింగ్ జరిగింది. 299 పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఎన్నికలు నిర్వహించగా ఉదయం 7 గంటలకే పోలింగ్ ప్రారంభించాల్సి ఉండగా కొన్ని చోట్ల ఈవీఎంలు ఆలస్యంగా మొదలు కావడంతో పోలింగ్ మందకొడిగా సాగింది. తొలి రెండు గంటల్లో కేవలం 9.19 శాతం మాత్రమే పోలింగ్ నమోదైంది. అనంతరం 11 గంటలకు 14 శాతం పోలింగ్ నమోదైంది. మధ్యాహ్నం 1 గంటకు 35.56 శాతం పోలింగ్ నమోదైంది. ఎండ వేడి ఎక్కువగా ఉండడంతో ప్రజలు బూత్‌లకు రాలేదు. రెండవ పూట వాతావరణం చల్లబడడంతో ఒక్కసారిగా బూత్‌ల వద్దకు చేరుకున్నారు. దీంతో మధ్యాహ్నం 3 గంటలకు 52.40 శాతం పోలింగ్ నమోదైంది. సాయంత్రం 5 గంటలకు 64 శాతం పోలింగ్ నమోదైంది. రాత్రి 7 గంటలకు 65.86 శాతం నమోదు కాగా రాత్రి 8 గంటలకు 66.12 శాతం పోలింగ్ నమోదైంది. రాత్రి 9 దాటినా ఇంకా పోలింగ్ కొనసాగుతూనే ఉంది. బల్లిపుట్టుగ, రాజపురంతో పాటు మరో ఆరు బూత్‌లలో పోలింగ్ కొనసాగుతుండడంతో తుది పోలింగ్ శాతం తెలిసే సరికి సమయం పట్టేలా ఉంది. మొత్తం నియోజకవర్గంలో 2,66,023 మంది ఓటర్లుకు గాను ఇచ్ఛాపురం మున్సిపాలిటీలో 30 పోలింగ్ కేంద్రాలు, మండలంలో 53 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. 33 రూట్‌లలో 33 సెక్టార్ అధికారులతో పోలింగ్ నిర్వహించారు.



బాలకృష్ణాపురం, బొడ్డబడ, బొడ్డఖాళి, తేలుకుంచి, మండపల్లిలో స్వల్ప సంఘటనలు చోటు చేసుకున్నాయి. బొడ్డబడలో కానిస్టేబుల్ అతి వల్ల శాంతిభద్రతల సమస్య తలెత్తింది. ఒకరిపై చేయి చేసుకోవడంతో ఇరుపార్టీలు ఏకమై పోవడంతో అక్కడ స్థానికులు కలగజేసుకుని ప్రశాంత ఎన్నికలకు సహకరిం చారు. మండపల్లిలో, తేలుకుంచిలో ఉద్రిక్త వాతావరణం కాసేపు నెలకొంది. పోలీసుల రంగ ప్రవేశం చేసి శాంతింపజేశారు. డొంకూరులో ఒకే చోట బూత్‌లు ఏర్పాటు చేయడంతో ఒక్కసారిగా ఓటర్లంతా బారులు తీరారు. తెలుగుదేశం అభ్యర్థి బెందాళం అశోక్, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి పిరియా విజయలు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.







సంతబొమ్మాళి మండలం లక్కివలసలో సాయంత్రం 6.30 గంటలకు ఓటు వేసేందుకు క్యూ లైన్‌లో నిల్చున్న ఓటర్లు. (ప్రభాతవార్త-సంతబొమ్మాళి)

# టీమిండియా హెడ్ కోచ్‌కు దిగ్గజాలు ఢీ

## రేసులో ముందున్న ఎన్‌సిఏ చీఫ్ లక్ష్మణ్



**ఢిల్లీ:** క్రికెట్ జట్ల విజయాల్లో ప్రధాన కోచ్ పాత్ర కీలకంగా ఉంటుంది. ప్లేయర్లను మెరికల్లా తీర్చిదిద్దే బాధ్యత వారికి శిక్షణ ఇచ్చే కోచ్ సత్తాపైనే ఆధారపడుతుంది. ఈ నేపథ్యంలోనే రాహుల్ ద్రవిడ్ శిక్షణ సారథ్యంలో గత ఏడాది జరిగిన వన్డే ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో టీమిండియా ఫైనల్‌కు చేరుకుంది. అంతకు ముందు టీ 20 ప్రపంచ కప్‌లో సెమీ ఫైనల్‌లో ఓడిపోయింది. పొట్టి వరల్డ్‌కప్-2021 తర్వాత రవిశాస్త్రి స్థానంలో మాజీ కెప్టెన్ రాహుల్ ద్రవిడ్ టీమిండియా హెచ్‌కోచ్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు. అయితే 2023 వన్డే వరల్డ్ కప్ ముగిసిన తర్వాత అతని కాంట్రాక్ట్‌ను భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) పొడిగించింది. త్వరలో జరిగే టీ 20 ప్రపంచ కప్‌తో ద్రవిడ్ కాంట్రాక్ట్ ముగియనుంది. ఈ కాంట్రాక్ట్ ఈఏడాది జూన్ నెల చివరి వరకూ మాత్రమే చెల్లుబాటు అవుతుంది. కానీ ద్రవిడ్‌కు మరోసారి పొడిగింపు ఇచ్చేలా కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో టీమిండియాకు త్వరలో కొత్త ప్రధాన కోచ్ వచ్చే అవకాశం ఉంది. దీంతో టీమిండియాకు తదుపరి ప్రధాన కోచ్ ఎవరు అనే చర్చ ఇప్పుడు మొదలైంది. అదే సమయంలో కొత్తకోచ్ పదవికి త్వరలో నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు క్రికెట్ కంట్రోల్ బోర్డు కార్యదర్శి జైషా ప్రకటించారు. కొత్త కోచ్‌గా భారతీయ క్రికెటర్ లేదంటే విదేశీ ఆటగాడైనా రావొచ్చని సంకేతాలు ఇచ్చాడు. అంతేకాకుండా ద్రవిడ్ కోరుకుంటే హెడ్‌కోచ్ పదవికి మరోసారి దరఖాస్తు చేసుకోవచ్చని, అయితే మునుపటిలా ఆటోమేటిక్ పొడిగింపు ఉండదని తేల్చేశారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని టీమిండియా ప్రధాన కోచ్ పదవికై పలువురు క్రికెట్ దిగ్గజాలు ఢీ అంటే ఢీ అంటున్నారు. టీమిండియా కోచ్ పదవికి ముఖ్యంగా క్రికెట్‌లో దిగ్గజ ప్రముఖ ప్లేయర్లు ఐదుగురు పోటీ పడుతున్నారు. వీరిలో టీమిండియా సొగసరి బ్యాటర్, నేషనల్ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ) చీఫ్ వీవీఎస్ లక్ష్మణ్ ప్రధాన కోచ్ రేసులో ముందున్నాడు. గతంలో రాహుల్ ద్రవిడ్ గైర్హాజరీతో భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు అతడికి ఇన్ ఛార్జి ప్రధాన కోచ్ బాధ్యతలు అప్పగించింది. అలాగే ఆస్ట్రేలియా మాజీ ఓపెనర్ జస్టిస్ లాంగర్ కూడా టీమిండియా ప్రధాన కోచ్ పదవికి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇందుకు దరఖాస్తు చేసుకునేందుకు సిద్ధమవుతున్నాడు. ఇక ఆస్ట్రేలియా మాజీ దిగ్గజ ఆల్ రౌండర్ టామ్ మూడీ కూడా హెడ్‌కోచ్ రేసులో ఉన్నాడు. మూడీ గతంలో శ్రీలంక క్రికెట్ జట్టుకు కోచ్‌గా వ్యవహరించాడు. ప్రపంచ కప్‌లో ఆఫ్గనిస్థాన్ క్రికెట్ జట్టుకు మెంటార్‌గా వ్యవహరించిన అజయ్ జడేజా కూడా భారత్ క్రికెట్‌కు కోచ్ పదవి కోసం పోటీ పడుతున్నాడు. అయితే జడేజా ఎంపికపై పెద్దగా అంచనాలు లేవు. కానీ అజయ్ జడేజా సారథ్యంలోని వన్డే ప్రపంచ కప్ అద్భుత ప్రదర్శన చేసింది. వీరితో పాటు గుజరాత్ టైటాన్స్ ప్రధాన కోచ్ ఆశిష్ నెహ్రా కూడా టీమిండియా కోచ్ పదవికి పోటీ పడుతున్నాడు. అతని మార్గదర్శకత్వంలో గుజరాత్ టైటాన్స్ జట్టు అరంగేట్రంలోనే ఛాంపియన్‌గా నిలిచింది. గత సీజన్‌లో రన్నరప్‌గా నిలిచింది. ప్రధాన ఆటగాళ్లు లేకపోయినా ఈసారి కూడా గుజరాత్ బాగానే ఆడటం విశేషం.



## పరుగులో దీక్ష సరికొత్త జాతీయ రికార్డు

**ఢిల్లీ:** భారత్ ట్రాక్ అథ్లెట్ కెఎం దీక్ష మహిళల 1500 మీటర్ల పరుగు పందెంలో సరికొత్త జాతీయ రికార్డును సృష్టించింది. లాస్ ఏంజెల్స్ వేదికగా జరుగుతున్న సౌండ్ రన్నింగ్ ట్రాక్ ఫెస్ట్‌లో భాగంగా ముగిసిన ఫైనల్ రేసును 4:4:78 నిముషాల్లో పూర్తి చేసిన దీక్ష మూడో స్థానంలో నిలిచింది. 2021లో హర్మిలన్ బెయిన్స్ నెలకొల్పిన 4:05:39 నిముషాల రికార్డును బ్రేక్ చేసింది. ఇదే టోర్నీలో మహిళల 5వేల మీటర్ల రేసును పారుల్ చౌదరి 15:10:69 నిముషాల్లో పూర్తి చేసి ఐదోవ స్థానం దక్కించుకుంది. పురుషుల 5వేల మీటర్ల రేసులో అవినాష్ సాబ్లే 13:19:30 నిముషాల్లో పూర్తి చేసి పదో స్థానంతో సరిపెట్టుకున్నాడు.



## ట్రాక్ అండ్ ఫీల్డ్‌లో భారత్‌కు స్వర్ణం

**ఢిల్లీ:** సౌత్ ఈస్ట్రన్ కాన్ఫరెన్స్ ఔట్‌డోర్ ట్రాక్ అండ్ ఫీల్డ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కు స్వర్ణం దక్కింది. ఫ్లోరిడా వేదికగా జరుగుతున్న ఈ ఔట్‌డోర్ ట్రాక్ అండ్ ఫీల్డ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ యువ అథ్లెట్ పర్వేజ్ ఖాన్ స్వర్ణ పతాకాన్ని సాధించాడు. పురుషుల 1500 మీటర్ల రేసును పర్వేజ్ 3నిముషాల 42.73 సెకన్లలోనే పూర్తి చేసి ఈ పతకాన్ని కైవసం చేసుకున్నాడు. హర్యానాలోని మేవాత్ జిల్లా చహల్కా గ్రామంలో వ్యవసాయ కుటుంబానికి చెందిన 19 ఏండ్ల ఈ కుర్రాడు ఇదే టోర్నీ 800 మీటర్ల రేసులో కాంస్యం కూడా సాధించడం విశేషం.





# పాత గొడవలకు గుడ్‌బై: కోహ్లీతో గంగూలీ అలయ్ బలయ్

**ఢిల్లీ:** రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు స్టార్ విరాట్ కోహ్లీ, భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు మాజీ అధ్యక్షుడు, ఢిల్లీ క్యాపిటల్స్ డైరక్టర్ సౌరవ్ గంగూలీ తమ పాత వివాదాలు, పంచాయితీలకు గుడ్‌బై చెప్పారు. గత పాత విషయాలన్నింటినీ మరిచి ఒకరికొకరు అలయ్ బలయ్ చేసుకున్నారు. ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024 సీజనులో 17లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో తాజాగా జరిగిన మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 47 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్ అనంతరం ఇరుజట్ల ఆటగాళ్లు ఒకరికొకరు అభినందనలు తెలుపుకొంటున్న క్రమంలో సౌరవ్ గంగూలీ, విరాట్ కోహ్లీ ఒకరికొకరు తారసపడ్డారు. కోహ్లీని చూసిన గంగూలీ అతని గౌరవార్థం క్యాప్‌ను తీసేసి మరీ అభినందనలు తెలిపాడు. అనంతరం ఇద్దరూ హాగ్ చేసుకున్నారు. దీంతో ఫ్యాన్స్ తమదైన శైలిలో స్పందిస్తున్నారు. మొన్న గంభీర్, నేడు గంగూలీ తమ పాత పంచాయితీలను మరిచి కోహ్లీతో స్నేహ పూర్వకంగా మెదలడం బాగుందని కామెంట్లు చేస్తున్నారు. కాగా భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు అధ్యక్షునిగా గంగూలీ ఉన్నప్పుడే టీమిండియా కెప్టెన్సీ బాధ్యతలను నిర్వర్తిస్తున్న కోహ్లీని దాని నుండి తప్పించారు. కోహ్లీకి చెప్పే ఈ నిర్ణం తీసుకున్నామని గంగూలీ మీడియా ముందు చెప్పాడు. అయితే కెప్టెన్సీ మార్పు విషయంపై తనకు ఎవరూ సమాచారం ఇవ్వలేదని అప్పట్లో కోహ్లీ అసంతృప్తి వ్యక్తం చేశాడు. దీంతో గంగూలీ, కోహ్లీ మధ్య ఉన్న విభేదాలు బయటపడ్డాయి. తనపై ఒత్తిడి తగ్గించుకు నేందుకు కోహ్లీ టీ 20 ఫార్మాట్ సారధ్య బాధ్యతలను వదిలేయగా, 2023 వన్డే ప్రపంచ కప్ కోసం భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు రోహిత్ శర్మను సారధిగా నియమించింది. వన్డే కెప్టెన్సీ వదులుకునేందుకు కోహ్లీ సముఖంగా లేకపోవడంతో చెప్పాపెట్టకుండా రోహిత్ శర్మ పరిమిత ఓవర్ల కెప్టెన్ అని ప్రకటించింది. ఈ నిర్ణయంపై అప్పట్లో తీవ్ర దుమారం రేగింది. కోహ్లీ సైతం మీడియా ముఖంగా అసంతృప్తిని బహిరంగంగా వ్యక్తం చేశాడు. ఆ తర్వాత టెస్ట్ కెప్టెన్సీని కూడా వదులుకున్నాడు. అప్పటి నుండి కోహ్లీ, గంగూలీ ఎక్కడైనా అనుకోకుండా తారసపడినా ఎడమొహం, పెడమొహంగా వ్యవహరిస్తున్నారు. అయితే ఇద్దరి మధ్య ఇప్పుడు ఏమైందో ఏమో ఐపీఎల్ 2024 పుణ్యమా అని పాత గొడవులకు స్వస్తిపలికి ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకుని హత్తుకున్నారు.

# వాణిజ్యం

## క్షీణించిన టాటా మోటార్స్..



**ముంబై, మే 13:** దేశీయ స్టాక్ మార్కెట్లలో సోమవారం టాటా మోటార్స్ స్టాక్ ఒక్కసారిగా క్షీణించింది. ఇంట్రాడేలో కంపెనీ షేర్లు 9శాతానికి పైగా పతనం కావడంతో మార్కెట్ సూచీలు కూడా భారీ నష్టాలను నమోదు చేశాయి. వాస్తవానికి తాజాగా టాటా మోటార్స్ విడుదల చేసిన నాలుగో త్రైమాసిక ఫలితాల్లో యేడాది ప్రాతిపదికన లాభాలు మూడింతలయ్యాయి. కంపెనీ ఫలితాల్లో అత్యుత్తమ పనితీరును కనబరిచినప్పటికీ, మార్కెట్లోని ఇన్వెస్టర్లు కంపెనీ భవిష్యత్తు అమ్మకాలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో స్టాక్ 10 శాతం మేర క్షీణించి ఇంట్రాడేలో షేరు ధర రూ.950 స్థాయికి పడిపోయింది. జనవరి-మార్చి త్రైమాసిక కాలంలో టాటా మోటార్స్ యేడాది ప్రాతిపదికన నికర లాభం 222శాతం పెరిగి రికార్డుస్థాయిలో రూ.17,407 కోట్లకు చేరుకుంది. అమ్మకాల పెరుగుదల, ముడి సరుకుల ధరలు, ఉత్తమ పనితీరు వంటి అంశాలు నాలుగో త్రైమాసిక ఫలితాల్లో కీలక పాత్ర పోషించినట్లు కంపెనీ వెల్లడించింది. దీంతో త్రైమాసిక కాలంలో కంపెనీ ఆదాయం గత యేడాదితో పోలిస్తే 13శాతం పెరిగి రూ.1.2 లక్షల కోట్లకు చేరుకుంది. కంపెనీ అత్యుత్తమ పనితీరు కనబరిచినప్పటికీ, దలాల్ స్ట్రీట్‌లో ట్రేడర్లను ఆకట్టుకోవడంలో విఫలమైందని నిపుణులు చెబుతున్నారు. వాస్తవానికి కంపెనీ వద్ద నగదు నిల్వలు మెరుగుపడడంతో పాటు అప్పులు తగ్గాయి. ఈ క్రమంలో కంపెనీ షేర్లపై బ్రోకరేజ్ కంపెనీల అభిప్రాయాన్ని పరిశీలిస్తే, జెపి మోర్గాన్ టాటా మోటార్స్‌పై బుల్లిష్‌గా ఉంది. ఈ క్రమంలో కంపెనీ షేర్లకు టార్గెట్ ధరను తాజాగా రూ.1,115కి పెంచింది. మరో బ్రోకింగ్ సంస్థ జెఫరీస్ టాటా షేర్లపై బై రేటింగ్ అందిస్తూ భవిష్యత్తు టార్గెట్ దరను రూ.1,250గా ప్రకటించింది. ఇదే క్రమంలో జెఎల్‌ఆర్ డిమాండ్ ప్రమాదాన్ని ఎదుర్కోగలదని అంచనా వేసినందున నోమురా స్టాక్‌ను బై రేటింగ్ నుంచి న్యూట్రల్‌కి తగ్గించింది.

## హెచ్చుతగ్గులున్నా లాభాల్లోనే ముగింపు

**ముంబయి, మే 13:** సార్వత్రిక ఎన్నికలకు పోలింగ్ జరుగుతున్న వేళ స్టాక్ మార్కెట్ల ప్రారంభంలో కొంత హెచ్చుతగ్గులున్నప్పటికీ క్రమేపీ నిఫ్టీ, సెనెక్స్‌లు రికవరీ అయ్యాయి. 50 నిఫ్టీ సూచి 22,050 పాయింట్ల వద్ద ముగిసింది. మెటల్, ఆయిల్‌అండ్ గ్యాస్ సూచీలు మద్దతుతో రికవరీఅయింది. ఐటి రియాల్టీ స్టాక్స్ ఒత్తిడికిలోనయ్యాయి. లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. వచ్చే వారం అమెరికా ద్రవ్యోల్బణ గణాంకాలు కూడా రానుండటంతో స్టాక్ మార్కెట్లలో ట్రేడర్లు ఎంతో ఉత్కంఠతో ట్రేడింగ్ చేస్తున్నారు. ఎస్‌అండ్‌పి బిఎస్‌ఇ సెన్సెక్స్ 260.30 పాయింట్లు పెరిగి 72,664.47 పాయింట్లవద్ద ముగిసింది. నిఫ్టీ 50సూచి 97.70 పాయింట్లు పెరిగి 22,055.20 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీలో బ్యాంక్‌సూచి దిగువస్థాయిలోనే ముగిసింది. ఎస్‌అండ్‌పి బిఎస్‌ఇ మిడ్‌క్యాప్ సూచి 0.81శాతం పెరిగింది. స్మాల్‌క్యాప్ సూచి కూడా 0.80 శాతం ముందుకు సాగింది. మార్కెట్లలో బిఎస్‌ఇపరంగా 2214 షేర్లు పెరిగాయి. 1591 షేర్లు కొంత మేర పతనం చవిచూసాయి. మొత్తం 126 కంపెనీల షేర్లు మాత్రం స్థిరంగా కొనసాగాయి. 10యేళ్ల బెంచ్‌మార్క్ బాడ్లు 0.11శాతం క్షీణించాయి. 7.127కొనసాగాయి. అంతకుముందు ముగింపు 7.135గా ఉంది. విదేశీ మార్కెట్లపరంగా డాలరుతో రూపాయి మారకం విలువలు 83.5000గా కొనసాగింది. అంతకు ముందురోజు 83.4800 కంటే కొంత మేర పెరిగింది. ఎంఎస్‌ఎక్స్ గోల్డ్ ఫ్యూచర్స్ జూన్ ఐదో తేదీ నాటికి సెటిల్‌మెంట్ల పరంగా చూస్తే 1.65శాతం పెరిగి 72,822 రూపాయలుగా నడిచాయి. యుఎస్ పదేళ్ల బాండ్ల రాబడులు 0.16శాతం పెరిగి 4.457గా నడిచాయి. కమోడిటీ మార్కెట్లపరంగా బ్రెంట్ ముడిచమురు జులై నాటికి చూస్తే 61 సెంట్లు పెరిగి బ్యారెల్‌కు 84.49 డార్లుగా నడిచింది. యుఎస్ డౌజోన్స్ సూచి ఫ్యూచర్స్ 87 పాయింట్లు పెరిగాయి. యూరోపియన్ స్టాక్స్ వారాంతంలో పెరిగాయి. బ్రిటన్ మాంద్యం నుంచి బయటపడటంతో జిడిపి 0.6శాతం వృద్ధి నమోదు చేసింది. ఆసియా మార్కెట్లు వాల్‌స్ట్రీట్ కదలికలకు అనుగుణంగా కొనసాగాయి. పేటిఎం షేర్లు ఐదుశాతం ఎగువన ముగిసాయి. సిప్లా 1.42శాతం క్షీణించింది. భారత్ పెట్రోలియం కార్పొరేషన్ 4.44శాతం పెరిగింది. నికరలాభాల్లో వృద్ధి ఇందుకు మద్దతిచ్చింది. డా.లాల్ పాథ్‌ల్యాబ్స్ 5.38శాతం పెరిగింది. కంపెనీ లాభాలు 49.03శాతం పెరగడమే ఇందుకు కారణం. అలాగే పాలిక్యాబ్ ఇండియా కూడా 6.7శాతం పెరిగింది. ఎబ్బాట్ ఇండియా 3.18శాతం పెరిగింది. రిలాక్సో ఫుట్‌వేర్ 0.92శాతం క్షీణించింది. మహానగర గ్యాస్ కూడా 2.11శాతం క్షీణించింది. ఆయా కంపెనీల త్రైమాసిక ఫలితాలే స్టాక్స్‌ను ప్రభావితం చేసాయి.



## జేబులు ఖాళీ చేస్తున్న యుపిఐ..



**న్యూఢిల్లీ, మే 13:** యుపిఐ చెల్లింపుల వ్యవస్థ మరో కోణం ఆందోళన కలిగిస్తోంది. ప్రస్తుతం డిజిటల్ చెల్లింపులు అందుబాటులోకి రావడం నగదు లావాదేవీలను చాలా సులభతరం చేసింది. ప్రజలు అధికంగా వినియోగిస్తున్న యుపిఐ పేమెంట్స్ ప్రజలు తమ డబ్బును ఖర్చు చేసే విధానంపై భారీ ప్రభావాన్ని చూపుతున్నట్లు వెల్లడైంది. రూపాయినుంచి లక్ష వరకు ఎంత చెల్లించాలన్నా ప్రజలు ఫోన్ తీసి స్కాన్ చేసి చెల్లింపుల చేసేస్తున్నారు. నేరుగా నగదును వినియోగించడం చాలా వరకు తగ్గించేశాయి. అలాగే చిన్న కిరాణా దుకాణం నుంచి ఎక్కడికి వెళ్లినా ఏ వస్తువు కొనుగోలు చేసినా యుపిఐ చెల్లింపులు చేసేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఇంద్రప్రస్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఢిల్లీ యుపిఐ చెల్లింపులపై చేసిన అధ్యయనంలో షాకింగ్ విషయాలు బయటకు వచ్చాయి. చాలా మంది ప్రజలు యుపిఐ, ఇతర డిజిటల్ పేమెంట్ ప్లాట్‌ఫారమ్‌లు నగదు బదిలీ ప్రక్రియను మునుపటి కంటే చాలా సులభతరం చేశాయని అనేకమంది అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ప్రజలు యుపిఐ చెల్లింపుల ద్వారా డబ్బును ఖర్చుచేస్తున్న తీరు విషయంలో షాకింగ్ విషయాలు వెలుగులోకివచ్చాయి. చేతితో డబ్బు ఖర్చు చేయకుండా యుపిఐ చెల్లింపుల వల్ల అనవసర ఖర్చులు ప్రజలు ఎక్కువగా చేస్తున్నట్లు వెల్లడైంది. తాజా అధ్యయనం ప్రకారం యుపిఐ, ఇతర డిజిటల్ చెల్లింపు పద్ధతులను ఉపయోగించడం వల్ల భారతదేశంలో 75శాతం మంది ప్రజలు ఎక్కువ ఖర్చు చేశారని వెల్లడైంది. సర్వే ప్రకారం దాదాపు 81శాతంమంది వ్యక్తులు రోజువారీగా యుపిఐ లావాదేవీలను ఉపయోగిస్తున్నట్లు వెల్లడించారు. అలాగే యుపిఐవల్ల చెల్లింపులు సులభతరంగా మారాయని 91.5శాతం మంది ప్రజలువెల్లడించారు. ఇదేక్రమంలో వ్యక్తులు యుపిఐ ద్వారా సగటు రోజుకు రూ.200 ఖర్చు చేస్తున్నట్లు వెల్లడైంది. ఏప్రిల్‌లో యుపిఐ లావాదేవీల సంఖ్య దేశంలో 1,330 కోట్లకు చేరుకున్నాయి.

## జొమాటో నికర లాభం రూ.175 కోట్లు

**ముంబై, మే 13:** దేశంలోని ఫుడ్ డెలివరీ అగ్రిగేటర్ వ్యాపారంలో ఉన్న స్టార్టప్ సంస్థ జొమాటో తన మార్చి త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. జొమాటో జనవరి-మార్చి త్రైమాసిక కాలానికి రూ.175 కోట్ల నికర లాభాన్ని నివేదించింది. గత యేడాది మార్చి త్రైమాసికంలో జిమాటో రూ.188 కోట్ల నికర నష్టాన్ని నమోదు చేసిన విషయం విదితమే. ఫుడ్ అగ్రిగేటర్ ఆదాయంలో వరుసగా నాలుగో త్రైమాసికంలో లాభదాయకంగా ఉంది. ఇ-కామర్స్ రంగం అధిక ద్రవ్యోల్బణం, మందగించిన డిమాండ్ ఒత్తిడితో కొట్టుమిట్టాడుతున్న సమయంలో కంపెనీ ఆదాయం యేడాది ప్రాతిపదికన 73శాతం పెరిగి రూ.3,562 కోట్లకు చేరుకుంది. గత యేడాది ఇదే సమయంలో కంపెనీ ఆదాయం రూ.2,056 కోట్లుగా నమోదైంది. ఫుడ్ డెలివరీ కంపెనీ స్టాక్ ధర దాని ప్రధాన వ్యాపారంలో లాభదాయకత పెరగడం, క్విక్ డెలివరీ విభాగం బ్లింకిట్ వేగవంతమైన వృద్ధి నేపథ్యంలో పుంజుకుంటోంది. అలాగే జొమాటోకు చెందిన బ్లింకిట్ లాభాలు పెరుగుతాయని గోల్డ్‌మన్ శాచ్ గ్రూప్ అంచనా వేస్తోందని విశ్లేషకుడు మనీష్ అదుకియా ఇటీవలి నోట్‌లో రాశారు. గతంలో ఇన్వెస్టర్లు జొమాటో క్విక్ కామర్స్ ప్లాన్లపై అనుమానాలు వ్యక్తం చేసినప్పటికీ, మెరుగుపడుతున్న ఆదాయాలు, తాజా ఫలితాలతో ఆందోళనలు తగ్గాయి. కంపెనీ తాజాగా ఉద్యోగులకు స్టాక్ ఆప్షన్ ప్లాన్ కింద 18.2 కోట్ల షేర్లను కేటాయించేందుకు షేర్ హోల్డర్ల అనుమతి కోరింది. ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం వీటి విలువ రూ.3,500 కోట్లుగా ఉంటుందని కంపెనీ తెలిపింది. కొత్త పిఎస్‌ఐపి ప్లాన్ ఆమోదించబడిన తర్వాత సాధారణంగా కొన్ని సంవత్సరాల్లో ఉద్యోగులకు మంజూరు చేయబడతాయి. తాజాగా మార్చి త్రైమాసికంలో జొమాటో స్టాక్ ఆప్షన్ ప్లాన్ ఖర్చు రూ.161 కోట్లకు పెరిగింది. గడచిన యేడాది ఇదే సమయంలో ఇది కేవలం రూ.84 కోట్లుగా ఉంది.



## 30% పెరుగుతున్న సిఎన్‌జి అమ్మకాలు

**ముంబై, మే 13:** దేశీయ అతిపెద్ద ప్యాసింజర్ కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సిఎన్‌జి వాహనాల అమ్మకాలు 30శాతం వరకు పెరుగుతాయని అంచనా వేస్తోంది. దాంతో మొత్తం సిఎన్‌జి వాహనాల సంఖ్య 6 లక్షల యూనిట్లకు చేరు కుంటాయని కంపెనీ సీనియర్ అధికారు తెలిపారు. అంతేకాకుండా 2024-25లో కంపెనీ దాదాపు 3 లక్షల యూనిట్లను ఎగుమతి చేయాలనే లక్ష్యంతో ఉంది. దీనికోసం గతేడాది ప్యాసింజర్ వాహనాల్లో సుమారు 4.50 లక్షల సిఎన్‌జి కార్లను తయారు చేశాము. ఈ సారి 6 లక్షల మార్కును దాటాలని ఆశిస్తున్నాం. హర్యానాలోని మానేసర్ ప్లాంటులో కంపెనీ సామర్థ్యాన్ని యేడాదికి లక్షల యూనిట్లకు పెంచడం ద్వారా ఈ లక్ష్యాన్ని చేరకుంటామని కంపెనీ కార్పొరేట్ వ్యవహారాల ఎగ్జిక్యూటివ్‌డైరెక్టర్ రాహుల్ భారతీ చెప్పారు. ప్రస్తుత మార్కెట్లో ఎర్టిగా సిఎన్‌జి కార్లకు డిమాండ్ అత్యధికంగా ఉండడం వల్ల సర ఫరా సమస్యలు తలెత్తాయని, దాన్ని అధిగమిం చేందుకే మానేసర్ ప్లాంటులో ఉత్పత్తి పెంచుతున్నట్లు రాహుల్ వెల్లడిం చారు. కాగా మారుతిసుజుకీ 2023 -31 నాటికి యేటా 40లక్షల వాహా నాలను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా ఉంది. ఇది ప్రస్తుతం ఉన్న దానికి రెట్టింపు కావడం విశేషం.




## బోనస్ షేర్లతో కిక్ ఇస్తున్న లిక్కర్ స్టాక్

**ముంబై, మే 13:** దేశీయ స్టాక్ మార్కెట్లో స్మాల్ క్యాప్ లిక్కర్ స్టాక్ జిఎం బ్రూవరీస్ కంపెనీ మాత్రం ఇన్వెస్టర్లకు కిక్ ఇస్తోంది. కంపెనీ వరుసగా నాలుగో సారి షేర్ హోల్డర్లకు బోనస్ షేర్లను ప్రకటించడంతో ఇంట్రాడేలో కంపెనీ షేర్లు రాకెట్ వేగంతో దూసుకుపోతున్నాయి. చిన్న లిక్కర్ తయారీ సంస్థ తన పెట్టుబడి దారులకు భారీ బహుమతిని సిద్ధం చేసింది. తాజాగా అర్హులైన ఇన్వెస్టర్లకు బోనస్ రూపంలో ఉచిత షేర్లను అందించాలని చూస్తోంది. జిఎం బ్రూవరీస్ తన ఎక్స్చేంజ్ ఫైలింగ్స్ ప్రకారం మే 27న నిర్వహించనున్న డైరెక్టర్ల బోర్డు సమావేశంలో బోనస్ షేర్ల కేటాయింపును పరిశీలించి ఆమోదించనున్నారు. ఈ నేపథ్యంలో కంపెనీ షేర్లు రూ.765స్థాయికి చేరుకున్నాయి. కంపెనీ తన ఇన్వెస్టర్లకు నాలుగోసారి బోనస్ షేర్లను బహుమతిగా ఇవ్వబోతోంది. దీనికి ముందు




మద్యం కంపెనీ మే 2014లో 1:4 నిష్పత్తిలో తన వాటాదారులకు బోనస్ షేర్లను అందించింది. అప్పట్లో కంపెనీ ప్రతి 4 షేర్లకు ఒక బోనస్ షేర్‌ని బహుమతిగా ఇచ్చింది. దీని తర్వాత 2016లో 1:4 నిష్పత్తిలో బోనస్ షేర్లను అందించగా, చివరిగా మూడోసారి మే 2018లో కంపెనీ తన పెట్టుబడిదారులకు 1:4 నిష్పత్తిలోబోనస్ షేర్లను ప్రకటించింది. అయితే తాజాగా కంపెనీ మరోసారి అర్హులైన పెట్టుబడిదారులకు బోనస్ షేర్లను అందించనున్నట్లు తెలిసింది. గడచిన యేడాది కాలంలో జిఎం బ్రూవరీస్ షేర్లు 35శాతం కంటే ఎక్కువ పెరిగాయి. మే 15, 2023న రూ.569.30 వద్ద ఉన్న కంపెనీషేర్ ధర మే 13, 2024 నాటికి పెరిగి రూ.765 స్థాయికి చేరుకుంది. కంపెనీ షేర్లు గడచిన 6నెలల్లో 15శాతం కంటే ఎక్కువ పెరిగాయి. అలాగే బిఎస్‌ఇలో కంపెనీ షేర్లు యేడాది గరిష్ట స్థాయి రూ.825గా ఉండగా, యేడాది కనిష్ట ధర రూ.548.65గా ఉంది. ప్రస్తుతం కంపెనీ మార్కెట్ విలువ దాదాపు 1,370 కోట్ల రూపాయలుగా ఉంది. కంపెనీ ప్రమోటర్లు అత్యధికంగా 74.43 శాతం వాటాను హోల్డ్ చేస్తున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.